ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారము, మార్చి 23, 2006

12 వ శా.స. VI స. వాల్యూం -- V నంబరు --2

శక సంవత్సరము - 1928, చైత్రం - 2

## THURSDAY, THE 23rd MARCH, 2006


12 L.A. VI S. VOL-- V No. - 2

2 - Chaitra, 1928 - S.E.


#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి) కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఆరవ సమావేశము : ఇరవై ఆరవరోజు )
గురువారము, మార్చి **23, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము – 1)
4. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
5. జీరో అవర్
6. సభాసమక్షంలో ఉంచిన పత్రములు
7. కమిటి నివేదిక సమర్పణ

    వెనుకబడిన తరగతుల కమిటి నివేదిక సమర్పణ

8. 2006–2007సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై

    గ్రాంట్ల కొరకు అభ్యర్థన
    అభ్యర్థన నెం. **X** **(10) -** అంతరంగిక నిర్వహణ
    అభ్యర్థన నెం. **VIII** **(8) -** రవాణా నిర్వహణ
    అభ్యర్థన నెం. **V** **(5) -** రెవిన్యూ రిజిస్ట్రేషన్
    అభ్యర్థన నెం. **VI** **(6) -** అబ్కారీ నిర్వణ
    అభ్యర్థన నెం. **VII** **(7) -** వాణిజ్య పన్నుల నిర్వ హణ (ప్రతిపాదించబడినవి)

8. సభా కార్యక్రమము
9. వివరణ

    గిరిజన భూముల అన్యాక్రమణకు సంబంధించిన కేసులలో పశ్చిమ గోదావరి జిల్లా సిపిఐ (యం) కార్యదర్శిని గిరిజనులను అరెస్టు చేయుట గురించి

10. సభా కార్యక్రమము
11. వివరణ

    గిరిజన భూముల అన్యాక్రమణకు సంబంధించిన కేసులలో పశ్చిమ గోదావరి జిల్లా సిపిఐ (యం) కార్యదర్శిని గిరిజనులను అరెస్టు చేయుట గురించి (కొనసాగింపు)

12. ప్రకటన
13. 2006–2007సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)

    గ్రాంట్ల కొరకు అభ్యర్థన – పదహేనవరోజు
    అభ్యర్థన నెం. **XXXIII (33) -** పెద్దతరహా, మధ్య తరహా నీటిపారుదల
    అభ్యర్థన నెం. **XXXIV (34) -** అడవులు,పర్యావరణం శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, చిన్న తరహా నీటిపారుదల
    అభ్యర్థన నెం. **XXXV (35) -** సమాచారం, పౌర సంబంధాలు, ఇంధనం, బొగ్గు గనులు
    అభ్యర్థన నెం. **XI** **(11) -** రోడ్లు, భవనాలు, ఓడరేవులు (కొనసాగింపు)


&&&&&&

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: I have received the Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Garu and others regarding the need to save the poultry industry from severe losses due to the bird flu rumors is disallowed.

2. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah garu and others regarding the need to save the poultry industry from severe losses due to the bird flu rumors by supply of poultry need by the Government is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Ch. Venkat Reddy garu and others regarding the steps to be taken to dispel the doubts of people with regard to bird flu to save the poultry industry from losses is disallowed.

4. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the policy of the Government in filling up the posts in Government Departments is disallowed.

5. Adjournment Motion given notice of by Sri K. Ramulu garu regarding establishment of 400 K.V. Sub-station at Metpalli is disallowed.

6. Adjournment Motion given notice of by Sri L. Raja Rao garu regarding the issue of bogus caste certificates depriving the genuine weaker sections of their constitutional benefits is disallowed.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్)ః అధ్యక్షా, మెజారిటీ మెంబర్స్ ప్రాబ్లమ్స్ ఒకటే కాబట్టి అవకాశం ఇవ్వండి. ఏదో ఒక మెసేజ్ ఉండాలి కదా ?

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్)ః పౌల్ట్రీ పరిశ్రమ రాష్ట్ర వ్యాప్తంగా కుంటుపడింది. రాష్ట్రం అంతా నష్టపోయి ఉన్నారు.

శ్రీ కె. రోశయ్యః బర్డ్‌ఫ్లూ పైన తమ అనుమతితో మంత్రిగారు సభకు ఒక ప్రకటన చేస్తారు.

శ్రీ ఎన్.అమర్‌నాథ్ రెడ్డి (పుంగనూరు)ః హైపవర్ కమిటీకి వ్యతిరేకంగా చేశారు. ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయాలి. అన్యాయం సర్.

మిస్టర్ స్పీకర్ః మొదటి అవర్ క్వశ్చన్ అవర్.

(అంతరాయం)

శ్రీ డి. రమేష్ (మదనపల్లి)ః మీరు సిగ్గుపడాలి మేము కాదు. అగ్రిమెంట్ 3.4.2005న చేశారు.

(టిడిపి సభ్యులు శ్రీ ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి, శ్రీ డి. రమేష్ పోడియం వద్దకు వచ్చి అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ కె. రోశయ్యః గౌరవనీయులైన సభ్యులు కూడా బయటకు వెళ్లాలని ఆదుర్దాగా ఉంటే మాకు ఒక మాట చెప్పి వెళ్లవచ్చు. మరల మాకు ఎందుకు శ్రమ పెడతారు? ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయాలంటే మీరు ఇద్దరు అడిగితే రాజీనామా చేస్తారా? న్యాయం, అన్యాయం అనేది ప్రజలు తీర్పు ఇస్తారు. సమయం వచ్చినప్పుడు ప్రజలు చైతన్యవంతమైన తీర్పు ఇస్తారు.

(అంతరాయం )

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు)ః అధ్యక్షా, విటిపిఎస్‌లో ఇంటి దొంగల భాగోతం జరుగుతుంది. హౌస్ ఆర్డర్‌లో లేదు.

మిస్టర్ స్పీకర్ః దయచేసి మీ సీట్లకు వెళ్లండి. గో బ్యాక్.........

(అంతరాయం )

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు)ః 8 కోట్ల ప్రజలు ఇచ్చిన తీర్పు మేరకు మేము అధికారంలో ఉన్నాము. వారి మెహర్బానీతో లేము. మిత్రులు కిషన్ రెడ్డిగారు నవ్వుతున్నారు. వాళ్ల ప్రెసిడెంట్ ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాడు. అపోజిషన్ లీడర్‌గా ఉండడానికి అర్హత లేదు, మీరు కొత్త నాయకుడిని ఎన్నుకోండి, అసలు దేశంలోనే ఇటువంటి అపోజిషన్ లీడర్ లేడని స్పష్టంగా అప్పుడున్న మిత్రపక్షం ప్రెసిడెంట్ ఆఫ్ ది పార్టీ చెప్పడం జరిగింది. మేము పదే పదే ఏమి చెబుతూ వచ్చామో అదే వారు చెబుతున్నారు. ఈ విధంగా హౌస్‌ను డిస్టర్బ్ చేయడం మంచిది కాదు.

MR.SPEAKER: I request that both Members be named.

SRI K.LAXMINARAYANA: Mr. Speaker, Sir, I beg to move:

"That under sub-rule 3 of Rule 300 of the Assembly Rules, Sri N. Amarnath Reddy and Sri D. Ramesh of Telugu Desham Party be suspended from the service of the House for one day"

MR.SPEAKER: Motion moved: The question is:

"That under sub-rule 3 of Rule 300 of the Assembly Rules, Sri Amarnath Reddy and Sri D. Ramesh of Telugu Desham Party be suspended from the service of the House for one day"

(Pause)

Motion was adopted and Sri N. Amarnath Reddy and Sri D. Ramesh of Telugu Desham Party be suspended from the service of the House for one day"

I request that the suspended Members may please leave the House. Please cooperate with the Chair.

(Interruptions)

(At this juncture, as the suspended Members continued to disrupt the proceedings of the House, as per the directions of the Hon'ble Speaker, the Secretary, Legislature Secretariat summoned the marshals to take the suspended Members out of the House. Thus, the suspended Members were removed from the House)

MR.SPEAKER: Now, let us go to the Question Hour.

ఉ.8.40

8.40/grr

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) ః స్పీకర్ సార్, ఇంద్రసేనారెడ్డిగారు బయట అనేక రకాల స్టేట్‌మెంట్స్ ఇస్తారు. తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ వాయిదా తీర్మానానికి సంబంధించి ధర్నా చేస్తే మరి వాళ్లు ఎందుకు ఆవిధంగా మాట్లాడారో

నాకైతే అర్థం కాలేదు, మీకేమైనా అర్థం అయిందా అధ్యక్షా? ఈ సభతో సంబంధం లేనటువంటి బయటి వ్యక్తి మీద ఆరకంగా మాట్లాడడం సమంజసం కాదు. మేము తెలుగుదేశం పార్టీకి మిత్రపక్షంగా లేము. మేము తెలుగుదేశం పార్టీతో విభేదించి మొన్న మున్సిపల్ ఎలక్షన్స్‌లో పోటీ చేశాం . రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీకి, కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయ పార్టీగా భార తీయ జనతా పార్టీని నిర్మాణం చేస్తాం . ఆ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని మూడవ ప్రత్యామ్నాయ పార్టీగా నిర్మాణం చేసే దిశలో ప్రయత్నం చేస్తున్నామనే విషయాన్ని మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, మేము ఎందుకు ఆవిధంగా చెప్పామంటే, టిడిపి చెందిన ఇద్దరు సభ్యులు వచ్చి సిఎం గారు రాజీనామా చేయాలంటే దానికి నేను స్పష్టంగా చెప్పడం జరిగింది. ఒక పార్టీ ప్రెసిడెంటుగా , గతంలో తెలుగుదేశం పార్టీకి మిత్రపక్షంగా వుండి , ఆయన ఈవిధంగా కామెంటు చేశారు కాబట్టి దాన్ని చెప్పవలసిన అవసరం వుంది, చెప్పాను. I wish Kishan Reddy garu and BJP all the best. ముందు మూడు సీట్లు తెచ్చుకోండి, మిగతావి తర్వాత చూద్దాం .

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## విజయవాడ థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రంలో తుక్కు విక్రయం

Question No.3( 4768)

Sri Devineni Rajasekhar - Will the Minister for Information and Public Relations, Energy and Coal be pleased to state:

a) Whether it is a fact that vluable articles are being disposed off in the name of scrap in Thermal Power Station, Vijayawada;
b) if so, whether any enquiry has been conducted in this regard; and
c) if so, the details thereon?

**MINISTER FOR INFORMATION & PUBLIC RELATIONS(SRI MOHD. ALI SHABBIR)**

a) No Sir,
b) & c) Does not arise.

శ్రీ దేవినేని రాజశేఖర్ : ఇది విటిపిఎస్‌లో స్కామ్ అధ్యక్షా . అల్యూమినియం స్క్రాప్ అని చెప్పి దాంతోబాటు రాగి లాంటి వ్యాల్యుబుల్ థింగ్స్‌ను దొంగతనంగా బయటకు తరలిస్తున్నారు. స్క్రాప్‌ను ఐదు గంటల లోపు స్టోర్స్ నుంచి తీసుకెళ్లవలసి వుంటే ఐదు గంటల తర్వాత, మూసేసిన తర్వాత , స్టోర్స్‌ను తెరిచి అప్పటికపుడు వాల్యుబుల్ థింగ్స్‌ను కూడా స్క్రాప్ అని చెప్పి మొత్తం దోచుకెళ్లిన విషయం వాస్తవమేనా? అని అడుగుతున్నాను. వాళ్లను స్పాట్‌లో పట్టించారు, అక్కడ వున్నటువంటి సెక్యూ రిటీ గార్డులను సస్పెండ్ చేశారు, ఇన్‌స్పెక్టర్ స్థాయిలో వున్న వారిని సస్పెండ్ చేశారు. స్టోర్స్ అధికారి ఒకరికి నోటీసు ఇచ్చారు. సి.ఇ. వెళ్లి ఎంక్వైరీ చేశారు. ఎంక్వైరీ చేసిన తర్వాత అక్కడ వున్నటువంటి విషయం బట్టబయలైంది. కాని బోర్డుకు ఏమి వ్రాశారో తెలియదు. ఇంతవరకు బాధ్యులైన వారి మీద సరైన యాక్షన్ తీసుకోవడం లేదు. ఈవిధంగా విటిపిఎస్‌లో ఉండే వాల్యుబుల్ థింగ్స్ అన్నీ కూడా స్క్రాప్ అనే పేరుతో బయటకు పోతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా స్టోర్స్ సాయంత్రం ఐదు గంటలకే కట్టేయాలి, ఐదు గంటల తర్వాత అందరూ వెళ్లిపోయిన తర్వాత ఈవిధంగా జరుగుతోంది కాబట్టి ఏమి యాక్షన్ తీసుకుంటారో మంత్రిగారు చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయంలో కొంచెం వాస్తముంది. ఎం. ఎస్ .విశాల్ ట్రేడ ర్స్‌కు 26.4.2005 నాడు విజయవాడలో రూ. 6.36 లక్షల విలువైన 3.5 టన్నుల అల్యూమినియం కేబుల్ స్క్రాప్‌ను అమ్మిన విషయం వాస్తవం . కాని మేము చెప్పిన వస్తువులే గాకుండా వాటితో బాటు దొంగతనంగా అతను 0.8 టన్నుల కాపర్ ను కూడా లారీలో లోడు చేసుకోవడం జరిగింది. విషయాన్ని గమనించి అక్కడ వుండే సెక్యూరిటీ గార్డ్స్ పట్టుకున్నారు. లారీని సీజ్ చేశాం

చీఫ్ ఇంజినీరును ఎంక్వైరీ ఆఫీసర్‌గా వేశాం, ఎంక్వైరీ రిపోర్టు వచ్చిన తర్వాత ఎ.ఇ. కి షోకాజ్ నోటీసు ఇవ్వడం జరిగింది. 16 నాడు వీళ్లందరి మీదా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, స్టోర్స్ నుంచి ఏదైనా తీసుకోవాలంటే ఐదు గంటల లోపే తీసుకోవాలి. అయితే ఇవన్నీ కూడా ఐదు గంటల తర్వాతే జరుగుతున్నాయి. దాని మూలంగా విలువైన వస్తువులు బయటకు వెళుతున్నాయి. సాయంత్రం ఐదు గంటల తర్వాత తీసుకెళ్లడం అన్నది మీరు బ్యాన్ చేస్తే చాలా వరకు సేవ్ అవుతాం .

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, తప్పనిసరిగా దాన్ని పాటిస్తాం . కాంట్రాక్టర్ లారీ లోడు చేసుకున్న తర్వాత అది యార్డ్ నుండి బయటకు వెళ్లక ముందే యార్డు లోపలనే వాళ్లను సెక్యూరిటీ వాళ్లు పట్టుకోవడం జరిగింది. లారీ లోడు చేసేటపుడు అక్కడ వున్న ఆఫీసర్ నిర్లక్ష్యం వల్లే ఈ కార్యక్రమం జరిగింది, వారి మీద యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ షేక్ నాజర్ వలీ (విజయవాడ పశ్చిమ) : అధ్యక్షా, ఈ థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రంలోనే కాదు, అనేక ప్రభుత్వ సంస్థల్లో ఈవిధంగా జరుగుతోంది. వేస్ట్ మెటీరియల్, తుక్కు మెటీరియల్‌తోబాటు విలువైన సామగ్రిని ఈ కాంట్రాక్టర్లు తీసుకెళ్లడం జరుగుతోంది. అసలు అక్కడ సాయంత్రం ఐదు గంటలకల్లా కార్మికులందరూ బయటకు వెళ్లిపోతారు. ఆ టైములో లారీ లోడు చేసుకోవడంలో అక్కడ వున్న కొంత మంది పాత్ర తోడు అయింది కాబట్టే ఆవిధంగా జరిగింది. దాని మీద నిర్థిష్టమైన ఎంక్వైరీ వేసి బాధ్యులైన వారి మీద గట్టి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ సభ్యులకు ఆల్‌రెడీ చెప్పాను. టివిఎన్ . శ్రీనివాస్–ఎడిఇ, శ్రీ బి.రవి ప్రసాద్ అండ్ ఎ.ఇ. శ్రీ జి. రాములు లారీ చేసేటపుడు అక్కడ వుండాలి, కాని అక్కడ లేరు, కాబట్టి ఆవిధంగా జరిగిన మా వాస్తవం . మన యార్డు నుంచి బయటకు పోకముందే సెక్యూరిటి ఆఫీసర్స్ పట్టుకున్నారు కాబట్టి ఆ లోపల జరిగిన దాని విషయంపై ఎంక్వైరీ వేశాం . ఎంక్వైరీలో బాధ్యులైన వారి మీద డిపార్టుమెంటల్ యాక్షన్ తీసుకోమని రికమెండేషన్ కూడా వచ్చింది, యాక్షన్ తీసుకుంటున్నాం .

MR. SPEAKER : Question No.13(4418) is postponed at the request of the Member.

## వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు

ప్రశ్న నెం.20(4547)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల) – గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన వుందా?
ఆ) రాష్ట్రంలో ఏర్పాటు చేయదలచిన పాలిటెక్నిక్‌ల సంఖ్య ఎంత? వాటిని ఏఏ జిల్లాలలో ఏర్పాటు చేయడమవుతుంది?
ఇ) అట్టి కళాశాలలలో ప్రవేశపెడుతున్న కోర్సుల వివరాలేమిటి?
ఈ) అట్టి కళాశాలలలో చదువుతున్న విద్యార్థులకు కల్పించే ఉపాధి అవకాశాలు ఏమిటి?

**వ్యవసాయ శాఖా మంత్రి( శ్రీ ఎస్. రఘువీరారెడ్డి ) :**

అ) అవునండీ

ఆ) రాష్ట్రంలోని 12 జిల్లాలలో ఇప్పటికే 9 వ్యవసాయ, 6 వెటర్నరీ, ఒక మల్టీపర్పస్ పాలిటెక్నిక్ కళాశాల పని చేయడం ప్రారంభించాయి. మిగిలిన జిల్లాలలకు కాలక్రమంలో వర్తింపజేయడమవుతుంది.

ఇ) పాలిటెక్నికల్‌లలో ప్రవేశపెట్టే కోర్సులు స్థాన నిర్దేశంగా అవసరాల ఆధారంగా వుంటాయి.

ఈ) ఇప్పటికే ఈ కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులు వివిధ ప్రైవేటు/ప్రభుత్వ సంస్థలలో చేరడమైంది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి : నమస్కారం సార్. ఫస్ట్ క్వశ్చన్ – రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన వుందా? అని అడిగితే వుందని మంత్రిగారు చెప్పారు. కరెక్ట్, ఓ.కె.. ఇక రెండవ ప్రశ్న విషయానికి వస్తే – రాష్ట్రంలో ఏర్పాటు చేయదలచిన పాలిటెక్నిక్‌ల సంఖ్య ఎంత, వాటిని ఎక్కడెక్కడ ఏర్పాటు చేస్తారని అడిగాను. దీనికి సంబంధించి క్లారిటీ లేకుండా మిగతా విషయాలు చెప్పారు. వారికి ఫ్లూయన్సీ వుంది కాబట్టి అన్ని డిపార్టుమెంట్ల గురించి చెప్పగలుగుతారు, కాని నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. 12 జిల్లాలలో ఇప్పటికే 9 వ్యవసాయ, 6 వెటర్నరీ, ఒక మల్టీపర్పస్ పాలిటెక్నిక్ కళాశాల పని చేయడం ప్రారంభించాయి.

ఉ. 8.50

మిగిలిన జిల్లాలలో కాలక్రమేణా వర్తింప చేయడం జరుగుతుంది. నేను వెటర్నరీ పాలిటెక్నిక్స్ గురించి, మల్టీ పర్పస్ పాలిటెక్నిక్స్ గురించి అడగలేదు. వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలని చెప్పాను. ఎక్కడ ఎన్ని ఏర్పాటు చెశారు, ఏ ఏ జిల్లాలలో ఎన్ని ఏర్పాటు చేశారని అడుగుతున్నాను. మొదటి నుండి కూడా అగ్రికల్చర్ డిగ్రీ కాలేజీలు చాలా ఉన్నాయి. పర్టిక్యులర్‌గా అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీలు రాష్ట్రంలో ఎప్పుడు ప్రవేశపెట్టారు, ఎక్కడ ప్రవేశపెట్టారని నా క్వశ్చన్. మూడవవి అటువంటి కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి కోర్సులేవి అని అడిగాను. మినిస్టర్ గారు స్థాన నిర్దేశక అవసరాల ఆధారంగా అని అన్నారు. స్థాన నిర్దేశిక అవసరాలంటే అవి కోర్సులు కావు. అక్కడక్కడ పరిస్థితులను బట్టి అన్నారు. మాకు తెలియాలి కదా కోర్సులు ఏవి అని స్థాన నిర్దేశిక అన్నది పాయింట్ కాదు. ప్రత్యేకంగా పాలిటెక్నిక్ కాలేజీలలో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలీజీలలో కోర్సులు ఎటువంటివి ప్రవేశపెట్టారు అనేది నా పాయింట్. రెండవది, ఈ పాలిటెక్నిక్ కాలేజెస్‌లో, అగ్రికల్చర్ కాలేజెస్‌లో ఏ ఏ కోర్సులు ఏ ఏ కాలేజీలలో ఏర్పాటుచేశారు? ఎన్నో కాలేజీలు ఉంటాయి. దాంట్లో పర్టిక్యులర్‌గా కొన్ని కోర్సులు ఏర్పాటుచేశారు. ఆ కోర్సులు ఏమేమిటి? తమ నియోజకవర్గంలో కూడా ఏర్పాటు చేశారు.

మిస్టర్ స్పీకర్ : అది నియోజకవర్గం కాదు జిల్లా.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: మీరు రాష్ట్రం అంతా రిప్రజెంట్ చెయ్యవచ్చు. నిజామాబాద్ జిల్లా రుద్రూరులో ఒకటి ఉంది. దాంట్లో ఏ కోర్సును అట్లా వివిధ కళాశాలలు ఉన్నాయి. ఏ ఏ కళాశాలలో ఎటువంటి కోర్సులు అనేది మొదటి ప్రశ్న. ఈ కోర్సు డ్యూరేషన్ ఎంత? దానికి ఎంట్రన్స్ క్వాలిఫికేషన్ ఏమిటి? ఒకొక్క పాలిటెక్నిక్ కాలేజీలో ఎంత మంది స్టూడెంట్స్‌ను చేర్చుకుంటున్నారు? అలాగే మన ప్రభుత్వంలో అగ్రికల్చర్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాము కాబట్టి ఇందుకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం పెరగవలసిన అవసరం ఉంది కాబట్టి ప్రస్తుతం ప్రవేశపెట్టిన జిల్లాలలో కాకుండా మిగిలిన జిల్లాలలో ఎప్పటిలోగా

ఈ కోర్సులను ప్రవేశపెడతారని అడుగుతున్నాను. అట్టి కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కల్పించే ఉపాధి అవకాశాలు ఏమిటని నా ప్రశ్న. దానికి మినిస్టర్ గారు ఇప్పటికే కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు వివిధ ప్రైవేట్, ప్రభుత్వ సంస్థలలో చేర్చడం అయింది. ప్రైవేట్ అంటే దాని గురించి ఆలోచన చెయ్యవలసిన పని లేదు. వాళ్ల ఎఫిషీయెన్సీ బట్టి వాళ్లకు ఉద్యోగాలు వస్తాయి. మన రాష్ట్రంలో ఈ కోర్సు చేసిన వారికి ఎలాంటి ఉద్యోగాలు కల్పిస్తున్నారు? ఈ ఎడ్యుకేషనల్ ఇన్స్‌టిట్యూషన్స్ స్పెషల్లీ అగ్రికల్చర్, నాకు తెలిసిన ప్రకారంగా because I got National Award in Agriculture. అంతో ఇంతో కొంత నాలెడ్జ్ ఉంది. లిటిల్ నాలెడ్జ్ ఉంది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో అయిదు కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిసింది. ఈ ఎడ్యుకేషనల్ ఇన్స్‌టిట్యూషన్స్ ఫండ్స్ అలకేషన్‌లో సెపరేట్ గ్రాంట్‌ను, అట్లాగే వాటికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇప్పుడు పాలిటెక్నిక్ కాలేజెస్‌లో కనీసం యాభై ఎకరాల స్థలం ఉంటే కాని ఏర్పాటు చేయడానికి వీలు లేదు. కేవనం మన రాష్ట్రప్రభుత్వం దీనికి ఫైనాన్స్ కల్పించాలని ఉన్నాము కాబట్టి రిక్వైర్‌మెంట్స్‌ను మనం ఫుల్‌ఫిల్ చెయ్యగలుగుతున్నామా లేదా? ఈనాటి పరిస్థితులను బట్టి ప్రస్తుతం మన రాష్ట్రంలో కావచ్చు, దేశంలో కావచ్చు.... అగ్రికల్చర్ కంటే నాకు తెలిసినంతవరకు అదే ఫీల్డ్‌కు కనెక్టెడ్ అయినటువంటి హార్టికల్చర్‌కు ఇప్పుడు రెండింతలు, మూడింతలు ఆదాయం ఎక్కువ ఉంది. ఈ హార్టికల్చర్ కాలేజీలను ఏర్పాటు చెయ్యాలని, భవిష్యత్‌లో కేవలం టెక్నికల్ కోర్సులు కాకుండా డిగ్రీ కోర్సులు ఏర్పాటు చెయ్యాలని అడుగుతున్నాను. కాబట్టి హార్టికల్చర్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నారా, ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ జి. దేముడు (చింతపల్లి): అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు గత సంవత్సరం మా జిల్లాకు వచ్చారు అప్పుడు మా నియోజక వర్గంలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయమని ఒక మెమొరాండం ఇచ్చాము. గత సంవత్సరమే ఇస్తారనుకున్నాము. కాబట్టి చింతపల్లి నియోజకవర్గంలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఎప్పటిలోగా ఇస్తారని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, చల్లా రామకృష్ణారెడ్డి గారు ఫిష్ పండిట్. ఇప్పుడు గంటవరకు ఆయన వదలడని అనుకుంటున్నాను. పది అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీలు పాలెం, మహబూబ్‌నగర్‌లోజగిత్యాల, కరీంనగర్‌లో, మార్టేరు, తూర్పుగోదావరిలో, అనకాపల్లి, విశాఖపట్నంలో పెట్టాము. రామచంద్రాపురం, తూర్పుగోదావరిలో మల్టీపర్పస్ పాలిటెక్నిక్ ప్రత్యేకంగా హార్టికల్చర్ పాలిటెక్నిక్ కూడా ఉంది. అదిలాబాద్‌లో హార్టికల్చర్ పాలిటెక్నిక్, పొదలపూరు, నెల్లురు లో, రెడ్డిపల్లి, అనంతపూర్ లో , ఊతపూరు, కడపలో , రుద్రూరు, నిజామాబాద్‌లో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీలున్నాయి. రుద్రూరులో ప్రత్యేకంగా సీడ్ టెక్నాలజీ ఉంది. మొట్టమొదటి అగ్రికల్చర్ పాలిటెక్నిక్ 1989లో ప్రారంభం అయింది. ఇవి మొత్తం పది ఉంటే, గత సంవత్సరం నాలుగు ప్రారంభించాము. మొత్తం ఈ పాలిటెక్నిక్ కళాశాలలో, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో 220 మంది, సీడ్ టెక్నాలజిలో 20 మంది, పౌల్ట్రీలో 20 మంది, హార్టికల్చర్‌లో 40 మంది, ఎనిమల్ హస్బెండ్రీలో 120 మంది ఉన్నారు. అలాగే వీళ్లకు ఉద్యోగావకాశాల గురించి అడిగారు. ఎ.ఇ.ఒలుగా ఉన్న 491 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. అన్ని జిల్లాలలో రిక్రూట్‌మెంట్ అయ్యింది. అదే విధంగా హార్టికల్చర్ కాలేజీల గురించి అడిగారు. ఒక మూడు హార్టికల్చర్ కాలేజీలలో కోర్సులు రైట్ నౌ ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా ఇంట్రస్ట్‌గా ఉన్నారు. హార్టికల్చర్ కాలేజీలు పెట్టాలి, తెలంగాణా, ఆంధ్రా అదే విధంగా రాయలసీమ ప్రాంతంలో ఏర్పాటు చెయ్యాలనే ప్రపోజల్స్ ఖచ్చితంగా కన్సిడరేషన్‌కి తీసుకుంటాము.
ఉ.9.00

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అదే విధంగా మిగిలిన అన్ని జిల్లాల్లో ప్రతి జిల్లాలో కనీసం ఒక పాలిటెక్నిక్ కాలేజి ఉండాలని ఈ ప్రభుత్వం భావిస్తుంది. దేవుడు గారు అడుగుతున్నారు ముఖ్యమంత్రిగారు అక్కడ హామీ ఇచ్చారని. ఆ విషయం నాకు తెలియదు. ఒకవేళ ముఖ్యమంత్రిగారు ఏమైనా చెప్పి ఉంటే we will get it examine it.

శ్రీ నోముల నర్సింహయ్యః మంత్రిగారు ఇప్పటిదాకా సాగదీసుకుంటూ సమధానాన్ని ఇచ్చారు. వారనుకుంటున్నారు చాలా క్లుప్తంగా ఉందని . అటూ ఇటూ త్రిప్పి అంతా చెప్పినట్లుగా కనిపిస్తుంది. నేను తమరిద్వారా కోరేదేమంటే ఇప్పటికే అగ్రికల్చర్ ఆఫీసర్స్ లేరు. మీరు తీసివేసిన తరువాత మండలానికి వ్యవసాయ విస్తరణాధికారులు లేరు. కనీసం ఈ కళాశాలలైనా సర్ విస్తారంగా పెట్టడంవల్ల ఉపయోగం జరుగుతుంది . గత ప్రభుత్వానికి ప్రయారిటీ లేదని మంత్రిగారు ఎప్పుడూ చెబుతుండేవారు. యాభై ఎకరాల సారవంతమైన భూమి ఉందని, మీరు హార్టికల్చర్ డెవలప్ చేయడానికి పెట్టమని పదే పెదే వినతిపత్రాలు ఇచ్చినా మంత్రిగారు బుట్టదాఖలు చేస్తున్నారు. నకిరేకల్ దగ్గర నిమ్మ ఉత్పత్తిలో తెలంగాణా జిల్లాలలో మొట్టమొదటిగా ఉంది . అక్కడ కనీసం హార్టికల్చర్‌కు సంబంధించిన వారెవ్వరూ రాసేరారు. పౌల్ట్రీకంటే హీనంగా ఉంది. అందుకని కనీసం ఒక కళాశాలనైనా పెడితే చదువుకున్నవారు వారి పని వారు చేసుకోవడానికి వీలుంటుంది. ఆ ఆలోచన లేదు మంత్రిగారికి. దయచేసి ప్రభుత్వం మారి రెండు సంవత్సరాలు అయిపోయింది. మంత్రిగారు మద్రాసు పోయి ప్లాంట్స్ చూసి వచ్చారు. వాటి వయస్సు రెండేళ్లు అయిపోయింది. మూడేళ్ల తరువాత మాయమైపోతాయి. ఆ రకమైన విద్యాబోధన జరగడంవల్ల సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ఏర్పడుతుంది. మనదేశంలో నూటికి ఎనభై శాతం వ్యవసాయంమీద ఆధారపడి ఉన్నారు. మంత్రిగారు అటువైపు పరిశీలనచేసి, ప్రయత్నించి నకిరేకల్ మూసీ ప్రాజెక్టులో 50 ఎకరాల సారవంతమైన భూమిని మీరు ఇప్పించడానికి వీలుందా, లేదా, ఎగ్జామిన్ చేస్తారా, లేదా అని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ జలగం వెంకట్రావు (సత్తుపల్లి)ః అధ్యక్షా, మన రాష్ట్రంలో జరుగుతున్న హార్టికల్చర్ మిషన్‌ద్వారా కేంద్ర ప్రభుత్వంతో మన రాష్ట్ర ప్రభుత్వం రెండువందల కోట్ల రూపాయల సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకొంటున్నారు. ఎడ్యుకేషన్ తరువాత వ్యవసాయంమీద చాలా ఖర్చు పెడుతున్నారు. దీనిలోనూ హార్టీకల్చర్ మిషన్‌ద్వారా అశ్వారావుపేట ప్రాంతంలోని అగ్రికల్చర్ కాలేజీని హార్టికల్చర్ కాలేజీగా అప్‌గ్రేడ్ చేయాలని, ఒక యూనివర్సిటి కావాలని ముఖ్యమంత్రిగారితో మాట్లాడడం జరిగింది. వారు కూడా బాగా స్పందించారు. తప్పనిసరిగా చేస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు. దాని మీద మంత్రిగారిని సమాధానం కోరుతున్నాను.

శ్రీ శిల్పా మోహనరెడ్డి (నంద్యాల)ః అధక్షా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం వ్యవసాయ రంగానికి ఇస్తున్నది. అలాంటి పరిస్థితులలో అంతకు ముందు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఉన్నప్పుడు పాలిటెక్నిక్ కాలేజీలు గానీ, హార్టికల్చర్‌కు సంబంధించినవి గాని చాలా తక్కువగా ఉన్నాయి. తరువాత రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత 9 పాలిటెక్నిక్ కాలేజీలను ఓపెన్ చేయడం జరిగింది. ముఖ్యంగా రాయలసీమలో ఈ రోజువరకు కర్నూలులోగాని, చిత్తూరులోగాని అగ్రికల్చర్ పాలిటెక్నిక్స్ లేవు. కావున ఇక్కడ పాలిటెక్నిక్స్ ఏర్పాటుచేయవలసిన అవసరం చాలా ఎక్కువగా ఉంది. వ్యవసాయానికి సంబంధించినవి గాని, హార్టికల్చర్‌కు సంబధిరిచినవి గాని ఎన్నో వసతులు అక్కడ ఉన్నాయి కాబట్టి తప్పకుండా ఏర్పాటుచేయమని మీద్వారా కోరుతున్నాను. అదే విధంగా కళాశాలలో ఈరోజు చదువుకున్న విద్యార్థులు చాలా మంది ఉన్నారు. ఎక్కడికక్కడ సీట్లు రాక ఉద్యోగాలు లేక నిరుద్యోగ యువత చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నారు . కానీ పాలిటెక్నిక్ విద్యార్థులకు నూటికి నూరు శాతం ప్రభుత్వంలోకానీ, ప్రైవేట్‌లోగానీ ఉన్నాయి. కావున ఈ కాలేజీలలో సీట్ల సంఖ్యను పెంచాల్సిన ఆవశ్యకత ఉందని మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. పాలిటెక్నిక్స్ ఏర్పాటుచేస్తున్నారే కానీ, వాటిలో కనీస వసతులు ఎందుకు ఏర్పాటు చేయడంలోదో నాకు అర్థం కావడం లేదు. కనీస వసతులు పూర్తి స్థాయిలో తీసుకరావాల్సిన అవసరం ఉంది అదే విధంగా అగ్రికల్చర్ పాలిటెక్నిక్ చేసినవారికి ఉద్యోగావకాశాలు ఉన్నాయి కాబట్టి అవకాశం కల్పించాలి తప్పకుండా సీట్ల సంఖ్యను పెంచాలి అటు పెస్టిసైడ్స్‌లోగాని, ఫెర్టిలైజర్స్‌లోగాని విపరీతంగా ఉన్నాయి. ఈ రోజు డిమాండ్ అంతగా ఉంది. వెటర్నరీ యూనివర్సిటీ ఏ రాష్ట్రంలో ఎక్కడా లేదు. అటువంటిదానిని రాయలసీమలో ఏర్పాటుచేశారు. రాష్ట్రం మొత్తంలో వెటర్నరీ కాలేజీలు ఏర్పాటుచేసే అవకాశం పరిశీలించమని కోరుతున్నాను. అదే విధంగా ఈ రోజు ''పొలం-బడి'' అంటున్నాము. విత్తన గ్రామాలు అంటున్నాము. సాయిల్ టెస్టింట్ అంటున్నాము. అలాంటి కనీస

వసతులు ఏర్పాటు చేయడానికి అగ్రికల్చర్ ఆఫీసర్లు చాలా తక్కువ స్థాయిలో ఉన్నారు. వీరికైనా అన్ని వసతులు కల్పించి సీట్ల సంఖ్యను పెంచి ఉపాధి కల్పంచవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకరరావు (బుగ్గారం ): మిత్రులు నరసింహయ్యగారు మాట్లాడుతూ మంత్రిగారు ఇటు ప్రక్క ఉన్నప్పుడు ఒంటి కాలిమీద నిలబడి మాట్లాడారని చెప్పారు. నేనైతే చూడలేదు. నేను అప్పుడు ఆయన వెనుకనే ఉన్నాను. రెండుకాళ్ల మీద నిలబడి మాట్లాడారు. అధ్యక్షా, మైజ్ రీసెర్చ్ స్టేషన్ కరీంనగర్‌లో ఉంది. సరైన పద్ధతిలో ఫంక్షన్ చేయడంలేదు. దానికి సంబంధించిన అధికారులు రాజేంద్రనగర్‌నుండి అక్కడికి వెళ్లి ఇక్కడ జీతాలు తీసుకుంటున్నారు. డిప్యుటేషన్ మీద పనిచేస్తున్నారు. ఈ విషయం మంత్రిగారిని పరిశీలించమని కోరుతున్నాను. మా నియోజకవర్గంలో మొత్తం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీరు పారుతుంది. మా దగ్గర మామిడి తోటలున్నాయి. హార్టికల్చర్‌కు సంబంధించిన అధికారుల దగ్గర నాలెడ్జి లేదు. మన ముఖ్యమంత్రిగారు గోదావరిఖని వచ్చినప్పుడు అధికారులను నిమ్మ పంట ఎన్నాళ్లు అని అడిగితే మూడు మాసాలు అని చెప్పారు.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, నోముల నరసింహయ్యగారు క్రొత్త పాలిటెక్నిక్ కాలేజీల గురించి అడిగారు. నేను ఇదివరకే వివరంగా చెప్పాను. మూడు హార్టీకల్చరల్ కాలేజీలు రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో ప్రారంభించే ఆలోచనలో ఉన్నాము. ముఖ్యమంత్రిగారు పూర్తి ఇంటరెస్ట్‌తో ఉన్నారు. మరి వారు చెప్పినట్లు మూసీ కాలువ ప్రక్కనే మంచి ఫెర్టైల్ ల్యాండ్ రీసెర్చ్ స్టేషన్‌కు ఇస్తామన్నారు. వారిచ్చినటువంటి రెప్రజెంటేషన్‌ను నేను యూనివర్సిటీకి పంపించాను. జలగం వెంకటరావుగారు హార్టికల్చర్ యూనివర్సిటీ ఏదైనా పెట్టేటువంటి ప్రతిపాదన ఉందా అని అడిగారు. అదే విధంగా హార్టికల్చర్ కాలేజీలు లేవు. దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫ్యాకల్టీ కూడా లేదు. హార్టికల్చర్ కాలేజీలు ఎస్టాబ్లిష్ చేసుకున్న తరువాత భవిష్యత్తులో అటువంటివి ఏర్పాటుచేయడానికి ప్రయత్నం చేయవచ్చు. శ్రీ మోహనరెడ్డిగారు ఇటువంటి కాలేజీలు కర్నూలులో, చిత్తూరులో లేవంటున్నారు కానీ ఆల్రెడీ అక్కడ కాలేజీలు ఉన్నాయి. అగ్రికల్చర్ కాలేజీల విషయంలో మిగిలిన జిల్లాలను పరిశీలించేటప్పుడు అవి కూడా కన్సిడర్ చేస్తాము. ఈరోజు అగ్రికల్చర్ పాలిటెక్నిక్ చదువుకొన్న నిరుద్యోగి ఒక్కరు కూడా లేరు. హాట్‌కేక్‌ల మాదిరిగా వారికిఉద్యోగాలు వస్తున్నాయి. సీట్లు పెంచాలని కూడా అడిగారు. వచ్చే అకడమిక్ ఇయర్‌లో సీట్లు పెంచే ప్రయత్నం చేస్తాం . అదే విధంగా మోహనరెడ్డిగారు ప్రైవేట్‌గా పెట్టడానికి ఎవరైనా ముందుకు వస్తున్నారా అని అడిగారు. ఇదివరకు రామానాయుడుగారు ఒకటి పెట్టాలని అప్లికేషన్ పెట్టారు. కానీ టెక్నికల్ ప్రాబ్లమ్స్‌వల్ల యూనివర్సిటీ స్పాన్సర్ చేసే అధికారం లేదు. ఐసిఏఆర్ వాళ్లు పర్మిషన్ ఇవ్వాలి అంటున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలను అలోచన చేస్తున్నాము. కేంద్రప్రభుత్వం అటువంటిది ఏమైనా పర్మిషన్ ఇవ్వడానికి అవకాశం ఉన్నప్పుడు I will constitute. యూనివర్సిటీవారితో ఆ కమిటీ కాన్‌స్టిట్యూట్ చేసే అవకాశాలు కూడా పరిశీలిస్తున్నాము. గౌరవనీయులు రత్నాకరరావుగారు చెబుతున్నారు చాలా ఖాళీలున్నాయని. వారు చెప్పింది వాస్తవం . సుమారు 600 ఖాళీలున్నాయి పది, పన్నెండు సంవత్సరాలనుండి రిక్రూట్‌మెంట్ జరగలేదు. మొన్ననే ముఖ్యమంత్రిగారు ఫైల్ కూడా క్లియర్ చేశారు. నోటిఫికేషన్ కూడా మొన్న నే ఇవ్వడం జరిగింది. ఓ నెల, నెలన్నరలోపల యూనివర్సిటీలో ఉన్న ఖాళీలన్నీ కూడా భర్తీ చేస్తాం .

ఉ.9.10

నెల, నెలన్నర లోపు యూనివర్సిటీలో ఉన్న ఖాళీలను పూర్తి చేస్తాము.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు కొన్నింటికి సమాధానం ఇచ్చారు. అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీల గురించి స్పెసిఫిక్‌గా ఆన్సర్ రాలేదు. ఒక వేళ మంత్రి గారి దగ్గర ఆన్సర్ లేకపోతే నేను చెబుతాను. కాని, నేను చెప్పకూడదు. చెబితే బాగుండదు. అందులో అగ్రికల్చర్, హార్టికల్చర్‌తోబాటుగా సీడ్ టెక్నాలజీ కూడా ఉంది. అట్లాగే అగ్రికల్చర్ ఇంజనీరింగ్, సాయిల్ టెస్ట్స్ విభాగాలు ఉన్నాయి. నాకు తెలిసినంతవరకు మన రాష్ట్రంలో ఉన్నటువంటి జిల్లాలలో సాయిల్ నేచుర్ ఒకొక్క రకంగా

ఉంటుంది. ఉదాహరణకు నా నియోజకవర్గంలో బెంగాల్ గ్రాం బాగా పండుతుంది. డోన్‌లో శెనగబాగా పండదు. ఇరిగేషన్‌కు, అగ్రికల్చర్‌కు ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తున్నాము కాబట్టి, సాయిల్ నేచర్‌ను ప్రతి జిల్లాలో, జిల్లాలో విడివిడిగా నియోజక వర్గ స్థాయి నుండైనా, తాలుకా స్థాయి నుండైనా లేదా అసిస్టెంట్ డైరెక్టర్, పరిధిలో సాయిల్ నేచర్........

అధ్యక్షా, బ్లాక్ కాటన్ సాయిల్‌లో ఒకటి పండుతుంది, క్లే సాయిల్‌లో ఒకటి పండుతుంది. ఇలా అనేక రకాల సాయిల్స్‌లో అనేక పంటలు పండుతాయి. రైతులకు వాళ్ల ఊళ్లలో ఉండే సాయిల్ నేచర్ ఎలాంటిది, ఆ సాయిల్ లోఎలాంటి క్రాప్ పండుతుంది, ఆ క్రాప్‌కు ఎటువంటి ఫెర్టిలైజర్స్ వెయ్యాలో, వాటిని సాయిల్ టెస్ట్ చేసి ఈ పంట వేసుకుంటే, ఎక్కువ దిగుబడి వస్తుంది, అత్యంత లాభం వస్తుంది అనేటట్లు ఇవన్నీ తప్పని సరిగా కన్సిడరేషన్ లోకి తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఎన్ని సంవత్సరాల కోర్సని చెప్పలేదు, అదే విధంగా దాని ఎంట్రన్స్‌కు క్వాలిఫికేషన్ ఏమిటని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, పాలిటెక్నిక్ కాలేజీలలో, ఎంటమాలజీ, పాతాలజీ, అగ్రికల్చర్ ఇంజనీరింగ్, సాయిల్ సైన్స్, సీడ్ టెక్నాలజీ, ఎక్స్‌టెన్షన్ ఇంజనీరింగ్ ఇవి ఉన్నాయి. సాయిస్ సీడ్స్‌కి సంబంధించి ప్రభుత్వం కూడా చాలా ముఖ్యమని బావిస్తోంది. రైతు చైతన్య యాత్రలు ఏప్రిల్ రెండవ తేదీ నుండి ఇరవై తేదీ వరకు జరుగుతాయి. యాభై వేల గ్రామలకు వ్యసాయాధికారులు వెళ్తారు. ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాము. 5 లక్షల సాయిల్ టెస్టులు జరగాలని చెప్పాము. అదే విధంగా సాయిల్ హెల్త్ కార్డ్స్ రైతులకు ఇవ్వడం జరిగింది. పది వేల సాయిల్ టెస్టింగ్ కిడ్స్ రైతులకు, రైతు మిత్ర గ్రూపులకు సాయిల్ టెస్ట్స్ చేసే ఎక్విప్‌మెంట్స్ వాళ్లకు సరఫరా చేస్తున్నాము. ప్రతి జిల్లాలలో సాయిల్ టెస్ట్ లాబ్స్ స్ట్రెంగ్తెన్ చేశాము. మొన్ననే నాలుగు కోట్ల రూపాయలు దానికోసం నిధులు కేటాయించాము. ఇది రెండు సంవత్సరాల కోర్సు. దీనికి బేసిక్ క్వాలిఫికేషన్ పదవ తరగతి. దీనికి ఎంట్రన్స్ ఎగ్జామ్ లేదు. ఎవరికైతే హయ్యస్ట్ మార్క్స్ వస్తాయో, రిజర్వేషన్ ప్రకారం వాళ్లకు సీట్లు ఇవ్వడం జరుగుతుంది.

## ‘‘జలశ్రీ’’ సాగు పద్ధతి

ప్రశ్న నెం.12(4752)

శ్రీ వంశీకృష్ణ (అచ్చంపేట) - గౌరవనీయులైన వ్యవసాయశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రాష్ట్రంలో శ్రీవరి కాకుండా కర్నాటక రాష్ట్రంలో పాటించిన నూతన సాగు పద్ధతి జలశ్రీని ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వంవద్ద ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా?

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**వ్యవశాయశాఖామంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి):**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వంశీ కృష్ణ: అధ్యక్షా, శ్రీవరి సాగు అంటే సిస్టమిక్ రైట్ కల్టివేషన్ . ఇది సరైన పద్ధతి. దానిలోనే జలశ్రీ అనే పద్ధతిని అనుసరిస్తున్నారు. దీనికి దానికి డిఫరెన్స్ ఏమిటంటే, వాటర్ కన్సెంప్షన్ బాగా తగ్గుతుంది. ఈ శ్రీ పద్ధతిలో నార్మల్‌గా వాడుకుంటున్నటువంటి నీళ్ల కంటే యాభై శాతం నీటి వాడకం తగ్గుతుంది. జలశ్రీ విషయానికి వస్తే డెబ్బై అయిదు శాతం వాడకం తగ్గుతుంది. శ్రీ వరి సాగలో 8 రోజులలో నారుమళ్లను తీసి వాడుకుంటాము, దీంట్లో అయితే 48 గంటలు వరిని నానబెటి, దానికంటే ముందు నారుమళ్లలో నీటిని పోసి, మొలకలు ఏవైతే వస్తాయో, వాటిని తీసేసిన తరువాత సదును చేసుకొని వెయ్యాలి. అప్పుడు నీటి వాడకం బాగా తగ్గుతుంది. కర్నాటకలో అనుసరిస్తున్న జలశ్రీ పద్ధతిని సాగు చెయ్యడం లేదని అంటున్నారు. మెట్ట ప్రాంతంలో నీటి ఇబ్బంది ఉన్నటు వంటి ప్రాంతంలో జలశ్రీ పద్ధతిని ప్రవేశపెట్టినట్లయితే నీటి వాడకం బాగా తగ్గుతుంది. ఈల్డ్ వరి సాగుకు ఈక్వల్‌గా వస్తుందని మనవి చేస్తూ అది ప్రవేశపెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. గోవింద్ నాయక్ (ఖానాపూర్): అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. మంత్రి గారు ఆన్సర్‌కి ప్రిపేర్ కావాలని కోరుతున్నాను. శ్రీవరి సాగు మన రాష్ట్రంలో, జలశ్రీ సాగు కర్నాటకలో నీటి వల్ల రైతులకు లాభం జరుగుతుంది అంటున్నారు. దానికి, దీనికి తేడా ఏమిటి, వీటిలో ఏది మెరుగైనది. మన రాష్ట్రంలో డ్రిప్‌కి 90 శాతం సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుంది. ఈ సబ్సిడీతో బత్తాయి చెట్లు సాగు చేసుకుంటే ఎనబై వేల నుండి లక్ష రూపాయల ఆదాయం వస్తుంది. అదే విధంగా అరటి సాగు చేసుకుంటే ఎనభై వేల నుండి లక్ష రూపాయల ఆదాయం వస్తుంది. ఆ విధంగా లాభం చెయ్యడానికి ప్రభుత్వం పూనుకుంటుందా?

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, మన రాష్ట్రంలో శ్రీవరి సాగుకు సంబంధించి ఈ మధ్యకాలంలో విస్తృత ప్రచారం చేస్తుందని ప్రభుత్వం చెబుతుంది. శ్రీవరిసాగుకు సంబంధించి చాలా మందికి తెలియదు. అసలు మాకే తెలియదు , వాళ్లకేమి తెలుస్తుంది. కర్ణాటక జలశ్రీకి సంబంధించి మన వ్యవసాయాధికారులు దానిపైన స్టడీ చేసి వచ్చారా? అవగాహన ఉందా? మన ప్రభుత్వం ఆ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఆలోచిస్తుందా? శ్రీవరి సాగుకు సంబంధించి మన రాష్ట్రంలో విస్తృతంగా ప్రచారం చెయ్యడానికి ఎన్ని ప్రదర్శనలు ఇచ్చారు. ఇంకా విస్తృతంగా ప్రచారం చెయ్యడానికి ఇంకా చర్యలేమైనా తీసుకుంటారా అని అడుగుతున్నాను.

ఉ.9.20

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ) : అధ్యక్షా, శ్రీవరి సాగు అనేది మా జిల్లాలో ముఖ్యంగా నా నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో రైతులు పెట్టడం జరిగింది. నేను స్వయంగా వెళ్లి చూశాను. మంత్రిగారు కూడా చూసి వస్తానని టైమ్ ఇచ్చారు కాని రాలేదు. శ్రీవరి సాగు వల్ల నీరు, కరెంట్ ఆదా అవుతుంది. రెండవది ఏమిటంటే, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చే పరిస్థితి ఉంది. అక్కడ వచ్చింది కూడా. అంతేకాకుండా తక్కువ రోజుల్లో పంట చేతికి వచ్చే పరిస్థితి ఉంది. నారుమళ్ల అవసరం లేకుండానే డైరక్టుగా ధాన్యాన్ని మనం చల్లినట్లయితే అది తొందరగా రావడానికి అవకాశం ఉంది. దీనివల్ల చాలా ఉపయోగాలున్నాయి. మా దగ్గర ఉత్తమకుమార్ రెడ్డి అనే రైతు కొత్త ప్రయోగం చేశాడు. కొత్త పరికరం కూడా తయారుచేశాడు. దాని ద్వారా మంచి ఫలితాలు వచ్చాయి. అలాంటి రైతుల్ని మీరు ప్రోత్సహించి, సబ్సిడీ ఇచ్చి రైతుల్ని చైతన్యపరచాలి. ఇంకా చాల మంది రైతులకు శ్రీవరి సాగు అంటే తెలియదు. కాబట్టి రైతుల్ని శ్రీవరిసాగు కాని జలశ్రీ విషయంలో ఎడ్యుకేట్ చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకునే ప్రయత్నం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ): అధ్యక్షా, ఇప్పుడు శ్రీవరిసాగు, జలశ్రీ పద్ధతుల మీద చర్చ జరుగుతోంది. ఈ పద్ధతుల్లో వ్యవసాయం చేసినట్లయితే నీటి వినియోగం చాలా తక్కువై, నీళ్లు ఆదా అవుతాయి అనుకుంటే, ప్రాజక్టుల కింద ముఖ్యంగా కృష్ణా, గోదావరి డెల్టాల్లో ముందుగా దీనిని అమలు చేస్తే, నీళ్లు బాగా మిగులుతాయి, ఆ నీటిని మెట్ట ప్రాంతాలకు తరలించడానికి వెసులుబాటు కల్గుతుంది. రెండవది, వ్యవసాయ శాఖ మంత్రిగారు ఈ మధ్యనే ఒక మాట అన్నారు. బోర్లు,

బావుల కింద వరి సాగు పూర్తిగా బంద్ చేయాలన్నారు. బోర్లు కింద, బావుల కింద వరి సాగు చేయాలని మాకేమి సంతోషం కాదు, కోరిక లేదు. కాని తెలంగాణ ప్రాంతంలో, బహుశా రాయలసీమలో కూడా ఉండి ఉండవచ్చు, చౌడ నేలలుంటాయి. ఒండ్రు నేలలు ఉంటాయి. ఈ నేలల్లో వరి తప్ప ఇంకొక పంట అసలు పండదు. కాబట్టి మీరు అలా వరి సాగు బంద్ చేయమంటే, తెలంగాణలో ప్రతి గ్రామంలో రైతులు దెబ్బతింటారు. కాబట్టి ఈ విషయంలో మంత్రిగారు పునరాలోచన చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, డా.వంశీకృష్ణగారు జలశ్రీ సాగు విధానం గురించి చెప్పారు. అటువంటి విధానం కర్ణాటకలో ఉందేమో పరిశీలించవలసిందిగా మా అధికారుల్ని అక్కడకు పంపడం జరిగింది. అయితే అక్కడ అటువంటి విధానం లేదు. అక్కడ కూడా శ్రీవరిసాగు విధానాన్నే అవలంభిస్తున్నారు. శ్రీలంకలోని మడగాస్కర్‌లో 1980లో శ్రీవరి సాగును మొదలుపెట్టారు. అది అక్కడ బాగా successful గా జరుగుతోంది. అదే విధానాన్ని మన రాష్ట్రంలో గూడా గత మూడు సంవత్సరాలుగా యూనివర్సిటీ వాళ్లు experiments చేసి ధృవీకరించారు. బాగా success అయింది. దాదాపు 11,200 demonstration plots అంటే ఒక్కొక్క demonstration plotలో ఒకటి, రెండు ఎకరాల కంటే తక్కువ కాకుండా పెట్టడం జరిగింది. 11,200 గ్రామాల్లో శ్రీవరి సాగును స్టార్ట్ చేయడం జరిగింది. దానికి కావలసినటువంటి కోలా వీడర్ అంటే కలుపు తీసే మార్కర్‌ను దాదాపు రూ.2 వేల విలువ చేసే పరికరాన్ని ఫ్రీగానే ప్రభుత్వం రైతులకు ఇవ్వడం జరుగుతోంది. రైతులు కూడా చాలా ఉత్సాహంగా ఉన్నారు. శ్రీవరిసాగు అంటే ఇదేదో ఒక వరి వంగడం అనే భావన ఉంది. ఈ విషయమై రైతాంగానికి ఇంకా అవగాహన రాలేదని గౌ.సభ్యులు చెపుతున్నారు. I totally agree with them. శ్రీవరిసాగు అనేది వంగడం కాదు, ఒక విధానం మాత్రమే. శ్రీవరిసాగు విషయానికి సంబంధించి ఒకటి, రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. సాధారణ వరిసాగు చేసినట్లయితే ఎకరానికి 48 లక్షల లీటర్ల నీళ్లు అవసరమవుతుంది. అదే శ్రీవరి సాగు పద్ధతిలో అయితే 33 లక్షల లీటర్ల నీళ్లు అవసరమవుతుంది. Yield కూడా దాదాపు 750 కిలోలు ఎక్కువగా వస్తుంది. That means, 31 శాతం yield ఎక్కువగా నమోదు అవుతున్నది. Cost of cultivation కూడా దాదాపు సమానంగా ఉంది. అయితే శ్రీవరిసాగులో రూ.500 తక్కువగా ఖర్చవుతోంది. ప్రాఫిట్ తీసుకున్నట్లయితే, నార్మల్‌గా చేసే దాంట్లో 5 వేల రూ.లు నికరంగా రైతులకు మిగిలితే ఎకరానికి, శ్రీవరిసాగులో 9 వేల రూ.లు పైగా రైతుకు ఖచ్చితంగా మిగులుతుంది అనే విషయాన్ని ఇక్కడ మనం గమనించాలి.

గోవింద్ నాయక్‌గారు ఈ ప్రశ్నతో సంబంధం లేకపోయినప్పటికీ, డ్రిప్ ఇరిగేషన్ గురించి చెప్పారు. దీని గురించి నేను ఇదివరలో చెప్పాను. లాస్ట్ టైమ్ కూడా అసెంబ్లీలో చెప్పడం జరిగింది. వచ్చే సంవత్సరానికి దాదాపు మూడు లక్షల ఎకరాల్లో డ్రిప్ ఇరిగేషన్, Sprinkler irrigation ఇవ్వడానికి తయారుగా ఉన్నాము. మరి వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ, శ్రీవరి సాగు విధానం గురించి మాకే తెలియదన్నారు. I totally agree with him. రైతు చైతన్యయాత్రల్లో శ్రీవరిసాగు విధానం గురించి ప్రత్యేకంగా ప్రచారం చేస్తున్నాము. సి.డి.లు పంపిణీ చేస్తున్నాము, కరపత్రాలు పంపిణీ చేస్తున్నాము. అంతేకాకుండా, వచ్చే ఖరీఫ్‌కు 20 వేల demonstration plots అంటే 20 వేల గ్రామాల్లో వీటన్నింటిని ఇవ్వాలనుకుంటున్నాము. నేను కూడా ఎమ్.ఎల్.ఏ.లతో రిక్వెస్టు చేస్తున్నాను రైతు చైతన్యయాత్రల్లో దయచేసి మీరందరూ కూడా పార్టిసిపేట్ చేయండి. తద్వారా మీ నుండి రైతులు ఎక్కువగా తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. సత్యనారాయణరెడ్డిగారు చెప్పారు-బోరు బావుల కింద, బావుల కింద మీరు వరి వేయవద్దని అంటున్నారు అని. ఖరీఫ్‌లో వద్దని మేము అనడం లేదు. రబీలో మటుకు బోర్లు, బావుల కింద వరి వద్దు. దానికి మీరందరూ సహకరించాలి. కారణం, భూగర్భజలాలు విపరీతంగా పడిపోతున్నాయి. 20 సంవత్సరాల కిందట 20 అడుగుల్లో ఉన్న భూగర్భ జలాలు ఈనాడు 800 అడుగులకు పడిపోయింది. 800 అడుగుల లోతు నుండి నీళ్లు తీసుకుని వరి సాగు చేయడం న్యాయం కాదు. అందుకే, వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేయమని రైతాంగాన్ని కోరుతున్నాము. అధ్యక్షా, మేమంటే గిట్టని వారు, డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అంటే గిట్టని వారు, మా ప్రభుత్వం అటే గిట్టని వారు వ్యతిరేకంగా అనేక ప్రయత్నాలు చేసినా, ఆటంకాలు కల్పించినా, రైతులు అంతగా పట్టించుకోలేదు. వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. రబీలో బోర్లు,

బావుల కింద 12 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తుంటే నార్మల్‌గా, ఇప్పుడు 7 లక్షల ఎకరాల్లో మాత్రమే చేశారు. 5 లక్షల ఎకరాల్లో diversification కూడా జరిగింది. నేను స్పష్టంగా చెపుతున్నాను--బోర్లు, బావుల కింద కొన్ని తప్పనిసరి పరిస్థితుల్లో అంటే ఏ భూముల్లో అయితే వరి తప్ప ఇంకొక పంట సాగు చేసుకోవడానికి వీలు లేదో, అక్కడ దయచేసి శ్రీవరిసాగుకు వెళ్లండి. దానికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం ఇస్తుంది. దానికి మీరందరూ కూడా సహకరించమని కోరుతున్నాను.

ఉ.9.30

## మార్కెట్ యార్డులలో ఉల్లిగోదాముల సక్రమ వినియోగం

ప్రశ్న నెం.14(4816)

శ్రీ ఎస్. ఉదయభాను (జగ్గయ్యపేట) - గౌ.మార్కెటింగ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) మార్కెట్ యార్డులో ప్రత్యేకంగా ఉల్లిపాయలను నిల్వ చేయడం కోసం ఏర్పాటు చేసిన పెక్కు గోదాములు నిరుపయోగంగా ఉన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

(ఆ) అయితే, ఈ గోదాములను వినియోగించుకోవడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

**మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ బొత్సా సత్యనారాయణ):**

(అ) అవునండీ

(ఆ) ఉల్లిపాయలను నిల్వ చేయడానికి వినియోగించని గోదాములను మామూలు గోదాములుగాను, లేదా కప్పు ఉన్న షెడ్లుగానూ వినియోగించడం జరుగుతున్నది.

శ్రీ ఎస్. ఉదయభాను : అధ్యక్షా, ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదంటారు. ఉల్లి ఘాటు సామాన్యమైనది కాదు. ఈ ఉల్లిఘాటు వల్ల గతంలో కేంద్రంలో ప్రభుత్వాలు కూడా మారిపోయాయి.

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉల్లిపాయల నిల్వ కోసం మన రాష్ట్రంలో సుమారు రూ.126 కోట్లతో 8 జిల్లాల్లో గోడౌన్స్ కట్టారు. 1998లో ఉల్లిపాయల దిగుబడి తగ్గి కొరత ఏర్పడటం, మహరాష్ట్రలో కూడా పంట దిగుబడి తగ్గిపోయి, తద్వారా మన రాష్ట్రానికి దిగుమతి తగ్గిపోవడం, అంతేకాకుండా మన రాష్ట్రంలో కూడా సరిగా పంట దిగుబడి లేకపోవడం వల్ల తీవ్ర కొరత ఏర్పడినపుడు, ఆ రోజున వ్యాపార వర్గాలు దానిని ఆసరాగా చేసుకుని బ్లాక్ మార్కెట్‌లో కిలో రూ.23 లు వరకు అమ్మిన విషయం మనకందరికీ తెలిసిందే. దాంతో గత ప్రభుత్వం హడావుడిగా నిర్ణయాలు తీసుకుని కమర్షియల్ బ్యాంక్ నుండి అధిక వడ్డీకి రూ.126 కోట్లు తెచ్చి, గోడౌన్లు నిర్మించింది. అయితే ఆ గోడౌన్లో ఉల్లిపాయల్ని కనీసం పది రోజులైనా నిల్వ చేసిన దాఖలాలు లేవు. దాంతో ఉల్లిపాయలు వినియోగదార్లకు సరిగా అందక, బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు కొనుగోలు చేయవలసి వచ్చింది. ఆనాడు ప్రభుత్వం నుండి వినియోగదార్లకు ఎటువంటి సహాయం అందలేదు. రూ.126 కోట్ల ప్రజాధనం దుర్వినియోగమయింది. ఈరోజుకి కూడా సంవత్సరానికి రూ.3 కోట్లు చొప్పున వడ్డీ రూపంలో ప్రభుత్వం కట్టవలసి వస్తోంది. ఈ విషయమై ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారితో ఎంక్వయిరీ చేయించగా, వారు 2005 సం.లో రిపోర్టును ఇచ్చారు. ఆ రిపోర్టును ఆధారంగా చేసుకుని ఏయే జిల్లాల్లో ఏయే అధికారుల మీద చర్య తీసుకున్నారు? మీ సర్వేలో కట్టిన గోడౌన్లో ఎన్ని ఉపయోగంలో ఉన్నాయి, ఎన్ని నిరుపయోగంగా ఉన్నాయి అని తేలింది? ఈ మధ్య ముఖ్యమంత్రిగారు ఈ డిపార్టుమెంట్‌ను

రెవ్యూ చేసిన  సందర్భంగా ఇచ్చిన ఆదేశాల మేరకు అధ్యయనం చేసిన విషయం కూడా వాస్తవమేనా?  అదే విధంగా ఈ గోడౌన్లో ఉల్లిపాయలే కాకుండా, ఇతర వ్యవసాయోత్పత్తులు ముఖ్యంగా **perishable goodS** అంటే పండ్లు, కూరగాయలను దాచిపెట్టే విధంగా ఆ గోడౌన్లో మార్పులు చేయడానికి చర్యలు తీసుకుంటారా?  ఆ విధంగా చేసి నిరుపయోగంగా ఉన్న గోడౌన్లను ఉపయోగంలోకి తీసుకుని వస్తారా?  జిల్లాల్లో కొన్ని గోడౌన్లు రైతుబజార్లకు దగ్గరగా ఉన్నాయి.  రైతుబజార్లో కూరగాయలు వంటి **perishable goods** ను నిలువ చేయడానికి వీలుండదు కాబట్టి, అటువంటి వాటిని ఈ గోడౌన్లో  నిల్వ చేయడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి) : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న.   గతంలో ఉల్లిపాయల కొరతతో కేంద్రంలో ప్రభుత్వాలు కూడా పడిపోయాయి.  ముఖ్యంగా కమాండ్ ఏరియాలో  వరిని ఎక్కువగా పండిస్తుంటారు.  కాబట్టి దయచేసి కమాండ్ ఏరియాలో ఉన్న నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో మండల కేంద్రాల్లో గోడౌన్లు కట్టిస్తారా?  అందుకు ఈ బడ్జెట్‌లో ఏదైనా కొంత ప్రొవిజన్ పెడతారా?

శ్రీ ఎం.ఏ.గఫూర్ (కర్నూలు ) : అధ్యక్షా, ఉల్లి అత్యధికంగా పండే జిల్లాల్లో కర్నూలు జిల్లా ఒకటి.  ఉల్లి ధరలు ఎలా ఉంటాయంటే, కొన్ని రోజులు రేట్లు బాగా ఉంటాయి, మరికొన్ని  రోజుల్లో పూర్తిగా పడిపోతాయి.  దాని వల్ల రైతు బాగా నష్టపోతున్నాడు.  కొరత ఏర్పడినపుడు ఉల్లి రైతుల్ని, వినియోగదార్లను ఆదుకునేందుకు మార్కెఫెడ్ ఉన్న గోదాముల్ని ఉపయోగించుకోవడం లేదు.  కేవలం మార్కెట్‌లో పలుకుతున్న ధరకే కొనుగోలు చేసి వినియోగదార్లకు అందిస్తోంది.  దాంతో రైతులకు కూడా సరిగా గిట్టుబాటు ధరలు లభించడం లేదు.  గోదాముల్లో ఉన్న **infrastructure** కూడా మార్కెఫెడ్ సరిగా వాడుకోవడం లేదు.  ఈ విషయంలో గౌ.మంత్రిగారు  ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, భానుగారు ఉల్లిపాయల ప్రాధాన్యత గురించి చెప్పారు.  మూడు నెలల కిందట మన రాష్ట్రంలో ఉల్లిపాయల సరఫరా విషయంలో చాలా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. కిలో రూ.20 లు వరకు అమ్మే పరిస్థితి ఏర్పడింది.  అయితే అప్పుడు ప్రభుత్వం మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌లోకి పోయి తీసుకున్న నిర్ణయం వల్ల, మా అధికార్లు  తీసుకున్న చర్యల వల్ల ఆ సమస్యను అధిగమించడం జరిగింది.  సమస్య ఏర్పడినపుడు ప్రభుత్వం సకాలంలో తీసుకునే చర్యల వల్ల మంచి ఫలితాలు కూడా వస్తాయి అని భానుగారికి తెలియచేస్తున్నాను.  అదే విధంగా భాను గారు మాట్లాడుతూ, రాష్ట్రంలో కట్టిన గోడౌన్లో ఎన్ని ఉపయోగంలో ఉన్నాయి, ఎన్ని నిరుపయోగంగా ఉన్నాయని అడిగారు. 1999-2000 సం.లో  అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రూ.8 కోట్ల 50 లక్షల వ్యయంతో  68 గోడౌన్లను నిర్మించడం జరిగింది.  ఒక్కొక్క గోడౌన్‌ను రూ.12.50 లక్షలతో నిర్మించడం జరిగింది.  అయితే భానుగారు చెప్పినట్లుగా వీటి నిర్మాణానికి ఏ బ్యాంక్ నుండి కూడా ఋణం తీసుకోలేదు. మార్కెటింగ్ డిపార్టుమెంట్, మార్కెట్ కమిటీల సొమ్ముతోనే వాటన్నింటిని నిర్మించడం జరిగింది.  అయితే ఆ గోడౌన్లు అన్ని నిరుపయోగంగా ఉన్నాయన్న ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గౌ.ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి ఆధ్వర్యంలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, 50 గోదాముల్ని ఓపెన్ గోదాములుగా మార్చాలని తలపెట్టారు.  దానికి కావలసిన నిధుల్ని కూడా విడుదల చేయడం జరిగింది.  ఆ విధంగా ఇప్పటికే 36 గోడౌన్లను మార్చడం జరిగింది.  ఇంకా 32 ను మార్చే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.  కోదాడలో 4, కర్నూలులో 4, ఆదిలాబాదులో 8, నంద్యాలలో 8, ఆదోనిలో 6, పుంగనూరులో 2, పిడుగురాళ్లలో 4 --ఈ విధంగా 36 గోడౌన్లను ఓపెన్ గోడౌన్లుగా మార్చడమయిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

విజిలెన్స్ రిపోర్టు గురించి భానుగారు చెప్పారు.  విజిలెన్స్ వారి ఎంక్వయిరీ రిపోర్టు డిపార్టుమెంట్‌కు రావడం జరిగింది. దానిని పరిశీలిస్తున్నాము. తప్పు చేసిన వారి మీద తప్పకుండా చర్య తీసుకుంటాము.

రాములుగారు మాట్లాడుతూ, కమాండ్ ఏరియా అయిన నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో పంట ఎక్కువగా పండుతుంది కాబట్టి అక్కడ గోడౌన్స్ కట్టాలన్నారు. నిజామాబాద్‌లో ఇప్పటికే ఉల్లిపాయలకు సంబంధించి 8 గోడౌన్స్ ఉన్నాయి. వాటిని ఓపెన్ గోడౌన్స్‌గా మార్చాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఆ కార్యక్రమం చేస్తాము. గఫూర్‌గారు మాట్లాడుతూ, మార్క్‌ఫెడ్ బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు కొంటున్నదని, అలా కాకుండా, పంట వచ్చినపుడే తక్కువ ధరలు ఉన్నప్పుడు మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసి గోడౌన్లో ప్రిజర్వ్ చేసి, కొరత ఏర్పడినపుడు వినియోగదార్లకు విక్రయించాలని సలహా ఇచ్చారు. ఉల్లిపాయలకు సంబంధించినంతవరకు వాటిని కొంత కాలం వరకే నిల్వ ఉంచగల్గుతాము. ఎక్కువ కాలం నిల్వ చేసే పరిస్థితి లేదు. అయితే ఎప్పుడయితే అత్యవసర పరిస్థితి ఏర్పడి, ధరలు అధికంగా ఉన్నప్పుడు ప్రభుత్వం తనంతట తానుగా మార్కెట్ ఇంటర్‌వెన్షన్ అయి ,ధరల్ని stabilise చేయడానికి ప్రయత్నం చేస్తోంది. మన రాష్ట్రంలో మూడు నెలల కిందట అటువంటి పరిస్థితే ఏర్పడినపుడు రూ.6 కోట్లు ఇచ్చి, ఆ రోజున ఆ పరిస్థితిని అధిగమించడానికి చర్యలు తీసుకున్న విషయం గౌ.సభ్యులకు తెలిసిందే.

శ్రీ ఎస్. ఉదయభాను : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ గోడౌన్ల నిర్మాణానికి గత ప్రభుత్వం బ్యాంక్ నుండి డబ్బులు తీసుకోలేదు, మార్కెటింగ్ శాఖ యొక్క స్వంత డబ్బుతోనే నిర్మించడం జరిగిందని చెప్పారు. అయితే విజిలెన్స్ వారు ఇచ్చిన నివేదికలో యూకో బ్యాంక్ నుండి 9.75 శాతం వడ్డీ రేటుకు ఋణం తీసుకున్నట్లుగా ఉంది. దాని మీద మంత్రిగారు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి.

ఉ.9.40

ఈవేళ రాష్ట్ర ప్రభుత్వం పంట మార్పిడి విధానాల వల్ల అనేక రకాలైన పంటలు, కూరగాయలు, పండ్లు రాష్ట్ర వ్యాప్తంగా పంట దిగుబడి ఎక్కువగా ఉన్న తరుణంలో, కొత్తగా రైతు బజార్లు పెద్ద పెద్దవి ఉన్నాయి జిల్లా హెడ్ క్వార్టర్సులో, వాటిలో వినియోగదారులు ఎక్కువ వాడుతున్నారు. అటువంటి చోట్ల ఈ కూరగాయలను దాచి పంటలను భద్రపరచడానికి ప్రతిపాదనలు ఉన్నాయా?

శ్రీ ఎం.ఎ. గఫూర్ : అధ్యక్షా, మంత్రి గారి దృష్టికి తెచ్చేది, కర్నూలు ఉల్లిపాయలకు సంబంధించి పెద్ద మార్కెటు. మా ఆఫీసు కూడా మార్కెట్ యార్డు పక్కనే ఉంటుంది. ప్రతి సీజనులో రైతులు సరుకులు తెచ్చేక వ్యాపారస్థులు రేటు పూర్తిగా డౌన్ చేయడం వల్ల లారీల లారీల సరుకు రోడ్డు మీద పడేస్తున్నారు. రైతు పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర లేకుండా పోవడంతో రోడ్డు మీద పడేస్తున్నారు. పోయిన సంవత్సరం నా సొంత అనుభవం ఏమిటంటే, మార్కెట్‌లో రైతుల తరపున మాట్లాడటానికి వెళ్లాను. వాళ్లు చెప్పేది, తాడేపల్లిగూడెం, చెన్నయ్ మార్కెట్‌లలో రేటు ఉంటే కొంటాము లేకపోతే లేదు అన్నారు. రేటు కొన్ని రోజులు డౌన్ ఉంటే ఉండవచ్చు. స్టోర్ చేసుకుంటే బాగుంటుంది. మనకు గోడౌన్సు ఉన్నాయి. రైతులకు కనీస ధర వస్తుంది, కనీసం నష్టం లేకుండా ఉంటుంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చరును ఎందుకు వాడుకోరు?

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు గఫూర్ గారు అడిగిన దానికి ఇందాకనే జవాబు చెప్పాను. ఎక్కువ రోజులు నిల్వ చేసుకోడానికి అవకాశం లేదు. సరుకు పాడైపోతుంది. రైతు కూడా నష్టపోతాడు. మార్కెట్ నిరుపయోగం అవుతుంది. కాని ఎక్కడైతే ఈ ప్రాబ్లెం వస్తుందో అక్కడ, ఈ ప్రశ్నకు సంబంధం లేకపోయినా చెబుతున్నాను, టమాటా విషయంలో అనంతపురంలో చాలా ఇబ్బందికరమైన పరిస్థితి వచ్చినట్లు వారం రోజుల క్రితం మాకు తెలిసింది. పంటకు అక్కడ ఎక్కువ గిట్టుబాటు ధర లేదని తెలిసి అధికారులను అక్కడకు, కడపకు పంపించాము. ఆ రెండు జిల్లాలలో టమాటా ఎక్కడ ఎక్కువ ఉందో అక్కడ నుంచి పట్టణ ప్రాంతాలకు ట్రాన్సుపోర్టు చేయమని చెప్పాము. ఫెసిలిటేట్ చేశాము. ఎక్కడైతే పంటలు పండేక డిమాండు లేకపోతే వారు అమ్ముకోడానికి రైతుకు ఇబ్బందికర పరిస్థితులు వస్తుందో అక్కడ ప్రభుత్వ డిపార్టుమెంటు

తప్పకుండా ఇంటర్‌వీన్ అయి, ఫెసిలిటేట్ చేసి, అవసరమైతే ట్రాన్స్‌పోర్టు ఛార్జీలను కూడా ఇచ్చి, ఎక్కడ డిమాండు ఉందో అక్కడకు ట్రాన్సుపోర్టు ఏర్పాట్లు చేస్తున్నాము. గతసారి తాడేపల్లి గూడెంలో కొన్నారంటున్నారు. ఆ రోజు ఖమ్మంలో కొందామనుకుంటే ఆ ధరకు ఇవ్వడానికి ఇష్టపడలేదు. పై రాష్ట్రాలలో ఎక్కువ ధర వస్తుందని అక్కడ అమ్ముకుంటామని చెప్పడం జరిగింది.

ఉదయభాను గారు బ్యాంకు నుంచి అప్పు తెచ్చామంటున్నారు. అది దీని కొరకు తీసుకువచ్చింది కాదు. రూరల్‌లో గోడౌన్సు చాలా కట్టేరు. అవే ఇప్పుడు నిరుపయోగంగా ఉన్నాయి. ఏం చేయాలా అని ప్రభుత్వం ఆలోచిస్తోంది. వీటి గురించి యు.కె. బ్యాంకు నుంచి అప్పు తెచ్చారు. అందుకే గాని ఉల్లిపాయల కోసం తీసుకురాలేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

## రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గాల కమీషన్ పునర్నిర్మాణం

ప్రశ్న నెం.90(5162)

Given notice of by Sarvasri Akbaruddin Owaisi (Chandrayanagutta), Mumtaz Ahmed Khan (Yakatpura), Md.Muqtada Khan (Karwan), Syed Ahmed Pasha Quadri (Charminar) and Mohd.Moazam Khan (Asifnagar)- Will the Minister for Minorities Welfare, Wakf, Urdu Academy be pleased to state:

a) Whether it is a fact that the Government is contemplating to reconstitute the State Minorities Commission;
b) Whether it is also a fact that the Minorities Commission is functioning without the Chairman and Members and its work has come to a halt; and
c) If so, the steps taken by the Government to reconstitute the Commission?

**MINISTER FOR MINORITIES WELFARE (SRI MOHD. FAREEDUDDIN):**

a) Yes Sir,
b) Yes Sir.

However, the routine work is being attended by the Minorities Commission's Office.
c) Steps are being taken to select suitable members for the Commission.

جناب محمد اکبر الدین اویسی ۔ آج ہمیں جو جواب دیا گیا ہے وہ پرانا جواب ہے ۔ جس وقت یہ سوال ملتوی کیا گیا تھا اُس وقت کا جواب ہمیں آج دیا گیا ہے ۔ آج منسٹر صاحب نیا جواب پڑھ کر سنائے ہیں اس کی کاپی ہمیں نہیں فراہم نہیں کی گئی ۔ طریقہ تو یہ ہوتا ہیکہ اگر کوئی نیا جواب دینا چاہتے ہیں تو اُس کی کاپی ہمیں بھی فراہم کی جانی چاہیئے تھی ۔ خیر دیر آید درست آید ۔ ہم اس موقف میں بھی نہیں ہیں کہ کے اس کی تائید کرے۔ اسپیکر صاحب اقلیتی کمیشن کا قیام کل جو جی۔او۔ کے ذریعہ عمل میں آیا ہے۔ جسمیں چیرمین ' نائب چیرمین اور دوسرے دو ارکین کو نامزد کیا گیا ہے ۔ بڑے افسوس کی بات ہیکہ یہ ایک ایسا ادارہ ہے جس کے ذریعہ اقلیتوں کے مسائل کو حل کیا جاتا ہے ۔ لیکن آج جو اقلیتی کمیشن بنایا گیا ہے اور جن لوگوں کو نامزد کیا گیا ہے سے ایسا معلوم ہوتا ہیکہ بیروزگاروں کو روزگار دیا گیا ہے ۔ اصولاً تو یہ ہوتا رہا کہ اقلیتی کمیشن جب سے قائم کیا گیا تھا اُس وقت سے آج تک حتی الامکان یہی کوشش رہی کہ وظیفہ یاب ججس یا ریٹائرڈ آئی۔اے۔ایس۔ آفیسرس کو کو چیرمین بنایا جاتا رہا ۔ اس میں کوئی ریٹائرڈ جج ہے نہ کوئی آئی۔اے۔ایس۔ آفیسر ہے بلکہ اس عہدے پر ایک سیاسی شخص کو نامزد کرتے ہوئے اُس کو روزگار فراہم کیا گیا ۔ اگر منسٹر صاحب آج کے جواب کی کاپی ہمیں دی جاتی تو ہم پہلے ہی سے prepare ہو کر آسکتے تھے ۔

_ ____________

"Whether it is also a fact that Minorities Commission is functioning without Chairman and Members and its work has come to a halt." In that reply, the answer was: "Yes Sir. However, the routine work is being attended by the Minorities Commission's Office." Sir, three days ago the State Minorities Commission annual report was tabled in this House. It is so sad that this report is for the year 2004-2005. When the Hon'ble Minister says that the routine work is being attended, where is the report for 2005-2006? Has that been prepared or not? Was that prepared only when the Commission was functioning without the Members, Vice-Chairman and Chairman? I would like to know about this also.

Sir, I would also like to know through you whether this is a statute body or a political body. All the people having a political link have been nominated there and it is quite surprising that one of the Members belong to Telugu Desam Party also. Through you I would like to bring to the notice of this House that in the minority community there are many learned people. There are many educated people. We have qualified people. But by this nomination it shows that Muslim minority is having a scarcity of quality and learned people. Sir, we have qualified and learned people. If they have given a chance, I think they would have been able to do the real justice. Also in the year 1993, the former Chairman, Justice Ansari has constituted a Commission to identify the below the poverty line and also for the implementation of the second official language. Its report with recommendations was also prepared and submitted to the Government. I would like to know through you as to what has happened to that.

Lastly Sir, I would like to bring to your kind notice that today some papers were laid on the Table of the House. Among them one is annual report for the year 2003-2004, relating to Andhra Pradesh Public Service Commission. One of its members has to be from minority community. On page-1 of this annual report under the heading "Composition of the Commission," the name of minority member is shown as Prof. Kousar J. Azam, his designation as "Member", his qualification as "M.A., Ph.D.," date of assumption as 21.11.2003 and date of retirement as 11.3.2005. This member has retired. I request the Government to see that the vacancy is filled up in the Commission to ensure that it really delivers some justice to the minority community. I would also like to know what are the real powers of Hon'ble Minister concerned.

ط .9 .50

SRI MOHD. FAREEDUDDIN : Speaker Sir, as very rightly said by the Hon'ble Member, answer was given on 28-2-2006.

ایسا تو ہمارے علم میں نہیں ہے ۔جولوگ صحیح ہے اور جو لوگ capacity رکھتے ہیں ایسے ہی لوگوں کو ہی منتخب کرکے پوسٹ دیا گیا ہے ۔

Regarding constitution of TDP Member, he is saying, one Member belongs to TDP.

جہاں تک ٹی۔ڈی۔پی۔کے ایک رکن کا تعلق ہے میں اس تعلق سے انکوائری کرواؤنگا۔ مجھے یقین ہیکہ متذکرہ رکن ہماری پارٹی کانگریس سے تعلق رکھنے والے ہیں اور دوسرے رکن پیشہ وکالت سے تعلق رکھتے ہیں ۔ دوسری چیز یہ ہیکہ اقلیتی کمیشن کے چیرمین جنہیں بنایاگیا ہے وہ پہلے وقف بورڈ کے چیرمین بھی رہ چکے ہیں ۔ وہ ایک تجربہ کارآدمی ہیں ۔ وظیفہ یاب جج یا وظیفہ یاب آئی ۔اے۔ایس۔ آفیسرس کو چیرمین بنانے کے تعلق سے یہ کہنا چاہتا ہوں کہ یہاں پر عمر کی قید رکھی گئی ہے۔ 65 سال سے زائد عمر نہیں ہونی چاہیئے اس لئے ہم کو چیرمین منتخب کرنے میں دقت ہوئی اور اقلیتی کمیشن کی تشکیل دینے میں کچھ تاخیر ضرور ہوئی ہے ۔ 2004-2005ء کے اقلیتی کمیشن کی رپورٹ رکھی گئی ہے ۔ البتہ جسٹس انصاری صاحب کی رپورٹ میں جو سفارشات پیش کئے گئے تھے اُس پر ضرورکاروائی کی جائے گی ۔ 2005-2006ء کی رپورٹ رکھنے کے تعلق سے معزز رکن اسمبلی نے استفسارکیا ہے۔ اس بارے میں معلومات حاصل کرتے ہوئے کل جواب دوں گا ۔

جناب اکبر الدین اویسی ۔ 2004-2005ء میں بھی کمیشن کے اراکین نہیں تھے۔ پھر بھی رپورٹ پیش کی گئی۔ایک سال پرانی رپورٹ اب دی جاتی ہے ۔ 2005-2006ء کی رپورٹ کیوں پیش نہیں کی گئی ہے اس تعلق سے منسٹر صاحب کیا کاروائی کریں گے ۔

When I said about the Members, it clearly says that rules and regulations of the A.P. Minorities Commission should be followed. It says, "Not more than 6 Members to be appointed by the Government of whom two shall represent Islam and one each from Zorastrian, Buddist and Sikh community provided that at least one such Member shall be a woman.

Yes Sir, the G.O. which was issued has accommodated two minorities and also one woman and also one christian. I would like to know as to when the other Members from zorastrian and christian communities are going to be nominated. Once again, few recommendations were given in the year 1993 to the Government by the then Chairman, Justice M.A. Ansari. I would like to know as to what has happened to those recommendations. We would like to know as to the action taken about those recommendations. Whenever such a Body is being constituted, all the political parties and all the Minorities MLAs. could have been taken into confidence. Also, the Members who have been nominated are not of that status where they could hold such a big office and big responsibility, I would like to go on record and say that the minority community have lot of qualified and learned people. But it has become a rehabilitation centre. Whoever is unemployed they are just coming.

جناب محمد فریدالدین۔ ہم یہ بات تسلیم کرتے ہیں کہ اقلیتی کمشین میں اچھے سے اچھے شخص کومنتخب کئے ہیں چاہے وہ کسی پارٹی بھی تعلق رکھتے ہوں ۔ تقرر کے تعلق سے یہ بات کہنا ضروری سمجھتا ہوں کہ وظیفہ یاب آئی۔اے۔ایس۔ یا ججس کو چیرمین بنانے کے تعلق سے عمر کی قید رکھی گئی ہے ۔ 65 سال سے کم عمر والوں کا ہی اس عہدے پر تقرر کیا جاسکتا ہے اس سے زائد عمر رکھنے والوں کا تقرر نہیں کیا جاسکتا ہے ۔ اسلئے اقلیتی کمیشن بنانے میں تاخیر ہوئی ۔ اقلیتی کمیشن کی رپورٹ برائے ختم مالیاتی سال 2005-06ء تک پیش کردی جائے گی ۔

---

SRI AKBARUDDIN OWAISI : We raised a question. Finally, whatever it is, we are happy that at least one Body of the Minorities has been constituted. There are 3-4 more Bodies, like the Haj Committee, Wakf Board and the Urdu Akademy which are to be constituted. I hope they proceed faster. Papers pertaining to A.P.P.S.C. were laid and in that, we have the names of the persons. One, Prof.Kousar J. Azam is there. She is retired. There is one place vacant. Speaker Sir, as appointments to Group-I and Group-II are going on, through you, I request the Government that to fill up the vacancy with minorities.

SRI MOHD. FAREEDUDDIN : Regarding A.P.State Urdu Akademy and Wakf Board, the matter is with pending the court. The Hon'ble High Court has stayed the reconstitution of these Boards. As such, it is pending. The Government is making all possible efforts to get the stay vacated.
جیسے ہی ہائی کورٹ کا حکم التواء ختم ہوجائے گا فوری طور پر ان اداروں کی تشکیل عمل میں آجائے گی۔

## రాష్ట్రంలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ కదలికలు

ప్రశ్న నెం. 18(4451)

సర్వశ్రీ/శ్రీమతి ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు), మాగుంట పార్వతమ్మ (కావలి), ఆదాల ప్రభాకర రెడ్డి (సర్వేపల్లి), ఆనం రామనారాయణ రెడ్డి (రాపూరు), ఎమ్ . చంద్రశేఖర రెడ్డి (ఉదయగిరి)– గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ తీవ్రమైన నేరాలకు పాల్పడినట్టి మోస్ట్‌వాంటెడ్ క్రిమినల్స్ రాష్ట్రం అంతటా తిరుగుతున్న విషయం వాస్తవమేనా ?

ఆ ప్రభుత్వం పనితీరుకు అవరోధం కలిగిస్తూ, ఆయా జిల్లాలలోని ప్రభుత్వ వ్యవహారాలలో జోక్యం చేసుకొంటున్న మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ జాబితాను రూపొందించిన విషయం వాస్తవమేనా ?

ఇ అయితే, ఈ విషయంలో వారిపై తీసుకున్న చర్య ఏమిటి ?

**హోంశాఖ మంత్రి (శ్రీ కె . జానా రెడ్డి):**

శ్రీ కె . జానా రెడ్డి ః అధ్యక్షా, సర్క్యులేట్ చేసిన ప్రశ్నలో కొంత మార్పుచేస్తూ జవాబు చెబుతున్నాను .

అ . పోలీసుశాఖ రాష్ట్రంలోని వాంటెడ్ క్రిమినల్స్ మీద గట్టి నిఘా ఉంచింది . పోలీసుశాఖ అట్టి క్రిమినల్స్ పై సత్వరచర్యలు తీసుకోడానికి ఇన్‌ఫార్మెంట్స్‌కు రివార్డులు ఇవ్వడం ద్వారా విస్తృతమైన సమాచార వ్యవస్థను ఏర్పాటుచేసింది . ఆచూకీ కొరకు పోలీసుశాఖ ప్రత్యేక టీంలను ఏర్పాటుచేసింది .

ఆ మరియు ఇ . ప్రభుత్వ విధానాలలో జోక్యం చేసుకుంటున్న మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ జాబితా లేదు కానీ వాంటెడ్ క్రిమినల్స్ జాబితా పోలీసు శాఖ వద్ద ఉన్నది . వారి ఆచూకీ కొరకు స్పెషల్ టీంల ద్వారా గాలింపుచర్యలు జరుగుతున్నాయి . ఇన్‌ఫార్మెంట్స్‌కు రివార్డులు ఇచ్చి వారి సమాచారం సేకరించి తీవ్రచర్యలు తీసుకోడానికి పోలీసుశాఖ అన్నివిధాలుగా కృషి చేస్తుంది . వారిలో కొందరిని అరెస్ట్ చేశాము . వాంటెడ్ క్రిమినల్స్‌ను అరెస్ట్‌చేసి పోలీసు శాఖ కఠినచర్యలు తీసుకుంటుంది .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః అధ్యక్షా, మీద్వారా నేను మంత్రిగారిని అడిగేది రాష్ట్రంలో కానీ దేశంలో కానీ ఈ మధ్యకాలంలో మొన్నటికి మొన్న అక్షరధాం, నిన్న వారణాసి, ప్రజా వ్యవస్థలో ఇబ్బంది కలిగే విధంగా పార్లమెంటు మీద జరిగిన దాడిలో ఎక్కువభాగం తీవ్రవాద సంస్థలకు సంబంధించిన రూట్స్ మన రాష్ట్రంలోని నల్గొండ, ఆదిలాబాద్, హైదరాబాద్ తదితర ప్రాంతాలలో వారికి ఆశ్రయం ఇస్తున్న విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిందా ? అదేవిధంగా ఎక్కువ ఉగ్రవాద కార్యకలాపాలు జరిపే రాష్ట్రాలయిన మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్, కాశ్మీర్, ఢిల్లీ వంటి ప్రాంతాలలో ఆ రాష్ట్ర ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్, మన రాష్ట్ర ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్, ఉగ్రవాద కదలికలను ట్రాప్ చేయడానికి వారి సమన్వయంతో స్పెషల్ టీం ఏర్పాటుచేసే అవకాశం ఉందా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . సెంట్రల్ ఇంటెలిజెన్స్ గానీ, ఇన్వెస్టిగేషన్ గానీ రాష్ట్ర ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌తో సమన్వయం ఏమన్నా ఉందా ? ప్రపంచంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం .

ఉ.10.00

ఈ ఉగ్రవాద కార్యకలాపాలన్నీ దేవాలయాలు, మసీదులు, చర్చ్‌ల మీద జరుగుతున్నాయి. అటువంటి వాటిలో ప్రపంచంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన తిరుమల తిరుపతి దేవస్థానాన్ని టార్గెట్ చేశారని కొన్ని సందేహాలు ఉన్నాయి. అటువంటి వాటికి రక్షణ కల్పించే దిశగా ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌ని కట్టుదిట్టం చేసే చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందా? అలాగే మానవ బాంబులను నిర్వీర్యం చేసే మైక్రోవేవ్ లో ఫ్రీక్వెన్సీ పరికరాలు మన రాష్ట్రంలో అందుబాటులో ఉన్నాయా, లేదా?

శ్రీ కె. జానారెడ్డి ః ముఖ్యమైన ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలను ఇతర ముఖ్యమైన నిర్మాణాలకు తగినంత శాంతిభద్రతలు కల్పించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రత్యేకంగా, తిరుపతి దేవస్థానం లాంటి ప్రాంతాల్లో అటువంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ఉండడానికి పోలీసు నిఘా పెట్టి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కేంద్ర సి.బి.ఐ., సంస్థతో , కేంద్ర నిఘా సంస్థతో రాష్ట్ర సంస్థకు ఏదైనా కమ్యూనికేషన్ లోపం ఉందాఅని గౌరవ సభ్యులు అడిగారు. అటువంటిది ఏమీ లేదు. వారితో చాలా సమన్వయంతోనే ఈ ఏర్పాటు జరుగుతోంది.అదే విధంగా, ఇతర రాష్ట్రాలతో సమాచారాన్ని షేర్ చేసుకుంటున్నాము. ప్రత్యేకంగా అన్ని రాష్ట్రాల సమాచారాన్ని సమన్వయం చేస్తూ, సిబిఐ., రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే సూచనలు, సలహాలు తీసుకొని, రాష్ట్ర ప్రభుత్వ నిఘా సంస్థ, కేంద్ర సమాచార సంస్థ, సిబిఐతో సమన్వయంతో ఈ కార్యక్రమాలను అరికట్టడానికి ఏర్పాటు జరుగుతోంది. ఐ.ఎస్.ఐ.కి సంబంధించిన వారు కొంత మందిని గుర్తించడం జరిగింది. కొంత మంది కొరకు అన్వేషణ జరుగుతోంది. కొందరి లిస్ట్ ఉంది. ఆ తరువాతనే సిబిఐ., నుండి కొంత సేకరించడం

జరుగుతుంది. వాటి కొరకు తగిన నిఘా ఏర్పాటు చేసి గట్టి బందోబస్తు చేసి ఉన్నామని తమ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడే విషయంలో ముఖ్యంగా నగరంలో ఉన్న రౌడీయిజం మీద నిజంగా ఉక్కుపాదం మోపారు. నక్సలైట్లు, ఉగ్రవాదుల మీద ఉక్కుపాదం మోపింది మన పోలీసు శాఖఅని చెప్పడానికి నేను సందేహించడం లేదు. దానికిగాను వారిని నిజంగా అభినందిస్తున్నాను. ఇంటలిజెన్స్ వారి లోపం అంటే నిన్నటికి నిన్న తిరుమల తిరుపతి దేవస్థానం మీద ఎయిర్ రెస్ట్రిక్షన్ ఉంది. అయినా కూడా ఒక హెలికాప్టర్ తిరుపతి దేవస్థానం మీద పోవడం జరిగింది. టికెట్ బాంబులు, టైమర్స్, సూట్‌కేసులు, సెల్ ఫోన్స్ మొన్న దీపావళి ముందు, తరువాత రాజధానిలో ప్రేలుడు జరిగి ఎంతో మంది ప్రాణాలు పోయాయి. ఈ సంవత్సరం రాజధానిలో భారీ ప్రేలుడు కుట్ర జరిగింది. దానిని ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్ నిర్వీర్యం చేయబడింది. లేకుంటే, సగానికి పైగా హైదరాబాద్ నాశనం అయిఉండేది. అయితే ఇతర రాష్ట్రాల గురించి నేను చెప్పాను. అందరి రూట్స్ ఉన్నాయి. వారి మొఖాలు మనకు తెలియవు. కాబట్టి ఒక స్పెషల్ టీమ్ ఏదైనా ఏర్పాటు చేస్తున్నారా? మొన్న ఇటువంటి ఘెరాలు జరిగాయి. వాటి మీద విచారించేదానికన్నా ముందుగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. వీరందరిని ట్రాక్ చేయడానికి ఒక స్పెషల్ టీమ్ అవసరం ఉంది. దానిని ఏర్పాటు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా?

శ్రీ కె. జానా రెడ్డిః ఆల్‌రెడి స్పెషల్ టీమ్ ఏర్పాటు చేసి ఇందుకోసం తగిన విధంగా చర్యలు తీసుకుంటోంది. టీమ్ ఏర్పాటు చేయడం జరిగింది. నేను కూడా ఉదయం పేపర్ చూసాను. తిరుపతిలో విమానం నిషేధం ఉన్న దాని మీద పోయిందా, ఏమిటి అనేది విమానయాన శాఖాధికారులతో మాట్లాడతాను. తెలుసుకోడానికి ఏర్పాటు చేస్తాను. అధునాతన ఇక్విప్‌మెంట్ ఏర్పాటు చేసుకొని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని గౌరవ సభ్యులు చేసిన సూచన చాలా సరిఅయింది. ఇప్పటికి చాలా ఏర్పాటు చేశాము. ఇంకా అవసరమైన అధునాతన ఇక్విప్‌మెంట్, అధునాతన పరిశోధనలు చేయడానికి అవసరం అయింది, కేంద్ర ప్రభుత్వంతో ఇతర సంస్థలతో షేర్ చేసుకొని చేయడానికి ముందుకిపోతాము.

MR. SPEAKER : Question No.37(5259) stands suspended.

## కాలి బాట దురాక్రమణల తొలగింపు

ప్రశ్న నెంః 1(4568 )

సర్వశ్రీ/శ్రీమతి మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట), పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్), అక్బరుద్దీన్ ఒవైసీ, ముంతాజ్ అహ్మద్ ఖాన్, మహమ్మద్ మక్తాదఖాన్, సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రి, మహ్మద్ ముజాం ఖాన్, జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్), టి. పద్మారావు (ముషీరాబాద్), నాయిని నరసింహారెడ్డి (ముషీరాబాద్), కె. నాగేష్ (ఆలేరు), బండారి శారారాణి (పరకాల), ఎం.ఎ. గఫూర్ , జె. రంగారెడ్డి, నోముల నర్సింహయ్య, పాటూరు రామయ్య (నిడుమోలు) , టి. వీరభద్రం (ఖమ్మం ), ఎం. నరసింహ (ఇబ్రహీంపట్నం), సున్నం రాజయ్య (భద్రాచలం), కె.లక్ష్మణమూర్తి (నాగూరు), కె. వెంకట నరసయ్య (మధిర(– గౌరవనీయులైన మునిసిపల పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) జంట నగరాలలోని పేవ్‌మెంట్ల నుండి అన్యాయాక్రమణలన్నింటిని ఒక నెలలోపల తొలగించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 27.12.2005వ తేదీన హైదరాబాదు మునిసిపలు కార్పొరేషన్‌ను ఆదేశించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**మునిసిపలు, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు ( శ్రీ కోనేరు రంగారావు ):**

అ) అవునండి

ఆ) ఇప్పటి వరకు షుమారు 733 అన్యాయాక్రమణలను తొలగించడమయింది. గౌరవ హైకోర్టు 25.1.2006 తేదీగల తన ఉత్తరువులో తదుపరి విచారణ తేదీ వరకు అంటే, 16.3.2006 తేదీ వరకు అన్యాయాక్రమణలను తొలగించవద్దని హైదరాబాదు మునిసిపలు కార్పొరేషన్‌ను ఆదేశించింది. గౌరవ హైకోర్టు నుండి తదుపరి ఆదేశాలు అందిన తరువాత తదుపరి చర్యలు చేపట్టడమవుతుంది.

మిస్టర్ స్పీకర్: 9.30 ని.లు దాటింది. అందరి పేర్లు ఉన్నాయి. ఒక్కరే మాట్లాడాలి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి: ఇది ముఖ్యమైన ప్రశ్న.

మిస్టర్ స్పీకర్: ఇంపార్టెంట్ కాదనడం లేదు. ఒక్కరే మాట్లాడాలి.

( అంతరాయం )

డిమాండ్ ఉంది. If the demand is there, I can postpone it. కాబట్టి అప్పుడు మాట్లాడవచ్చు, పోస్ట్‌పోన్ చేస్తాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి: రేపు ఇస్తారా?

MR. SPEAKER : There is a procedure. I will adopt it. కిషన్‌రెడ్డిగారూ, మున్సిపల్ డిమాండ్స్ ఉన్నాయి. అప్పుడు మీ అభిప్రాయాలను వ్యక్తపరచండి.

(శ్రీ జి. కిషన్ రెడ్డి, శ్రీ నాయని నర్సింహా రెడ్డి రేపు పోస్ట్ చేయండని అనసాగారు )

Janardhana Reddy Garu, you can continue with it. There is no agreement.

శ్రీ పి. జనార్ధనరెడ్డి: హైకోర్ట్ ఆర్డర్ 25.1.06న ఇచ్చింది. 733 అన్యాయాక్రమణలు తొలగించడం జరిగిందన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి మున్సిపాలిటీలలో చిన్న చిన్న షాప్స్ ఉన్నాయి. ఎన్నో వందలాది సంవత్సరాల నుండి ఉన్నటువంటి వారున్నారు. వారు చెప్పులు కుట్టుకునేవారు, పబ్లిక్ టెలిఫోన్ పెట్టుకున్నవారు, సైకిల్ పంచ్చర్ అయినప్పుడు పంక్చర్ చేసే దుకాణాల వారిని తొలగించడం జరిగింది. అదే విధంగా, తమిళనాడులోని మద్రాస్‌లో అయినప్పుడు అన్ని దుకాణాలు ఒక చోట చేసి చైనా బజారు ఏర్పాటు చేశారు. ఆ విధంగా బొంబాయిలో, బెంగుళూరులో, కలకత్తాలోనూ ఏర్పాటు చేశారు. కానీ మున్సిపల్ కార్పొరేషన్‌వారు పేద ప్రజలు అనేసరికి ఈ 733 మంది దుకాణాలని తీసివేస్తే, వారి భవిష్యత్తు, వారి భార్యాపిల్లలు ఏ విధంగా తిని బ్రతుకుతారు. వారంతా ఈనాడు ఉపవాసంతో రోడ్ల మీద పడి ఉన్నారు. ఉద్యోగాలు దొరకడం లేదు. ఎందుకు ఈ విధంగా చేయడం జరుగుతోంది. వీరికి హైకోర్ట్ ఆర్డర్ ఉంది. చివర్లో హైకోర్ట్ దయతలచి ఆపమన్నది. ఈ

733 మందికి ఆల్టర్నేటివ్ ఏమి చూపించారు. డబ్బు ఉన్నవారిని కూలగొట్టకుండా రక్షిస్తున్నారు. వారి గురించి తరువాత చెప్పదలచుకున్నాను. కాబట్టి ఈ 733 మందికి ఆల్టర్నేటివ్‌గా ఏమైనా షాప్స్ చూపిస్తున్నారాఅని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.10

శ్రీ కోనేరు రంగారావు:- అధ్యక్షా, ఈ విషయంలో పేదవారు, పెద్ద వారు అని లేదు. ఫుట్‌పాత్‌ని ఆక్రమించుకొని పది వేల మంది ఉన్నారు. హై కోర్టు డైరెక్షన్ ప్రకారం 4406 మందికి మేము నోటీసులు జారీ చేయడం జరిగింది. మిగతా వారికి కుడా నోటీసులు జారీ చేసే విషయం ప్రాసెస్‌లో ఉంది. 733 ఆక్రమణలను తొలగించడం జరిగింది. తిరిగి, దురాక్రమణలు తొలగించే విషయాన్ని ఆపు చేయమని హై కోర్టు 16.3.2006 వరకు స్టే ఇవ్వడం జరిగింది. అధికారులను కోర్టుకు రమ్మని కూడా కోర్టు ఆదేశించింది. మా వారు కోర్టుకి వెళ్లారు. గౌరవ సభ్యులు శ్రీ పి. జనార్ధనరెడ్డి గారు చెప్పినట్లు, వీరికి ఏమైనా పునరావాసం కల్పించడానికి అవకాశం ఉందా అని కోర్టు వారు కూడా అడిగారు. రక రకాలుగా ఆక్రమణలు జరిగాయి. ఇళ్లు ఉన్న ఓనర్స్ కూడా ముందుకు జరిగి ఈ ఫుట్‌పాత్‌ని ఆక్రమించుకొని ఏదో ఒక వ్యాపారం చేస్తున్నారు. వారు చెప్పినట్లు, చెప్పులు కుట్టుకొనే వారు ఇతరులు కూడా దురాక్రమణలు చేశారు. వారికి రూల్స్ ప్రకారం పునరావాసం కల్పించే అవకాశం లేదు. ఒకవేళ కల్పించాలని అనుకొన్నా, మానవతా దృక్పధంతో కల్పించాలని అనుకొని ఎక్కడైనా, ఊరు బయట పెడితే వారికి ఉన్న ఫీడింగ్ ఎట్లా జరుగుతుంది. అది సాధ్యం కాదు. వీరందర్ని ఒకే ప్రదేశంలో పెట్టి మీరు ఇక్కడ ఉండండి అంటే రకరకాలుగా వ్యాపారం చేసుకొనే వారికి అది అనుకూలం కాదు. పేద వారు పెద్ద వారు అన్న ఉద్దేశ్యం కాదు. వసీం అహమ్మద్‌ఖాన్ అనే ఒక పెద్ద మనిషి ఈ ఫుట్‌పాత్ దురాక్రమణల వల్ల యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని వాటిని తొలగించాలని హైకోర్టుకి వెళ్లారు. హై కోర్టు పరిశీలించి ఈ దురాక్రమణలను తొలగించాలని ఆదేశించారు. దురాక్రమణలను తొలగించిన తరువాత కొంత మంది హై కోర్టుకి వెళ్లారు. తిరిగి 16.3.2006న హై కోర్టు స్టే ఇచ్చింది. మా అధికారులు అలా పునరావాసం కల్పించడం సాధ్యం కాదని చెపితే, పునరావాసం కల్పించమని డైరెక్షన్ ఇవ్వలేమని కోర్టు తెలియజేస్తూనే, అవకాశం ఉంటే సహాయం చేయాలని చెప్పారు. దాని గురించి జడ్జిమెంట్ వస్తుంది. హై కోర్టు వారు, ఫుట్ పాత్ వ్యాపారులు మరీ పేదవారైతే, దీనిపైన బ్రతుకుతెరువు చేసుకొన్న వారికి, ప్రక్కనే ఉండే సందుల్లో ఏదైనా పునరావాసం కల్పించమని చెప్పడం జరిగింది. దాన్ని పరిశీలిస్తున్నాము. అందుకని ఇది హై కోర్టు ఆదేశాల మేరకే చేస్తున్నాం తప్ప మేము స్వయంగా తీసుకొన్న చర్య కాదు. మా అధికారులు మాకు ఉన్న రూల్స్, ప్రొసీజర్స్ చెప్పినప్పుడు, పునరావాసం కల్పించమని మేము డైరెక్షన్ ఇవ్వలేము కానీ ఏదైనా అవకాశం ఉంటే , పేదవారైతే, అవకాశం ఉంటే సందుల్లో వ్యాపారం చేసుకోడానికి అవకాశం కల్పించడానికి ప్రయత్నం చేయమని కోర్టు చెప్పింది. తప్పకుండా చేస్తామని మేము హామీ ఇవ్వడం లేదు కానీ ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, జవాబు సరిగా రాలేదు. కనీసం ప్రశ్నను రేపటికి పోస్టుపోన్ చేయండి. 733 కుటుంబాలురోడ్డున పడ్డాయి. హై కోర్టు దయ చూపిస్తున్నా, ప్రభుత్వం దయ చూపించడం లేదు.

MR. SPEAKER: Demands are already listed and you take it up in the Demands. మీకు అవకాశం ఇచ్చిన తరువాత, I am sorry, you please ask the questions.

శ్రీ కోనేరు రంగారావు :- ప్రతి దానికి పోస్టుపోన్ అంటే ఎట్లా? ఫిజికల్లీ హ్యాండికాప్డ్ వారు ఉంటే, వారు అనాథలైతే వారికి ఏవిధమైన బ్రతుకుతెరువు లేకపోతే, వారికి మాత్రం ప్రక్కనే ఉన్న సందుల్లో బ్రతుకుతెరువు చూపించాలని చెప్పడం జరిగింది. దీని విషయంలో మా అధికారులు కూడా ఆలోచిస్తున్నారు. అంతే గానీ, ఇళ్లు ఉండి ఆ ఇళ్ల ముందు కొట్లు పెట్టుకొంటే వారికి ఇవ్వడం లేదు. ఈ పరిస్థితుల్లో వాటిని నిర్ధాక్షిణ్యంగా కొట్టి వేస్తాము.

శ్రీ పి.జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు కొంత మంది ఇళ్లు ముందుకు వస్తే వాటిని కొట్టేస్తామని అంటున్నారు. మరి ఒక ఉదాహరణకు చెపుతాను. ఎల్లారెడ్డి గుడాలో గిరీష్ మాల్‌పానీ అనే ఆయన డీవియేషన్స్ చేసి కట్టారు. మేము ముఖ్యమంత్రి గార్కి లెటర్ ఇచ్చినా దానిపై చర్య తీసుకోలేదు. మునిసిపల్ కార్పోరేషన్ వారు కూల్చివేయడానికి వెళితే ప్రిన్సిపాల్ సెక్రెటరీ, ఎస్.పి. సింగ్ గారు దాన్ని ఆపేయాలని 20.2.06 న లెటర్ వ్రాయడం జరిగింది. ధనికులకు ఒక న్యాయం, పేద వారికి ఒక న్యాయమా. బిగ్ బజారు, మాల్ పానీ మహల్‌కి ఎగ్జంప్షన్ ఇస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ :- ప్రశ్న ఎన్‌క్రోచ్‌మెంట్స్‌పై ఉంది.

శ్రీ పి.జనార్ధనరెడ్డి :- వాటిపైనే అడుగుతున్నాను. పేద వారు ఎన్‌క్రోచర్స్ ఔతారు కానీ, పెద్ద వారు కారా. బిగ్ బజార్‌కి పర్మిషన్ తీసుకోలేదు. మొన్న కాలిపోయిన బిల్డింగ్ పర్మిషన్ లేకుండా కట్టారు. మాల్‌పానీ గారి బిల్డింగ్ కూల్చడానికి వెళితే, ఆ గిరీష్ మాల్ పానీ, Director and Chief Executive Officer, మన ప్రిన్సిపాల్ సెక్రెటరీ గార్కి ఒక లెటర్ వ్రాయడం జరిగింది. ఐతే ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎస్.పి. సింగ్ గారు వెంటనే 28.2.2006న వ్రాసిన లెటర్ చదివి వినిపిస్తాను. " A copy of the representation cited is enclosed herewith. The Commissioner, Municipal Corporation of Hyderabad is requested to examine and furnish report to the Government immediately and until then not to take further enforcement action in the matter. " 26వ తేదిన లెటర్ ఇచ్చారు. 28 వ తారీకున ప్రిన్సిపాల్ సెక్రెటరి గారు ఆపించారు. అదే కాకుండా, మహేశ్వరీ అనే బిల్డర్ ఒక అసిస్టెంట్ సిటీ ప్లానర్‌కి ఒక లెటర్ వ్రాశారు. A Notice under Section HMC Act vide letter No.102/UC59/TPS/CS/MCH, dated 27-02-2006 was issued. Maheswari Builders submitted a representation dated 27-02-2006 to the Secretary to the Government, M.A. & U.D. In pursuance of the same, Memo dated 28-02-2006 was issued by the Secretary to the Government, M.A. &U.D., Government of Andhra Pradesh asking M.C.H., not to take further enforcement action in the matter. " 737 మందిని తీసి వేస్తారు. కానీ ధనికులను రక్షిస్తారా?

ఉ.10.20

ఇదే లెటర్ పెద్ద పెద్ద వారికి 24 గంటలలో ఆర్డర్సు ఇస్తారు. పేదలను రక్షించమని హైకోర్టు నుండి ఆర్డరు వచ్చినా రక్షించరు. వాళ్లను అక్కడ నుండి తీసి వేస్తారు.

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న చాలా స్పష్టంగా ఉంది. డిమాండ్సు పైన జనరలైజ్ చేయడానికి వీలు లేదు. The question relates to encrochments on pavements. If it is related to encroachments on pavements then the Minister will respond.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : మీరు కూడా ప్రొటెస్టు చేయమని అంటే మేము ఏమీ చేయలేము.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవ జనార్ధన రెడ్డి మనవి చేసినట్లు పెద్ద వాళ్లు, చిన్న వాళ్లు అని మాకు ఏమీ లేదు. హైకోర్టు ఇచ్చిన ఆదేశం ప్రకారం ఐడింటిఫై చేసిన కార్యక్రమం మేము ప్రారంభించాము. అందులో పేద వారు, చిన్న వారు మాకు అడ్డు రారని , వారికి చేయాలనే ఉద్దేశ్యం మాకు లేదు. రెండవ విషయం మానిక్ పాషా కు సంబంధించి ఫుట్‌పాత్ ఉంది. దానిని అతను ఆక్యుపై చేశాడు. వారిపై అప్పీలు చేశారు. మేము అధికారుల నుండి సంబంధించిన రిపోర్టును అడిగాము. అధికారుల నుండి రిపోర్టు వస్తే చేస్తాము. మేము పేద, చిన్న అని టాలరేట్ చేయము. ముందుగా గౌరవ సభ్యులు పి. జనార్ధన రెడ్డి గారే ఈ ఎన్‌క్రోచ్‌మెంట్‌ను తొలగించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమాన్ని మేము ప్రారంభించాము. ఇందులో పేద , గొప్ప అని ఏమీ లేదు.

మిస్టర్ స్పీకర్ : 9.30 తర్వాత సప్లిమెంటరీ లేదు.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, వారు అడిగిన, వారు ఇచ్చిన ప్రకారం కార్యక్రమం జరుగుతున్నది. ఒక వేళ ఇంకా ఏదైనా ఉంటే గౌరవ సభ్యులు చెబితే మేము వింటాము. I will conduct a meeting with the concerned Ms.L.A., to which I have no objection.

(అంతరాయం )

( ఎమ్.ఎమ్.ఐ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు, టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన సభ్యులు శ్రీ నాయని నర్సింహారావు పోడియం లోకి వచ్చి నిలుచున్నారు. ( అంతరాయం )

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి : మీరు పేదలకు అన్యాయం చేస్తున్నారు.

శ్రీ కోనేరు రంగారావు : మాకు అభ్యంతరం లేదు. పేద వారికి అన్యాయం చేయాలనే ఉద్దేశ్యం మన ప్రభుత్వానికి లేదు. మాకు పేదలపై కనికరం ఉంది. మీరేదో మాకు కనికరం లేదంటే కాదు. గొంతెత్తి అరిస్తే కాదు. మేము పూర్తిగా పేద వారి కోసం చేస్తున్నాము. తమ ద్వారా మనవి చేసేదేమంటే ఈ సెషన్‌లో నేను మీటింగు పెడతాను. ఈ లోపు ఎక్రోచ్‌మెంట్ చేసిన వాటిని తొలగించడం జరుగకుండా ఆపి వేయడం జరుగుతుంది.

SRI AKBARUDDIN OWAISI: Already notices have been issued. I request that no action should be taken till the meeting is conducted.

MR. SPEAKER: After 9.30 a.m., it is only single supplementary. If it is so important then I can postpone the question. But one suggestion has come that the Government should atleast agree for a meeting with the concerned Members. The Government came forward to hold the meeting.

శ్రీ కోనేరు రంగా రావు : అధ్యక్షా, మీటింగు అయిపోయిన తర్వాత వారి సలహాలు తీసుకునే వరకూ కూడా నేను ఆ ఎన్క్రోచ్‌మెంట్స్‌ను ఆపడం జరుగుతుంది.

MR. SPEAKER: Before the end of this session, a meeting of all party Members will be conducted. Kindly resume your seats. The Minister has agreed for convening a meeting and he will give necessary instructions in this connection.

(అంతరాయం )

శ్రీ పి. జనార్దన రెడ్డి : 733 మందికి కాదు 5 వేల మంది పైగా తీసి వేశారు. మీరు ఎన్క్రోచ్‌మెంట్స్‌లో డీవియేషన్‌కు పోతున్నారు.

MR. SPEAKER: **Question No.5229 (55) has been suspended.**

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు
## రంగారెడ్డి జిల్లా, మియాపూర్ గ్రామంవద్ద ప్రభుత్వ భూమిని మాతృశ్రీ సహకార గృహనిర్మాణ సంస్థకు విక్రయించుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.55-ఎ(5324-హెచ్)

శ్రీ పి. జనార్దన రెడ్డి – గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలుపుతారా;

అ. పట్టాదారుగా పేర్కొంటున్న శ్రీ అబ్దుల్ బాకర్ ఖాన్ రంగారెడ్డి జిల్లా మియాపూర్ గ్రామం, సర్వే నెం.44/1 లోని 151 ఎకరాల భూమిని వివిధ ప్రయివేటు పార్టీలకు విక్రయించిన విషయం, ప్రయివేటు పార్టీలు ఆ భూమిని మాతృశ్రీ సహకార గృహ నిర్మాణ సంఘానికి విక్రయించిన విషయం వాస్తవమేనా;

ఆ. సదరు భూమి ప్రస్తుతం వివాదంలో ఉన్న విషయం శాంతి, భద్రతల సమస్యను సృష్టిస్తున్న విషయం వాస్తవమేనా;

ఇ. సదరు భూమిని పోరంబోకుగా వర్గీకరించినందున, ఆ భూమిని బదిలీ చేసినట్లు సాక్ష్యం ఏదీ లేనందున,షేత్వార్, సర్వే రికార్డుల ననుసరించి ఆ భూమిని ప్రభుత్వ భూమిగా రెవెన్యూ అధికారులు ప్రస్తుతం క్లెయిం చేస్తున్న విషయం వాస్తవమేనా;

ఈ. అయినచే, ఆ విషయమై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి?

**రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి ( శ్రీ ధర్మాన ప్రసాదరావు) :**

అ. అవునండీ.

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, మియాపూర్ గ్రామం, సర్వే నెం.44 లోని భూమికి పట్టాదారుగా పేర్కొంటున్న శ్రీ అబ్దుల్ బకర్ ఖాన్ ప్రయివేటు పార్టీలకు 136 ఎకరాల విస్తీర్ణం గల భూమిని (151 ఎకరాలు కాదు) విక్రయించారు. వారు ఆ భూమిని శ్రీ మాతృశ్రీ సహకార గృహ నిర్మాణ సంఘానికి విక్రయించడం జరిగింది.

ఆ. ఆ భూమి వివాదంలో ఉందన్న విషయం వాస్తవమే. అయితే, శాంతి, భద్రతల సమస్య ఏదీ లేదు.

ఇ. అవునండీ.

షేత్వార్‌లో ఈ భూమి పోరంబోకుగా నమోదై ఉన్నది.

ఈ . భూ అన్యాయాక్రమణ చట్టం/ భూ కబ్జా చట్టంలోని తగిన నిబంధనలను ఉపయోగించడం ద్వారా అన్యాయాక్రమణలను తొలగించడానికి చర్యలు తీసుకోవడమవుతున్నది.

శ్రీ పి. జనార్దన రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారికి ధన్యవాదాలు చెప్పాలి. 150 ఎకరాలు భూమి అది. 136 ఎకరాల కార్యక్రమాన్ని చేశారు. కాబట్టి నేను మనవి చేసేది, అది చాలా విలువైన భూమి . ఎకరం కోటి రూపాయలు విలువైన భూమి. మంత్రి గారు చెప్పిన లెక్క ప్రకారం రూ.13 వేల కోట్ల విలువైన భూమి. ఇది 1917వ సంవత్సరంలో గవర్నమెంటు భూమి. పోరంబోకు భూమి. ఆనాడు అబ్దుల్ బాకర్ ఖాన్ పేరు మీద ఈ పోరంబోకు భూమి ఎలా వచ్చిందో తెలియదు. అయినా ఆయనకు స్థలం అమ్మడం జరిగింది. ఆ స్థలం మీద ఇద్దరికి అగ్రిమెంటు చేయడం జరిగింది. అంతకు ముందు మాతృశ్రీ ఇండస్ట్రీ వర్కర్సు మహేశ్ చంద్‌కు ఇచ్చారు. దానిని గురించి వారిద్దరూ తగువు పడ్డారు. మాతృశ్రీ వారు కేసు పెట్టడం జరిగింది. 1987వ సంవత్సరంలో మహేశ్ చంద్ కేసు గెలవడం జరిగింది. ఇది మాతృశ్రీ కన్‌స్ట్రక్షన్ చేసుకుంటూ హుడాలో ఫైనల్ లే అవుట్ తీసుకుని మాతృశ్రీ వారు ప్లాట్లు అమ్ముతున్నారు. తర్వాత డెవలప్‌మెంటు కోసం కొన్ని కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారు. అయితే ఈ మాతృశ్రీ వారికి టైటిల్ లేదని మహేశ్ చంద్ అక్కడకు పొసెషన్ కోసం వెడితే మాతృశ్రీ సభ్యులు ఒకరు సీతారామశర్మ అనే ఆయన 1996 లో ల్యాండు గ్రాబింగు గురించి కోర్టులో కేసు వేయడం జరిగింది. కోర్టులో విచారణ జరిపి, కలెక్టరును అందులో పార్టీ కమ్మని వారు చెప్పడం జరిగింది. ఆ విధంగా డిసైడ్ చేయడం జరిగింది. ఈ మహేశ్ చంద్ ల్యాండ్ గ్రాబింగ్ ప్రయత్నం చేయడం లేదని, కాబట్టి అది గవర్నమెంటు ల్యాండే నని దీని మీద గవర్నమెంటు కలెక్టరును అప్రాప్రియేట్ కోర్టుకు పోవాలని అది గవర్నమెంటు ల్యాండు అని, 15-2-2002లో ల్యాండు గ్రాబింగుపై కోర్టు జడ్జిమెంటు ఇవ్వడం జరిగింది. కోర్టు అప్పుడు ఇది గవర్నమెంటు ల్యాండు అని, టైటిల్ ఇవ్వడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ 4 సంవత్సరాలు జరిగిపోయింది. ఆ రోజులలో ఈ విషయమై తెలుగుదేశం ఇన్‌ఫ్లుయెన్సు పెట్టి, కలెక్టరు కోర్టుకు పోకుండా చేయడం జరిగింది. నేను మంత్రి గారికి మనవి చేసేది, ఇది చాలా కాస్ట్‌లీ ల్యాండు. రు.13 వేల కోట్ల స్థలం. రాజీవ్ గృహకల్ప గాని, వీకర్ సెక్షన్సుకు గాని కావాలంటే కుకట్‌పల్లి మునిసిపాలిటీలో లేదని బయటకు వెళ్లమని చెప్పారు.

ఉ.10.30

కావున ఇటువంటి వందలాది ఎకరాలు ఉన్నప్పుడు పేద ప్రజలకు, మధ్యతరగతి కుటుంబాలకు ఈ ప్రభుత్వం ఇళ్లు కట్టిస్తుంది . ఇటువంటి వారిపైన ఎందుకు 4 సంవత్సరాలు ప్రభుత్వం ఊరుకున్నది? ఎందుకు చర్యలు తీసుకోలేదు? 13 వేల కోట్ల రూపాయలు విలువ అయిన భూమి అయినప్పటికి,మేము క్వొశ్చన్ వేసిన తరువాత వీళ్లకు జ్ఞాపకం వస్తుంది అని మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఇది 1950-51 సంవత్సరానికి సంబంధించిన మియాపూర్ గ్రామ పహాణిలనీ పరిశీలిస్తే 44 (1 )లో ఉన్న 151 ఎకరాలు భూమి ఈ బాసిత్‌ఖాన్ పేర పట్టదారు కాలంలో నమోదు అయివున్నది. తరువాత రికార్డ్సు వెరిఫై చేసిన తరువాత ఇది గవర్నమెంటు ల్యాండ్ అని ప్రభుత్వం గుర్తించిన తరువాత ల్యాండ్ గ్రాబింగ్ కేసుకు కోర్టుకు వెళ్లడం జరిగింది. ఈ ల్యాండ్ గ్రాబింగ్ వెళ్లడానికి కూడ మాతృశ్రీ కోపరేటివ్ సొసైటీ అయినా కమర్షియల్ ఇండస్ట్రీస్ సొసైటీ వారి తదనంతరము అమ్మకాలు కొనుగోలు జరగడంలో ఆ వివాదంలో ల్యాండ్ గ్రాబింగ్ కోర్టు ప్రభుత్వాన్ని ఇంప్లీడ్‌కమ్మని కోరితే ప్రభుత్వం కూడా ఇంప్లీడ్ అయినది. దీంట్లో ఇంప్లీడ్ అయితే టెక్నికాలిటీస్ మీద ప్రభుత్వం తాలుకు దీనిని డిస్‌మిస్ చేసింది. ల్యాండ్ గ్రాబింగ్ కోర్టుకి మళ్లీ రమ్మని ప్రాపర్ కోర్టుకి రమ్మని ఒక డైరక్షన్ ఇవ్వడం మాట వాస్తవం . ఇది 2002లో ఇచ్చిన మాట సభ్యులు చెప్పింది వాస్తవం . అప్పటి నుంచి ఇప్పటివరకు దీనిమీద లీగల్ ఎక్సర్‌సైజ్ చేయడం జరుగుతుంది. కొంత జాప్యం జరిగిన మాట వాస్తవం . ఈ భూమి రాష్ట్ర ప్రభుత్వం భూమి అనేటటువంటి వాదంతో మళ్లీకోర్టు ముందుకు వెళ్లడానికి సిద్దంగా వున్నది. అన్ని ఆప్షన్సు పరిశీలిస్తున్నాము. జి.పి. ఒపీనియన్ తీసుకొని ల్యాండ్ గ్రాబింగ్ కోర్టుకు వెళ్లడానికి ప్రభుత్వం సిద్దంగా వుందని సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ పి.జనార్దనరెడ్డి: అధ్యక్షా, ఇట్లాంటివి చాలా జరుగుతున్నాయి, ముఖ్యంగా మా ఖైరతాబాదు నియోజకవర్గంలో లింగంపల్లి, కుక్కట్‌పల్లి మున్సిపాలిటీలలో బాగా జరుగుతున్నాయి. దీనిపైన సీరియస్‌గా తీసుకోవాలి. ప్రభుత్వ ఆస్థులకు రక్షణ కల్పించాలి, అక్కడ స్టాఫ్ పెంచాలి, భూములను రక్షించే ప్రయత్నం చేయండి. అక్కడ స్టాఫ్ తక్కువ వుంటే వాళ్లు చేయలేరు, మున్సిపాలిటి అయినా రెవెన్యూ డిపార్టుమెంటు అయినా మాతృశ్రీకి టైటిల్ లేదని కోర్టు లో చెప్పిన వారు మాతృశ్రీనగర్ వెల్ఫేర్ అసోషియేషన్, మియాపూర్ అండ్ అల్విన్‌పేట ప్లాటు ఓనర్సు డెవలప్‌మెంటు వెల్ఫేర్ అసోషియేషన్, లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. దీనికి పెద్ద చేపలు ఉన్నాయి, చిన్న చేపలు పిచ్చిరెడ్డి అని ఇట్లా పెట్టడం జరిగింది. ఈ పెద్ద చేపలు ఎవరు ఉన్నారు? ఎందుకు ల్యాండ్ గ్రాబ్ చేస్తున్నారు? వీళ్లకి గవర్నమెంటులో ఏమి ఇన్‌ఫ్లూయన్సు వున్నది? ఎందుకు వీళ్ల మీద ఇప్పటి దాకా కేసు పెట్టకుండా ఆగడం జరిగింది? ఇప్పుడు ఒక హౌస్ కమిటి వేయండి. దీని మీదఎవరెవరు వున్నారు. బ్యాక్ గ్రౌండ్ ఎవరెవరు ఉన్నారో అన్ని తెలుస్తుంది నేను ఈ పేర్లు మీకు పంపిస్తున్నాను. Receipts were passed on to Sri M. Satyanarayana and Ms. Anjali Devi for a sum of Rs. 3.00 lakhs. 3 లక్షల రూపాయలు ఇవి అన్ని ఉన్నాయి నేను మంత్రిగారికి పంపిస్తున్నాను. ఇటువంటి వాళ్లను అరెస్టు చేయండి . చిన్న చిన్న వాళ్లు గుడిసెలు వేస్తే కూల గొడతారు, చిన్న చిన్న షాపుల వాళ్లు ముందుకు వస్తే కూలగొడుతున్నారు. వీళ్లు వందలాది ఎకరాలు కబ్జా చేస్తే వీళ్లను గమ్మున ఊరుకుంటున్నారు. వీళ్ల మీద ఎందుకు చర్య తీసుకోలేదు? వీరిని 24 గంటల్లో అరెస్టు చేయమనండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఈ కేసుకి సంబంధించి ఎవరినీ రక్షించే ప్రయత్నం చేయడానికి ఈ భూములను వదులుకోవడానికి ఎట్టి పరిస్థితులలో ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఉన్న లీగల్ ఆప్షన్సు అన్ని పరిశీలించడం జరుగుతుంది. సభ్యులుచెప్పి నట్టుగా కొంత ఆలశ్యం జరిగిన మాట వాస్తవమే. ప్రభుత్వ దృష్టికి వచ్చిన తరువాత ఇతర లీగల్ ఆప్షన్సు స్టడీ చేయడంలో కొంత జాప్యం జరిగింది. అయినప్పటికి ఇప్పుడు ఉన్నటువంటి ఆప్షన్సు, సభా సంఘం అన్నారు. సభా సంఘం అవసరం లేదు. దీనిని దాచిపెట్టుకోడానికి ఈ భూమిని విడిచి పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. సభా సంఘం వల్ల కొంత సమయం వృథా అయ్యేదాని కంటే ఇతర ఆప్షన్సు ఉన్నాయి ఎల్‌జిసిలో ప్రాపర్‌గా కోర్టులోరమ్మని చెప్పారు. కనుక ఎల్‌జిసిలో దీనిమీద కేసు వేయడం జరిగింది. వెంటనే లీగల్ ఆప్షన్సు పరిశీలన చేసి ల్యాండ్ గ్రాబింగ్ క్రింద వేసేటటువంటి ప్రయత్నం చేస్తున్నాము. ఇంకా ఆప్షన్సు ప్రభుత్వం దగ్గర ఉన్నా ఎన్‌క్రోచ్‌మెంటు యాక్టు అప్లయి చేద్దాము అంటే ఇది హైకోర్టులో ప్రత్యర్ధులకు కొంత అడ్వాంటేజ్ వుండే అవకాశం వున్నదని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ఎల్‌జిసి ఫైల్ చేసి దీని మీద సివిల్, క్రిమినల్ రెండు యాక్షన్సుని సభ్యులు కోరినట్టుగా తీసుకోవడం జరుగుతుంది. అలాంటి ఆప్షన్సు అన్నిటిని ప్రభుత్వం పరిశీలన చేసి వారిపైన కేసులు పెట్టి భూమిని వెనుక్కు తీసుకోవాలని అన్ని అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తుంది అని మనవిచేస్తున్నాను. తరువాత ఎల్‌ఒసి ఒకటి ఇన్‌సిస్టు చేయాలని అనుకుంటున్నాము, పర్టిక్యులర్ సర్వే నెంబరు ఉన్న ఎక్స్‌టెంట్ అది రక్షించడానికి ఎల్‌ఒసి అప్లయి చేస్తే తప్ప ఇవ్వబడదు అన్న విషయాన్ని, ఇతర ప్లాన్సు అప్రూవ్ చేసేటప్పుడు కాని రిజిస్టర్డు సేల్ డీడ్సు కోసం పోయినప్పుడు కాని అక్కడ రిజిస్ట్రార్ ఆఫీసుకు ఇక్కడ రెవెన్యూ కార్యాలయం తెలియచేసి ఇతర ట్రాన్‌జాక్షన్సు ఈ సర్వే నెంబర్సులో జరగకుండా అడ్డుకొనేటటువంటి ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. హుడా కాని, స్థానికసంస్థలు అన్నిటిని కూడా దీని మీద జరిగినటువంటి యాక్టివిటి అనుమతించవద్దు అని అదర్‌వైజ్ రెవెన్యూ పీపులు ఇచ్చిన ఎల్‌ఒసి వుంటే తప్ప చేయవద్దు అనే నిబంధన ఒకటి విధించి వారికి తెలియచేయడం జరుగుతుంది. ఈ భూములను ప్రొటక్టు చేయడంలో ఉన్నఅవకాశాలను ప్రభుత్వం తీసుకుంటుంది సభ్యులు ఆవేదన చెందనవసరం లేదు. ప్రభుత్వం తప్పనిసరిగా కైవసం చేసుకుంటుందని మనవిచేస్తున్నాను. సభా సంఘం అయితే అవసరం లేదని నా అభిప్రాయం .

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ భూములను ప్రొటెక్టు చేయవలసిన అవసరం వున్నది. ఎందుకంటే మంత్రిగారు మేము అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. 2004లో కొన్ని భూముల విషయంలో ఇదే అసెంబ్లీలో మంత్రిగారు జవాబు ఇచ్చారు.

బతకమ్మకుంట ఇవి అన్ని. కాని కనీసం ఆ భూముల మీద స్టే వెకేట్ చేయించలేకపోయారు. రంగారెడ్డి, హైదరాబాదు సిటిలో విలువైన భూములు. కాని ప్రభుత్వానికి సంబంధించిన అడ్వకేట్సు న్యాయం కోసం వాదిస్తున్నారా, మరి ప్రభుత్వానికి అన్యాయం చేయడం కోసం వాదిస్తున్నారా అర్థం కావడం లేదు. 2 సంవత్సరాలకు కనీసం స్టే వెకేట్ చేయలేని పరిస్థితిలో ఈ భూములు ఉన్నాయి. దీనికి సంబంధించిన శాసన సభ్యులతో సమావేశం ప్రభుత్వం ఏర్పాటు చేయాలి, అనేకమైన దీనికి సంబంధించిన వివరాలు ఉన్నాయి.

శ్రీ పి.జనార్ధనరెడ్డి: అధ్యక్షా, స్థలాన్ని ప్రొటెక్టు చేస్తామని చెప్పారు, ఈ స్థలం పేరు చెప్పి రిజిస్టర్ అయినాయి. హుడా పర్మిషన్ లే అవుట్ తెచ్చామని వాళ్లు జనానికి చూపించి కోట్ల రూపాయలు వసూలు చేశారు. ఇప్పటివరకు 200, 300 కోట్ల రూపాయలు మాతృశ్రీ వాళ్లు వసూలు చేయడం జరిగింది. వారి మీద ఏమి చర్య తీసుకుంటారు? ఇక్కడ నివసించే వాళ్లు అంతా కర్మాగారాల్లో పనిచేసేటటువంటి కార్మికులు, మధ్యతరగతి కుటుంబాలు, చిన్న చిన్న వ్యాపారస్థులు, కూలీనాలీ చేసే వాళ్లు . ఏదో కష్టంగా డబ్బు జమ చేసి వాళ్లు కట్టుకోవడం జరిగింది.రిసీప్టు కూడా మీకు ఇచ్చాను. వారి మీద చర్య తీసుకొని వాళ్ల డబ్బులు రిటర్న్ చేయమని చెప్పండి,

శ్రీ ధర్మాన ప్రసాదరావు:అధ్యక్షా, ఈ రిజిస్ట్రేషన్స్ స్టాపు చేయడానికి రంగారెడ్డి జిల్లా కలెక్టరుకు ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ఇప్పించి రిజిస్ట్రేషన్సు స్టాపు చేస్తాము. రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు తప్పనిసరిగా రెవెన్యూ ఎన్ఓసిని అబ్టైన్ చేసే పద్ధతి కూడా అమలు చేయడం ద్వారా దీనిని అడ్డుకోవడం జరుగుతుంది. మాతృశ్రీ కోపరేటివ్ సొసైటీ ప్రజలను మోసం చేసి డబ్బు కలక్టు చేస్తుందని చెప్పారు.ఈ సర్వే నెంబరులో ఇకముందు అమ్మడానికి ఏదన్నా ప్రయత్నం చేసినట్లయితే పర్టిక్యులర్స్ తెలిసినప్పుడు వారి మీద క్రిమినల్ యాక్షన్ తీసుకోడానికి ప్రభుత్వం వెనుకాడే ప్రశ్న లేదు. ఇది రక్షించడానికి ఉన్న అన్ని లీగల్ ఆప్షన్సు ప్రభుత్వం తీసుకుంటుంది. ల్యాండ్ గ్రాబింగ్ కేసు, సివిల్ ఆప్షన్సు సిమిలర్‌గా క్రిమినల్ ఆప్షన్సు కూడా ప్రభుత్వం ఒకసారి ఉపయోగించుకుంటుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ఉ.10.40

శ్రీ పి.జనార్థన రెడ్డిః సార్, మంత్రి గారు కొత్తగా రిజిస్ట్రేషన్స్ చేసే వారి పైన యాక్షన్ తీసుకుంటామంటున్నారు. కాని వాళ్లు ఇంతకు మొదలే కోట్లాది రూపాయలు వసూలు చేశారు. దాదాపు రెండు వందల కోట్ల రూపాయలు వాళ్లు ఆ విధంగా వసూలు చేశారు. అంతా పేద వారు, కార్మికులు, మధ్య తరగతి వారు ఆ డబ్బులు కట్టిన వారిలో వున్నారు. వారంతా ఆ డబ్బు కోల్పోయే ప్రమాదముంది. కావున నేను మంత్రి గారికి మనవి చేసేదేమంటే ఆ పేద, మధ్య తరగతి ప్రజలు డబ్బులు కట్టిన వారు ఎవరైతే వున్నారో వారందరికీ వడ్డీతో సహా ఆ డబ్బులు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అందు కోసం ఆ సొసైటీ వాళ్లకు చెందిన ఆస్తులను అటాచ్‌మెంట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, ఆ కోఆపరేటివ్ సొసైటీ వాళ్లు ఏ పరిస్థితుల్లో డబ్బులు వసూలు చేశారోనన్న విషయాలు పరిశీలించాల్సిన అవసరముంటుంది. ఈ పర్టికులర్ సర్వే నెంబర్ ల్యాండ్ అమ్మకం విషయంలో డబ్బులు తీసుకున్నారా, వారు ఎవరినైనా మోసగించారా అనేది నిజమైతే వారిపై క్రిమినల్ యాక్షన్ తీసుకోవడానికి అవకాశముంటుంది. అందుచేత ఆ విషయాలన్నీ పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ విషయంలో ప్రభుత్వం ఎవరినీ ఉపేక్షించే అవకాశం కాని, ఎవరినీ రక్షించే అవకాశం కాని లేదన్న విషయాన్ని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. కార్మికులు, పేద వారు వున్నారన్నారు. సివిల్ కోర్టు కేసులు, ల్యాండ్ గ్రాబింగ్ కోర్టు కేసుల ద్వారా ఆ భూమి మనకి దఖలు పడే మార్గం ముందుగా జరిగితే తరువాత ప్రభుత్వం అలాంటి వారిని ఆదుకోవడానికి ఏమి చేయాలనేది తరువాతి సందర్భాలలో ఆలోచించి నిర్ణయం తీసుకోవచ్చు. ఇప్పుడే ఆ విషయం గురించి చర్చించడం అంత భావ్యంగా వుండదని వారికి మనవి చేస్తున్నాను.

శ్రీ పి.జనార్థన రెడ్డిః   సార్....... సార్.......

మిస్టర్ స్పీకర్ః  నెసెసరీ యాక్షన్ విల్ బి  టేకన్ అని మంత్రి గారు ఆల్‌రెడీచెప్పారు కదా జనారన్  రెడ్డి గారూ,  మంత్రి గారు అదే చెప్పారు. నెసెసరీ  యాక్షన్ విల్ బి టేకన్ అంటే  దానికి సంబంధం వున్న యాక్షన్ ఏ పద్ధతిలో, ఏ రూల్స్ ప్రకారం తీసుకోవాల్ వుయ్ విల్ ఎగ్జామిన్ ఇట్ అండ్ ఇనీషియేట్ యాక్షన్ అని చెప్పారు.  హి హేస్ మెన్షన్డ్ ఇట్.

**మహబూబ్‌నగర్ జిల్లా, వీపనగండ్ల గ్రామంలోని శ్రీ చెన్నకేశవస్వామి ఆలయభూములను కౌలుకిచ్చుట**

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.55–బి(5324- ఎం.)

సర్వశ్రీ జె. కృష్ణా రావు (కొల్లాపూర్), వంశీకృష్ణ, వై.కిష్టారెడ్డి (కల్వకుర్తి), మర్రి శశిధర్ రెడ్డి (సనత్‌నగర్) – గౌరవనీయులైన పంచాయతీరాజ్, దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః

అ. 2004-05 సంవత్సరంలో మహబూబ్‌నగర్ జిల్లా, వీపనగండ్ల గ్రామంలో శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయానికి చెందిన వీపనగండ్ల గ్రామం సర్వే నెంబర్ 697,699,700 లలోని భూముల కౌలదారీ హక్కులను భూమిలేని పేదలమని క్లెయిమ్ చేసుకున్న వీపనగండ్ల గ్రామానికి చెందిన శ్రీ పి.హరినాధ రెడ్డి తదితరులకు మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, వారు భూమి లేని పేదల కేటగిరీ క్రింద వర్గీకరింపబడేందుకు అర్హులా?

ఇ. అయితే, కౌలుదారీ హక్కులను రద్దు చేసేందుకు ఇప్పటివరకు తీసుకున్న చర్య ఏమిటి?

ఈ. ఈ విషయంలో బాధ్యులైన వారిపై తీసకున్న చర్య ఏమిటి?

**పంచాయతిరాజ్, దేవాదాయ శాఖ మంత్రి(శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి)ః**

అ. లేదండీ.  2003-04 సంవత్సరానికి 30 ఎకరాల 32 గుంటల విస్తీర్ణం గల భూమిలో కౌలుదారీ హక్కులను బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా అత్యధిక మొత్తం పాటదారులకు ఇవ్వడం జరిగింది. అత్యధిక మొత్తం పాటదారులలో ఒకరైన  శ్రీ పి. హరినాథ్ రెడ్డితో సహా ఒక్కొక్కరికి 4 ఎకరాల 16 గుంటల విస్తీర్ణం చొప్పున 7 మంది వ్యక్తులకు సదరు కౌలుదారీ హక్కులను ఇవ్వడం జరిగింది.

ఆ. లేదండీ.  2004-05 సంవత్సరానికి మహబూబ్‌నగర్ దేవాదాయ అసిస్టెంటుకమీషనర్ వారిని భూమిలేని పేదలుగా ప్రకటించేందుకోసం కౌలుదార్ల వాదనను త్రోసిపుచ్చి బహిరంగవేలం నిర్వహించాలని ప్రతిపాదించారు. కౌలుదార్లు గౌరవ హైకోర్టును ఆశ్రయించి స్టే వుత్తర్వులు తీసుకువచ్చారు.

ఇ. స్టే తొలగింపు పిటీషన్‌ను, కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేసి ఈ విషయాన్ని పరిశీలించడమవుతున్నది.

ఈ. గౌరవ హైకోర్టు సదరు డబ్ల్యు పి ని పరిష్కరించిన తరువాత అవసరమయిన చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ జె.కృష్ణా రావుః  అధ్యక్షా, మంత్రి గారు   2003-04లో  ఆక్షన్ పెట్టి ల్యాండ్ ఇచ్చామన్న విషయం వాస్తవం కాదు. ఇది  30 ఎకరాల పొలం. వాస్తవంగా ఇది జూరాల ప్రాజెక్టు క్రింద వస్తుంది.  క్రిందిస్థాయి అధికారులు ఆక్షన్ పెట్టకుండానే

పెట్టినట్లు రికార్డ్స్ రాసుకొని ఈ 30 ఎకరాలకు సంవత్సరానికి వెయ్యి రూపాయల క్రింద డబ్బులు వసూలు చేశారు. వాస్తవంగా ఆక్షన్ పెట్టలేదు. అంతేకాకుండా దీనికి సంబంధించి క్రింది స్థాయికి సంబంధించిన రెవిన్యూ అధికారులు, ఎండోమెంట్ అధికారులు అంటే ఎం ఆర్ ఒ మరియు అసిస్టెంట్ కమీషనర్ వీళ్లతో కొల్యూడ్ అయి వీళ్లను ల్యాండ్‌లెస్ పూర్‌గా గుర్తించారు. ల్యాండ్‌లెస్ పూర్‌గా గుర్తించిన వీరిలో ఒకరైన పి.హరినాథ రెడ్డికి నారాయణగూడలో లేబరేటరీ వుంది. అయినా ఇతనిని ల్యాండ్‌లెస్ పూర్‌గా ధృవీకరించారు. అదేవిధంగా అందులో విజయకుమార్ అనే అతను ఎలక్ట్రిసిటీ బోర్డులో కాంట్రాక్టర్. అతని ఫాదర్ ఎ డి ఇ అతను కూడా కోటీశ్వరుడు. అతనిపై విజిలెన్స్ రెయిడ్ కూడా జరిగింది. అంటే ఆదాయానికి మించి ఆస్తులు కలిగివున్నారని చెప్పి అతనిపై రెయిడ్ జరిగింది. అదేవిధంగా సాయినాథ్ రెడ్డి అనే అతను ఎ ఆర్ కంపెనీలో ఇతను పర్మనెంట్ ఎంప్లాయి. అతని మంత్లీ శాలరీ రు. 8 వేలు. ఇతన్ని కూడా ల్యాండ్‌లెస్ పూర్‌గా గుర్తించారు. ఆ విధంగా మొత్తం ఒకే కుటుంబానికి సంబంధించినటువంటి ఏడుమంది వ్యక్తులకు ఎంతోవిలువైనఈ 30 ఎకరాల పొలాన్ని ఇచ్చారు. ఈ రోజున ఆగ్రామానికి ప్రక్కనున్న వెల్కూరులో 30 ఎకరాల భూమికి ఆక్షన్ పెడితే దాదాపు లక్షా 50 వేల రూపాయల వరకు వచ్చింది. ఇదే పొలాన్ని ఎస్‌సి/ఎస్‌టి/బిసిలకుచెందిన నిరుపేదలకు ఇవ్వకుండా తెలుగుదేశం పార్టీకి చెందిన లక్షాధికారులు, కోటీశ్వరులైన నాయకులకు, కార్యకర్తలకు ఇవ్వడం జరిగింది. ఇది కేవలం రెవిన్యూ, ఎండోమెంటులోని క్రింది స్థాయి అధికారులిద్దరూ కలిసి చేసిన కార్యక్రమం. ఎండోమెంటుకు చెందిన అసిస్టెంటు కమీషనర్ గారు కమీషనర్‌కు రెకమెండ్ చేస్తూ స్పష్టంగా రాశారు. After conducting the thorough departmental enquiry by the Inspectors and others, they came to the conclusion that the petitioners are landless poor persons and that they are entitled for the benefits under section 82 of Act 30/1987, and accordingly, recommended the same to the Commissioner for allotting the land to them as landless poor. ఎందుకంటే వీళ్లు ల్యాండ్‌లెస్ పూర్ అయినట్లుగా వీళ్ల దగ్గర వన్ థర్డ్ అమౌంట్ మాత్రమే కట్టివేయాలని కూడా రెకమెండ్ చేశారు. అధ్యక్షా, ఈ తతంగం అనేది గత 10/15 సంవత్సరాల నుండి జరుగుతున్నది. ఒక వైపున గౌరవ ముఖ్యమంత్రి గారు పొలం లేని వారికి, ఎస్‌సి/ఎస్‌టి/బిసిలకు చెందిన నిరుపేదలకు పట్టాలు పంపిణీచేస్తూ వుంటే రెవిన్యూ మరియు ఎండోమెంటు డిపార్ట్‌మెంటుకు చెందినఇద్దరు అధికారులు ఈ విధంగా పూర్తి అన్యాయం చేస్తున్నారు. దీనిపైన...... (మైకు కట్‌చేయబడింది)

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః అధ్యక్షా, ఈ భూమి గత 30/40 సంవత్సరాలుగా ఆ రెండు కుటుంబాల మధ్య వారి సాధీనంలోనే వుండటం జరుగుతున్నది. 2003-04లో మొదటిసారిగా దీనిని ఆక్షన్ పెట్టటం జరిగింది. ఆనాడు 28 మంది బిడ్డర్స్ పార్టిసిపేట్ చేయటం జరిగింది. మరి ఒక్కొక్క పీస్ నాలుగు ఎకరాల 60 సెంట్ల ప్రకారంగా బిడ్ జరిగింది. మొత్తం కేవలం రు. 15 వేల 400/-లకు 30 ఎకరాలను దారాదత్తం చేయటం జరిగిందని కూడా ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఈ ఆక్షన్ ఏ రోజున అరిగిందో ఆరోజునే ఈ హరినాథ్ రెడ్డి మొదలైన వారు మేము స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ అని, మమ్మల్ని ఆ విధంగా డిక్లేర్ చేసి ఆ స్థలాన్ని మాకు ఇవ్వాలని కూడా వాళ్లు అర్జీ పెట్టుకోవటం జరిగింది. దానిపైన మా అసిస్టెంట్ కమీషనర్ గారు2005 లో నిరాకరించటం కూడా జరిగింది. దీనిపైన మరొకమారు వాళ్లు హైకోర్టుకు వెళ్లటం జరిగింది. ఈనాటికి కూడా అది హైకోర్టులో పెండింగ్‌లో వుంది. మరీ ముఖ్యంగా స్టే వెకేషన్ కోసం మా డిపార్ట్‌మెంటు కూడా హైకోర్టుకు అప్లై చేయటం జరిగింది. అది చేస్తూనే తగు చర్యలు తీసుకోవటం జరిగింది. అయితే ఈనాడు అది డ్రై భూమి అధ్యక్షా. అది నీటిపారుదలలో లేదు. రాబోయే సంవత్సరం జూరాల కాలువ క్రింద అది వెట్ అవుతుందనే మాట కూడా చెబుతున్నారు. అంత లోపల స్టే వెకేట్ చేయించి మరొక్క మారు పబ్లిక్ ఆక్షన్ పెట్టటం జరుగుతుందని మీకు మనవి చేస్తున్నాను.

శ్రీ జె.కృష్ణా రావుః అధ్యక్షా, మరి గౌరవ మంత్రి గారికి ఎవరు తప్పుడు సమాచారం ఇచ్చారో తెలియదు కాని గత నాలుగు సంవత్సరాల నుండి జూరాల కెనాల్ క్రింద సంవత్సరానికి రెండు పంటలు పండుతున్నది. ఎకరాకు రు. 20 వేల చొప్పున సంవత్సరానికి మూడు నాలుగు లక్షల రూపాయల పంట పండుతున్నది. ఇది టోటల్‌గా మిస్‌లీడ్ చేస్తున్నారు. హైకోర్టు స్టే వుంటే ఈ విషయంలో ఎం ఆర్ ఒ , ఎండోమెంట్ అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చారు అధ్యక్షా..... వాళ్లిచ్చిన తప్పుడు ఆదాయం

సర్టిఫికెట్ మరియు ఇతర తప్పుడు ధృవీకరణ పత్రాలు కాని, సర్టిఫికెట్లు కాని తమరికి పంపిస్తాను...... వారిపైన తగిన చర్య తీసుకోవాలా లేదా అధ్యక్షా? తగిన చర్య తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ఆ భూమిని ఈ ప్రభుత్వం ఎస్‌సి/ఎస్‌టి/బిసి నిరుపేదలకు ఇస్తుందా లేదా అని మీ ద్వారా ప్రభుత్వాన్నిఅడుగుతున్నాను.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః అధ్యక్షా, అక్కడ కొంత గోల్‌మాల్ జరిగిందన్న అనుమానాలు నాకు కూడా వున్నాయి. అయితే హైకోర్టులో వుంది కాబట్టి దానిపైన చర్యలు తీసుకోలేకపోతున్నాము. నేను ఇందాక వచ్చేటప్పుడు కూడా మళ్లీ ధృవీకరించుకున్నాను. అది ఈనాటికీ డ్రై భూమిగానే వుంది. నేను ఇక్కడికి వచ్చే ముందు మా అధికారులు పది నిమిషాల క్రితం కూడా చెప్పారు. మరి వారు కాదు అంటున్నారు. నేను దీనిని డిస్‌ప్యూట్ చేయదలచుకోలేదు. ఆ వివరాలు పంపిస్తే ఈ విషయాలపైన చర్యలు తీసుకోవటానికి గవర్నమెంటు సిద్ధంగా వుంది.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము – 1)

ఉ.10.50

## జీరో అవర్

శ్రీ కె. లింగయ్య (నేరేళ్ల): అధ్యక్షా, హైదరాబాద్ మహానగరానికి రోజూ వేలాదిమంది రాష్ట్రం నలుమూలలనుండి పనికోసం వస్తున్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు, ఎమ్.ఎల్.ఎ.లు మొదలగు అనేకమంది ఇళ్లల్లో బాలకార్మికులచేత వెట్టిచేయించుకునే కార్యక్రమం జరుగుతోంది. దీనిని ప్రభుత్వం ఏమాత్రం కూడా పట్టించుకోకపోవటంవలననే ఈరోజు హైదరాబాద్‌లోని కుషాయిగూడా ప్రాంతంలో దళిత బాలికకు శిరోముండనం చేయించటం, కరెంట్ షాక్ ఇవ్వటం జరిగింది. ప్రకాశం జిల్లానుండి వచ్చిన ఆ అమ్మాయికి ఈరకంగా చేస్తే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటే ఎట్లా? హైదరాబాద్ నగరానికి ఈనాడు వేలాదిమంది తరలివస్తున్నారు. ఆయా గ్రామకార్యదర్శులు బిల్ కలెక్టర్లద్వారా ఏ మునిసిపాలిటీకి, వార్డ్‌కు ఎంతమంది వస్తున్నారు, వారుచేసే పనులు ఏమిటి, వారిలో ఎంతమంది బాలకార్మికులు, హరిజనులు అనేది నమోదుచేసే కార్యక్రమం ఏదైనా ప్రభుత్వం చేపడుతుందా? వీరిమీద నామమాత్రంగా కేసులు పోలీస్ స్టేషన్స్‌లో నమోదుచేస్తున్నారు తప్ప వారిమీద సీరియస్ యాక్షన్ తీసుకోవటంలేదు. అటువంటివారిని జైలుకుపంపి బెయిల్‌రాకుండా చేస్తే తప్ప ఇది ఆగదని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను. రాబోయే రోజులలో ఇటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రభుత్వం శ్రద్ధవహించవలసినదిగా కోరుతున్నాను. హరిజనులు, గిరిజనులు పనిలేక, కూడుగుడ్డలేక అన్నమో రామచంద్ర అని అలమటిస్తూ, పని కల్పించండని ప్రార్థిస్తుంటే నానా ఇబ్బందులుపెట్టి కరెంట్‌షాక్ ఇస్తున్నారు. మానవ సమాజంలో ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. దీనిపై ప్రభుత్వం శ్రద్ధ వహించాలి. ఇటువంటి సమస్యలు ఫ్యూచర్‌లో జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. బాలకార్మికులను వేధించేవారిపై ఎస్.సి., ఎస్.టి. ఎట్రోసిటీస్ యాక్ట్‌క్రింద కేసులు పెట్టాలి. చట్టపరంగా కేసు అయ్యేంతవరకు కేసు ఇవ్వకుండా జైళ్లలో మగ్గేట్లు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

SRI G. VINOD: Hon'ble Speaker Sir, I have noted down the points. I will give the answer.

శ్రీ కె. వెంకట నరసయ్య: అధ్యక్షా, గత సెప్టెంబర్‌లో ఖమ్మం జిల్లాలో వరదలు వచ్చాయి. మధిర నియోజకవర్గంలో పై మూడు నదులనుండి వచ్చిన వరద కారణంగా పంట భూములు పెద్దయెత్తున కోతకు గురై పొలాలకు తీవ్రమైన నష్టం జరిగింది. కొంతమందికి నష్టపరిహారం ఇచ్చారు. డోర్నకల్లు మండలంలో నష్టపరిహారం ఇవ్వలేదు. ప్రాజెక్ట్‌ల హెడ్ రెగ్యులేటర్‌వద్ద గండిపడింది. వైరా ప్రాజెక్ట్‌వద్ద ఈవిధంగా జరిగింది. 25,000 ఎకరాల పంట దీనిక్రింద పడుతుంది. హెడ్ రెగ్యులేటర్‌వద్ద పెద్ద గండిపడితే వందలాది బస్తాలువేసి తాత్కాలికంగా ఆపుచేశారు. లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్‌లు తుడిచిపెట్టుకునిపోయాయి. దానిని రూ.70 లక్షలకు ఎస్టిమేట్‌వేసి అధికారులకు పంపించారు. దానిని వెంటనే రిపెయిర్‌చేయకపోతే పెద్దయెత్తున నష్టం జరుగుతుంది. ప్రభుత్వం వెంటనే జోక్యం కలుగచేసుకుని ఆ ప్రాజెక్ట్‌ను రిపెయిర్‌చేసి వెంటనే అక్కడి ప్రజలను రక్షించమని, రాబోయే కాలంలో పంటలు వేసుకోవటానికి అవకాశం కల్పించమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను, తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్): పులుసుమువంత వాగుపై ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాను. ఇది నర్సాపురంపాడు గ్రామం పినపాక మండలంలో ఉంది. బూర్గంపహాడ్, ఇల్లందు, ములుగు నియోజకవర్గాలు ఈ ప్రాజెక్ట్ పరిధిలోకి వస్తాయి. ఈ మూడు నియోజకవర్గాల పరిధిలోని 6 గిరిజన గ్రామ పంచాయితీలు దీనిక్రిందకు వస్తాయి. 28 గిరిజన గ్రామాలకు ఈ ప్రాజెక్ట్‌వలన ఉపయోగం ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ క్రింద దాదాపు 5,000 ఎకరాలు సాగులోకి వస్తుంది. గత అనేక సంవత్సరాలుగా గిరిజన, హరిజన, పేద, మధ్య తరగతి రైతుల భూములు సాగునీరు లేక బీడు భూములుగా మారాయి. మెట్ట భూములు కూడా బీడు భూములుగా మారాయి. అక్టోబర్ 31, 2004 నాడు రాజీవ్ పల్లెబాట సందర్భంగా బూర్గంపహాడ్‌లో జరిగిన బహిరంగసభలో గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి ఈ ప్రాజెక్ట్ విషయం తీసుకెళ్లగా బహిరంగ సభలో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్‌కు నిధులు మంజూరుచేసి పనులు చేపడతామని చెప్పారు. ప్రాజెక్ట్ సర్వే పనులు కూడా పూర్తి అయి నెల రోజులు కావస్తున్నది. ఏజన్సీ ప్రాంతంలోని 28 గిరిజన గ్రామాలకు, వందలాది కుటుంబాలకు ఉపయోగపడే, 5,000 ఎకరాలకు నీరందించే ఈ ప్రాజెక్ట్‌కు వెంటనే నిధులు మంజూరుచేయాలని, పనులు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, I just need one to one and a half minute because it is very important issue which I am going to raise in the House and I hope that the Government takes a serious note of this. This is about vocational course education. One of the major problems faced by our country, State and also the minority community is that the educated youth are unable to take out a decent living due to non-availability of jobs and vocational education is the right answer for all the unemployed who are there in our country, State and in majority and minority communities. But, there are a few problems which need to be addressed immediately for the vocational course which has been neglected and which has emerged a dying out issue. In the Western Countries and European countries skill based education which the European and the Western people are adopting the percentage of students which adopt after 10th standard in Western countries. 40% in our State out of seven to eight lakh students who pass out SSC examination only 35,000 students get enrolled in vocational courses and that is only 5 per cent. The national policy of education in 1986 has envisaged 25% of enrolment in vocational education by the year 2000 and has miserably failed again. The State's target is 70%. The students who fail in SSC examination are four lakh. Out of the four lakh failed students only 70,000 students again go for supplementary examination.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు: అధ్యక్షా, గౌరవసభ్యులుగా చెప్పినట్లుగా అసోసియేషన్ మీటింగ్‌ను తప్పకుండా ఏర్పాటుచేస్తాము. ఆల్‌రెడి చర్చలు జరుపుతున్నాము. 10వ తరగతి ఫెయిల్డ్ స్టూడెంట్స్‌కు ప్రయోజనం ఇవ్వాలని

చెబుతున్నాము. ఆల్‌రెడి 10వ తరగతి తప్పినవారికి 36 నుండి 6 నెలలపాటు చేతివృత్తులలో శిక్షణ ఇప్పించే కార్యక్రమం గత 2 సంవత్సరాలుగా తీసుకుంటున్నాము. ఆ ఆపర్చ్యునిటీస్ వారికి కూడా ఇస్తున్నాము. గౌరవసభ్యులు ప్రస్తావించిన మిగతా విషయాలను వీలైనంతవరకు గవర్నమెంట్ చేస్తుంది. ఇంకా బెటర్‌గా చేయటానికి బెటర్ కోర్సెస్, ఇంటర్మీడియెట్ ఒకేషనల్ కోర్సెస్‌గురించి స్టూడెంట్స్ అందరికీ చెబుతున్నాము. పారా మెడికల్ కోర్సెస్‌గాని లేక గౌరవసభ్యులు చెప్పిన ఇతర కోర్సెస్‌గాని స్టూడెంట్స్ అందరికీ ఉపయోగపడతాయి. వారు 10 తరువాత కనీసం జాబ్ తెచ్చుకునే పరిస్థితి కల్పించాలి. వాటికి సీట్సు పెంచేందుకై కాలేజెస్ సంఖ్య కూడా పెంచుతున్నాము. ఆల్‌రెడి గవర్నమెంట్ చర్యలు తీసుకుంటుంది. గౌరవసభ్యులు చెప్పింది నోట్‌చేసుకుని తప్పకుండా ఇంప్రూవ్‌చేసే చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

ఉ.11.00

శ్రీ పి. దొరబాబు (పిఠాపురం ) ః అధ్యక్షా, నా నియోజకవర్గంలో 1.60 లక్షల మందికి ఒకే ప్రైమరీ హెల్త్ సెంటరుంది. అది పిఠాపురం మండలంలో వుంది. గొల్లకోలు మండల చుట్టుప్రక్కల గ్రామాలలో లక్ష మంది జనాభా వుంటే అక్కడ పిహెచ్‌సి లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. పోయిన నెలలో ప్రభుత్వానికి ఫైలు పంపించడం జరిగింది. ఇమ్మీడియేట్‌గా దాన్ని మంజూరు చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, action will be taken in this regard.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్)ః అధ్యక్షా, ఇది సభలో ఉన్నటువంటి లేబర్ మినిష్టర్‌గార్కి సంబంధించినది. మన ఆంధ్రప్రదేశ్‌లో మెదక్ జిల్లా, రామచంద్రాపురంలో ఉన్న బిహెచ్‌ఇఎల్ యూనిట్‌కు సంబంధించిన విషయం . 1965 నుంచి ఇప్పటి వరకు స్థానిక ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్‌ల ద్వారానే బిహెచ్‌ఇఎల్‌లో రిక్రూట్‌మెంటు జరిగేది. కాని ఈ సంవత్సరం నుంచి మేనేజ్‌మెంటు వారు ఆల్ ఇండియా బేసిస్ మీద రిక్రూట్‌మెంట్ చేయాలనే దుష్ట, దురాఆలోచన చేయడం చాలా శోచనీయం . మొన్న 249 ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఇంటర్వ్యూ జరిగితే కేవలం ఒకే ఒక పోస్టుకు మన ఆంధ్రప్రదేశ్ నుంచి సెలెక్ట్ కావడం జరిగింది. ఆల్ ఇండియా బేసిస్ మీద సెలెక్షన్స్ చేయడం వల్లే ఈవిధంగా జరిగింది. 1965 నుంచి ఇప్పటి వరకు డిప్లొమా హోల్డర్స్‌కు సంబంధించినటువంటి రిక్రూట్‌మెంటు పూర్తిగా స్థానిక ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీల ద్వారా మాత్రమే జరిగేది. కావున మన ప్రభుత్వం నుంచి సెంట్రల్ లేబర్ మినిస్ట్రీకి ఒక ప్రపోజల్ పంపించాలని మంత్రిగారిని కోరుతున్నాను, ఏమనంటే, లోకల్ ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీల ద్వారానే రామచంద్రాపురంలోని బిహెచ్‌ఇఎల్‌లో రిక్రూట్‌మెంటు జరగాలని. ఈవిధంగా చేయకపోతే జిల్లా వ్యాప్తంగా వుండే నిరుద్యోగ యువకులకు చాలా ఇబ్బంది కలుగుతుంది. పబ్లిక్ సెక్టారులో వుండే ఈ యూనిట్ యొక్క మేనేజ్‌మెంటు వారి ఆలోచన పట్ల మేము నిరసన వ్యక్తం చేస్తున్నాం, తీవ్రంగా ఖండిస్తున్నాం . ఇక్కడ ప్రొడక్షన్ పోయి ఆటంకం కలిగించే రీతిలో వ్యవహరించే మేనేజ్‌మెంటుపై చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

SRI G. VINOD : Hon'ble Speaker Sir, I will certainly taken up this matter with BHEL authorities and I will interact with the Central Government also. The request made by the Hon'ble Member will certainly be taken up and appropriate action will be initiated in this matter.

శ్రీ దారా సాంబయ్య (సంతనూతలపాడు)ః సార్, నా సంతనూతలపాడు నియోజకవర్గంలోని గొల్లపల్లి గ్రామంలో ఎస్‌సిలు సాగుచేసుకుంటున్న ప్రభుత్వ భూములను మల్లవరం రిజర్వాయరు క్రింద నష్టపోతున్న నిర్వాసితులకు ఇవ్వకూడదని చెప్పే విషయం ఇది. గొల్లపల్లి గ్రామంలో డిస్ట్రిక్ట్ కలెక్టర్‌గారు 1978లో 70 మంది ఎస్‌సి లకు సర్వే నెంబర్ 150,151 లలో 35.5 ఎకరాల పొలం కేటాయించారు. వాళ్లు ఆ పొలాన్ని సాగు చేసుకుంటున్నారు. అది ఎందుకు చేశారంటే – అప్పట్లో ఒక గేదె తీసు

కున్న వారికి  అర ఎకరం పొలం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది.   బలగం బర్రెలని ఒక కొత్త జాతి బర్రెలను తయారుచేశారు ఆనాడు .  హర్యానా జాతి దున్నపోతులకు, ఒంగోలు జాతి బర్రెలకు సంపర్కం చేసి  బలగం బర్రెలనే  కొత్త జాతి బర్రెలను తయారుచేసి, ఈ బర్రెలను తీసుకున్న లబ్ధిదారులకు  అర ఎకరం పొలం ఇస్తామని  ప్రభుత్వం ప్రకటించి 70 మంది  హరిజనులకు తలా అర ఎకరం చొప్పున కేటాయించింది.   అయితే పట్టాలు ఇవ్వలేదు.   వాళ్లు 1978 నుంచి ఇప్పటి వరకు దాదాపుగా 25 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్నారు.   ఈ మధ్యన మల్లవరం రిజర్వాయర్ క్రింద కొన్ని గ్రామాలు ముంపుకు గురయ్యాయి.   బూరేపల్లి, అన్నంగి అనే రెండు గ్రామాలు ముంపుకు గురవుతుంటే, ఆ గ్రామాల ప్రజలను ఈ ప్రాంతానికి తరలించాలని రెవెన్యూ అధికారులు ప్రయత్నం చేస్తున్నారు.   అలా చేసినట్లయితే  ఇక్కడ వుండే 70 మంది  హరిజనులు భూమి లేక  అవస్థలు పడే అగత్యం ఏర్పడుతుంది కాబట్టి ఆ భూమిని  వారికే వుంచి, ప్రభుత్వం కొత్తగా భూమిని కొనుగోలు చేసి నిర్వాసితులకు కేటాయించాలని తమరి ద్వారా రెవెన్యూ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :  అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.   తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం. వెంకట ప్రతాప్ అప్పారావు (నూజివీడు) : స్పీకర్  సార్, నూజివీడులో వంద పడకల ఏరియా ఆసుపత్రి వుంది. దాంట్లో స్టాఫ్ సంఖ్య చాలా తక్కువగా వుంది.   ఈ వంద పడకల  నూజివీడు ఆసుపత్రిలో  ఎంఎన్ఓ లు గాని ఎఫ్ఎన్ఓ లు గాని శాంక్షన్డ్ పోస్టు ఒకటే వుంది.   అదే 30 పడకల ఆసుపత్రిలో ఎంఎన్ఓ లు గాని ఎఫ్ఎన్ఓ లు నాలుగు పోస్టులున్నాయి.   నాలుగు పోస్టులు 30 పడకల ఆసుపత్రిలో వుంటే , వంద పడకల ఆసుపత్రిలో కేవలం ఒకటే వుంది.   ఇంకొక విషయమేమంటే మిగతా వంద పడకల ఆసుపత్రులలో  ఇవే పోస్టులు ఆరు దాకా వున్నాయి.   అదే విధంగా స్వీపర్స్ తదితర పోస్టులు  నూజివీడు ఆసుపత్రిలో మూడు పోస్టులుంటే, మిగతా వంద పడకల ఆసుపత్రులలో  13 పోస్టుల వరకున్నాయి.   ఈ రకంగా చాలా తేడా వుంది. అలాగే డాక్టర్స్ విషయానికి వస్తే, నూజివీడులోని వంద పడకల ఆసుపత్రికి, ఇతర వంద పడకల ఆసుపత్రులకు తేడా వుంది.  నూజివీడు ఆసుపత్రిని ఇతర ఆసుపత్రులతో పోల్చుకున్నపుడు 34 పోస్టుల తేడా వుందనే విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అక్కడ బ్లడ్ బ్యాంకు కూడా లేని విషయాన్ని నేను లాస్ట్ టైమ్ అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగింది.   కావున బ్లడ్ బ్యాంకును కూడా అక్కడ స్థాపించి,  వంద పడకల ఆసుపత్రిలో స్టాఫ్‌ను నియమించేలా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :  అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించింది.  వైద్య, ఆరోగ్య శాఖా మంత్రిగారికి ఈవిషయాన్ని తెలియజేసి తగు చర్యలు తీసుకునేలా చూస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం . రాజశేఖర్ (చిలకలూరిపేట):  అధ్యక్షా, మా జిల్లాలో  పండించినటువంటి బిటి కాటన్‌ను కొనే నాథుడే లేక రైతుల పరిస్థితి చాలా దయనీయంగా వుంది.   కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వాళ్లు రైతుల వద్ద నుంచి  పండించిన పంటలో సగం భాగం మాత్రమే  కొని వారి కొనుగోలు కేంద్రాలను మూసేయడం జరిగింది.   ప్రైవేటు వ్యాపారస్తులు రైతుల వద్ద వున్న పత్తిని కొనడానికి ముందుకు రావడం లేదు.   ఒకవేల ఎవరైనా ముందుకు వచ్చినా, క్వింటాళు రూ. 1500, 1600 లకే అడుగుతున్నారు.   రైతులు చాలా ఇబ్బందికరమైన పరిస్థితుల్లో వున్నారు.   కావున ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని గుంటూరు జిల్లాలో సిసిఐ వాళ్ల కొనుగోలు కేంద్రాలను మళ్లీ తెరిపించి రైతుల వద్ద వున్న పత్తి మొత్తాన్ని కొనిపించేలా చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి వచ్చింది, చర్యలు తీసుకుంటున్నాం .  అయినా సరే వారు చెప్పిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని  తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

Annual Report of the A.P Public Service Commission for 2003-04:

"A copy of the Annual Report of the Andhra Pradesh Public Service Commission for the year 2003-2004 as required under Section 2 of Article 323 of the Constitution of India."

## కమిటి నివేదిక సమర్పణ

### వెనుకబడిన తరగతుల కమిటి నివేదిక సమర్పణ

SRI M. HANUMANTHA RAO: Sir, I beg to present:

"The First Report of the Committee on Welfare of Backward Classes (2004-2006)"

MR. SPEAKER: Report presented.

### 2006-2007సంవత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెటు) పై

గ్రాంట్ల కొరకు అభ్యర్థన - మొదటిరోజు

అభ్యర్థన నెం. **X** **(10) -** అంతరంగిక నిర్వహణ

అభ్యర్థన నెం. **VIII** **(8) -** రవాణా నిర్వహణ

అభ్యర్థన నెం. **V** **(5) -** రెవిన్యూ రిజిస్ట్రేషన్

అభ్యర్థన నెం. **VI** **(6) -** అబ్కారీ నిర్వణ

అభ్యర్థన నెం. **VII** **(7) -** వాణిజ్య పన్నుల నిర్వహణ (ప్రతిపాదించబడినవి)

SRI K. JANA REDDY: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1799,40,30,000/- under Demand No. X (10) - Home Administration."

SRI KANNA LAKSHMINARAYANA: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 69,81,39,000/- under Demand No. VIII (8) - Transport Department."

SRI D. PRASADA RAO: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 960,00,21,000/- under Demand No. V (5) - Revenue Registration and Relief."

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 177,75,36,000/- under Demand No. VI (6) - Excise Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 248,69,57,000/-

under Demand No. VII (7) -Commercial Taxes Administration."

MR. SPEAKER: Demands moved. Cut Motions from Sl. No. 1263 to 1406 are deemed to have been moved. Now, Tea break for ten minutes.

**(The House then adjourned at 11.10 a.m. for Tea break for ten minutes. )**

*********

(The House re-assembled at 11.34 AM with Sri B. Vedavyas in the Chair)

## సభా కార్యక్రమము

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం ): వాయిదా తీర్మానం మీద స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): మెయిన్ అపోజిషన్ పార్టీ ఉన్నప్పుడు రేపు స్టేట్‌మెంట్ చేస్తాము. దటీజ్ మై రెక్వెస్ట్. వాళ్లు లేకుండా చేస్తే బాగుండదు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, డిమాండ్సు మొదలై పదిహేను రోజులైంది. 15 రోజుల తరువాత డిమాండ్సు మీద మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు అభినందిస్తున్నాను. మన రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణం ప్రకారం 678 లక్షల ఎకరాలు మొత్తం భూమి ఉండగా దీనిలో 392.70 లక్షల ఎకరాలు సాగుభూమిగా ప్రభుత్వం గుర్తించడం జరిగింది. 292 లక్షలు మాత్రమే సాగు అవుతుంది. 31.1.05 నాటికి 136.22 లక్షల ఎకరాలకు సాగునీటి వనరులు కల్పించడం జరిగింది. నీటిపారుదలశాఖ క్రింద 113.38 లక్షల ఎకరాలు పంచాయితీరాజ్ శాఖ క్రింద 14.90 లక్షల ఎకరాలు ఎపిఎస్ఐడిసి క్రింద 7.94 లక్షల ఎకరాలు మిగిలింది వర్షాధారంగా సాగు అవుతుంది. ఆంధ్ర ప్రదేశ్‌కు నదుల రాష్ట్రంగా బాగా పేరుంది. మన రాష్ట్రంలో 40 బేసిన్సు ఉన్నాయి. ఈ నదీజలాల పంపిణీ ట్రిబ్యునల్సు రాష్ట్రానికి 2764.45 టిఎంసి నీటిని నికర జలాలు 75 శాతం నిశ్చిత జలాలు కేటాయించడం జరిగింది. అంతర్ రాష్ట్ర వివాదాలు పరిష్కరిస్తూ రాష్ట్రంలోని ప్రాజెక్టులకు మైనర్ ఇరిగేషన్ కేటాయింపులు చేసింది. నేటి వరకు కేటాయించిన నీటిలో 2వేల టిఎంసిలు మాత్రమే వినియోగిస్తున్నారు.

శ్రీ తమ్మినేని వీరభద్రం (ఖమ్మం ): నిన్న స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. గిరిజన సమస్య మీద స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. ఇలా పొడిగించడం కరెక్ట్ కాదు. రేపు గిరిజన ఏజన్సీ బంద్ జరుగబోతుంది. దానిపై చర్చ జరగాలి. ప్రధాన ప్రతిపక్షం లేదని స్టేట్‌మెంట్ వాయిదా వేయడం సరైంది కాదు. గిరిజన సమస్యలపై స్టేట్‌మెంట్ ఈ రోజు సభలో పెట్టాలి. చర్చ జరగాలి. ప్రధాన ప్రతిపక్షం లేదు అనడం సబబు కాదు. ఉన్నవారు చర్చిస్తారు. స్టేట్‌మెంట్ వెంటనే పెట్టించాలి. డిమాండ్సు మీద చర్చ సాగడం అంటే దీనిని పక్కదోవ పట్టించడానికి , గిరిజన సమస్యల మీద చర్చ జరగకుండా ఉండాలని చూస్తున్నారు.

ఛైర్మన్: మెయిన్ అపోజిషన్ లేదు కాబట్టి రేపు స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. మీ మెంబర్సు యాక్సెప్ట్ చేశారు.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: మీరు అడిగిన దానికి స్టేట్‌మెంట్ ఇస్తామన్నాము. ఇప్పుడు ప్రతిపక్షం వారు లేరని రేపు ఇస్తామంటే ఈల్డ్ అయి వారు మాట్లాడడం జరిగింది. స్టేట్‌మెంట్ ఇవ్వకుండా పోము. ఖచ్చితంగా స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పడం జరిగింది. స్పీకర్‌గారి ఆదేశాల మేరకు ఇస్తామని మిమ్ములను రెక్వెస్ట్ చేయడం జరిగింది.

శ్రీ తమ్మినేని వీరభద్రం: సభలో ప్రధాన ప్రతిపక్షం ఉందా, లేదా అనే దానికి కారణం మేము కాదు. గిరిజన సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఏజన్సీ బంద్ 24న ఉన్నదని అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. మంత్రిగారు స్పష్టంగా హామీ ఇచ్చారు. ఈరోజు మీరు ఆటంకపరచకండి రేపు ఉదయం స్టేట్‌మెంట్ ఇస్తామని అన్నారు. ఆ హామీపై తెలుగుదేశం ప్రధాన ప్రతిపక్షం ఆందోళన చేస్తుంది. వారిని సస్పెండ్ చేయాలనే మూడ్‌లో ఉంది. అప్పటికి ప్రధాన ప్రతిపక్షం ఉండదని వారికి ఉంది. అయినా రేపు ఉదయం స్టేట్‌మెంట్ ఇస్తామని ఇప్పుడు మాట తప్పడం మంచిది కాదు.
ఉ. 1140

అయినా సరే రేపు ఉదయం స్టేట్‌మెంట్ యిస్తాము, చర్చ చేస్తాము అన్నారు. ఇప్పుడు మాట తప్పడం సరి కాదు. ప్రధాన ప్రతిపక్షం లేక పోయినప్పటికీ చర్చ చేయాలని కోరుతున్నాము. ప్రధాన ప్రతిపక్షం లేదు కాబట్టి ఈ చర్చ యిప్పుడు

చేయకూడదనడం సబబు కాదు. రేపు గిరిజన ప్రాంతాలబంద్ జరగబోతున్నది. ఈ శాసనసభలో మేము లేవనెత్తే సమస్యలకు సరియైన సమాధానం ప్రభుత్వం యివ్వగలుగుతే, హామీ యివ్వగలుగుతే రాష్ట్ర వ్యాప్త బంద్ రేపు జరిగే అవకాశం లేదు. మా డిమాండ్ ఏమంటే ప్రభుత్వం అంగీకరిస్తే , స్పష్టమైన హామీతో ముందుకు వస్తే ఏజన్సీ బంద్‌ను కాల్ ఆఫ్ చేయడానికి మాకు అభ్యంతరం లేదు. సభలో ప్రధాన ప్రతిపక్షం లేదనే సాకు చూపించి ఈ సమస్యను వెనక్కు తీసుకోవడం సరి కాదు. ప్రభుత్వాన్ని గిరిజన సమస్యలపై స్టేట్‌మెంట్ యివ్వమనండి. దానిపైన చర్చ సాగాలి. మా ప్రశ్నలకు, డిమాండ్స్‌కు ప్రభుత్వం సూటిగా స్పందించి అవసరమైన నిర్ణయం తీసుకోవాలి.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, మినిస్టర్ స్టేట్‌మెంట్ యిస్తే , మీ ప్రమేయంతో క్లారిఫికేషన్స్‌కు మాత్రం అవకాశం యివ్వవచ్చు. నాకు అభ్యంతరం లేదు. డిమాండ్స్ ఒక్కటి కూడా పూర్తి కాలేదు. పూర్తి చేయాలనే వుద్దేశంతో చెబుతున్నాను. వద్దు అంటే మాకు అభ్యంతరం లేదు. ప్రతి ఒక్క దానికి ఈవిధంగా రాజకీయం చేయడం మంచిది కాదు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిది. ముందు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యిదే హౌస్‌లో యిచ్చారు, ట్రైబల్ వెల్ఫేర్ మీటింగ్ జరుగుతే దానికి మినిట్స్ వ్రాయలేదని . మినిట్స్ పెడతామని అన్నాము. ఛాంబర్స్‌కు వెళ్లి చూడవలసిందిగా చెప్పాము. ప్రభుత్వం మీద ఊరికే అభాండాలు వేయడం మంచిది కాదు. We are not going back. స్టేట్‌మెంట్ యివ్వడానికి మా మంత్రిగారు రెడీగా వున్నారు. మెయిన్ అపోజిషన్ లేకుండా స్టేట్‌మెంట్ చేయడం మంచిది కాదని చెబుతున్నాము.

శ్రీ తమ్మినేని వీరభద్రం: అధ్యక్షా, ఒక్క నిముషం అవకాశం యివ్వండి. గౌరవ ఛీఫ్ విప్ కిరణ్‌కుమార్ రెడ్డి మేము రాజకీయం చేస్తున్నామని మా పైన అభాండాలు వేస్తున్నారు. రాజకీయం ఏదైనా చేస్తున్నారంటే మీరు చేస్తున్నారని చెప్పడానికి విచారిస్తున్నాను. నిన్న మంత్రిగారు మాట్లాడుతూ ఈరోజు స్టేట్‌మెంట్ యిస్తామని చెప్పారు. స్టేట్‌మెంట్ యిచ్చి మీరు యిచ్చిన మాట నిలబెట్టుకోవలసిందగా కోరుతున్నాను. దానికి ప్రధాన ప్రతిపక్షం లే దని సాకు చెబుతున్నారు. స్టేట్‌మెంట్ యిచ్చినా క్లారిఫికేషన్స్‌కు తప్ప చర్చకు అవకాశం వుండదు అని అంటున్నారు. మధ్యలో ఆపడం మర్యాదా సర్? ఎందుకు వస్తుంది మీకు అంత ఆవేశం?

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, ఇంత టైమ్ వేస్ట్ చేయనక్కర లేదు. స్టేట్‌మెంట్ కావాలంటే యివ్వడానికి మేము సిద్ధంగా వున్నాము. సమయం ఎందుకు వృధా చేస్తున్నారు?

శ్రీ తమ్మినేని వీరభద్రం: మేము సమయం వేస్ట్ చేయడం లేదు. ఎవరు వేస్ట్ చేస్తున్నారో అందరికి తెలుసు. స్టేట్‌మెంట్ యిస్తామన్నారు. ఇస్తారా, లేదా?

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, స్టేట్‌మెంట్ యివ్వడానికి సిద్ధంగా వున్నాను. వెంటనే స్టేట్‌మెంట్‌ను సర్క్యులేట్ చేయించండి. ఛీఫ్ విప్ గారి రిక్వెస్ట్ ఏమంటే డిమాండ్స్ పూర్తి చేసి, రేపు స్టేట్‌మెంట్ యివ్వాలనేది. సభ్యులు ఆమోదిస్తే సరేసరి, లేకపోతే స్టేట్‌మెంట్ సర్క్యులేట్ చేయండి.

శ్రీ తమ్మినేని వీరభద్రం: అధ్యక్షా, డిమాండ్స్‌పై చర్చ జరగకపోవడానికి సిపియం కారణమని ప్రభుత్వం భావిస్తుందా?

ఛైర్మన్: దయచేసి కూర్చోండి. మంత్రిగారు స్టేట్‌మెంట్ యిస్తారు.

శ్రీ తమ్మినేని వీరభద్రం : డిమాండ్స్‌పై చర్చ జరగకపోవడానికి మేము కారణం కాదు. ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం మేము అడుగుతున్నాము. మేము కొత్తగా డిమాండ్ చేయడం లేదు. దయచేసి అర్థం చేసుకోండి. సభలో నిన్నటి రోజు వారు హామీ యిచ్చినప్పుడు ఈ రోజు డిమాండ్స్ వున్నాయని తెలియదా? తెలిసి కూడా, ప్రశ్నోత్తరాల సమయం తరువాత మేము స్టేట్‌మెంట్ యిస్తామని వారన్నారు. డిమాండ్స్‌పై డిస్కషన్ మేము అడ్డుకుంటున్నామని అనడం అన్యాయం . ఇప్పుడు స్టేట్‌మెంట్ యిచ్చి, చర్చకు అనుమతించండి.

## వివరణ

## గిరిజన భూముల అన్యాక్రమణకు సంబంధించిన కేసులలో పశ్చిమ గోదావరి జిల్లా సిపిఐ(యం) కార్యదర్శిని , గిరిజనులను అరెస్టు చేయడం గురించి

......

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలోని అనుసూచిత ప్రాంతాలలో భూముల అన్యాక్రమణకు సంబంధించి అమాయకులపై ఎటువంటి తప్పుడు కేసులను నమోదు చేయడం లేదు.

ఈ విషయంలో ప్రభుత్వం, భూమి బదిలీ క్రమబద్ధీకరణ చట్టంలోని నిబంధనల అమలును సమర్థవంతంగా పర్యవేక్షించడం ద్వారా గిరిజనుల ప్రయోజనాలను కాపాడడానికి చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నది. అధిక విస్తీర్ణం లోని భూముల అన్యాక్రమణతో ప్రమేయం వున్న కేసులను ప్రత్యేక కార్యక్రమం క్రింద భూమి బదిలీ క్రమబద్ధీకరణ చట్టం క్రింద చేపట్టడమైనది. రాష్ట్రంలో ఆ చట్టం క్రింద ఇప్పటివరకు 1,21,690 ఎకరాల విస్తీర్ణం గల భూమిని గిరిజనులకు తిరిగి అప్పగించడమయినది. తూర్పు గోదావరి జిల్లాలో 17,370 ఎకరాల విస్తీర్ణాన్ని, పశ్చిమగోదావరి జిల్లాలో 96,989 ఎకరాల విస్తీర్ణాన్ని గిరిజనులకు తిరిగి అప్పగించడమయింది. అనుసూచిత ప్రాంతాలలో గిరిజనేతరుల పేరిట డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్‌ను నిషేధించడానికి చర్యలు తీసుకోవడమయింది. నకిలీ తీర్పు ప్రతులను సమర్పించి గిరిజనుల భూములను ఆక్రమించుకున్నందుకు ఇద్దరు ఎంఆర్‌వోలు, ఒక రెవిన్యూ యిన్‌స్పెక్టరు, ఒక సూపరింటెండెంటు, ఒక సీనియర్ అసిస్టెంట్, 7 మంది విఎఓలు, 50 మంది గిరిజనేతరులపై సిబిసిఐడి కేసులను బుక్ చేసింది.

గిరిజనేతరుల నుండి భూములను స్వాధీనం చేసుకొని 1/70 చట్టాన్ని అమలుచేయవలసిందిగా గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. గిరిజనులు తమ పట్టా భూములలో అక్రమంగా ప్రవేశించి పంటలను నాశనం చేస్తున్నారని గిరిజనుల నుండి తమను రక్షించవలసిందిగా గిరిజనేతరులు కోరుతున్నారు. శాంతి, సామరస్యాలకువిఘాతం కలిగిస్తున్న వ్యక్తులపై కేసులను నమోదు చేయడమవుతున్నది. పరిపాలనా యంత్రాంగం దృఢంగా వ్యవహరించడం వలన గడచిన మూడు సంవత్సరాలలో పరిస్థితి అదుపులో వుంది.

అధ్యక్షా, సభ్యులు యిచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌లో స్పష్టంగా పేరు తీసుకున్నారు కాబట్టి, ఆ కేసు అనే భావనతో వుంటారు కాబట్టి యిక్కడ కొద్దిగా యాడ్ చేశాను.

ఆర్‌డివో, పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డి గూడెం సబ్-డివిజనల్ మెజిస్ట్రేటు ఆధ్వర్యంలో 18.12.2005 తేదీన – ట్రైబల్ కేసు కాకపోయినా తెలియజేస్తున్నాను – రోడ్డు వెడల్పు చేసే కార్యక్రమానికి సంబంధించి ఆక్రమణల తొలగింపుతోబాటు జంగారెడ్డి గూడెం మెయిన్ రోడ్లపై గల కొన్ని దుకాణాలను కూల్చివేయడానికి చర్య చేపట్టారు.

శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి: అధ్యక్షా, యిక్కడ ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీని నిన్న స్పీకర్ గారు సస్పెండ్ చేయడం జరిగింది సర్. వారు అసెంబ్లీని నడవనీయకుండా వున్నందుకు గాను సస్పెండ్ చేయడం జరిగింది. ఇప్పుడే బయట ఒక మాక్ అసెంబ్లీ జరుపుతూ వున్నట్లు లైవ్ టెలికాస్ట్ చూపుతున్నారు. ఈ అనుమతి స్పీకర్‌గారు యిచ్చారేమో నాకు తెలియదు సర్. ఈ అసెంబ్లీ ప్రెమిసెస్‌లో అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌ను, డిగ్నిటీ ఆఫ్ ది హౌస్‌ను కించపరచే విధంగా , సభ్యులను కించపరచే విధంగా చూపించడానికి ఏ ఛానల్‌కు అధికారం లేదు సర్. అటువంటిది శాసనసభ బైట, శాసనసభ ఆవరణలో మాక్ అసెంబ్లీ పెట్టారు. అసెంబ్లీ ప్రెమిసెస్‌లో ఈవిధంగా చేయడం ఎంతవరకు సబబు సర్? దీనిపై కఠినచర్యలు తీసుకోవలసిన అవసరం ఖచ్చితంగా వుంది. It is a clear case of privilege and contempt of the House sir. ఖచ్చితంగా దీనికి సంబంధించి రూలింగ్ యివ్వాలి. అంతే కాకుండా ఇది ప్రభుత్వానికి సంబంధించిందో, ఏ ఒక్కరికి సంబంధించిందో కాదు. అందరు మెంబర్స్‌కు సంబంధించింది. I request the opposition also to react on this. ఇది మంచి పద్ధతి కాదు. ఇద సభ ప్రతిష్టను, సాంప్రదాయాన్ని కించపరచేదిగా వుంది. ప్రజాస్వామ్యంలో ఇటువంటి చర్యలు మంచివి కాదు. ఇది డిగ్నిటీ ఆఫ్ ది హౌస్‌కి కూడా మంచిది కాదు. I request the opposition also to react on this.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: చంద్రబాబునాయుడు చెప్పిన దాని మీద మీరు ఏమయినా యాక్షన్ తీసుకుంటున్నారా?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మల్‌రెడ్డి రంగారెడ్డి చెప్పే అంశం వేరు. శాసనసభ లోపల ఒక సభ్యుడు ఏమి మాట్లాడినా లేదా ఏదయినా డాక్యుమెంట్ ప్రెజెంట్ చేసినా, స్పీకర్‌కు సమర్పించినా, అది ఫేక్ డాక్యుమెంట్ అని తేలిన తరువాత, వారు అడ్మిట్ చేసిన తరువాత తీసుకునే చర్యలు వేరు. నాకు తెలిసినంతవరకు ఎక్కడైనా డాక్యుమెంట్ యిస్తే , యిన్వెస్టిగేషన్‌లో ఫేక్ అని తేలిన సందర్భాలు ఒకటి, రెండు విన్నాను. ఫేక్ డాక్యుమెంట్ యిచ్చి, ఫేక్ డాక్యుమెంట్‌ను యిచ్చిన పెద్ద మనిషి అది ఫేక్ డాక్యుమెంటేనని, స్ట్రాటజీ ప్రకారం యిచ్చాను అని చెప్పడం అనేది నా అనుభవంలో నేను ఎక్కడా వినలేదు. అది వేరు. ప్రస్తుతం మన ముందు వున్నది , నేను మనవి చేసేది ఒకటే. ఈ ప్రాంగణం తమ అధీనంలో వున్నది.

ఉ.11.50

ఈ ప్రెమిసిస్ మీ ఆధీనంలో ఉంటుంది. ఈ ప్రాంగణంలో వేరే సభలు గానీ, లేదా నాటకాలు గానీ, సంగీత కచేరీగానీ, లేకపోతే గజల్స్ కచేరీగానీ ఈ ప్రాంగణంలో పెట్టడానికి అవకాశం లేదు. ప్రత్యేకంగా మీరు అనుమతిస్తే తప్ప. అలాంటి పరిస్థితులలో ముందుగానే అనౌన్స్ చేసి, మేము మాక్ అసెంబ్లీ పెడతామని చెప్పి కావలసిన హంగు, హంగామా, సెట్స్ అన్నీ వేసుకొని శాసనసభ జరుగుతుంటే దానిని వదిలిపెట్టేసి అక్కడ పేరలల్‌గా సభ జరపడం గర్హనీయం . ప్రజాస్వామ్యంలో ఉన్నటువంటి వారు చేయకూడని పని. ఈ దేశ చరిత్రలో ఇలాంటి సంఘటన ఎక్కడ కనీవినీ ఎరగము. వాటిని ఛానల్స్ డైరక్ట్ రిలే చేయడం గర్హనీయం . ఇక్కడ ప్రొసీడింగ్స్‌ను కవర్ చేయడానికి గతంలో ఒక్క ఛానల్‌కు మాత్రమే లిఖితపూర్వక అనుమతి ఉన్నదని రికార్డులు చెబుతున్నాయి. కానీ, అనధికారికంగా రెండో ఛానల్ కూడా పనిచేసింది. ఒకటికి పది సార్లు చేసింది. కానీ, రెండో ఛానల్ గురించి ఎవరిని అడిగినా మాకు తెలియదు అన్నారు. స్పీకర్‌గా ఆరోజు ఉన్నటువంటివారిని ప్రశ్నించే అవకాశం లేకపోయింది. మన స్టాఫ్‌ను అడిగితే మీరేమన్నా రెండో ఛానల్‌కు అనుమతి ఇచ్చారా అని అడిగితే మాకు తెలియదండీ అన్నారు. ప్రభుత్వంలో ఉన్నవారు కూడా మేం ఎవరికీ అనుమతివ్వలేదు అన్నారు. కానీ ప్రభుత్వం ఇచ్చే ప్రశ్నే ఉదయించదు. ఏదేమైనా ఇక్కడ మాక్ అసెంబ్లీ పెట్టి ప్రజాస్వామ్యాన్ని మాకరించేస్తున్నారు. దీనిని అరికట్టవలసిన అవసరముంది. ఒకటి నిర్వాహకుల తప్పు. రెండోది నిర్వాహకులకు ప్రోత్సాహం కల్పించే రీతిలో ఆ ఛానల్స్ అదే తీరుగా రిలే ఇస్తున్నాయి. అది అంతకంటె కూడా నేరమవుతుంది. తమరు ఆలోచించి స్పష్టమైన తీర్పు ఇచ్చి సభా గౌరవాన్ని కాపాడమని కోరుతున్నాను. సభా గౌరవం అంటే

కేవలం పాలకపక్ష గౌరవం మాత్రమే కాదు. సభలో ఉన్నటువంటి 295 మంది శాసనసభ్యుల గౌరవాన్ని అందరమూ కలిసి, విడివిడిగా ఆలోచించి కాపాడవలసిన అవసరముంది. తమరికి మనవి చేసేది ఇక్కడ జరుగుతున్నటువంటి అకృత్యము, అరాచకము, అప్రజాస్వామికమైనటువంటి పద్ధతిని వెంటనే తమరు చర్య తీసుకొని నిలుపుదల చేయించాలి. అలాగే ఛానల్స్‌వారు ఎవరైతే ఈ ప్రెమిసిస్‌నుండి డైరెక్ట్ రిలే ఇచ్చే దానికి వారికి అలాంటి అనుమతి ఉందా? వాటి మీద విచారణ చేసి తగు చర్య తీసుకోవాలని తమరికి మనవి చేస్తున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, ఇది ఈ రోజు జరుగుతున్నది. నిన్న ఆయన ప్రత్యక్షంగా సభలో ఒప్పుకున్నారు నేను అబద్ధం చెప్పానని. ఈ సభకే అబద్ధం చెప్పి, ఈ రాష్ట్ర ప్రజలను మసిపూసి మారేడుకాయ చేసిన వ్యక్తిమీద మీరు తగు చర్య తీసుకోకపోతే ఎట్లా? మీరు వదిలిపెడితే ఎట్లా? మీరు వారినైతే వదలిపెడతారు. ఎందుకు వదలిపెడతారు? అసెంబ్లీ లోపల ఈ రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష నాయకుడుగా ఉండి అబద్ధాలు మాట్లాడుతుంటే, ఆయనంతట ఆయనే ఒప్పుకుంటే మీరు యాక్షన్ తీసుకోకపోతే ఇంతకంటే దారుణం ఏముంది? ఇది మా అందరి గౌరవానికి సంబంధించిన విషయం . వారి మీద యాక్షన్ తీసుకోమని మీకు మనవి చేస్తున్నాను.

శ్రీ తమ్మినేని వీరభద్రం: సర్, ఇప్పుడు సమస్య తెలుగుదేశం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాక్ అసెంబ్లీ చట్ట పరిమితిలో ఉందా? మరి స్పీకర్‌గారి, శాసనసభ నియమ నిబంధనలకు లోబడి ఉందా అనే విషయంలో నిబంధనలు స్పష్టంగా వున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే యాక్షన్ తీసుకోండి. ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ, ఇక్కడ రోశయ్యగారు మాట్లాడిన మాటలలో ఒక వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని భావిస్తున్నాను.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడుగారు తప్పుడు డాక్యుమెంట్స్ అని అంగీకరిస్తూ అని ప్రస్తావన తీసుకొచ్చారు. మేమంతా సభలో ఉన్నాము. ప్రశ్నకు సంబంధించిన ఒక అంకె తప్పుగా అది కూడా మేము డెలిబరేట్‌గా, కావాలని చేశామని చెప్పారు. ఆయన అలా ప్రస్తావించారు. నన్ను మాట్లాడనివ్వండి. ఆవేశం అవసరం లేదు. ఆయన ఆ ప్రశ్నగానీ, ఒకసారి ప్రశ్న సభలో వచ్చిన తరువాత డాక్యుమెంట్స్ అన్నీ మనందరం ఓన్ చేసుకుంటాము. ప్రతిపక్ష నాయకుడు, ప్రభుత్వంలో మంత్రి, వారిచ్చే వివరణలు, వారు చేసే తప్పులు వారు అనాలోచితంగా చేసే ప్రకటనలు, వాటితో సమస్య యొక్క ప్రాధాన్యత ప్రక్కదారి పట్టదు. తప్పు చేస్తే ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ చంద్రబాబుగారి సొంతమా?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఇష్యూ ఏమి ఉంది ఇక్కడ? వీరభద్రంగారూ మీరు ఒక నిమిషం కూర్చోండి. What is the issue before the House?.ఒక్క నిమిషం వీరభద్రంగారూ. మినిస్టర్‌గారూ మీరు కూడా కూర్చోండి . తెలుగుదేశం పార్టీ వారు మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్నారు. మీరు కూర్చోండి ఒక్క నిమిషం . The matter which was raised. మినిస్టర్‌గారు రెయిజ్ చేసిన ఇష్యూ About some coverage which has taken place within the precincts of the Assembly. He was trying to bring to the ndotice of the Chair that a coverage which was not permissible has been going on and the activity which is not allowed is going on. He is trying to bring it to the notice of the Chair. me . ఇది గౌరవసభ్యులందరికీ తెలుసు. Once a member is suspended from the House he has to leave the precincts of the House and also the Assembly... మన రాష్ట్ర రూల్స్‌లోనే చాలా క్లియర్‌గా ఉన్నాయి. అవునండీ ఇప్పుడు ఇక్కడ If somebody in the form of demonstration - whether coverage can be allowed or not is the

question here. ఫెసిలిటీస్ అన్ని కూడా . Ultimately the freedom of the Press has to be enjoined. కానీ ఇక్కడ when something which goes in the way of the rules it has to be corrected and as a part of the correction the media which has been covering the activity has been informed... సస్పెండ్ అయినపుడు అది అన్‌లాఫుల్ అయిపోతుంది. It goes against the rules అటువంటిదేమన్నా ఉంటే దానిని కూడా చేయండని చెప్పడం జరిగింది. వారికి సంబంధిరిచిన కన్సర్డ్ ఎవరైతో ఉన్నారో వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.
మ 12.00

శ్రీ తమ్మినేని వీరభద్రం:- స్పీకర్ సార్, మీరు ఏదైతే ఇప్పుడు మాట చెప్పారో, ఇక్కడ గౌరవ మంత్రి గారు రూల్స్‌కు విరుద్ధంగా ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్న విషయం, దానిని కంట్రోలు చేయవలసిన విషయం గురించి ప్రస్తావించారో దానిలో ఎవరికీ అభ్యంతరం ఉండవలసిన అవసరం లేదు. మొదటి మాటే నేను చెప్పాను.

(అంతరాయం)

రూల్సు ఏ రకంగా ఉన్నాయో ఆ రకంగా రూల్సు అమలు చేయడానికి స్పీకర్ గారికి అధికారం ఉంది. వారు మీ దృష్టికి తీసుకురావడం మీరు చర్యలు తీసుకోవడం O.K. దానికి అభ్యంతరం లేదు. కానీ ఆ సందర్భంగా ప్రస్తావిస్తూ డాక్యుమెంట్ల గురించి మాట్లాడారు. చంద్రబాబు నాయుడు గారి గురించి About Chandrababu Naidu I am in no way concerned. తెలుగు దేశం గురించి అని కాదు.

(అంతరాయం)

మీరు మాట్లాడారు. నేను ఎవరినీ సపోర్టు చేయడం లేదు. ఫాల్స్ డాక్యుమెంట్స్ అంటున్నారు.

**(శ్రీ ఎస్. దివాకర రావు చే అంతరాయం)**

వినరే. మీరు వినకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- దివాకర రావు గారు వారిని పూర్తి చేయనివ్వండి. ఒక్క నిముషం కూర్చోండి.

శ్రీ తమ్మినేని వీరభద్రం:- ~~ఈ~~ విషయం అంటే మాత్రం ~~ఈ~~ విషయం మీరు స్పష్టంగా తేల్చాలి. మీరు రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను. నేను ఆవేశపడి మాట్లాడడం లేదు. తప్పుపట్టడం లేదు.

**(శ్రీ ఎస్. దివాకర రావు చే అంతరాయం)**

నేను అంటున్నది ఏమంటే ఆ సందర్భంగా ప్రస్తావించిన విషయం ఫోర్జరీ డాక్యుమెంట్‌ను ప్రతిపక్షనాయకులు

**(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)**

దయచేసి నా మాట వినండి.

MR. SPEAKER; Veerabhadram garu, you address the Chiar.

శ్రీ తమ్మినేని వీరభద్రం:- ఎస్ సర్. నేను మీకే చెబుతున్నాను. డిస్టర్బెన్స్ ఉండకూడదు. నేను ఏమీ ఆవేశపడడం లేదు. నేను డిస్టర్బెన్స్ ఉండకూడదు అని కోరుకుంటున్నాను. గౌరవ సభ్యులందరూ నా మాట ప్రశాంతంగా వినాలని కోరుకుంటున్నాను. ఫోర్జరీ డాక్యుమెంట్స్ అని తనకు తాను అంగీకరించారని చెబుతున్నారు. ఒకవేళ అంగీకరించారా, లేదాఅన్నది రికార్డులలో ఉంది.

తను క్వశ్చన్ గురించి చెప్పాను అన్నారు. నేను ఆయన గురించి డిఫెండ్ చేయడం లేదు. కానీ ఇక్కడ ఒక విషయం ఏమంటే ఒక ప్రతిపక్ష నాయకుడు ఒక ముఖ్యమైన సభ్యుడు. తనకు తాను తప్పు చేస్తే తను అసంగతంగా మాట్లాడితే తనకు తానుగా ఫోర్జరీ డాక్యుమెంట్ అంటే ఆయన తప్పు అవుతుంది. ఆయన తెలివి తక్కువ తనం అవుతుంది. ఆయనకు I.Q తక్కువ అనుకుంటాను. అంతే తప్ప అసలు విషయం పక్కకు పోదు. దానిని ఆసరా చేసుకుని మంత్రి గారు అసలు మొత్తం ఫోర్జరీ అన్నాడు, అసలేమీ జరగలేదు అన్నట్లుగా ఇక్కడ మాట్లాడుతున్నారు.

MR. SPEAKER: You made your point. That is not the issue here. You leave the point.

(అంతరాయం)

వీర భద్రం గారూ మీ అభిప్రాయం మీరు తెలిపారు. the question came up and I have already set the records straight. ఇప్పుడు ఈ అసెంబ్లీలో ఉన్న facilities, Rules, Procedures, Practices whatever is there within the rules I have already mentioned it. ప్రొసీజర్ గురించి చెప్పాము. ఫ్లెక్షిబిలిటీ గురించి కూడా చెప్పడం జరిగింది. so keeping all these in view your point is taken. That issue cannot be raised again because it is over.

శ్రీ తమ్మినేని వీరభద్రం:- స్పీకర్ గారి పట్ల మాకు గౌరవం ఉంది. మీరు చెప్పేది కరక్టే. మాక్ అసెంబ్లీ వారు నిర్వహించినా, రూల్సుకు విరుద్ధంగా వారు నిర్వహించినా వారి పై చర్యలు తీసుకోవడానికి మీకు మేము మద్దతు ఇస్తాము. సపోర్టు చేస్తాము. దానిలో విషయాలు కలగలిపి ట్విస్ట్ చేయడం కరక్టు కాదు. అది మాత్రం జరగకూడదు అని మేము కోరుతున్నాము. స్టేట్మెంట్ సాగనివ్వండి. గిరిజనుల సమస్యల పైన చర్చ సాగనివ్వండి.

(అంతరాయం)

MR. SPEAKER: We will continue with the demands. You leave it there.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- అధ్యక్షా, నాకు లేచి క్లారిఫికేషన్ ఇవ్వవలసిన అవసరం ఉందని అనుకోలేదు. ఏదో లైవ్ టెలికాస్ట్ దాని సందర్భంలో ఒక సభ్యుడు లేవదీసిన దానిని మరో సభ్యుడు దానికి క్లారిఫికేషన్ లాగా సమాధానం ఇస్తున్నారు. ప్రభుత్వ పరంగా నేను కూడా సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. ఈ హౌసు లోపల ---

MR. SPEAKER: We will leave it.

(అంతరాయం)

మీరు ఒక్క నిముషం కూర్చోండి. Kindly take your seat. Because it is very important relating to the sanctity of the Legislature as the Speaker and as the Presiding Officer I have clarified it very categorically that anything which happens within the Assembly has to be done with the permission of the Chair.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- దొంగ డాక్యుమెంట్లు తెచ్చి, సభా సమయం వృధా చేసిన వారి పైన చెప్పవలసినఅవసరం ఉంది.

MR. SPEAKER: I will seek their opinion also. The issue is when activity ...ఇక్కడ ఫెసిలిటీస్, సౌకర్యాలు అన్ని కూడా మనం కల్పించాము. ప్రత్యేకంగా శాసన సభ సమావేశాల టెలికాస్ట్ కొరకు చేశాము. అటువంటిది కాకుండా They are informed that it is a procedure which cannot be done and if they continue with that we will be compelled to take certain action to stop that.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి:- ఇతర ప్రతిపక్ష నాయకుల ఒపీనియన్ కూడా తీసుకోండి.

MR. SPEAKER: I will seek their opinion also. నేను ఆల్‌రెడీ చెప్పాను మీకు. The issue is ఈ యాక్టివిటీ కొనసాగిన దాని పైన ఆ ఆర్గనైజేషన్ వారికి తెలపడం జరిగింది. దాని ప్రకారం దానిని స్టాప్ చేయడం జరిగింది.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి:- సర్. మీరు వారి పైన యాక్షన్ తీసుకోవాలి.

శ్రీ చాడా వెంకటరెడ్డి:- అధ్యక్షా, ప్రధాన ప్రతి పక్షం నిన్న సస్పెండ్ అయిన తరువాత ఈ రోజు అసెంబ్లీ ఆవరణలో మాక్ అసెంబ్లీ నిర్వహించడం అన్నది మన చట్టాల పరిధిలో ఏ మేరకు వర్తిస్తుంది అని చర్చించుకుంటున్నాము. వారు సంవత్సరాల తరబడి అధికారంలో ఉన్నారు. వాస్తవంగా మమ్ములను సస్పెండ్ చేస్తే మేము అసెంబ్లీ బయట నిరశన తెలియజేశాము కానీ ఆవరణలో తెలపలేదు. అంటే చట్టాల పరిధిలో పని చేస్తున్నాము అని చెప్పడం కోసం ఎక్జాంపుల్‌గా చెప్పదలచుకున్నాను. కానీ అధికారంలో అనుభవించిన వారు ఈ రోజు మాక్ అసెంబ్లీని వారు ఈ అసెంబ్లీ ఆవరణలో నిర్వహించడం ప్రసార సాధనాలు దానిని లైవ్ చేయడం అన్నది ఎంతవరకు సబబు? మీరు మీ విశేష అధికారాలను ఉపయోగించి ఇది చట్ట పరిధిలో ఉన్నదా, లేదా అని పరిశీలించి చట్ట పరిధిలో లేకపోతే తగు చర్య తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్):- అధ్యక్షా, ఇక్కడ ప్రధానమైన సమస్య శాసన సభ ప్రాంగణంలో ఈ ఆవరణలో శాసన సభ Floor of the House కాబట్టి మన ప్రాంగణం మీ పరిధి క్రిందకు వస్తుంది. శాసన సభ ప్రాంగణంలో శాసన సభ సమావేశం కాకుండా దానిని మిమిక్రీ చేస్తూ డూప్లికేట్ మాక్ అసెంబ్లీని నడిపించే అవకాశాలు ఉన్నవా, లేవా అన్నది ప్రధానమైన సమస్య. సర్ మామూలుగా Other thans the House nobody is expected to run the proceedings. Other than the House and other than the Speaker and other than Members I think nobody is expected to run similar, duplicating and pseudo Assembly within the premises of the Assembly. ఇక్కడ ఒక మాక్ అసెంబ్లీ నడుస్తున్నది. దానికి పర్మిషన్ ఉన్నదా, లేదా అన్నది ప్రధానంగా చర్చ నడుస్తున్నది. మా ఒపీనియన్‌ను మీరు అడుగుతున్నారు. సర్ ఇక్కడ ఇంకో శాసన సభ నడిచే అవకాశం లేదు. మాక్ అసెంబ్లీ ఈ ప్రాంగణంలో నడుపుకునే అవకాశం ఇవ్వకూడదు. రెండవ ప్రశ్న ఏమంటే – రెండవ అనుమానం ఏమంటే పాత్రికేయులు, మీడియా వారు దాని కవరేజ్ ఎట్లా ఇచ్చారు? లైవ్ టెలికాస్ట్ చేయవచ్చా, చేయకూడదా అన్నది పాయింట్. దాని మీద ఒపీనియన్ అడుగుతున్నారు. మీడియా వర్గాలు శాసన సభ్యులు కానీ, మంత్రులు కానీ, ఫ్లోర్ లీడర్స్ కానీ ouseHగేటు లోపల నుంచి రాగానే లోపలకు ఎంటర్ అయినప్పుడే అనేక సందర్భాలలో, అనేక అంశాలపైన మా అభిప్రాయాలు అడుగుతున్నారు. మేము చెబుతున్నాము. వారికి అడిగే అధికారం ఉంది. వారికి మీరు పర్మిషన్ ఇచ్చి ఉన్నారు. పర్మిషన్ ఇచ్చారు కాబట్టి ఒక వ్యక్తా, లేక ఇద్దరు, ముగ్గురు వ్యక్తులా, లేక ఫ్లోర్ లీడరా అని కాకుండా సభ్యులలో ఎవరు మాట్లాడినా వారు అనేక సందర్భాలలో, అనేక అంశాల పైన కవరేజ్ ఇస్తున్నారు. ప్రసారం చేస్తున్నారు. వారికి ఆ అధికారం మీరు ఇచ్చారు. వారు కవరేజ్ ఇస్తున్నారు.

మ.12.10

ఇక్కడ ప్రధానాంశం మాక్ అసెంబ్లీ జరపడానికి అనుమతి లేదు కనుక , ఆవిధంగా జరపడానికి మన రూల్స్‌లో ప్రొవిజన్ లేదు కనుక నడపకూడదు అని తమరు రూలింగ్‌యివ్వాలి. మీ విశేషాధికారాలతో ప్రొసీడింగ్స్‌ను మీరు నిర్ణయించాలి. ప్రసార మాధ్యమంలో ఒకరు గాని, యిద్దరు గాని, గ్రూప్‌గాగాని మాట్లాడినప్పుడు కవరేజ్ చేయవచ్చు అనే కోణంలో వారు కవర్ చేసి వుంటారు. మాక్ అసెంబ్లీ రన్ చేయడానికి ఈ శాసనసభను అనుకరిస్తూ , డూప్లికేట్ చేస్తూ సూడో విజన్‌తో నడపడానికి వీలులేదు. చూస్తూ వూరుకునే అవకాశం చెయిర్‌కు లేదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి (బాపట్ల): అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటన అయిపోయిన తరువాత now there are three or four issues before the House. ఒకటి, అసెంబ్లీలోనే స్పీకర్‌ను ధిక్కరించి , స్పీకర్‌ను డామినేట్ చేసి , వారికి డైరెక్షన్ యిస్తూ చేసే కార్యక్రమం, అది చాలా తప్పు. రెండు – నిన్న తెలుగుదేశం శాసనసభ్యులు ఎక్స్‌పెల్ అయిన తరువాత స్పీకర్ గారి ఛాంబర్ ముందు ధర్నా చేయడం రెండవ తప్పు. దానిపై చర్య తీసుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. మూడు – మాక్ అసెంబ్లీ పేరుతో ముఖ్యమంత్రిగారు, ఫైనాన్స్ మినిస్టర్‌గారు, యింకా యితర మంత్రులను పెట్టి , మంత్రివర్గాన్ని, శాసనసభ్యులను అవమానపరచే విధంగా ప్రవర్తించే విధానాన్ని ఖండించి యాక్షన్ తీసుకోవలసిన అవసరం వుంది. అంతే కాకుండా మీకు గుర్తు వుందో, లేదో గాని శాసనసభలో ఎవరికి అవకాశం యివ్వాలి, ఏ టివికి అవకాశం యివ్వాలి అన్నప్పుడు ఒకే ఛానల్‌కు అవకాశం యిచ్చాము. తద్వారా మిగతా వారు చేస్తారు అన్నప్పుడు బయట కూర్చొని మాక్ అసెంబ్లీ పేరుతో , శాసనసభను అవమానపరుస్తూ టివి ఛానల్స్ ద్వారా ప్రచారం చేయడం యింకా ఘోరమైన నేరంగా మనవి చేస్తున్నాను. This is a serious issue. ఈ సంఘటనను లైట్‌గా తీసుకొని వొదిలిపెడితే శాసనసభ సక్రమంగా నడిచే పరిస్థితి వుండదు. అందుకని తగు చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. తమరు ఏమీ అనుకోవద్దు. ఈ విషయంలో లిబరల్‌గా వుండవద్దు. ఇది చెడు సాంప్రదాయాలకు దారి తీస్తుంది. అందుకని వారిపై యాక్షన్ తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అబద్దాలు చెప్పిన గత ముఖ్యమంత్రిపై చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అనుమతి లేకుండా లైవ్ టెలికాస్ట్ చేస్తున్నటువంటి వారిపై ఎంక్వయిరీ వేయించి , అభిప్రాయాలు తెలుసుకొని , ప్రెస్ అంటే ఏమిటో ఎలక్ట్రానిక్ మీడియా అంటే ఏమిటో ఒకసారి చర్చించాలని కోరుతూ, దీనికి సంబంధించి గట్టి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నేను భావించిన రీతిలో గౌరవనీయులైన సభ్యులు బయట జరుగుతున్న వ్యవహారం పైన సమర్థనీయం కాదని చెప్పారు. వారందరికీ నేను నమస్కరిస్తూ వున్నాను. నేను పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ కొరకు ఒక్క నిముషం సమయం తీసుకుంటాను. గౌరవనీయులు వీరభద్రం గారు '' ప్రతిపక్ష నాయకుడు చెప్పిన మాటను మేమందరము వుండి విన్నాము. ఆయన అలా చెప్పలేదు, యిలా చెప్పారు' ' అని చెప్పడానికి ప్రయత్నిస్తున్నారు. మీకు వారిపై సానుభూతి వుంటే నాకు అభ్యంతరంలేదు. మీ చెవులు దద్దరిల్లే లాగా నిన్న, మొన్న , ప్రతి రోజు ' ఇదేమి రాజ్యం, దొంగల రాజ్యం' అంటూ వుంటే ఎప్పుడైనా ఒక్కరోజు ' ఈ పదం వాడవద్దు ' అన్నారా? వారు బయటకు వెళ్లి ' స్పీకర్ గారు మా గొంతు నొక్కి, పాలక పక్షంతో మమ్ములను తిట్టిస్తున్నారు ' అంటే, వీరభద్రం గారు ఒక్కమాట, ఒక్క మాట ' ఇది అనుచితం . స్పీకర్ గారిని యిలా అగౌరవపరచి మాట్లాడడం సబబు కాదు ' అని ఒక్క మాట అన్నారా? సభ బయట కాదు, సభ లోపల , శాసనసభలో సభ్యుడిగా , ఒక బాధ్యతగల మనిషిగా వారు ఏమి పదం అన్నారనేది మీరు దగ్గరగా కూర్చొని వున్నారు. మీరు కరెక్టుగా విని వుండవచ్చు. రికార్డులు చూసి నేను అనుచితంగా మాట్లాడి వుంటే , నేను మీకు థ్యాంక్స్ చెబుతాను. వారు మాట్లాడితే బహుశా మీరు ఔదాశీన్యంగా వుండవచ్చు, ఏదో మాట్లాడారు అనుకోవచ్చు. మేము మాట్లాడితే మీకు అభ్యంతరకరంగా వుండవచ్చు. నేను నా మాట తీరే గాని, వీరభద్రంగారూ, పొరబాటుగా ఆవేశపడే వయసా నాది? కానే కాదు. నేను మీకు ఎక్స్‌ప్లెయిన్ చేస్తున్నాను. నాకు తెలిసినంతవరకు సబ్జెక్ట్ టు కరెక్షన్ మీకు ఎక్కువ నాలెడ్జ్ వుండవచ్చు. ఇతర రాష్ట్రాల శాసనసభ సమావేశాలు చూసి వుండవచ్చు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో వున్నప్పుడు ' బిగ్ బాస్ ఒక కాగితం యిచ్చారు' అని యిస్తే, అది స్పీకర్‌కు అందజేశారు. మేము ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత సిబిసిఐడి ఎంక్వయిరీ వేయిస్తే అది ఫాల్స్ డాక్యుమెంట్ అని తేలింది. అట్లాగే ఎక్కడైనా తమ ద్వారా ప్రవేశపెట్టినప్పుడు అలాంటివి తప్పు అని తేలిన సందర్భాలు వుండవచ్చు. ' నేను వాంటెడ్‌గా యిచ్చాను. ఈ ప్రభుత్వం జాగ్రత్తగా వుంటుందా, లేదా? సరిగా చేస్తుందా, లేదా' అని అన్న దాన్ని నేను ఉటంకిస్తే నన్ను దయచేసి అపార్థం చేసుకోవద్దు. అసలు యిస్యూ ఏమంటే శాసనసభ ప్రాంగణంలో తమ అనుమతి లేకుండా పార్లల్‌గా సభ జరగడం మంచిది కాదని నా అభిప్రాయం . సభా గౌరవాన్ని కాపాడాలి. రెండు, ఒక నిషిద్ధమైన సభ జరుగుతూ వుంటే మీడియా లైవ్ కవరేజ్

చేయడం ఈశ్వల్లీ తప్పు అవుతుంది.  అది తమ దృష్టికి తీసుకువచ్చి తగు చర్యలు తీసుకొని శాసనసభ గౌరవాన్ని యినుమడింపజేసే విధంగా చర్య తీసుకోవాలని కోరడం నా వుద్దేశం .

MR. SPEAKER: I will examine this issue and also discuss this matter with the Media Advisory Committee. I will follow it up. We will leave it here now.

శ్రీ తమ్మినేని వీరభద్రం: అధ్యక్షా వారు నా పేరు తెచ్చి మాట్లాడారు. నాకు అవకాశం కావాలి.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, జరిగిన దానికి వారికి నోటీసు యిచ్చి, రిప్లయ్ తీసుకొని ప్రివిలేజ్ కమిటీకి contempt of the House should be referred. We request the Hon'ble Speaker to give a notice to the people concerned. మీ అనుమతి లేకుండా చేసిన దానికి ఖచ్చితంగా నోటీసు యివ్వవలసిన అవసరం వుంది. స్పీకర్ స్థానాన్ని, మెంబర్స్‌ను కించపరచే విధంగా టెలికాస్ట్ చేసిన వారికి కూడా మీరు నోటీసు యివ్వవలసిన అవసరం వుంది. నోటీసు యిచ్చిన తరువాత ప్రివిలేజ్ కమిటీకి ఖచ్చితంగా రిఫర్ చేయవలసిన అవసరం వుంది.

MR. SPEAKER: Yes, you send the notice. I will examine it. As a first step, I will also discuss the matter with Media Advisory Committee constituted to oversee the media arrangements in the House and as far as the mock Assembly aspect also....

SRI N.KIRAN KUMAR REDDY: Has it been discontinued now or is to going on now Sir? I believe it is going on. We should know what is happening here.

MR. SPEAKER: I will discuss it. Now we will go on with the Statement by the Home Minister. Action would be taken as per the rules. I will come back to the House and inform the House as to what action has been taken on this. Now we will leave it here.

SRI GADE VENKAT REDDY: This amounts to contempt of the House.

శ్రీ తమ్మినేని వీరభద్రం : అధ్యక్షా, నాకు అవకాశం యివ్వండి. వారు నా పేరు తీసుకొని మాట్లాడినప్పుడు నేను చెప్పాలి కదా.

MR. SPEAKER: We are deviating into various issues now. The Chair is seized of the matter. I will look into it.

శ్రీ తమ్మినేని వీరభద్రం : అధ్యక్షా, ఒక్క నిముషం . గౌరవ మంత్రివర్యులు రోశయ్య గారు చెప్పిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. వారంటే నాకు గౌరవం వుంది. అసెంబ్లీ ఆవరణ లోనే నిబంధనలకు విరుద్ధంగా ఒక పక్షం వారు మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని ప్రస్తావించడం, వారిపై చర్యలు తీసుకోవాలని కోరడం, స్పీకర్ గారి అధికారాలను గుర్తు చేయడం విషయంలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు .

మ.12.20

అయితే ఇట్లాంటివి గతంలో జరిగాయని, ఇప్పుడు స్పీకర్‌గా ఉన్నవారు అప్పుడు జరిగిన మాక్ అసెంబ్లీలో స్వయంగా పాల్గొన్నారని చెపుతున్నారు. అది నాకు తెలియదు. నేను దాని గురించి కామెంట్ చేయడం లేదు. వారు పెట్టారు కాబట్టి వీళ్లు పెట్టారు, కాబట్టి ఇది న్యాయం అని అనడం లేదు. ఎవరు పెట్టారు, ఎవరు పెట్టలేదు అనేది ప్రధానం కాదు, మన శాసనసభ

గౌరవాన్ని కాపాడే దానికి, శాసనసభ విలువల్ని కించపరచకుండా, మనం చౌకబారుగా వ్యవహరించకుండా ఉండటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. రెండవది .......

MR.SPEAKER: You have made your submission. Now we will get on to the statement by the Minister for Home. నేను ఆల్‌రెడీ చెప్పాను. I have seized of the matter. We will leave it here. I will speak to the concerned Media Advisory Committee.

శ్రీ తమ్మినేని వీరభద్రం : దయచేసి నాకు ఒక నిమిషం టైమ్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : మాట్లాడిన కొద్దీ you are getting into a debate. It is over now. మీరు మీ సబ్మిషన్ చెప్పారు. మీరు స్టేట్‌మెంట్ కావాలన్నారు, మంత్రిగారు స్టేట్‌మెంట్ చేస్తున్నారు. కూర్చొండి. ఎస్....హోమ్ మినిస్టర్‌గారూ....

(సిపిఐ (ఎం)పార్టీకి చెందిన సభ్యులు శ్రీ తమ్మినేని వీరభద్రంకు అవకాశం ఇవ్వవలసిందిగా డిమాండ్ చేయసాగారు)

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఆర్.డి.ఓ., జంగారెడ్డిగూడెం .......

(శ్రీ తమ్మినేని వీరభద్రం తనకు అవకాశం ఇవ్వవలసిందిగా అడగసాగారు)

మిస్టర్ స్పీకర్ : మీరు స్టేట్‌మెంట్ కావాలన్నారు కదా నర్సింహయ్యగారు. స్టేట్‌మెంట్ చేస్తున్నారు.

(కాంగ్రెస్, సిపిఐ(ఎం)పార్టీలకు చెందిన సభ్యుల నుండి అంతరాయం )

ఎస్...వీరభద్రం గారు. మీరు తొందరగా చెప్పండి.

శ్రీ తమ్మినేని వీరభద్రం : నేను ఎవరి మీద ఆరోపణలు చేయడం లేదు. రోశయ్యగారు చెప్పిన దాంట్లో ఇంకొక మాట చెప్పారు. ''చంద్రబాబునాయుడుగారు తప్పుడు కొటేషన్ ఇచ్చారని, దానిని వీరభద్రంగారు వినే ఉంటారు, అయినాసరే అలా చెపుతున్నారని'' అని చెప్పారు. నేను స్పష్టంగా క్వశ్చన్‌కు సంబంధించి ఆయన మాట్లాడిన దాంట్లో తప్పు మాట్లాడితే ఆయన్ని విమర్శించండి. ఆయన మీద యాక్షన్ తీసుకోండి. అయితే ఆ తప్పును మొత్తం డాక్యుమెంట్స్ అన్నింటికి వర్తింప చేయడం కరెక్టు కాదు అని మాత్రమే నేను చెప్పాను. నేను దానికి కట్టుబడి ఉన్నాను. దానిని ఋజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాను. మాట్లాడిన దాంట్లో క్వశ్చన్‌లో కావాలని అంకెను తప్పుగా కోట్ చేశానని ఆయన చెప్పితే, ఆయనకు శిక్ష వేయండి, ఆ అప్రదిష్ట ఆయనకే ఆపాదించండి. కాని ఆ తప్పుకు, డాక్యుమెంట్స్‌కు సంబంధం లేదు. ఆ విషయాన్ని స్పష్టం చేయడానికే నేను ఈ అవకాశం తీసుకున్నాను. ధన్యవాదాలు.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం. శ్రీ వట్టి వసంతకుమార్ తనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా అంతరాయం కల్గించసాగారు)

SRI VATTI VASANTH KUMAR: Sir, point of order.

MR.SPEAKER: What is your point of order?

శ్రీ వట్టి వసంతకుమార్ (ఉంగుటూరు): అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను మీరు timely allow చేయకపోతే... You are allowing me to speak. సభలో లేని వ్యక్తి గురించి వీరభద్రంగారు మొదలుపెట్టారు. Yesterday I was one of the signatories who signed a notice of privilege against the Leader of the Opposition for indiscriminately commenting against the Chair. Because member is not present here in the House--ఇక్కడ లేని వ్యక్తి గురించి వారు మాట్లాడేందుకు మీరు అలౌ చేసినపుడు, now I insist that my privilege may be taken up now. Yesterday we gave you a notice. సభలో లేని వ్యక్తి గురించి మాట్లాడేటప్పుడు మీరు ఒకే రూల్ పాటించండి. సభలో లేని వారి గురించి చర్చించడానికి వీల్లేదని అంటూ since you have allowed it, kindly allow my notice of privilege to be discussed on the Floor of the House right now.

MR.SPEAKER: You have made your point now Vasanth Kumar Garu. Please resume your seat.

SRI GADE VENKAT REDDY: Wild allegation was made by Veerabhadram Garu.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : సార్, అపోజిషన్ లీడర్ ఆ రోజున ఒక్కసారి కాదు, నాలుగుసార్లు చెప్పాడు. ఒక్కసారి చెప్పగానే చాలా మంది వారికి వత్తాసు పలికే మెంబర్లు హౌజ్‌లో లేకుండా వెళ్లిపోయారు. నాలుగుసార్లు ఈ హౌజ్‌లో పదే పదే ఉద్దేశ్యపూర్వకంగా మేము తప్పుడు ఫిగర్ పెట్టామని చెప్పారు. దానిని అన్ని టి.వి. ఛానళ్లు ప్రసారం చేశాయి, పత్రికలు వ్రాశాయి. ఆయన ఏదయితే చెప్పారో దానినంతా వ్రాశారు. కాని ఒకే ఒకరికి మరో విధంగా వినపడింది. అది మాకు అర్థం కావడం లేదు. ఆనాడు మొత్తం ప్రెస్ ఏకమై, ఆయన చెప్పింది పొరపాటు, పొరపాటు డాక్యుమెంట్ పెట్టాడని ఆయన చెప్పాడని చెప్పితే, మరల ఇక్కడకు వచ్చి వారికి వత్తాసు పలుకుతున్నారంటే శోచనీయం. ఇది హాస్యాస్పదం. ఈ హౌజ్ రికార్డుల్లో ఉంది. ఎవరికైనా డౌట్ ఉంటే చూసుకోండి.

MR.SPEAKER: You have made your submission. Vasanth Kumar Garu, on your issue also now the matter is before me. I will examine it. Now Statement by Minister for Home. No more on this.

## వివరణ

(కొనసాగింపు)

శ్రీ కె. జానారెడ్డి : ఈ ప్రక్రియలో సి.పి.ఎం. పార్టీ కార్యాలయాన్ని కూడా కూల్చి వేయడం జరిగింది. 19-12-2005 తేదీన ఆర్.డి.ఓ. జంగారెడ్డిగూడెం సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు కూల్చివేసిన సి.పి.ఎం. పార్టీ కార్యాలయం స్థలాన్ని చేరుకునే సమయానికి సి.పి.ఎం. పార్టీ డివిజనల్ సెక్రటరీ శ్రీ మడకం వెంకటేశ్వరరావుగారి ఆధ్వర్యంలో 100 మంది పురుష, మహిళా పార్టీ కార్యకర్తలు వీరిలో ఎక్కువ మంది గిరిజనులు ఆయనపై కర్రలు, చేతులతో దాడి చేసి ఆయనను గాయపరిచారు. ఆర్.డి.ఓ.ను రక్షించడానికి సంఘటనా స్థలానికి పోలీసులు వచ్చినపుడు, జంగారెడ్డిగూడెం ఎస్.ఐ. ఒక పోలీసు కానిస్టేబులుకు స్వల్పంగా గాయాలు అయ్యాయి.

జంగారెడ్డిగూడెం పోలీసు స్టేషన్‌లో దీనికి సంబంధించి ఐపిసి 149,109 సెక్షన్లతోపాటు 147, 307,342,332,124(ఎ) సెక్షన్ల క్రింద నేరం నెం .226/05గా కేసును నమోదు చేయడమయింది. పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు సి.పి.ఎం. పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీ సుబ్బరాజుగారి కుమారుడు శ్రీ మంతెన సీతారాంను, మరో 46 మందితోపాటు 19-12-2005న అరెస్టు చేయడం జరిగింది. జిల్లా అధికారులు జంగారెడ్డిగూడెం చేరుకుని పరిస్థితిని అదుపులోనికి తీసుకు వచ్చారు. ఆయనను ఐపిసి 376 వంటి సెక్షన్ల క్రింద రిజిస్టరు చేసిన కేసులలో అరెస్టు చేశారని పేర్కొనడం వాస్తవం కాదు.

20-12-2005 తేదీ ఉదయం 11.30 గంటలకు విల్లంబులు, బాణాలు, కర్రలు, ఇతర సాంప్రదాయక ఆయుధాలు ధరించిన మహిళలతోపాటు దాదాపు 200 మంది గిరిజనులు శ్రీ అండుగుల ఫ్రాన్సిస్, శ్రీ పున్నెం వీరభద్రుడు, శ్రీ కాటం వెంకటేశ్వరరావు, మరియు ఇతర సి.పి.ఎం. నాయకుల ఆధ్వర్యంలో అంతకు ముందు రోజున జంగారెడ్డిగూడెంలో జరిగిన సిపిఎం కార్యకర్తల అరెస్టుకు నిరశన తెలిపేందుకు బుట్టాయగూడెం ఎం.ఆర్.ఓ. కార్యాలయం వద్ద గుమిగూడారు. జిల్లా కలెక్టరు, ఎస్.పి. ఆదేశాలపై, ఐటిడిఏ ప్రాజెక్టు డైరక్టరు, డిప్యూటీ ఎం.ఆర్.ఓ., డిఎస్పి ఆందోళనకారుల వినతి పత్రాలను తీసుకోవడానికి బుట్టాయగూడెం వెళ్లారు. వారు బుట్టాయగూడెం ఎం.డి.ఓ. కార్యాలయానికి చేరుకున్నప్పుడు ఎం.ఆర్.ఓ. కార్యాలయం ముందు అప్పటికే కూర్చొని ఉన్న గిరిజనులు ఎం.డి.ఓ. కార్యాలయం వైపుకు వెళ్లి, అధికార్లను కొట్టడం, వాహనాలను ధ్వంసం చేయడం ప్రారంభించారు. ఈ సంఘటనలో, ఐటిడిఏ ప్రాజక్టు డైరక్టరు, డిఎస్పి, డిప్యూటీ ఎం.ఆర్.ఓ., ఒక సబ్ ఇన్‌స్పెక్టరు, 5 మంది పి.సి.లకు రక్తం కారే గాయాలయ్యాయి. అప్పుడు, ఆందోళనకారులను చెదరగొట్టడానికి, అదనపు పోలీసు బలగాల్ని పంపడమయింది. వారిని చెదరగొట్టడానికి స్వల్పంగా బలప్రయోగం చేయడమయింది. ఈ సందర్భంగా, బుట్టాయగూడెం పోలీసు స్టేషన్‌లో ఐపిసి 149తోపాటు, 147,148,307, 322, 427 సెక్షన్ల కింద భారతీయ ఆయుధాల చట్టంలోని 25వ సక్షెనుతోపాటు ఐపిసి 124(ఎ) సెక్షన్ కింద నేరం నెం.107/05గా ఒక కేసును రిజిస్టరు చేయడమయింది. ఈ కేసులో, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి, శ్రీ మంతెన సీతారాం నిందితుడు కారు.
మ.12.30

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నిన్న గిరిజనులకు సంబంధించిన అంశం మీ ద్వారా సభ ముందుకు తెచ్చింది కానీ ఇతర విషయాలు చెప్పిన దానిలో మినిస్టరు గారు స్టేట్‌మెంటు ఇచ్చారు. వారి స్టేట్‌మెంటు ప్రకారం అసలు వాస్తవిక విషయాలకు, స్టేట్‌మెంటులో వచ్చిన అంశాలకు పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. ఇప్పుడు గిరిజనులు అనేక సమస్యలతో సతమత మవుతున్నారు. ఆ సమస్యల్లో ఒక్క కేసులే కాకుండా 1/70 భూములు, గిరిజనుల భూములను గిరిజనేతరులు గుంజుకుని వాళ్లు అనుభవించడం, వాళ్లు ఆకలి బాధలకు గురి కావడం జరుగుతోంది.

షెడ్యూల్డు ఏరియాలకు సంబంధించి అనేక గ్రామాలు సుమారు 800 గ్రామాలు 1986లో షెడ్యూల్డు ఏరియాలుగా ప్రకటించాలని మనం కేంద్ర ప్రభుత్వానికి పంపించాము. మనతో బాటు ఇతర రాష్ట్రాల వారు కూడ పంపించి, వారు షెడ్యూల్డు ఏరియాలలోకి తెచ్చుకోగలిగారు. గత పాలకులు లాగానే మీరు కూడా మౌనంగా ఉన్నారు. మీరు వచ్చి 2 సంవత్సరాలు అయింది. నేను వాయిదా తీర్మానం ఇచ్చిన అంశం. మినిస్టరు గారి స్టేట్‌మెంటుకు సంబంధించి ఒక మాట తెలియజేయాలనుకుంటున్నాను.

మినిస్టరు గారు అరెస్టు చేశామని చెబుతున్నారు. గిరిజనుల భూములను గిరిజనేతరులు ఆక్రమించుకున్న మాట వాస్తవం. మీరు కేసులు పెట్టిన మాట వాస్తవం . అయితే శాంతి భద్రతలకోసం అరెస్టు చేశామని అంటున్నారు. ఆక్రమించుకున్నది వారు, దున్నుకుంటున్నది వారు. అన్యాక్రాంతం చేసుకున్నవాళ్లు వారు. వీళ్లు వెళ్లిపోతున్న వారు. శాంతిభద్రతల కోసం అరెస్టు చేస్తే, ఈ విధంగా ఒక వర్గాన్ని అరెస్టు చేస్తే శాంతిభద్రతలు కాపాడబడతాయా? ఇది రాజ్యం ఇచ్చే న్యాయమా? గిరిజనులు చెట్లను నమ్ముకుని బ్రతుకుతున్న వారు. అటువంటి వారిని లోపల పెట్టడం ఎట్లా న్యాయం అవుతుంది? శాంతిభద్రతలకు సంబంధించి 1/70 పేరుతో, భూములకు సంబంధించి మీరు పునరాలోచించాలి. ఈ స్టేట్‌మెంటుకు సంబంధించి పూర్తి విరుద్ధంగా ఉందని తమకు మనవి చేస్తున్నాను.

రెండవది, వీళ్లకు సంబంధించి జంగారెడ్డి గూడెం పోలీసు స్టేషన్ పరిధిలో కొన్ని ఇన్సిడెంట్స్ జరుగుతున్నాయన్నారు. వయొలెన్సు క్రియేట్ చేసిన వారిని మేము సమర్థించడం లేదు. మీరు కూలగొడుతున్న సందర్భంలో జనం, ఇతరులు రెచ్చిపోతే, సంఘటనలు జరిగినపుడు బాధ్యత వహించకుండా ఊరుకోము. మేము చెప్పేది, మంతెన సీతారాం కేసులో అతను 3 నెలల నుంచి కేసులో ఉన్నాడు. విచిత్రం ఏమిటంటే గత పాలకులు పెట్టిన కేసులు 1999 నుంచి ఈ సభలో ఎక్కువ మంది మీద ఉన్నాయి. బెయిల్ దొరికాక 28 మంది మహిళలు జిల్లా నాయకులు జైలులో ఉండి , వాళ్లు బయటకు వెళ్లకపోతే ఒక కేసులో బెయిలు దొరికితే 1999 నుంచి 2005 వరకూ ఏరి మరీ పెడుతున్నారు. ఉదాహరణకు 376 కేసు లేదని అంటున్నారు. దీనిలో ఈ క్రైంలో ఇతరులలో వీళ్ల పేర్లు చెప్పారు. ఇటువంటి కేసులలో కూడా జైలులో ఉండటానికి బెయిలు దొరికాక ఆ కేసులు చూపిస్తున్నారు. అసలు విషయం గమనించలేదు. అది గమనించండి.

రెండవది, మీరు చెప్పినట్లు ఈ పోలీసులకు, ఇతరులకు సంబంధించి లాఠీ చార్జి జరిగిందని అంటున్నారు. వాస్తవానికి గిరిజనులు ఆందోళనగా ఉన్నారు. ఇటువంటప్పుడు కనీసం పోలీసులు, రెవిన్యూ ఆఫీసర్సు, ఇతర సంబంధిత అధికారులు వాళ్లకు నచ్చ చెప్పడానికి , సమస్య పరిష్కారం చేస్తామని చెప్పడానికి ఆరకమైన ఆలోచన లేకుండా ఉంటున్నారు. వాళ్లు చెట్లు పట్టుకుని, స్థలాలకు కూడా నోచుకోలేదు. దీనిని ఆలోచించమని చెబుతున్నాను.

ఇప్పుడు మీ స్టేట్‌మెంట్‌లో చెప్పిన అంశాల ప్రకారం గిరిజనులు రేపు రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్నారు. అనేక సమస్యలున్నాయి. వారి సమస్యలు 1/70 భూములు, కేసులు మాత్రమేకాదు. వారి అటవీ ఉత్పత్తులకు సంబంధించి దోపిడీ జరుగుతోంది. వాటికి సంబంధించి మన ఇన్వాల్వ్‌మెంట్ లేదు. గిరిజనులను రక్షిస్తామంటారు. ఒకవైపు బాక్సైటు, మరొకవైపు జిందాల్. లక్షలాది మంది నిరాశ్రయులు అవుతున్నారు. నాశనం అవుతున్నారు. వాళ్ల సంగతి ఆలోచించమంటున్నారు. ఒక్క పోలవరంలోనే 2 లక్షల మంది నిరాశ్రయులు అవుతున్నారు. దానికి మీరు చెప్పేది మీరు చెబుతున్నారు. ఈ రకంగా నిరాశ్రయులు అవుతూ అన్యాయానికి గురి అవుతున్నారు. వీరందరూ భూములు కోల్పోయారు. వీరి సమస్యలకు ఏ రకంగా పరిష్కారం చూపుతున్నారు? పరిష్కారం చూపకపోతే గిరిజనులకు అన్యాయం చేసినట్లవుతుంది. వీరు కాయ, కలప తినేవారు. ఆందోళనగా ఉన్నారు. గిరిజనులు జంతువులకు ఉండే పౌరుషం కలిగిన వారు. కనీస హక్కులు ఇవ్వాలి. జానారెడ్డి గారు చేశారనడం లేదు. గత ప్రభుత్వంలో ఏమీ చేయలేదని కూడా అనడం లేదు. గవర్నమెంటు అనేది కంటిన్యువస్ ప్రాసెస్. మీ వారసులు ఒకటి చేశారు. మీరూ అదే చేస్తే వ్యత్యాసం ఎక్కడ ? గిరిజనులకు సంబంధించి 1999 నుంచి 2005 లోనే 12 కేసులు ఒక్క పోలీసు స్టేషనులోనే, నెలకు ఒక కేసు చొప్పున పెడతారా సార్? కేసు వివరాలతో సహా రిప్రజెంట్ చేశాము. నెలకు ఒక కేసు పెడుతూ, ఒక వైపు నుంచి తొడపాశం పెట్టి , ఎన్నికలలో కలిసి ఉన్నాము, ఓట్లు చీలిపోకుండా చూశారని చెబుతున్నారు. అందుకోసం మిమ్మల్ని మిత్రులుగా చూశామంటున్నారు. నెలకు ఒక కేసు చొప్పున పెట్టి , లోపల పెట్టి అక్కడ ఉన్న జిల్లా కలెక్టరు కావాలని మాటిమాటికి పోలీసులతో చర్చించి వాళ్లను బయటకు రాకుండా చేస్తున్నారు. బయటకు వస్తే పెనుభూతాలుగా చూస్తున్నారు. మేము ప్రజల కోసం పని చేస్తున్నాము. మా స్వంత పనులు చూసుకోలేని అశక్తులము కాము. ప్రజల కోసం, అణగారిన గిరిజనుల హక్కుల కోసం మాట్లాడుతున్నాము. వారందరికోసం ఆలోచించకుండా ఈ రకంగా కేసులు పెట్టడం న్యాయం కాదు.

నేనొకటే అడుగుతున్నాను. మీరంటున్నారు. ఆయన మీద ఐపిసి 376 కేసు రిజిష్టరు చేయలేదని. మీరు చెప్పిన లాస్ట్ క్రైం నెంబరుకు సంబంధించి విడుదలయ్యారు. క్రైం నెంబరు 107/2005 లో రిలీజ్ అయ్యాక మళ్లీ ఏ కేసులో జైలులో ఉన్నారు? 1999 నుంచి ఉన్న కేసులు 2005 వరకూ ఒక్కటొక్కటే ఏరి జిల్లా కలెక్టరు ఇన్‌స్ట్రక్షన్స్‌తో మీ ఎస్.పి. లోపల పెడుతున్నారు. ఇది వ్యక్తి గత కక్ష కాదా? వ్యక్తి గత కక్షలకు పోకండి. మాకు ఎవరి మీదా వ్యక్తిగత కక్ష లేదు అని పెద్దలు రోశయ్య గారు చెబుతున్నారు.

మేము వారికి మద్దతు పలుకుతున్నామని అంటున్నారు. మేము వారికీ మద్దతు పలకము, మీకూ మద్దతు పలకము. ప్రజలకే మద్దతు పలుకుతాము. చంద్రబాబు నాయుడు గారు తప్పు చేసినా ఆ మేరకు శిక్ష వేయమని చెప్పాము.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను అనని మాటను నా నోట్లో పెడుతున్నారు. మీకు సానుభూతి ఉంటే ఉండవచ్చని అన్నాను. మిమ్మల్ని అన్నానా? ఇది న్యాయం కాదు. నర్సింహయ్య గారు వంటి వారికి గౌరవ ప్రదం కాదు. నేను వయసులో పెద్దవాడిని అయినంత మాత్రాన ఎవరిని పడితే వారిని అని నోటిని చెడుచేసుకునే వాడిని కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను వారిని తప్పు పట్టను కానీ, వారి మీద నాకు సానుభూతి ఎందుకు? ప్రజల మీద, సమస్యల మీద సానుభూతి. దాని కోసం ఉన్నా, తెలుగు దేశం వారు చేసిన వీరోచిత కార్యక్రమాలలో ఎంతమంది, ఎన్ని రోజులు జైళ్లలో ఉన్నారు సార్? ఆయన మీద మాకు సానుభూతి ఏమిటి? ప్రజలకే సానుభూతి లేదు. అందుకే ఇటు ప్రక్కకు పంపించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏమి చేస్తే బాగుంటుంది? మీరు ఎన్నికల ముందు ఏం వాగ్దానాలు చేశారు? 1/70 భూములకు సంబంధించి 25 వేల ఎకరాల భూమి .

మ .12 .40

ఇన్ని వేల ఎకరాల భూమి ఉంటే ఎం ఆర్వోలు పట్టించుకోరు . కలక్టరుగారి దగ్గరకు ప్రత్యేకంగా వెళ్లాము . గిరిజనులంటే అలుసా ? మావాళ్లు పాదయాత్ర చేసుకుంటూ, కొండలు తిరిగారు . మనిషి కనిపించితే బట్టలు వేసుకున్న నాగరికత కలిగిన వాళ్లను చూస్తే ఎంతో ప్రేమగా చూస్తారు . రెండు సంవత్సరాలు అయింది . వాళ్ల కోసం పనిచేసిన వాళ్లం . వాళ్లకోసం వాగ్దానం చేశారు . మీ కాలంలో ఈ సమస్యలు, కేసులకు సంబంధించి 99 నుండి 2005 వరకు రకరకాల కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారు . కేసు నెంబర్లతో సహా ఎప్పుడో ఇచ్చి వున్నాను . దానికి సంబంధించి ఏమిచేస్తారు ? మీరు 2005 ఒక్క సంవత్సరంలోనే, మీరు వచ్చిన తరువాత ఇన్నికేసులు రిజిస్టర్ చేశారు . అవి డ్రాప్ చేశారా ? ఎందుకు చేయలేదు ? మేము కూడా ప్రజలకోసం పనిచేస్తున్నాము . ఇది ఆలోచించండి . సుమారు 800 గ్రామాల పై చిలుకు షెడ్యూల్డు ఏరియాలో కలపాలని రాష్ట్రప్రభుత్వం చెప్పి, కేంద్రప్రభుత్వానికి నివేదిక పంపింది . అన్ని రాష్ట్రాలు ఇప్పటివరకు తెచ్చుకున్నాయి గానీ మన రాష్ట్రం ఇప్పటివరకు పొందలేకపోయింది . కేంద్రంలో మేము మద్దతు ఇస్తున్నాము . అక్కడ మీరే అధికారంలో వున్నారు . వాళ్లు అక్కడ రాష్ట్రం అరకొర నిధులతో బ్రతుకుతున్నారు . మీ చిత్తశుద్ధి ఏమిటి ? ఎప్పటివరకు తెస్తారు ? దీనిపైన చెప్పాలి . ఇక జిందాల్ విషయానికి వస్తే ఎంతమంది నిరాశ్రయులు అవుతున్నారు ? ఎంతమంది నిరుద్యోగులు అవుతున్నారు ? ఎంతమంది అటవీ సంపద కోల్పోతున్నారు ? వాళ్లకు మీరు ఏ రకంగా కాంపెన్సేషన్ ఇస్తారు ? బాక్సైట్ కు సంబంధించి అనేక రకాలుగా గిరిజనులు వారి హక్కుల నుండి నిరాకరించబడుతున్నారు . దానికి ఏ రకంగా చేస్తారు ? పోలవరంకు ఒక మాట చెప్పారు . ల్యాండ్ టు ల్యాండ్ ఇస్తామని చెప్పారు . ఇంతవరకు గౌరవ ముఖ్యమంత్రిగారు అర్థం చేసుకోవలసింది ఒకటి . చందనపల్లి గ్రామంలో ఇది లేస్తే నకిరేకల్‌కు ఎఎంఆర్ ద్వారా నీళ్లు వస్తాయని 11 సంవత్సరాల నుండి తల పగులగొట్టుకున్నాము అది ఎప్పుడు ఐపోతుంది . ఇన్ని వందల గ్రామాలకు సంబంధించి రిహ్యాబిలిటేషన్‌చ వారికి సంస్కృతికి సంబంధించినది సమస్యలు ఇంత తీవ్రంగా ఉన్నపుడు, బ్యూరోక్రసీ అంకితభావంతో పనిచేసి పునరావాసం ఇస్తుంది ? మంచిగా వుంటారు, వారి నాగరికతలో బ్రతుకుతారు, వారికి ఉన్న సమస్యలు తీరుస్తారు అని అనుకుంటున్నారా ? ఈ రోజు వున్న పరిస్థితులలో పూర్తిగా ఇబ్బందులకు గురౌతున్న గిరిజనుల గురించి మంత్రిగారు ఇంతకుముందు సమాధానం చెప్పారు . అవునండీ, అవునండీ అన్నారు, వారికి ధన్యవాదాలు, ఆ రోజు తమరు డీమ్డ్ టు బి ఆన్సర్ అనలేదు . ఇందులో హోం మినిస్టరుగారి సహకారం అవసరం . గిర్‌గ్లానీ కమీషన్ వేస్తే ఆల్ టైప్స్ ఆఫ్ ల్యాండ్ కావచ్చు గానీ ప్రత్యేకంగా గిరిజనులకు సంబంధించి భూములు చాలా భూములు అన్యాక్రాంతం అయినాయి . వారికి తగినవిధంగా ఈ ప్రభుత్వం సహకారం ఇచ్చి వారి

హక్కులు వారు కాపాడుకోగలుగుతారా ? దానికి సంబంధించి సభ ముందు పెట్టడానికి ఏమిటి ? గిర్‌గ్లానీ కమీషన్ 610 జివో విషయంలో వచ్చింది అది కూడా బుట్టదాఖలు అయింది . ఈ భాగానికి సంబంధించి రిపోర్టు సభముందు పెట్టి గిరిజనుల హక్కులను కాపాడడం కోసం ఏ విధంగా చేస్తున్నారు ? గిరిజనుల హక్కుల కోసం గిర్‌గ్లానీ ఈ విధంగా రక్షించుకోవాలని చెప్పారు అని చెప్పండి అది బ్రహ్మ పదార్థమా, వారి హక్కులను కాపాడాల్సిన విధానం ఆలోచించవలసిన అవసరం ఉంది . ఇప్పుడు ఉన్న పరిస్థితులలో భూస్వాములు ఫోర్జరీ చేసి భూములు లాక్కున్నారు . ఇందులో భూస్వాములకు వత్తాసు . ఎంతమంది భూస్వాముల మీద కేసులు ఉన్నాయి, శాంతిభద్రతల విషయంలో ఎంతమంది పేదలమీద కేసులు ఉన్నాయి వివరాలు ఇవ్వండి . ఇప్పుడున్న పరిస్థితులలో ఈ కేసులు ఏమిచేస్తారు ? కోర్టుద్వారా పరిష్కారం చేస్తారా ? ఏ భూస్వాములు ఆక్రమించుకున్నారో వారిపైన కేసులు ఉన్నాయి, వాటిని విత్‌డ్రాచేసి, వాళ్లకు చట్టపరంగా భూమినుండి బేదఖలు చేయాలి . దొంగలు ఆక్రమించుకుంటున్న దానిని పక్కకుజరిపే బాధ్యత సర్కారుది . నోరులేని వాడు గిరిజనులు . మీరు పేద గిరిజనులకు రక్షణ ఇవ్వకపోతే ఎవరు ఇస్తారు ? మీ రక్షణలో భూస్వాములు సేద్యం చేస్తున్నారు. గిరిజనులు అల్లాడుతున్న పరిస్థితి ఉంది . పోలీసు, రెవిన్యూ శాఖలు గిరిజనుల కోసం పనిచేయాలి దురదృష్టం ఏమిటంటే, ఏజెన్సీ ఏరియాలలో పెద్దవాళ్లకు పనిచేస్తున్నారు, గిరిజనులను పక్కకు నెట్టి వెళ్లగొడుతున్న అసలు పరిస్థితి పరిశీలించండి . ఇప్పుడు ఉన్న పరిస్థితులలో తప్పుడు, ఒకసారి చదివి వినిపిస్తాను . పశ్చిమ గోదావరి జిల్లాలో గిరిజనుల భూములు గిరిజనేతరులు ఆక్రమించుకుని అనుభవిస్తున్న విషయం అవాస్తవమా ? ప్రభుత్వానికి తెలుసా అంటే అవునండీ అన్నారు మంత్రిగారు . అయితే గిరిజనుల భూములు పునరుద్ధరించడానికి డిమాండ్ చేసిన గిరిజనులపైన అనేక అక్రమ కేసులు పెట్టినవిషయం పెండింగ్‌లో వున్న విషయం వాస్తవమేనా అంటే దానికి కూడా అవునండీ అన్నారు . దీనికి ఏమి చెప్పాలి సార్ ? దీనికి మంత్రిగారు చాలా చిత్తశుద్ధితో కమిట్‌మెంట్‌తో జవాబు చెప్పారు . ఇది పరిష్కారం చేయాల్సింది ప్రభుత్వం . ముఖ్యమంత్రిగారు బాధ్యతగా కొన్ని డైరెక్షన్స్ ఇచ్చి హోంమినిస్టరుగారు పోలీసును, రెవిన్యూ అధికారులను కూర్చోబెట్టి వాటిని డ్రాప్‌చేసి తగినవిధంగా వారి హక్కులను కాపాడాలి రేపు రాష్ట్ర బంద్‌కు పిలుపు ఇచ్చారు . అనవసరంగా వారితో ఎందుకు బంద్ చేయించాలి ? వాళ్లు అల్లాడుతున్నారు . మేము ఇక్కడ సమయం వృధా చేయడానికి రాలేదు .

( ఛైర్మన్ అధ్యక్షస్థానంలో వున్నారు )

అనేక రకాలుగా విద్య, వైద్యం, ఉపాధి , చివరకు రాజ్యాంగహక్కులు కూడా వారికి నిరాకరించబడినాయి, దయచేసి ఒకసారి ఆలోచించాలని మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

డా జి . విజయ రామారావు : మిస్టర్ ఛైర్మన్, ప్రభుత్వం స్పష్టమైన స్టేట్‌మెంట్ ఇచ్చింది . ఇందులో రెండు కాంట్రడిక్టరీ, రెండు పరస్పర విరుద్ధమైన పేరాలు కనిపిస్తున్నాయి . ఈ విషయంలో ప్రభుత్వం ఏమిచేస్తుంది ? తమపట్టా భూములలో అక్రమంగా ప్రవేశించి పంటలను నాశనం చేస్తున్నారనీ, గిరిజనుల నుండి తమను రక్షించాలని గిరిజనేతరులు కోరుతున్నారు . శాంతి సామరస్యాలకు విఘాతం కలిగిస్తున్న వారిపై కేసులు నమోదు చేయడం అవుతుంది . అన్నారు .

తరువాత పేరాలో అధికవిస్తీర్ణంలోని భూముల అన్యాయాక్రమణతో ప్రమేయం వున్న కేసులను ప్రత్యేక కార్యక్రమం క్రింద భూమి బదిలీ క్రమబద్ధీకరణ చట్టం క్రింద చేపట్టడమయింది . ల్యాండ్ గ్రాబ్ చేసే వర్గాలు ఎవరు ? గిరిజనేతరుల భూములు ఆక్రమించుకున్న సంఘటన రాష్ట్రవ్యాప్తంగా ఏ జిల్లాలోగానీ పశ్చిమ గోదావరి, ఖమ్మం, వరంగల్ ఏ జిల్లాలో అయినా వుంటుందా ? గిరిజనులు నోముల నర్సింహయ్యగారు నోరులేని వాళ్లు అని చెబుతున్నారు . వారికి వారు స్వతహాగా గిరిజనేతరుల, భూస్వాముల భూములు అన్యాక్రాంతం చేసి వ్యవసాయం చేయగలుగుతారా సార్ ? మంత్రిగారు ఈ స్టేట్‌మెంట్ పరస్పర విరుద్ధమైన ప్రకటన కాకపోతే ఏమిటి ? ఈ 1/70 చట్టం ఎందుకు వచ్చింది . అందుకే ఒక

విషయం మీ ముందు అడుగదలచుకున్నాను . గత సంవత్సరం రాష్ట్రప్రభుత్వం ఇందిరప్రభ పేరుమీద రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలకు ప్రభుత్వభూమి పంచడానికి సిద్ధంగా వున్నామని మన రెవిన్యూ మంత్రిగారు అనేక సందర్భాలలో, ఇదే శాసనసభలో భూమిలేని నిరుపేదలకు లక్షలాది ఎకరాల భూమి పంపిణీ చేశామని మాట్లాడారు . వాస్తవంగా జరుగుతున్నది ఏమిటి ? 1/70 చట్టం క్రింద ఎవరి భూములు ఎవరు ఆక్రమణ చేశారో ప్రభుత్వదృష్టికి రాలేదా ? రాజ్యాంగబద్ధంగా, చట్టానికి అనుకూలంగా గిరిజనులకు చెందాల్సిన భూములు, గిరిజనుల భూములను గిరిజనేతరులు ఆక్రమణ చేసి హింస చేస్తుంటే కేసులు ఎవరిమీద పెడుతున్నారు ? గిరిజనుల మీద పెడుతున్నారు . గిరిజనులకు రక్షణ ఇవ్వాల్సింది పోయి, ప్రభుత్వం భూస్వామ్య వర్గాలకు గత ప్రభుత్వం రక్షణ ఇచ్చింది . మీరు ఇందిరప్రభ పేరుమీద భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టిన సందర్భంగా మీరు ప్రత్యేకంగా ఏమీ చేయాల్సిన అవసరం లేదు .

మ.12.50

వారికి చెందవలసిన భూములను వారికి చెల్లిస్తారా, లేదా ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ఇందిర ప్రభలో పెట్టిస్తారా, లేదా. ఇది తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం, వరంగల్ జిల్లాలో, ఏ జిల్లా అయినా ఖమ్మం, వరంగల్ జిల్లాలో అనేక మంది భూస్వాములు, గిరిజనుల భూములను ఆక్రమించి, ఇటువంటి సంఘటనలు, జరిగిన ఉదాంతాలు కోకొల్లలు. ప్రభుత్వానికి డిమాండ్ చేసేదేమంటే, 1/70 చట్టాన్ని తెచ్చి తప్పకుండా దానికి ఉన్న స్ఫూర్తి ప్రకారంగా ఇంప్లిమెంట్ చేస్తారా, లేదాఅని అడుగుతున్నాను. గిరిజనులకు రక్షణ ఇచ్చే సందర్భంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో గిరిజనులకు రక్షణ ఇవ్వడం లేదు. ఈ స్టేట్‌మెంట్ అందుకు నిదర్శనము. వారికి రక్షణ ఇవ్వవలసిన బాధ్యత ఉంది. పేదవారికి, నోరులేని వారికి, అణగదొక్కబడిన వారికి నిష్పక్షపాతంగా రక్షణ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. రక్షణ ఇవ్వకపోవడం వల్ల వారు బాణాలతో, కర్రలతో వారి రక్షణ కోసం వారు ఎదురు తిరుగుతున్నారు. నిజంగా, ప్రభుత్వ ఆలోచనా విధానం, వారి సరళి, మారనంతవరకు ఈ సంఘటన పునరావృత్తమయ్యే అవకాశం ఉంది. నిజంగా ఇందిర ప్రభ క్రింద మాకు భూమి ఇవ్వవలసిన అవసరం లేదు. గిరిజన ప్రాంతాల్లో, పేద ప్రజానీకానికి , గిరిజనులకు చట్టప్రకారంగా, రాజ్యాంగపరంగా వారికి చెందవలసిన రక్షణ ఇస్తే నిజంగా వారికి మేలు చేసిన వారవుతారు. చట్టానికి విరుద్ధంగా రాజ్యాంగబద్ధంగా అన్యాయం జరుగుతూ ఉంటే ప్రొటెస్ట్ చేస్తే, ఎవరు దొరికితే వారి మీద కేసులు పెట్టి, కోర్టుల చుట్టూ, ఆఫీసుల చుట్టూ, వారంతా తిరుగుతున్నారు. ఇది వాస్తవం. ఇది చాలా అన్యాయం. గిరిజనుల మీద ఇల్లీగల్ కేసులు పెట్టారు. చట్టబద్ధంగా పెట్టలేదు. వారి భూములు వారు రక్షించుకుంటున్నారు. వారు రక్షించుకునే సందర్భంలో వీరు కేసు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పడం న్యాయం కాదు. 1/70 క్రింద భూములను రక్షించడానికి ఆ చట్ట ప్రకారంగా తక్షణం గిరిజనులకు చెందవలసిన భూములన్నీ చెందే విధంగా చేయాలని తమ ద్వారా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జి. దేముడు (చింతపల్లి)ః గిరిజనులకు రక్షణ కల్పించడం కోసం వారి భూములు రక్షించడం కోసం ప్రభుత్వం చాలా చట్టాలు చేయడం జరిగింది. చివరకు ఏ చట్టం పెట్టినా లొసుగులు ఉన్నాయి. 1/70 చట్టం పెట్టారు. తరువాత మనకు అప్పటి నుండి ఇప్పటి వరకూ జరుగుతున్నది ఏమిటి? ప్రభుత్వానికి సమస్య తెలుసు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్య. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరిలోని సమస్య కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్య. అసలు ఈ భూములు ఎవరివి? ఎవరి చేతుల్లో ఉన్నాయి. చట్ట ప్రకారంగా వారి భూములు వారికి ఇవ్వాలి. సంబంధిత అధికారులను వేశారు. వారు ఏమి చేస్తున్నారు. ఎటువంటి అధికారులను వేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వేసే అధికారులందరూ దాదాపుగా పనిష్‌మెంట్ మీద అక్కడికి వచ్చిన వారే ఉన్నారు. మైదాన ప్రాంతాల్లో బాగా తప్పులు చేసిన వారిని పనిష్‌మెంట్‌గా వారిని అక్కడ వేస్తున్నారు. వారు అక్కడ బాగా తప్పులు చేస్తున్నారు. మళ్లీ ప్లెయిన్ ఏరియాకు రావచ్చునని అక్కడ కూడా తప్పులు చేస్తున్నారు. అక్కడున్న రాజకీయ పార్టీలను ఒత్తిడి చేసి మళ్లీ ఎక్కడి నుండి వచ్చారో అక్కడికే వేయించుకుంటున్నారు. వచ్చిన వారు న్యాయం చేయడం లేదు.

కొంత మంది చిత్తశుద్ధితో చేస్తున్నారు. ఐ.ఏ.ఎస్., అధికారులు కొద్దో, గొప్పో అక్కడ నిలబడి పరిస్థితి చూసి భూస్వాములు వినకుంటే కొంత చేస్తున్నారు. క్రింది స్థాయి అధికారులను అక్కడ వేస్తున్నారు. వారేమో ఇక్కడ ట్రైబల్స్‌కి, నాన్ ట్రైబల్స్‌కి తగవు పెట్టి అటూ, ఇటు గందరగోళం సృష్టించి కేసులన్నీ పెండింగ్‌లో పెట్టి వస్తున్నారు. ఆ భూములను రక్షించాలని అనుకున్నప్పుడు, చట్టం ఉన్నప్పుడు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, అధికారులను ఏజెన్సీ ఏరియాలో వేయమనండి. చిత్తశుద్ధితో ఇంత కాలం పని చేసి సమస్యను పరిష్కారం చేసి రండని చెప్పాలి. వారికీ రక్షణ కల్పించమనండి. ఆ విధంగా అయితే సమస్య పరిష్కారానికి అవకాశం ఉంటుంది. పనిష్మెంట్‌అని అధికారులను ఇక్కడికి పంపిస్తే, వారు మరో పనిష్మెంట్ పనులు చేస్తున్నారు. ఈ విధంగా మరోపెద్ద పనిష్మెంట్ పనులు చేస్తే, సమస్య పరిష్కారం కాదు. ఏజెన్సీలో ఎక్కువ మందిని ముసలివారిని, నడవలేనివారిని వేస్తున్నారు. సమస్య పరిష్కారం కావడం లేదు. ల్యాండ్ సీలింగ్ భూమి కూడా ఇస్తున్నారు. ఎస్.టి., ఎస్.సి.,లకు ఇచ్చిన భూములు ఇంతవరకూ కొన్ని చోట్ల ఆ భూస్వాములు తీసుకువచ్చి అప్పచెప్పలేదు. చట్టంలో ఉంది. 1988లో గట్టి చట్టం తెచ్చారు. ఇదే శాసనసభలో తెచ్చారు. దేశ వ్యాప్తంగా వచ్చింది. ఈ శాసనసభలో ఈ చట్టం వచ్చింది. ట్రైబల్ అడ్వైజరి కమిటీల మేరకు కొన్ని మెరుగులు తెచ్చారు. చట్టాలు చేస్తున్నారు, దానిని ఎందుకు అమలు చేయడం లేదు. ఏ ప్రభుత్వం చట్టం చేసినా ఆ చట్టం రావడం లేదు. ఆ చట్టం లేదని చెప్పమనండి. ఇంత గట్టి చట్టం ఉంటే దానికి మెరుగులు కూడా దిద్దుతున్నారు. చట్టం ఉన్నది ఎందుకు? ఇప్పుడే నోముల నర్సింహయ్య గారు చెప్పారు. బాక్సైట్ ఉంది, అడవిలో ఖనిజాలు ఉన్నాయన్నారు. అలా ఉన్నప్పుడు, దానికి ఒక రూల్ ఉంది. మీరు పెట్టిన చట్టం ప్రకారంగా ఆ గ్రామంలో గ్రామ సభలు జరగాలి. తరువాత పంచాయితీ జరగాలి, మండల కమిటీలు జరగాలి. జిల్లా కమిటీలు జరగాలి. తరువాత ట్రైబల్ అడ్వైజరీ కమిటీకి వస్తుంది. వీరిని షిఫ్ట్ చేయాలంటే ఇంత ప్రాసెస్ ఉంది. ఆ తరువాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంఘాలతో ఆ కార్యక్రమాలు చేయించడం జరుగుతుంది. చట్టం చేయబడుతుంది. నా నియోజక వర్గంలో బాక్సైట్ ఉంటే, కనీసం ఆ విషయం శాసనసభ్యుడిగా నాకు తెలియదు. లోకల్ మండల్, పంచాయితీ ప్రెసిడెంట్స్‌కీ తెలియదు. ఎవరికీ తెలియదు. గ్రామస్థులకూ తెలియదు. కార్యక్రమాలన్నీ జరుగుతున్నాయి. ట్రైబల్ అడ్వైజరీ కమిటీలు పెట్టి మీ అభిప్రాయం ఏమిటని అడుగుతున్నారు. గత ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేనట్లు ఉంది. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చట్టంలో ఏదైతే ఉందో దానిని తూ.చ. తప్పకుండా అమలు చేయాలి. సిన్సియర్ అధికారులను వేసి ఈ సమస్యలను పరిష్కరించాలి. తప్పుడు కేసులు ఏవైతే ఉన్నాయో వాటిని ఎత్తివేయాలని కూడా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి): ప్రభుత్వం చిత్తశుద్ధితో, ఈస్టేట్‌మెంట్‌ను పెట్టినందుకు పోలీస్ అధికారులకు, హోమ్ మినిస్టర్‌గారికి అభినందిస్తున్నాను. రెండు, మూడు చిన్న చిన్న విషయాలు తమ దృష్టికి తీసుకువెళ్లదలచాను. సహృదయంతో స్వీకరించాలని కోరుతున్నాను. ట్రైబల్స్‌కి న్యాయం చేయాలని కోరుతున్నాను. హోమ్ మినిస్టర్‌గారి స్టేట్‌మెంట్‌లో 1,21,690 ఎకరాల భూమి, 17,370 ఎకరాల విస్తీర్ణం గల భూమిని, మరొక దగ్గర 9.989 ఎకరాల భూమిని గిరిజనులకు తిరిగి ఇప్పించమన్నారు. భూములను గిరిజనుల నుండి ఇతరులు ఆక్రమించుకుంటే తిరిగి అప్పగించాలని నోముల నర్సింహయ్యగారు అన్నారు, వారిని అభినందిస్తున్నాను. తిరిగి అప్పగిస్తే, ఈ దేశంలో ఒక శాసనం ఉంది ఎస్.సి., ఎస్.టి., ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్ ఆక్ట్ ఉంది. ఎవరైతే భూములు ఆక్రమించారో, వారు తిరిగి ఇవ్వకుంటే జైలుకి పంపించవచ్చు. ఆ విధంగా ఏ భూస్వామిని జైలుకి పంపించారు? ఇన్ని వేల ఎకరాలు ఆక్రమించినప్పుడు ఎంత మంది భూస్వాములను జైలుకి పంపించారు. ఎన్నో సంవత్సరాలుగా గిరిజన భూములు దున్ను కుంటున్నారు. వారు దుర్వినియోగం చేస్తున్నారు. ల్యాండ్ గ్రాబింగ్ కేసు పెట్టామన్నారు. ఈ విషయంలో మంత్రిగారు దయచేసి శ్రద్ధ తీసుకోవాలి. ఉదయం ధర్మాన ప్రసాదరావుగారు చెప్పారు. ఏదో కేసు ఉంటే, 140 ఎకరాల భూమి ఉంటే దాదాపు 20 సార్లు మేము చర్య తీసుకుంటామని అన్నారు. కానీ వారిని వెళ్లగొడతామని అనలేదు. గిరిజనుల మీద కేసులు వేస్తున్నారు. రోడ్ల వెడల్పు చేసే కార్యక్రమంలో ఎటువంటి నోటీసు లేకుండా రోడ్లు వెడల్పు కార్యక్రమాలు చేస్తున్నారు, వారిని సమర్ధించుకుంటున్నారు. నోముల నర్సింహయ్యగారు అన్నారు. వారికి వ్యతిరేకంగా కాకుండా సహృదయంతో చూడమంటున్నాను. హైదరాబాదులో రోడ్ల వెడల్పు చేయాలంటే పట్టించుకోరు. ఇక్కడ గిరిజనుల మీద కేసులు పెడుతున్నారు.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తరువాత నిజంగా గిరిజన, హరిజన, వెనకబడిన తరగతులకు న్యాయం జరుగుతోంది.

మ.1.00

ఈ కేసులను మీరు విత్‌డ్రా చేసుకొంటున్నామని నిర్ణయం తీసుకోండి. షెడ్యుల్డ్ కులాలు, తెగలు అట్రాసిటీస్‌కి సంబంధించి కేసులను అధికారులు ప్రక్కన పెట్టేశారు. గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించుకొంటున్నారు. ఈ భూ ఆక్రమణదారుపై చర్యలుతీసుకోవాలి. గిరిజనులు తమ భూములను రక్షించుకోడానికి ఉద్యమాలు చేస్తున్నారు. గిరిజనులపై పెట్టిన కేసులను వెంటనే విత్‌డ్రా చేసుకోవాలని మరోమారు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు) :–షెడ్యూల్డ్ ప్రాంతములో ఉన్న ప్రజలు గిరిజనులు అమాయకులు. తెలివితేటలు లేని వారు. జ్ఞానం లేని వారు. ఆ ప్రాంతంలో ఉన్న అటవీ సంపదపై, ప్రకృతిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారు. ఆ ప్రజలకు భూమి తప్ప వేరే ఆధారం లేని వారు. వీరి పరిస్థితులను గుర్తించి యాక్ట్ 1/70 చేశారు. ఈ గిరిజన సంపదను రక్షించడానికి, వారి ఆస్థులను కాపాడడానికి ఆ ప్రాంతములో ఉన్న అడవులను కాపాడడానికి ఈ యాక్ట్ ఎంతో ఉపయోగ పడుతుంది. ఈ యాక్ట్ ప్రకారం గిరిజన ప్రాంతాల్లోని భూములను కాపాడడానికి ఈ చట్టం చేసినప్పుడు, లక్షా21వేల 691 ఎకరాల విస్థీర్ణం ఉన్న భూములను గిరిజనేతరులు ఎట్లా ఆక్రమిస్తున్నారు. ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు ఏమి చేస్తున్నారు. గిరిజన భూములు అన్యాక్రాంత కాకుండా చూడడానికి, గిరిజనేతరులు గిరిజనుల భూములను ఆక్రమించుకొన్నప్పుడు వారి నుండి ఇప్పించడానికి డెప్యూటీ కలక్టర్ ని నియమించడం జరిగింది. గిరిజన భూమలు అన్యాక్రాంతమౌతుంటే వీరేమిచేస్తున్నారని అడుగుతున్నాను. వీరు ఎటువంటి యాక్షన్ తీసుకోవడం లేదు. సరిగా పనిచేయడం లేదు. ఈ గిరిజన భూములను ప్రాజెక్టులు కట్టడానికి, పవర్ ప్రాజెక్టులు కట్టడానికి భూములను తీసుకొంటున్నారు. పరిశ్రమల ఏర్పాటు, అభివృద్ధి పేరుతో ఆక్రమించుకొంటూ వెళుతుంటే గిరిజనులకు భూమి మిగులుతుందా అని అడుగుతున్నాను. గిరిజన ప్రాంతాల్లో మరో సమస్య ఉంది. గిరిజనేతరులు బినామి పేర్లతో భూములను ఆక్రమించుకొంటన్నారు. గిరిజనేతరుని నుండి ఈ 1/70 యాక్ట్ ప్రకారం గిరిజనుల భూములను స్వాధీనం చేసుకోవచ్చు. గిరిజనుల పేరుతో భూములు కొనుగోలు చేసిన సందర్భాలు ఉన్నాయి. దీని వల్ల గిరిజనులు భూములను కోల్పోవడం జరిగింది. గిరిజనేతరుల నుండి గిరిజనుల భూములను తీసుకోడానికి ఒక ప్రత్యేకమైన చట్టం చేస్తేనే, ఈ యాక్ట్ సక్రమంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ 1/70 యాక్ట్ అమలు జరగాలంటే, బినామి ఆస్థులను నిరోధించడానికి ప్రభుత్వం ఏమైనా చట్టం చేస్తుందా. లేదా. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, ఖమ్మం, అదిలాబాద్, విశాఖపట్నంలోని పాడేరు, చింతపల్లి ప్రాంతాల్లో గిరిజనేతరులు, గిరిజనుల భూములను ఆక్రమించుకోవడం జరుగుతోంది. భవనాలు నిర్మించుకొంటున్నారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులు అటువంటి స్థిరాస్థులును కలిగి ఉండడానికి వీల్లేదు. కాబట్టి ఈ భూములను గిరిజనులకు స్వాధీనం చేస్తారా? అక్రమంగా నిర్మించిన భవనాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటుందా? గిరిజన భూములను కాపాడడానికి ఈ చట్టాన్ని చేశారు. ఈ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. దాని కోసం ఉద్యమం చేస్తున్నారు. ఈ గిరిజనులపై కేసులు పెట్టడం న్యాయం కాదు. వారిపైన పెట్టిన కేసులను వెంటనే ఎత్తి వేస్తారా, లేదా చెప్పాలి.

శ్రీ కె. జానారెడ్డి :– అధ్యక్షా, గిరిజనులకు, గిరిజనేతరుల అభివృద్ధికి, వారి సంక్షేమానికి ఈ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. వీరి కోసం అవసరమైన చట్టాలను చేయడంతోబాటు, వారి యొక్క అభివృద్ధికి అనేక రకాలైన కార్యక్రమాలను తీసుకొని వెళుతున్నాము. అయినా, చట్టంలోని కొన్ని లోపాలు, కొన్ని కొన్ని పరిస్థితుల్లో జరిగిన జాప్యాలవల్ల కొంత ఆందోళన, ఆవేదన కలుగుతున్న మాట వాస్తవం. వీటిని సరిచేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టంగా తెలియజేస్తున్నాము. ఈ సబ్జక్ట్‌కి సంబంధించిన విషయాలన్ని సమగ్రంగా ఇప్పుడు చెప్పడానికి ఇది సమయం కాదు. దీనికి ప్రత్యేకమైన సభ్యులతో ఒక కమిటి ని

వేసి, సంబంధిత శాఖలతో చర్చించి, వారి సూచనలు సలహాలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా, మా శాఖల తరపున, శాంతి భద్రతలకు సంబంధించిన విషయంలోనూ, కేసుల విషయంలో మాత్రమే నేను మాట్లాడతాను. గిరిజనుల సమస్యలను, వారి బాధలను అనేక మంది సభ్యులు వ్యక్తం చేశారు. అక్రమ కేసుల విషయం గురించి, వాటిని విరమింప జేయాల్సిన విషయాల గురించి చెప్పకుండా మిగతా విషయాలను సభ్యులు ప్రస్తావించారు. రెవెన్యూ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖలకు సంబంధించిన అంశాలు చెప్పారు. శాంతిభద్రతల విషయం పోలీసు శాఖకు సంబంధించింది. ఈ మూడు శాఖలను సమావేశపరిచి సభ్యులు చెప్పిన సూచనలను తెలుసుకోడానికి ప్రయత్నం చేస్తాను. స్టేట్‌మెంట్‌కి సంబంధించి నంత వరకు నేను చెపుతాను. యాక్ట్ 1/70 ఈ శాఖకు సంబంధించింది కాకపోయినా ప్రభుత్వానికి సంబంధించింది కాబట్టి, నాకు తెలిసిన విధంగా సభ్యులకు తెలియజేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. 1/70 యాక్ట్ 1959వ సంవత్సరంలో వచ్చిన చట్టానికి సవరణ చేస్తే 1/70 యాక్టుని ఏర్పాటు చేసి, గిరిజనులకు అన్ని విధాలుగా తోడ్పడడానికి రూపొందించింది. అందులో ఉన్న ముఖ్యమైన అంశం ఏమిటి అంటే, గిరిజనులు కానటువంటి వారు ఏ విధంగా గిరిజన ప్రాంతాల్లో ఉన్నారు. గిరిజనుల భూములను గిరిజనేతరులు కొనుగోలు చేసుకోడానికి గానీ, ఆక్రమించుకోడానికి గానీ, ఈ విధంగా ఉండడానికి కూడా వీలు లేదు.

మ. 1.10

గిరిజనులు కొందరు ఉంటున్నారు. ఇది ఏ విధంగా ఉన్నారో తగిన ఆధారాలతో ఋజువు చేయకపోతే వారి భూములను అన్నింటినీ తీసుకుని వారికి అప్పజెప్ప వలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గిరిజనేతరులు కొంతమంది అక్కడ ఉన్నటువంటి వారు ఈ భూములను అక్రమంగా ఆక్రమించారని గిరిజనుల ఆరోపణ. వారు 1959కి ముందే మాకు ఒక చట్టం ద్వారా అవి సంక్రమించాయని, ఒకరి పర్మిషను ద్వారా, కలెక్టరు ద్వారా సంక్రమించాయని అంటున్నారు. ఇరు పక్షాల మధ్య వివాదాలు ఉన్నాయి. వాటిని పరిష్కారం చేయడానికి అక్కడ స్పెషల్ అధికారులు ఉన్నారు. అవి వాస్తవం అవునా కాదా తేల్చి, వారు సక్రమంగా అందరికీ ఆధారాలు లేని విషయాలను పరిష్కరించి, గిరిజనులకు ఆ భూములను అప్పజెప్పవలసిన అవసరం ఉంది. ఈ లోపు ఇవి మావా, మీవా అనే సమస్య వలన తగవులు, ఘర్షణలు వచ్చాయి. ఆరకంగా, కేసులు ఉన్న విషయం సభ్యులు గమనించాలి. అయినప్పటికీ సత్వరం 1/70 ట్రైబల్ రెవెన్యూ శాఖల వారు కూర్చుని, అవి అమలు చేయడానికి ఆక్రమణ లేదా ఉందా అనేది చూసి, సెటిల్మెంటుకు ముందు ఉన్నదా లేదా అన్నదానిని ఆలోచించి, వెంటవెంటనే పరిష్కారం చేయవలసిన అవసరం ఉంది. అందువల్ల రెండు డిపార్టుమెంటుల అధికారులను పిలిపించి, చేయవలసిందిగా ఈ డిపార్టుమెంట్సుకు నివేదిస్తున్నానని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఆ తర్వాత 1/70 ఇప్పుడు ఆక్రమణకు సంబంధించిన విషయంలో పోయి, గిరిజనులకు సంబంధించిన మొత్తం భూమి మీద మీరు వివరించారు. పోలవరం ల్యాండు ఆ తర్వాత షెడ్యూల్డు ఏరియాలలో కలపడం. ప్రశ్న వేసింది కేసులో అక్రమంగా భూములు కలుపుకున్నారని. షెడ్యూల్డు ఏరియాలో కలపడం, బాక్సైటు విషయం, జిందాల్, క్రమబద్ధీకరణ ఈ విషయాలన్నీ చెబుతున్నారు. అది చేయడం రెవెన్యూ శాఖకు సంబంధించింది. ఆ తర్వాత ఇది మా పట్టా ల్యాండు కాదు అనడం. ఇది రెండు శాఖలకు సంబంధించిన విషయం . అది మీకు తెలుసు . అందువల్ల నేను నా వరకూ పరిమిత మవుతున్నాను. కొద్దిగా నివేదిస్తే పూర్తి కాదు. అందువల్ల గౌరవ సభ్యులకు చెప్పేది, ఈ విషయాలన్నీ కూలంకషంగా చర్చించి, 1/70 యాక్టు అమలు కావడానికి అవసరమైన విధంగా చర్యలు తీసుకునేటటువంటి రెండు డిపార్టుమెంట్సు ట్రైబల్ వెల్ఫేర్, రెవెన్యూ డిపార్టుమెంటు ఆధ్వర్యంలో పార్టీకి ఒకరిని పిలిపించడం, ఈ సమస్యను పరిష్కరించడానికి మీ సూచనలు తీసుకుంటామని, ఆ విధంగా నేను ఏర్పాటు చేస్తాను. ఈ శాఖల తరపున అక్రమ కేసులు, లేక అన్యాయంగా కేసులు పెట్టి ఉంటే, వాటిని పరిష్కరించడం, విత్‌డ్రా చేయడానికి ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మంతెన సీతారాం విషయంలో ఏదైతే చెప్పేరో ఆ పూర్తి వివరాల లోకి పోకుండా జంగారెడ్డి గూడెంలో 18వ తేదీన జరిగిన సంఘటనకు సంబంధించి, 19వ తేదీన జరిగిన సంఘటన గురించి, 50 మంది మీద కేసులు పెట్టినా, మంతెన సీతారాం అందులో ఇన్వెస్టిగేటరుగా ఉన్నారనే అంశంలో కేసు పెట్టి అరెస్టు చేయడం జరిగింది. ఆ విధంగా అరెస్టు చేసిన సీతారాం పై మీరిపుడు చెప్పినట్లు 2000 సంవత్సరంలో 54, 55, 56, 58 నంబర్సు కలిగిన నాలుగు కేసులు ఉన్నాయి. వారి మీద 143, 147, 148, 447, 307 కేసులు ఉన్నాయి. ఆ తర్వాత 2004 లో ఒక్క కేసు ఉంది. ఈ 5 కేసులు ఆయన మీద ఉన్నాయి. అయినప్పటికీ ఇంతవరకూ ఆయనను ప్రభుత్వం అరెస్టు చేయలేదు, ఛార్జిషీటు దాఖలు చేశారు. ఇప్పుడే కేసులో జైలులో ఉన్నాడు. కాబట్టి, నాన్‌బెయిలబుల్ వారంట్ పెండింగులో ఉందని తెలిసింది. మనిషి ఇక్కడ ఉన్నాడని వీరిని నాన్ బెయిలుబుల్ వారంటుకు సంబంధించి ప్రొడ్యూస్ చేయడం జరిగింది. ఇది వాస్తవమైన విషయం. ఆ తర్వాత 376 కేసు ఏదైతే ఉందో అది ఆయన పైన పెట్టలేదు. ఎక్కడా లేదు. మీ భావన ఉంది. మడకం వెంకటేశ్వర రావు మీద ఉంది. అది కూడా 376 కాదు. 354 ఉంది. 354 కు 376కు చాలా తేడా ఉంది. అందుచేత ఆయన ఉన్నాడు, వారితో బాటు ఇంకా కొందరు ఈ కేసులో ఉన్నారు. దీని పై ఇంకా ఎవరినీ అరెస్టు చేయలేదు. కేవలం జంగారెడ్డి గూడెంలో 18, 19, 20 తేదీలలో జరిగిన సంఘటనలపై కేసులను వేశారు. సీతారాంతో బాటు వెంకటేశ్వర రావును, అతనితో బాటు 50 మంది పై కేసు ఫైలు చేశారు. కేసులు కోర్టులో ప్రొడ్యూస్ చేశాము. అక్రమ కేసులు పెట్టడం, అన్యాయంగా వ్యవహరించడం జరగలేదు. అయినప్పటికీ గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. 1/70 అమలు చేస్తూ గిరిజనులకు న్యాయం చేయడం, అక్కడ వచ్చిన కేసులలో ఒక పక్షాన ధనికుల పక్షానో , లేక భూస్వాముల పక్షాననో, గిరిజన నాయకుల పక్షాననో ఉండే సమస్య లేదు. ఉండదు. ఉండడానికి వీలు లేదు. ఆ విధంగా వీలు లేకుండా మీకు పారదర్శకంగా ఉన్నామని తెలియజేస్తున్నాను. అవసరమైన విషయాలు ఏమైనా తెలియజేస్తే, ఎంక్వయిరీ చేయించి, విచారణ చేయడానికి, న్యాయం చేయడానికి మాకు అభ్యంతరం లేదు.

కాని భూమి తక్కువ ఏదైతే ఉందో, ముందు పట్టా కలిగి ఉందో లేదో అన్న సమస్య అక్కడ వచ్చే సంఘర్షణ, శాంతిభద్రతలకు సంబంధించింది. అది పరిష్కరించడానికి వారిద్దరూ సామరస్యంగా ఉండాలి. అప్పుడు అది పరిష్కరించేలా ఉండాలి. తగువు పరిష్కారం అయిన తర్వాత ఎవరిది, ఏమిటి తెలుస్తుంది. అయినప్పటికీ కూడా గౌరవ సభ్యులకు నేను మనవి చేసేది, మీ అందరి ఆవేదన భూమి లేక భుక్తి కొరకు అహర్నిశలు బాధ పడుతున్న గిరిజనేతరులు అనేక కేసులలో ఉండి ఉంటే, ఏళ్ల తరబడి, ఇబ్బంది పడుతున్నారని అంటున్నారు. ఒకవేళ కేసులు వాస్తవం అయినవైనా చాలా కాలంగా ఉండివుంటే, చాలా మంది మీద గతంలో చిన్న చిన్న కేసులలో వదలిపెడుతున్నారు. అలాగే, పెద్ద నేరం కానటువంటి కేసులు 1996 నుంచి, 2002-03 వరకూ ఎస్‌పి, జిల్లా కలెక్టరుకు చెప్పి, వారిని సమావేశ పరచి, ఆ కేసులను తీసివేయవలసిన వాటిని ఆలోచించి, గిరిజనులకు న్యాయం చేయడానికి, కేసులను విత్‌డ్రా చేయడానికి పరిశీలిస్తామని ఆ విధమైన ఆలోచన చేస్తామని హామీ ఇస్తున్నాను.

ఆ తర్వాత నిన్న, మొన్న జరిగిన విషయాలలో వాస్తవాలను పరిశీలిస్తున్నాము. ఎవరిపైన అయినా ఇల్లీగల్‌గా, అక్రమంగా కేసులు ఉంటే, వారికి న్యాయం చేయడానికి ఏర్పాటు చేస్తానని చెప్పి, సమగ్రమైన న్యాయం జరగడానికి ట్రైబల్ వెల్ఫేర్, రెవెన్యూ శాఖలు కూర్చోవలసిందిగా వారికి రిప్రజెంటేషన్సు ఇచ్చి, నేను సహాయం అందిస్తానని, మొత్తం ప్రభుత్వం బాధ్యత వహిస్తుందని, తెలియ జేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రి గారికి తమ ద్వారా మనవి చేసేది, స్టేట్‌మెంటులో ఇచ్చిన గ్రావిటీ, పోలీసులు ఏ విధంగా వ్యవహరిస్తున్నారో ఒకసారి మీరు గమనించాలి. 18-12-05 నాడు రోడ్డు వెడల్పు కొరకు పార్టీ ఆఫీసు వద్ద దూకాణాలు మూసి వేశారు. ఇది జరిగిన తర్వాత మొన్ననే హైకోర్టు చెప్పింది, విజయవాడకు సంబంధించి, నోటీసులు ఇవ్వకుండా కనీసం తెలియజేయకుండా, ప్రత్యామ్నాయం లేకుండా మనది ప్రజా ప్రభుత్వం అని, శ్రేయోరాజ్యం అని చెబుతున్నాం, నోటీసులు లేకుండా చేయడం ఇది నేరం కాదా? రెండు, ఈ కథలు అన్నీ నడిపేదెవరు? పేదల మీద మరీ అక్కసు ఉన్నవాడు,

ఒక జిల్లా కలెక్టరు చేస్తున్నట్లు కనిపిస్తున్నది. అది ఎందుకంటున్నానంటే 18 వ తేదీన ఏదైతే సంఘటన జరిగిందో వెంటనే 20వ తేదీ న బుట్టాయిగూడెంలో ఇది ఎందుకు జరిగింది? అక్కడ ఉన్న గిరిజనుల మీద ఇలా చేయడం, వుండు మీద కారం జల్లడం కాదా? 18వ తేదీన సంఘటన జరిగిది, 19వ తేదీన గొడవ జరిగింది, 20వ తేదీన బుట్టాయి గూడెంలో ఇదేమిటి? నేను ఎందుకు అంటున్నానంటే, పోలీసులు స్వతహాగా వ్యవహరించడం లేదు. పోలీసులకు అక్కడ ఉన్న రెవెన్యూ అధికారి జిల్లా కలెక్టరే ఖచ్చితంగా మిస్‌లీడ్ చేస్తున్నారు. 20వ తేదీన గొడవ అనవసరంగా సృష్టించిన తర్వాత అక్కడ ప్రజలు రెచ్చిపోరా? ఇది ఒక్కటి చెప్పండి. దీనికి సంబంధించి, ఖచ్చితంగా ఇన్వెస్టిగేషను ఉంది. అణిచివేత అనేది జరుగుతున్నది. ఇది ఒక్కటే మీ స్టేట్‌మెంటులో యదార్థం.

మ.1.20

సుమారుగా లక్షా 50 వేల ఎకరాలు పెద్దలు ఆక్రమించుకున్న దానిని తీసివేశామని మీరు అంటున్నారు. ఆక్రమించుకొన్నవాళ్లు మీద ఇంకొకరు ఆక్రమించుకున్నారు. దీనికి ఏమి చేస్తారో చూడండి మీరు నకిలి తీర్పును అనుసరించి భూములను అనుమతి ఇప్పించడానికి 50 మంది గిరిజనేతరుల మీద సిబిసిఐడి కేసులు పెట్టినారు. కేసులుతోటి నకిలీ పత్రాల ద్వారా మీరు చేసినటువంటి దానివల్ల కొంతమంది గిరిజనేతరులు ఆ భూములను ఆక్రమించగల్గారు. క్రింద 3వ పేర చూడండి, ఒకసారి దృఢంగా వ్యవహరించిన గిరిజనేతరుల నుంచి భూములను స్వాధీనం చేసుకొని 1/70 చట్టంఅమలు చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నారు. ఇది వుండి మళ్లా శాంతి సామరస్యాలను విఘాతం కల్గిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేయడం అవుతుంది. గిరిజనులు తమ పట్టా భూములు ఆక్రమించగా ప్రవేశించి పంటలు నాశనం చేస్తున్నారు. గిరిజనుల నుంచి తమకు రక్షణ కల్పించవలసిందిగా గిరిజనేతరులు కోరుతున్నారు. లక్షా 50 వేల ఎకరాలు వాళ్లు ఆక్రమించుకున్నారని మీరే చెప్పారు. వాళ్ల పంట వాళ్లు అడిగితే తప్పు ఏమి అవుతుంది? ఎటువైపు ఉన్నారో పోలీసు ఒకసారి ఆలోచించండి. ఎన్‌బిడబ్ల్యుసి గురించి చెబుతున్నారు. మంతిని సీతారామ్ మీద నేను ఏమి అంటున్నాను? మీరు చెప్పింది ప్రొసీజర్ కాదు అని నేను అనను. కాని ఈ రకమైన అణిచివేత ధోరణి ఉండాలి. కావాలని ఉద్దేశ్య పూర్వకంగా 18వ తేదీ గొ డవ అయితే 20వ తేదీ నాడు బుట్టాయిగూడెం వెళ్లి గొడవ సృష్టించారు. మళ్లీ దీని తరువాత ఎన్‌బిడబ్ల్యుసి ఉన్నాయని చెప్పి బెయిల్ దొరికిన తరువాత పోలీసు చార్జ్‌షీట్ ఫైల్ చేయకపోతే అన్‌కండిషనల్లీ హి విల్‌బి రిలీజ్డు, అందుకోసమని బెయిల్ దొరికిన తరువాత ఎన్‌బిడబ్ల్యుసి సాకు పెట్టేసి మళ్లీ లోపల ఉంచినారు. ఇది ఏమిటి? మేము లైక్ మైండెడ్‌గా అక్కడ ఉన్నటువంటి ప్రపంచ బ్యాంకు విధానాలకు వ్యతిరేకంగా, భావస్వారూప్యం ఉన్న పార్టీలో మీతోబాటు వస్తే మాకు జరిగేటటువంటిది ఈ రకమైనటువంటి పరిహారమా? మేము ఏమి అంటున్నాము అంటే మీ జిల్లా కలెక్టరు ఈ రకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇబ్బందులకు గురిచేయడంవల్లనే ఈ పంచాయితీలు అన్ని వస్తున్నాయి. మీరు కావాలనే బుట్టాయిగూడెం పోయినారు. మీరు అర్థం చేసుకోండి, 18న పెద్ద గొడవయి 19వ తేదీన అరెస్టు చేసిన తరువాత బుట్టాయిగూడెం ఏమి అవసరం వుండి పోయినారు? బుట్టాయిగూడెం పోతే ఏదో పద్ధతుల్లో మనం సరిచేసుకోవచ్చు కదా? ఎక్కడెక్కడ గిరిజనులు రెచ్చిపోతున్నారు. వాళ్లను ఈ రకంగా అణిచివేతే కదా, చేసేది? నేను మీద్వారా డిమాండ్ చేసేది స్పష్టంగా సర్, గిరిజన భూములు అనేది మంత్రిగారు చెప్పింది వాస్తవం . వారి ఒకరి పరిధిలో లేదు, దయచేసి పెద్దలు ముఖ్యమంత్రిగారు దీంట్లో కాస్త చొరవ తీసుకొని గిరిజనుల భూములు ఇంకా కూడా పెద్దలు చేతుల్లో ఉన్నాయి. వీటికి సర్వే జరగడం లేదు, ఏమన్నా అంటే కలెక్టరు దగ్గర సర్వేయర్లు లేరు అంటారు. సర్వే చేయించండి, దీనికి ఒక కటాఫ్ డేట్ పెట్టండి ఇప్పటి వరకు సర్వే చేస్తామని, ఆ సర్వే చేసిన ఆ భూములు వాళ్ల వాళ్లకి ఇవ్వడానికి ఏమి చేయాలనో చూడండి ఎప్పటివరకు ఇస్తారో చెప్పండి. ఇప్పుడు ఉన్న కేసులు అన్నిటిని కూడా అన్‌కండిషనల్‌గా ఎత్తివేయకపోతే అన్యాయం కదా? మంతెన సీతారామ్‌కు సంబంధించి ఈ తప్పుడు కేసులకు సంబంధించి ఖచ్చితంగా మీరు ఒక మాట చెప్పి డ్రాప్ చేయించే బాధ్యత మీ మీద వున్నది. నేను ఎందుకు చెబుతున్నాను అంటే వాళ్లు అక్కసంగా వ్యవహరిస్తున్నారు. ఎస్.పి.కి కలెక్టరుకి అన్ని రకాలుగా ప్రజర్‌చేస్తున్నాడు. వీళ్ల మీద అన్యాయం జరుగుతోంది. ఇది ఆలోచించి మీరు పోలవరానికి సంబంధించి కూడా వాళ్లు ఏ రకంగా చేస్తారు, నిరాశ్రయులు అవుతున్నారు. ఈ రకంగా నిరాశ్రయులు అవుతున్నవారికి మీరు ఏమి చేస్తారు? మీ ఆలోచన

ఏమిటి? గిరిజన సంస్కృతిని నాశనం చేయడమా, గిరిజనులను రక్షించడమా మీరు తేలిస్తే మంచిది. మీకు అన్ని రకాలుగా రాజకీయ భవిష్యత్తు అనేది ఉండాలని కోరుకుంటున్నాము. మేము వచ్చి ఆ స్థానాన్ని ఆక్రమిస్తామా? మీ రాజకీయ భవిషత్తు గిరిజనుల మీద మీకు ఉన్న చిత్తశుద్ధి, కమిట్‌మెంటు పై ఉంటుంది. మీరు ఖచ్చితంగా బయటపెట్టాల్సి న అవసరం వుందని తమరి ద్వారా డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, అందరం కూర్చొంటేనే తేలుతుందని ముందే చెప్పాను. ఇప్పుడు ఆక్రమణ చేసుకుంటే లక్షా 21 వేల ఎకరాలు తీసుకుని వాళ్ల మీద కేసులు పెట్టకుండా ఉన్నది కాదు. 1959కి పూర్వం కొన్ని సెటిల్‌మెంట్సులో ప్రభుత్వాలే కొన్ని పర్మిషన్స్ ఇచ్చారు. ఆ విధంగా నాన్ ట్రైబుల్స్ కొంతమంది అక్కడ ఉన్నారని కాని అ విధంగా పట్టాలు ఇవ్వబడిన అనేది కొంత భాగం, ఆక్రమించినారనేది కొంత భాగం. ఆ రెండిటి మధ్యలో 1/70 నిజంగా ఇది ఆక్రమణ. నిజంగా పట్టా ఇచ్చారు. అది రుజువు చేయాలని చెప్పి, ఆ రుజువు చేసుకునే బాధ్యత నాన్ ట్రైబుల్ మీద వుందని చెప్పి 1/70యాక్టు చెప్పింది. ఆ విధంగా అక్కడ ఉన్నటువంటి వాళ్లు ఆక్రమించుకున్నారని గిరిజనులు వాళ్ల మీదకు పోతున్నారు. 1959 పూర్వమే మాకు పట్టాలు ఇచ్చారని అక్కడ భూమిపైన ఉన్న వాళ్లు చెబుతున్నారు. ఇది సబబుకాదా అనేటటువంటిది ఒక రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ ద్వారా వారి పత్రాలు పరిశీలించి చేయవలసిన అవసరం వుంది. పత్రాలు పరిశీలించే విధంగా చేస్తూ చేస్తూ ఆ విధంగా సరైనది కాదు అని నిర్ణయం చేసి వాళ్లకి అప్పచెప్పినారు. వాళ్ల మీద కేసు పెట్టే పరిస్థితి రాదు. నాన్‌ట్రైబుల్ ఎందుకు ఉన్నారు? ఎందుకు ఉండవలసి వచ్చింది? వాళ్లు రుజువుచేసుకోవాలి. అది ఉన్నటువంటి సరైన డాక్యుమెంటు కాదు అంటే మీరు వెళ్లిపొమ్మనిచెప్పాలి, గిరిజనులకు అప్పచెప్పాలి. ఇది జరుగుతున్న పని. ఈకార్యక్రమాలు పరిష్కారం కాక ముందే వెంటనే వెళ్లిపొమ్మనడంలో వచ్చేటటువంటిది ఘర్షణ మాత్రమే. ఏది ఏమైనా అక్రమంగా పోలీసులు కేసులు పెట్టి వుంటే దానిని విచారణ చేస్తాము.పేదల కేసులు కొన్ని తీసివేసే దాంట్లో ఏ కేసులు తీసివేయాలో కలెక్టరు, ఎస్.పి.ని సమావేశము ఏర్పర్చి, చర్చించి పరిశీలిస్తాము. 18వ తారీఖున జరిగిన సంఘటన 19వ తారీఖున నాడు జరిగిన సంఘటనలో 50 మందిని అరెస్టు చేయడం జరిగింది. ఆవేశంపడినటువంటి అనేకమంది గిరిజనులు, ఇతరులు, బుట్టాయిగూడెంలో ధర్నాకు కూర్చొన్నారు. ఇక్కడికి అధికారులు వచ్చి వినతి పత్రాలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసినారు. 4 గంటలకు ఐటిడిఎ, పోలీసు అధికారులు వినతి పత్రాలు తీసుకోడానికి పోతూవుండగనే వాళ్లు, వీళ్ల మీద దాడి చేయడం అనేకమందికి గాయాలు అవడం ఇప్పటికి కూడా ఒక పి.సి. హాస్పటల్లో ఉండడం జరిగింది. ఆ సమాచారం అంది వుండదు. ఇప్పటివరకు కేసు అయితే రిజిష్టర్ చేసినాము కాని ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదు. 19వ తారీఖున కేసులో అరెస్టు చేసినాము. ఆ కేసులోల మంతిని సీతారామ్‌గారు ఉన్నారు. 50 మందిని అరెస్టు చేశాము. తిరిగి 20 తారీఖు నాడు ఇందుకు నిరసనగా బుట్టాయిగూడెం ఎంఆర్ఒ ఆఫీస్ ముందు ధర్నా చేసిన సందర్భంలో మళ్లీ ఒక ఘర్షణ జరిగి ఆఫీసర్లుకు దెబ్బతగినటువంటి కేసులు రిజిష్టర్ చేసినాము తప్ప అరెస్టు చేయలేదు. అయినప్పటికి గౌరవ సభ్యులు చెప్పిన విషయాలన్నిటిని దృష్టిలో ఉంచుకొని అక్రమకేసులు ఏదైనా వుంటే తొలగిస్తాము. ఇప్పుడే ఈ సమాచారం వచ్చింది. 20వ తేదీనాడు జరిగిన సంఘటనలో ముగ్గురుని అరెస్టు చేసినారు, 12 మంది వాళ్లు వచ్చి సరెండెరు అయినారు. అక్రమంగా కేసులు పెడితే తిరిగి నేను విచారణ చేయించి న్యాయం చేస్తాము. అంతకు ముందు ఉన్న పాత కేసులు అన్నిటిని కలెక్టర్, ఎస్.పితోటి చర్చించి ఏ ఏ కేసులు తీసివేయాలనో, వేలమంది మీద ఉన్నవి తీసివేసినట్లుగా, అనుసరించిన విధానాన్నే అనుసరిస్తాము. ఆ తరువాత 1/70 సక్రమంగా అమలు చేయడానికి రెవెన్యూ, ట్రైబుల్‌వెల్ఫేర్ మినిస్టర్సుతో సమావేశం ఏర్పర్చి మీ సూచనలు తీసుకుంటాము.

మ.1.30

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: పోలీస్‌వారిని, కలెక్టర్‌ను, ఎస్.పి.ని అడిగితే చెబుతారా?

శ్రీ సున్నం రాజయ్య: గిరిజన మహిళను పట్టుకుని కొట్టారు.

(ఈ సందర్భంగా సి.పి.ఐ.(ఎమ్)కు చెందిన గౌరవసభ్యులు వెల్‌లోకి వచ్చారు)

(అంతరాయం)

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: కేసులు విత్‌డ్రా చేస్తామని చెప్పండి.

ఛైర్మన్: దయచేసి కూర్చోండి.

శ్రీ ఎమ్. గఫూర్: మీరు డైరెక్షన్ ఇవ్వండి. కేసులు విత్‌డ్రా చేసుకోమనండి. భూస్వాములను రక్షిస్తున్నారు. వారు చెబితే మావారి మీద కేసులు పెడుతున్నారు. మహిళలతోసహా అందరినీ జైళ్లలో పెట్టారు. నాలుగు నెలలు అయినది. ఇదేమి న్యాయం? కేసులు విత్‌డ్రా చేస్తామని చెప్పండి.

శ్రీ సున్నం రాజయ్య: ఎక్కడైనా మహిళలను కొడతారా?

ఛైర్మన్: మీరు వెళ్లి కూర్చోండి.

(ఈ సందర్భంగా సి.పి.ఐ (ఎమ్) సభ్యులు తమతమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు.)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇప్పటికిప్పుడు కేసులు విత్‌డ్రా చేయమని చెప్పటంలేదు. ఒక 15 రోజుల్లో లేక మరికొంత సమయమో తీసుకుని కేసులు విత్‌డ్రా చేస్తామని చెప్పండి. రేపు పెడతారా? ఎల్లుండి పెడతారా? మీటింగ్‌కు కరెక్ట్ డేట్ చెప్పండి. కేసెస్ ఎత్తివేయకపోతే ఏమిచేయాలి? మీటింగ్‌కు స్పందన లేదు. 5, 6 సార్లు మీటింగ్ అని అన్నారు. కన్‌క్లూజన్‌కు రాలేదు. దానికి కూడా ప్రత్యేకమైన టైమ్ స్పెసిఫిక్‌గా చెప్పమనండి. ఇప్పుడు ఉన్న అక్రమ కేసులు ఎత్తివేయటానికి ఎవరూ బాధపడవలసిన అవసరం లేదు. పెద్దలనుండి వారిని రక్షించండి. కేసులు ఎత్తివేయండని ఇంత ఆందోళనపథాన పోవటానికి వేరే ఉద్దేశ్యం ఏమీలేదు. ఎన్నికల్లో వారిని రక్షిస్తామని చెప్పారు. ఈ భూములకు సంబంధించినంతవరకు మీటింగ్ ఎప్పటిలోగా పెడతారో చెప్పండి. ఆల్‌పార్టీస్‌తో మీటింగ్ పెట్టి వివరాలు చెప్పండని అన్నాము. మూడు, నాలుగుసార్లు ఇంతకుముందు అయ్యాయి. ఏమి ప్రయోజనం కలుగలేదు. ఆ రకమైన మీటింగ్స్‌నుండి స్పష్టమైన హామీ రావటంలేదు. రేపు గిరిజన ప్రాంతాల బంద్ ఉన్నది. మా ఆందోళనలు అర్థంచేసుకోరా? కేసెస్ డ్రాప్‌చేసే విషయంలోగాని, భూములకు సంబంధించి ప్రత్యేకంగా చెప్పే విషయంలోగాని, మీటింగ్ విషయంలోగాని స్పందన వచ్చేట్లు చెప్పండి. కనీసం రోశయ్యగారైనా ఆలోచించాలి.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు గమనించాలి. మీరు కేసెస్ ఎత్తివేయమంటున్నారు. ఏ కేసెస్‌పడితే ఆ కేసెస్ ఎత్తివేస్తామని చెబుతామంటే అది సరి కాదు. మీ డిమాండ్‌ను, మీ ఆవేదనను అర్థంచేసుకున్నాము. అక్రమంగా కేసులుపెడితే తీసివేసే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుంది. అది వాస్తవమా, కాదా అనే విషయాలు మేము విచారణ చేయాలి. క్షమాభిక్షకు సంబంధించిన కేసెస్‌లో కూడా పాలసి డెసిషన్ తీసుకోవాలి. దానికోసం సంబంధిత సందర్భంలో చట్ట పరిధిలో జరిగిన విషయాలను గురించి చర్చించాలి. మీ ఆవేదనను గమనించాను. నేను చర్చించి తగువిధంగా న్యాయంచేయటానికి కృషిచేస్తానని అన్నప్పుడు సభ్యులు అర్థంచేసుకోవాలి. 1/70 యాక్ట్ అమలుచేయటానికి టోటల్‌గా ప్రభుత్వమే బాధ్యత వహించాలి. రెవెన్యూ, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌ల ఆధ్వర్యంలో మిమ్మల్నందరినీ పిలిపిస్తాము. మంత్రిమండల సభ్యునిగా ఒక జాయింట్ రెస్పాన్సిబిలిటితో నేను వారికి కూడా గుర్తుచేసి సాధ్యమైనంత త్వరలో పిలిపించే ఏర్పాటుచేస్తాను. వారిని కన్‌సల్ట్ చేయవలసిన అవసరం ఉన్నది. ఇప్పుడు పెట్టిన కేసులు విషయంలో, నిన్న, మొన్న ఉన్న కేసుల విషయంలోగాని ఎవరినైనా లేనివారిపై కేసులు పెట్టి ఉంటే విచారణచేసి లేనివారిపై కేసులను తీసివేస్తాము. అధికారులకు దెబ్బలకు తగిలాయి. వారికా గాయాలై హాస్పటల్స్‌లో

పడి ఇప్పటివరకు లేవలేని పరిస్థితుల్లో కొందరు ఉన్నారు. ఈ సందర్భంగా కేసులు విత్‌డ్రా చేస్తారా, లేదా అనే డిమాండ్‌ను ఒక్కసారి పునరాలోచించుకోవాలి. శాంతిభద్రతలు కాపాడాలి. అవసరమైనప్పుడు క్షమాభిక్ష ప్రసాదించే విషయం కూడా ఆలోచించవలసి ఉన్నది. అక్రమంగా కేసులు పెట్టి ఉంటే, కక్ష్యతోనో లేక కార్పణ్యంతోనో ఎవరైనా అధికారులు చేసినా, తప్పుడు సాక్ష్యంద్వారా తొందరపడి కేసులుపెడితే వారందరికీ న్యాయంచేయటానికి ప్రభుత్వం కృషిచేస్తుంది. తప్పకుండా వారికి న్యాయంచేస్తామని హామీ ఇస్తున్నాను. 15 రోజుల్లో ఆయా శాఖలతో మీటింగ్ పెట్టించే ఏర్పాటుచేస్తాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, వారు స్పష్టంగా చెప్పారు. రెండు వారాల లోపు ఆఫీసర్స్‌తో మాట్లాడి మీతో కూడా మాట్లాడతానని చెప్పారు. అక్రమంగా, నిరాధారంగా ఏమైనా కేసులు పెట్టి ఉంటే వాటిని ఇమ్మీడియెట్‌గా రెవ్యూచేసి డ్రాప్ చేస్తాము. ఈరోజు సాయంత్రం 4.30కు బిల్స్ తీసుకుందామని ఎజెండాలో పెట్టుకున్నాము. ప్రధాన ప్రతిపక్షం సభలో లేకుండా బిల్స్‌పై చర్చించటం అంత వాంఛనీయం కాదని భావిస్తున్నాను. కనుక సాయంత్రం సమావేశంలో డిమాండ్స్‌పైన చర్చించుకుందాము. సాయంత్రం 4.30కు సమావేశం కాగానే డిమాండ్స్ టేకప్ చేయమని నేను వినయపూర్వకంగా కోరుతున్నాను.

CHAIRMAN: Irrigation demands will be taken up in the evening session.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, దీనిపై నాలుగుసార్లు చర్చ జరిగినా పరిష్కరింపబడలేదనేదే నా బాధ. ఇంతకు ముందు మూడు, నాలుగుసార్లు ఈ సభలో, బయట మాట్లాడుకున్నాము. అవి అమలుజరగటంలేదు.

ఛైర్మన్: 15 రోజుల్లో మీటింగ్ కాల్‌ఫర్ చేస్తామని మంత్రిగారు చెప్పారు, రోశయ్యగారు చెప్పారు. హౌస్‌కు ఎస్యూరెన్స్ ఇచ్చారు.

శ్రీ తమ్మినేని వీరభద్రం: స్పష్టంగా పొలిటికల్ లీడర్స్‌పైన కేసెస్ పెట్టారు. సి.పి.ఐ. (ఎమ్) జిల్లా కార్యదర్శివంటి వారిపైన అక్రమంగా కేసెస్ పెట్టారు. అక్రమమో, సక్రమమో జిల్లా పోలీసులు ఏదో ఒక కారణం చూపిస్తారు.

శ్రీ నోముల నర్సింహయ్య: జిల్లా కార్యదర్శిపైన కేసులు తీసివేస్తామని చెప్పండి. అధ్యక్షా, హోంమినిస్టర్‌గారు చెబుతున్నారు. జిల్లా కార్యదర్శిగారు స్వయంగా మూడు నెలలనుండి జైల్లో ఉన్నారు. జిల్లా కార్యదర్శిగా ఉండి గిరిజనులకు నాయకత్వం వహించటం నేరమా? వేరే కేసులు చూస్తామని అంటున్నారు. కలెక్టర్, ఎస్.పి.గారు మీ కంట్రోల్‌లో ఉండరా? జిల్లా కార్యదర్శిగురించి ఒక ప్రత్యేకమైన ఆలోచనచేసి చెబితే ఏమౌతుంది? అన్నీ చేయమని చెప్పటం జరిగింది, చేస్తామంటున్నారు. జిల్లా కార్యదర్శిని లోపలపెట్టి చేస్తామంటే ఎట్లా? కమ్యూనిస్ట్‌పార్టీ ఆ జిల్లాలో ఎదుగుతుందనే దురుద్దేశ్యం ఏదైనా ఉన్నదా? దయచేసి మంత్రిగారు దీనిపై ఒక మాట చెప్పాలి.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు గమనించాలి. నేను చాలా స్పష్టంగా చెప్పాను. అక్రమంగా కేసులు పెట్టి ఉంటే దానిపై విచారణచేసి చేయటానికి సమయం పడుతుంది. జైళ్లలో ఉన్నవారిని తీసుకువచ్చేయండని చెబితే ఏవిధంగా ఉంటుంది? మీరు కోరినట్లుగా మీ అందరికీ ప్రత్యేకమైన సమయం ఇస్తాను. ఇదే రోజైనా సమయం ఇస్తాను. వారి విషయం వివరాలతో నాకు నివేదించండి. ఒకవేళ కేసులు అక్రమంగా ఉన్నా లేక ఎవరిపట్ల అయినా లిబరల్‌గా ఉండటానికి అవకాశం ఉన్నా వారి వివరాలు నివేదిస్తే పరిశీలనలోకి తీసుకుని ప్రభుత్వం ఆలోచిస్తుంది.

మ.1.40

CHAIRMAN: I have to make an announcement that the following Bills will be taken-up on Friday, the 24th March, 2006 and the amendments, if any, to the Bills will be received up to 5.00 p.m. today:

1. The Andhra Pradesh Mutually Aided Co-operative Societies (Amendment) Bill, 2006 (L.A. Bill No.2 of 2006)
2. The Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary provisions) (Amendment) Bill, 2006, (L.A.Bill No. 3 of 2006)
3. The Andhra Pradesh Fire Service (Amendment) Bill, 2006 (L.A.Bill No.10 of 2006).
4. The Andhra Pradesh Advocates' Welfare Fund (Second Amendment) Bill, 2006 (L.A.Bill No. 4 of 2006)
5. The Andhra Pradesh Private Aided Collegiate and Technical Education Employees (Regulation of Pay) Bill, 2006 (L.A. Bill No. 5 of 2006)
6. The Andhra Pradesh Aqua Culture Seed (Quality Control ) Bill, 2006.
7. The Andhra Pradesh Panchayat (Amendment) Bill, 2006.

The House is adjourned to meet again at 4.30 p.m. today.
(The House then adjourned at 1.41 p.m. to meet again at 4.30 p.m. today)

**(సభ సాయంత్రం 4.30 గంటలకు పునఃప్రారంభమైనది .)**
**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

**********

## 2006-2007సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై

గ్రాంట్ల కొరకు అభ్యర్థన – పదహేనవరోజు

అభ్యర్థన నెం. **XXXIII (33)** - పెద్దతరహా, మధ్య తరహా నీటిపారుదల

అభ్యర్థన నెం. **XXXIV (34)** - అడవులు,పర్యావరణం శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, చిన్న తరహా నీటిపారుదల

అభ్యర్థన నెం. **XXXV (35)** - సమాచారం, పౌర సంబంధాలు, ఇంధనం, బొగ్గు గనులు

అభ్యర్థన నెం. **XI (11)** - రోడ్లు, భవనాలు, ఓడరేవులు (కొనసాగింపు)

MR. SPEAKER : Now, discussion on Demands will continue.

శ్రీ జులకంటి రంగారెడ్డి ః స్పీకర్ సార్, కనీసం మంత్రిగారు కూడా లేరు హౌస్‌లో .

MR. SPEAKER : The Minister for Minor irrigation will make a note of it, even for Major Irrigation also.

శ్రీ జులకంటి రంగారెడ్డి ః అధ్యక్షా, మన రాష్ట్రం యొక్క భౌగోళిక విస్తీర్ణం చూసినట్లయితే అది 678 లక్షల ఎకరాలుంటే, ప్రభుత్వం గుర్తించినటువంటి సాగుచేసుకునే భూమి 392.70 లక్షల ఎకరాలు . ప్రస్తుతం 292 లక్షల ఎకరాల భూమి సాగవు తోంది. 31.1.2005 నాటికి 136.22 లక్షల ఎకరాలకు సాగునీటి వనరులు కల్పించడం జరిగింది. ఇందులో నీటిపారుదల శాఖ క్రింద 113.38 లక్షల ఎకరాలకు, పంచాయతీరాజ్ శాఖ క్రింద 14.90 లక్షల ఎకరాలకు నీటి వనరులు కల్పించారు. అదే

విధంగా ఎపిఎస్ఐడిసి క్రింద 7.94 లక్షల ఎకరాలకు నీటి వసురులు కల్పించడం జరిగింది. మన రాష్ట్రంలో ముఖ్యమైన జీవనదులు 40 వున్నాయి. ఈ నదీ జలాల పంపిణీలో ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు ప్రకారం మన రాష్ట్రానికి 2764.45 టిఎంసిల నీటిని నికర జలాలుగా నిర్ణయించారు. 75 శాతం నిశ్చిత జలాల క్రింద కేటాయించడం జరిగింది. నేటి వరకు కేటాయించిన నీటిలో 2వేల టిఎంసి ల నీటిని మాత్రమే మనం వినియోగించుకోగలిగాం . మిగిలిన నీరు, మిగులు జలాలలో ప్రతి సంవత్స రమూ రెండు వేల నుంచి మూడు వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రం పాలవుతోంది. గత 30 సంవత్సరాల నుంచి అంటే బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారంగా మనకు హక్కున్న రెండు , మూడు వేల టిఎంసిల నీటిని మనం వినియోగించుకోలేక పోయాం . గతంలో వున్న తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో గాని, అంతకు ముందున్న మీ ప్రభుత్వం హయాంలో గాని మన రాష్ట్రంలో గత 30 సంవత్సరాలనుంచి హక్కుగా వున్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోకపోవడం వల్ల చాలా అన్యాయం జరి గింది. ఈ నీరంతా వృధాగా సముద్రం పాలు కావడం జరిగింది.

అధ్యక్షా, ఈరోజు 26 ప్రాజెక్టులను నిర్మాణం చేస్తామని చెబుతున్నారు. ఈ ప్రాజెక్టులు నిర్మాణం చేయడానికి ఎవ్వరూ వ్యతిరేకం కాదు. మా పార్టీ మొదటి నుంచీ కూడా చెబుతోంది, మన రాష్ట్రంలో ఉన్నటువంటి పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేయడానికి మీరు ప్రాధాన్యతా క్రమంలో వెనుకబడిన ప్రాంతాల్లో వున్న ప్రాజెక్టులను ముందు తీసుకోవాలని. తెలంగాణా, రాయ లసీమ, కోస్తా ఆంధ్రా జిల్లాలలో ఉన్నటువంటి పెండింగు ప్రాజెక్టులకు సంబంధించి వెనుకబడిన ప్రాంతాలలో వున్న ప్రాజెక్టులను, త్రాగునీరు సాగునీరు లేక అవస్థలు పడుతున్న ప్రాంతాల్లోని ప్రాజెక్టులను మీరు ముందు తీసుకోండి, వాటిని పూర్తి చేసిన తర్వాత మిగతా ప్రాజెక్టులను తీసుకుంటే బాగుంటుందని సిపిఎం పార్టీ తరపున మేము మొదటి నుంచీ ప్రభుత్వాన్ని కోరడం జరుగు తోంది. 26 భారీ ప్రాజెక్టులను ఏక కాలంలో కాకుండా రెండు సంవత్సరాలలో కొన్ని, ఐదు సంవత్సరాలలో మరి కొన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ఈరోజు ప్రభుత్వం ముందుకు పోతోంది. ఈ ప్రాజెక్టులు నిర్మాణం చేయడం లో కూడా కొన్ని సూచనలు చేయడం జరిగింది. అనేక మంది టెక్నికల్ పర్సన్స్, అనుభవం వున్న నిపుణులు కొంతమంది కొన్ని సలహాలు ఇస్తున్నారు. ఆ సలహాలను కూడా ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవలసిన అవసరం వుంది. ఇప్పుడు ఇపిసి పద్ధతి ద్వారా, ప్రాజెక్టులకు కావలసిన అన్ని రకాల అనుమతులు రాకుండానే కొంతమంది కాంట్రాక్టర్లకు మోబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరుతో కోట్ల రూపాయలు ఇస్తు న్నారు. ఆవిధంగా కాంట్రాక్టర్లకు ఇచ్చినటువంటి డబ్బు, వారు ఖర్చు చేసిన తర్వాత కొన్ని కారణాల చేత కేంద్ర ప్రభుత్వం నుంచి గాని, లేకపోతే వేరే రకాలైన అనుమతులు రాకపోతే మొత్తం ప్రజాధనమంతా దుర్వినియోగం అయ్యే పరిస్థితి వుంది . అందుకొరకే ప్రాజెక్టుల నిర్మాణం చేసేటపుడు నిపుణుల సలహాలు, అఖిలపక్ష నాయకుల ఇచ్చిన సలహాలు తీసుకుని అన్ని రకాల అనుమతులు వచ్చిన తర్వాతే ప్రాజెక్టుల నిర్మాణం టేకప్ చేస్తే ప్రజాధనం దుర్వినియోగం కాకుండా వుంటుంది. ఇపిసి సిస్టం ద్వారా కాంట్రాక్ట ర్లకు కోట్ల రూపాయలు ఇచ్చి ప్రాజెక్టుల నిర్మాణం చేపడితే భవిష్యత్తులో నష్టం జరుగుతుందని చెప్పదలుచుకున్నాం .

ఈ సంవత్సరం ప్రత్యేకంగా ప్రాజెక్టుల కొరకు రూ. 12782 కోట్లు కేటాయించారు. ఈ బడ్జెటులో ఇంత పెద్ద సంఖ్యలో ప్రాజెక్టులకు నిధులు కేటాయించినందుకు మేము ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాం . భారీ, మధ్య తరహా ప్రాజెక్టులకు రూ. 12013కోట్లు, రూ. 769 కోట్లు చిన్న తరహా ప్రాజెక్టులకు కేటాయించడం జరిగింది. కాని ఈ ప్రాజెక్టులన్నింటినీ కూడా ప్రాధా న్యతా క్రమంలో కట్టాలన్నదే మేము మొదటి నుంచీ డిమాండ్ చేస్తున్నాం . ముందు రెండు సంవత్సరాలలో ఎనిమిది ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. రెండు సంవత్సరాలలో వీటిని పూర్తి చేస్తాం, ఏడు లక్షల ఎకరాలకు నీరంది స్తామన్నారు. వంశధార స్టేజ్-2, ఫేజు-1, తాడిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము, పుష్కర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము, సోమశిల ప్రాజెక్టు, తెలుగుగంగ ప్రాజెక్టు, జె.చొక్కారావు గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ ఫేజ్-1, అలీ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్, గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము ఈ ఎనిమిది ప్రాజెక్టు లను రెండు సం వత్సరాలలో పూర్తి చేసి మేము ఏడు లక్షల ఎకరాలకు ఎట్టిపరిస్థితుల్లో నీరు అందిస్తామని చెప్పడం జరిగింది. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టుల పనులను చూసినట్లయితే అవి సగం కూడా పూర్తి కాలేదు, కాని ఇప్పటికే సంవ త్సరాల కాలం పూర్తవుతోంది. పరిస్థితి ఈవిధంగా వుంటే మరి మీరు అనుకున్న ప్రకారం ఏవిధంగా చేయగలరని ప్రభుత్వాన్ని

అడుగుతున్నాను. ఈ ప్రాజెక్టులు పూర్తి కావడానికి మొత్తం అయ్యే ఖర్చు అంచనా రూ. 6326 .93 కోట్లు . 2005-06 లో రూ. 1512 .36 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. 2005-06 సంవత్సరం కేటాయించిన బడ్జెటులో అంటే 2006 జనవరి వరకు రూ. 1290.74 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అంటే గత సంవత్సరం కేటాయించిన డబ్బులో కూడా మొత్తం ఖర్చు చేయలేకపోయారు. దీంట్లో రూ. 300 కోట్లు మిగిలింది. ఈ సంవత్సరం అంటే 2006-07 లో 1603.36 కోట్లు కేటాయించారు. కాని దీనికి మొత్తం కావలసింది రూ. 6326.93 కోట్లు . మిగతా డబ్బు ఎప్పుడు కేటాయిస్తారు, ఎప్పుడు ఖర్చు పెడుతారని అడుగుతున్నాను. పరిస్థితి ఈ విధంగా వుంటే, రెండు సంవత్సరాలలో ఎనిమిది ప్రాజెక్టులను పూర్తి చేసి ఏడు లక్షల ఎకరాలకు ఏరకంగా నీరందిస్తారన్నది అనుమానాస్పదంగా వుంది. దీన్ని ప్రభుత్వం వైపు నుంచి వివరించవలసిన అవసరం వుంది. 2006 జనవరి నాటికి రూ. 3861.91 కోట్లలో ప్రాజెక్టులను పూర్తి చేయడానికి యింకా రూ. 2465 .2 కోట్లు కావాలి. ఈ రూ. 2465.2 కోట్లు ఎప్పుడు కేటాయిస్తారు, ఏ రకంగా పూర్తి చేస్తారని ఈ సందర్భంగా అడగదలుచుకున్నాను. అందుకే మీరు ఈ రెండు సంవత్సరాలలో ఆ ప్రాజెక్టులను పూర్తి చేయాలంటే, చిత్తశుద్ధితో ఈ ప్రాజెక్టులకు కావలసిన నిధులు కేటాయించి, అవి పూర్తి కావడానికి కావలసిన ప్రయత్నాలు చాలా సీరియస్‌గా చేస్తే తప్ప అవి పూర్తయ్యేలా కనిపించడం లేదు.

అధ్యక్షా, ఐదు సంవత్సరాలలో 18 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ప్రకటించారు. ఈ 18 ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు, వ్యయం అంచనా చూసినట్లయితే, వాటికి మొత్తం రూ. 27512కోట్లు కావాలి.
సా.4.40

దీనిలో 2006 జనవరి నాటికి రు. 4139.27కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఇంకా రు.23.373 కోట్లు ఖర్చు చేయాలి. ఈ సంవత్సరం రు.3350.80 కోట్లు కేటాయించారు. ఈ 18 ప్రాజెక్టులు పూర్తి కావాలంటే రు.20వేల 23 కోట్లు అవసరం . రాబోయే 2,3 సంవత్సరాలలో ఎలా కేటాయిస్తారు? ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు. ఎలా సాధ్యమవుతుంది? అంత డబ్బు కేటాయించగలరా? దీనిని వివరించాలి. గత సంవత్సరం ఎఐడిపి స్కీమ్ కేంద్రం నుండి రు.600 బడ్జెట్‌లో కేటాయించారు. కాని ఫండ్సు విడుదల చేయలేదు. ఎందుకని? శ్రీరామ్‌సాగర్ రెండవ స్టేజి లాంటి తెలంగాణా ప్రాజెక్టులకు కేంద్రం నుండి ఎఐడిపి నుండి రు.1200 కోట్లు ప్రకటించారు. కాని బడ్జెట్‌లో కేటాయించలేదు. వాటిని బడ్జెట్‌లో ఎందుకు చూపించలేదు. ఎస్ఆర్ఎస్‌పి రెండవ దశ వరద కాలువకు ఐదు సంవత్సరాలు పూర్తి చేసి వెనుకబడిన జిల్లాలైన కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు సాగునీరు, త్రాగునీరు అందిస్తామన్నారు. ఇవి ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు. వీటి అంచనా రు.3830 కోట్లు 2006 జనవరి నాటికి రు.9.858 కోట్లు ఖర్చు చేశారు. 2006-7లో రు.665 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. ఈ రకంగా చేస్తే ఎలా పూర్తి చేస్తారు? ఎస్ఆర్ఎస్‌పి రెండవ దశ 4.5.84న ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీగారు ప్రారంభించారు. 22 సంవత్సరాలైంది. వరద కాలువ 93లో ఆనాటి ప్రధాని పి. వి. నర్సింహరావుగారు శంఖుస్థాపన చేసి 13 సంవత్సరాల క్రితం చేశారు. అప్పటి నుండి బడ్జెట్‌లో కేటాయిస్తున్నారు కాని ఖర్చు చేయడం లేదు. పనులు చేపట్టి ఎప్పుడు పూర్తి చేస్తారు. చాలా నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారు. ఇందిరాగాంధీ, పి. వి. నర్సింహరావుగారు శంఖుస్థాపన చేసి రెండు ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం అయినా చిత్తశుద్ధితో కావలసిన నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయవలసిన అవసరం ఉంది.ఎల్లంపల్లి ప్రాణహిత లిఫ్ట్ పథకం ముఖ్యమైన ప్రాజెక్టులలో పె ట్టారు. ఇది తెలంగాణా ప్రాంతానికి ప్రాణంలాంటిది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే వెనుకబడిన తెలంగాణాలోని ఆదిలాబాదు, నిజామాబాదు, వరంగల్, కరీంనగర్, నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి, మెదక్ మొత్తం 8 జిల్లాలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీనివిషయంలో ప్రభుత్వం అనేకసార్లు అనేకవిధాలుగా ప్రకటించడం జరిగింది. 270 టిఎంసి నీటిని ప్రాణహిత నుండి తీసుకోవడానికి అవకాశం ఉంది. 63 టిఎంసి ఎల్లంపల్లి గోదావరిలో లభ్యం అయ్యే మొత్తం 333 టిఎంసిల నీటిని వాడడానికి ఉంది. దీని ఖర్చు రు.5వేల కోట్లు. 2005-6లో జరిగిన వ్యయం రు.81.61 కోట్లు, 2006-7లో కేటాయించిన డబ్బు రు.401.2 కోట్లు కాని ఇంతవరకు పనులు ప్రారంభించలేదు. ఈ ప్రాజెక్టు శ్రీరామ్‌సాగర్ వరద కాలువకు శ్రీరామసాగర్ రెండవ

దశకు వాటర్ తగ్గినా నీటిని సమకూరుస్తుంది. మొత్తం 50 లక్షల ఎకరాలకు అంచనా వేశారు. ఇది రంగారెడ్డి జిల్లా చేవెళ్ల వరకు నీళ్లు తీసుకువెళతామని అన్నారు. దీనికి కావలసిన నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరుతున్నాము. కృష్ణా నది మీద ఉన్న ఎస్ఎల్బిసి టన్నెల్ మా నల్గొండ జిల్లాకు ఎంతో ముఖ్యమైంది. ముందు 13.3 డయామీటరు సొరంగం త్రవ్వుతామని ఇప్పుడు 9 డయామీటర్లు మాత్రమే త్రవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. దాని ద్వారా 80 రోజులు నీరు ఇస్తామని అన్నారు. మేము కోరేది 13.3 టన్నెల్ సైజ్ పెంచి 30 రోజులు నీళ్లు వాడడానికి అవకాశం కల్పించండి. ఇది రెండు లక్షల 70 వేల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు. 300 గ్రామాలకు మంచినీరు అందించే ప్రాజెక్టు. 9 డయామీటర్లు అయితే నల్గొండకు అన్యాయం జరుగుతుంది. ప్రభుత్వం దీనిని పునరాలోచించి 13.3 డయామీటర్లు త్రవ్వాలని కోరుతున్నాము. వెలిగొండ టన్నెల్ ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చాలా ఉపయోగకరము. వీటికి 45 టిఎమ్సి నీటిని అందించాలి . 11.34 నుండి 7 డయామీటర్సుగా ఎందుకు తగ్గించారు? ఆ రెండు జిల్లాల్లో వెనుకబడిన ప్రాంతాలు కరువుకు గురి అవుతున్నాయి. వీటికి 45 టిఎమ్సి నీళ్లు అందించాలంటే 11.34 డయామీటర్లు ఖచ్చితంగా ఉండాలి. పోతిరెడ్డిపాడు హెడ్రెగ్యులేటర్ పెంచారు. 44 వేల క్యూసెక్కు నీరు తీసుకువెళ్లడానికి కావలసిన విధంగా పెంచి స్పీడుగా చేస్తున్నారు. ఎస్ఎల్బిసి, వెలిగొండ టన్నెల్సు రెండూ సైజు పెంచి వెనుకబడిన జిల్లాలకు నీరు అందించే ప్రయత్నం చేయాలి. నాగార్జునసాగర్ దిగువ ప్రాంతంలో టేల్ పాయింట్ నిర్మాణం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు కూడా చాలాసార్లు చెప్పారు. ఇప్పటివరకు ఆ ప్రాజెక్టు ఊసే లేదు. మన బడ్జెట్లో నిధులు కేటాయించి నిర్మాణం చేస్తున్నామని చూపించలేదు. ఆ ప్రాజెక్టు కట్టడం వల్ల నాగార్జున సాగర్ డామ్లో ఉన్న నీరు చాలా పొదుపుగా వాడడాని రివర్సిబుల్ టన్నెల్స్ ఉన్నాయి. వాటిని ఎందుకు కట్టడం లేదు? టేల్ పాయింట్ ప్రాజెక్టు నిర్మాణం చేస్తే నాగార్జున సాగర్ రిజర్వాయర్ నీళ్లు నిల్వ చేయడానికి వృధాగా నీళ్లు కిందకు పోకుండా వాడడానికి ఉపయోగపడుతుంది. అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ మొన్నటి వరకు మేము పోరాటం చేశారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువ లిఫ్ట్స్ అన్నీ ప్రాజెక్టులో అంతర్భాగంగా చూడాలి.

సా.4.50

ఆనాటి ఒప్పందం ప్రకారం మద్రాసు, హైదరాబాదు ప్రభుత్వాలు ప్రాజెక్టులో అంతర్భాగంగా ప్రభుత్వాలే నిర్వహించాలని కోరడం జరిగింది. మేము అదే కోరుతూ వస్తున్నాము. స్వర్ణోత్సవాలు సందర్భంగా నాగార్జునసాగర్లో జరిగిన సభలో పెద్దలు జైపాల్రెడ్డి, జానారెడ్డి ముఖ్యమంత్రిని కోరడం జరిగింది. జిల్లా రైతాంగం కూడా యిదే కోరుతోంది. ప్రాజెక్టులో అంతర్భాగంగా లిఫ్టులు నిర్వహించాలని ముఖ్యమంత్రిని కోరినప్పటికీ యిప్పుడు వారు తీసుకున్న నిర్ణయం ఏమిటి? కుడి కాల్వ క్రింద యిప్పటివరకు నడుస్తున్న లిఫ్టులను ప్రభుత్వమే నడుపుతోంది కదా. కుడి , ఎడమ కాల్వల క్రింది లిఫ్టులే కాకుండా యితర లిఫ్టులు కూడా ప్రభుత్వం నిర్వహించదని, రైతులే నడుపుకోవాలని చెబుతున్నారు. కానీ రైతులు నడుపుకోలేరు. ప్రభుత్వం ఒక వైపు యిరిగేషన్కు ప్రాధాన్యత యిస్తోంది. ప్రాజెక్టుల మీద ప్రాజెక్టులు నిర్మాణం చేస్తోంది. ఇప్పుడున్న ప్రాజెక్టుల క్రింద వున్న యిరిగేషన్ను నిలబెట్టుకోలేకపోతే రైతాంగానికి నష్టం వాటిల్లుతుంది. నాగార్జున సాగర్ ఎడమ, కుడి కాల్వల క్రింద వున్న లిఫ్ట్స్ మరియు యితర లిఫ్ట్స్ ప్రభుత్వమే నడపాలని కోరుతున్నాను. రు. 50, రు. 100 ఎక్కువ చేసినా రైతులు కట్టడానికి సిద్ధంగా వున్నారు. కానీ లిఫ్ట్స్ మాత్రం రైతులు నిర్వహించలేరు. ప్రభుత్వమే నిర్వహించే విధంగా నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను. నాగార్జున సాగర్ నిర్మించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవాలను జరుపుకున్నారు. ప్రాజెక్టులు, కాల్వలు, తూములు మొదలైనవి సక్రమంగా లేవు. నీరు వృధాగా పోతోంది. కాల్వల చివరకు నీరు అందడం లేదు. వీటిని అధునికీకరించడానికి రు. 3000 కోట్లు ప్రపంచబ్యాంక్ నిధులు తెస్తామని అన్నారు. ఆ నిధులు వస్తున్నాయా, లేదా? రిపెయిర్స్ చేపడతారో, లేదో అర్థం కావడం లేదు. రు. 3000 కోట్లు నిధులు ఎక్కడినుండి అయినా సరే తీసుకురండి. ప్రాజెక్టులను, కాల్వలను తప్పకుండా అధునికీకరించవలసిన అవసరం వుంది. కాల్వ చివరి భూములకు నీరు అందించే ప్రయత్నం చేయాలి. ముఖ్యమంత్రిగారు మా జిల్లాకు వచ్చిన సందర్భంగా కొన్ని లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్ మంజూరు చేస్తున్నట్లుగా ప్రకటించడం జరిగింది. యల్ – 29 లిఫ్ట్ యిరిగేషన్, గుండ్లపాడు లిఫ్ట్ యిరిగేషన్, ఖమ్మం జిల్లాలో 4 లక్షల ఎకరాలు యిరిగేట్

చేయడం కోసం దుమ్ముగూడెం ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి ఫౌండేషన్ వేశారు. దుమ్ముగూడెంకు బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్లుగా కనబడడం లేదు. అందువల్ల దుమ్ముగూడెం ప్రాజెక్టుకు నిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. దాన్ని పూర్తి చేయడాని కావలసిన ప్రయత్నం చేయాలి. ముఖ్యమంత్రి వాగ్దానం చేసిన ప్రకారం ఈ రెండు లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్ మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రాజెక్టులు నిర్మిస్తున్న సందర్భంగా ఎవరూ యిబ్బందులకు గురి కాకూడదని మాపార్టీ మొదటి నుండి చెబుతోంది. ప్రాజెక్టులను కట్టడం వల్ల నిర్వాసితులవుతున్న వారికి పునరావాసం కల్పించడంలో పూర్తిగా న్యాయం చేకూర్చాలి. ప్రాజెక్టులు కట్టడం వల్ల కొందరు లాభపడుతున్నారు. కొందరు లాభపడతారనే పేరుతో కొందరు నష్టపోవడం సరికాదు. ఇళ్లు, గ్రామాలు, ఆస్థులు, సాంప్రదాయాలు అన్నీ నిర్వాసితులు కోల్పోతున్నారు. నిర్వాసితులకు నష్టపరిహారం యిచ్చే సందర్భంలో మార్కెట్ రేట్ ప్రకారం డబ్బు చెల్లించవలసిందిగా కోరుతున్నాను. నిర్వాసితులకు పూర్తి న్యాయం చేకూరిన తరువాతనే ప్రాజెక్టులు నిర్మించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: త్వరగా పూర్తి చేయండి.

శ్రీ జులకంటి రంగారెడ్డి: అధ్యక్షా, క్లుప్తంగా చెప్పి ముగిస్తాను. పులిచింతల, తోటపల్లి, వంశధార, పోలవరం మొదలైన ప్రాజెక్టుల దగ్గర , అక్క..డున్న ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. వాళ్లకు అన్యాయం చేయవద్దు. ఇంతకు ముందు కట్టిన ప్రాజెక్టుల క్రింద నిర్వాసితులు ప్రభుత్వం చుట్టూ, జిల్లా కలెక్టర్ల చుట్టూ తమకు న్యాయం చేకూర్చవలసిందెగా కోరుతూ యిప్పటికీ తిరుగుతున్నారు. అందువల్ల నిర్వాసితులకు న్యాయం చేకూర్చిన తరువాతనే ప్రాజెక్టుల నిర్మాణం చేపడితే బాగుంటుంది. మధ్య తరహా ప్రాజెక్టులుగా 23 ప్రాజెక్టులు చూపించారు. వాటి నిర్మాణానికి య. 2607 కోట్లు అవుతుందని అంచనా వేశారు. కానీ యింతవరకు చేసిన ఖర్చు రు. 748 కోట్లు మాత్రమే. ఈ బడ్జెట్‌లో రు. 900 కోట్లు కేటాయించడం జరిగింది. మిగతా డబ్బు ఎప్పుడు కేటాయిస్తారు? ఎప్పటివరకు ప్రాజెక్టులను పూర్తి చేస్తారు? మీరు కొన్ని ప్రాజెక్టులను రెండు సంవత్సరాల్లో, మరికొన్ని ప్రాజెక్టులను ఐదు సంవత్సరాల్లో పూర్తి చేస్తాము అంటున్నారు. ఎవరం కాదనడం లేదు. అలా చేస్తే అందరు సంతోషిస్తారు. కానీ రెండు సంవత్సరాల్లో, ఐదు సంవత్సరాల్లో పూర్తయ్యే విధంగా బడ్జెట్ కేటాయింపులు వుండడం లేదు. ఆ పేరుతో అన్నీ పెండింగ్‌లో వుండే ప్రమాదం వుంది. ఇవన్నీ దృష్టిలో వుంచుకోవలసిందిగా ఈప్రభుత్వాన్ని కోరుతున్నాను.

చెరువుల విషయం చూస్తే మన రా్ర ష్టంలో 74 వేల చెరువులు వున్నాయి. అందులో 8 వేల చెరువులు పూర్తిగా దెబ్బతిన్నాయి. అంతే కాకుండా చెరువులను కొందరు పెద్దవారు ఆక్రమించుకొని సేద్యం చేసుకోవడం, రియల్ ఎస్టేట్ బిజినెస్‌కు ఉపయోగించుకోవడం జరుగుతోంది. ఐబి అధికారులు యిందులో పరోక్ష పాత్ర నిర్వహిస్తున్నారు. చెరువులకు చెరువులే ఆక్రమించుకొని కొందరు అనుభవిస్తూ వుంటే ఐబి అధికారుల దృష్టికి వచ్చినా పట్టించుకోవడం లేదు. మండల హెడ్‌క్వార్టర్స్‌లో, చిన్న, పెద్ద పట్టణాల్లోని చెరువులను కొందరు కైవసం చేసుకుంటున్నారు. వీటిని కాపాడుకోవాలి. 8000 చెరువులకు తూములు, కట్టలు సరిగా లేక మేజర్ రిపెయిర్స్ వున్నాయి. వాటికి కావలసిన రిపెయిర్స్ చేపట్టవలసిందిగా కోరుతున్నాను. యుద్ధప్రాతిపదికన రిపెయిర్స్ చేపట్టి వీటిని కాపాడుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. గత ప్రభుత్వం ' నీరు మీరు పథకం ' పేరుతో రు. 3 వేల కోట్లు నాశనం చేసింది. నీరు లేదు, మీరు లేదు, వారు లేరు. వాటితోటే వారూ పోయారు. రు. 3 వేల కోట్లు వారు ఆ విధంగా పాడు చేయడం జరిగింది. ఇప్పటికైనా చెరువులను కాపాడే ప్రయత్నం చేయండి. అదే విధంగా పంట కాలువలను రైతులే తవ్వుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. పంటకాల్వలను రైతులు ఎక్కడ తవ్వుకుంటారు? రైతులు తమ పొలాలకు నీరు పారడం కోసం చిన్న కాల్వలైతే తవ్వుకోగలరు కాని పంట కాల్వలను తవ్వుకోవడం వారికి సాధ్యం కాదు. ప్రభుత్వమే పంట కాల్వలను తవ్వించవలసిన అవసరం వుంది. గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చిన్న కాల్వలను రైతులకు అప్పచెబితే వారు ఆ నిధులతో ఆ పనులు చేయించుకునే అవకాశం వుంటుంది. ఆ విధంగానైతే రైతులు ముందుకు రావడానికి అవకాశం వుంటుంది.

కరెం ట్ విషయంలో , మన రాష్ట్రంలో 23 లక్షల పంప్‌సెట్స్ వున్నాయి. వాటి ద్వారా 50 లక్షల ఎకరాల భూమి సాగు అవుతోంది. ఇది మామూలు విషయం కాదు. వేల కోట్ల రూపాయలు ప్రాజెక్టుల విషయంలో ఖర్చు పెడుతున్నారు. కరెంట్ విషయంలో ఉచిత విద్యుత్ రోజుకు 9 గంటలు యిస్తామని, 7 గంటలు మాత్రమే యిస్తున్నారు. అదీ ఒక్కసారిగా యివ్వడం లేదు. రెండు, మూడుసార్లుగా యివ్వడం వల్ల రెండో మడికి, మూడోమడికి నీరు సరిగా అందక రైతులు నష్టపోతున్నారు. కరెంట్ ఏప్రిల్ నెలాఖరు దాకా యిస్తామనే హామీ రైతాంగానికి యివ్వవలసిందిగా కోరుతున్నాను. అంతే కాకుండా ఐయస్ఐ మోటర్స్ వుంటేనే ఉచిత కరెంట్ యిస్తామని అంటున్నారు. అందుకు ప్రతి రైతు రు. 20 వేల చొప్పున ఖర్చు చేయవలసి వుంటుంది. ఇప్పటికే రైతులు వేల రూపాయలు ఖర్చు చేసి బోరు బావులను తవ్వుకొని, పైప్ లైన్స్ వేసుకొని, పెట్టుబడి పెట్టుకొని వున్నారు. మరలా రు. 20 వేలు పెట్టి ఐయస్ఐ మోటర్స్ అమర్చుకోవాలంటే అది రైతులకు భారంతో కూడిన పని. ఈ విషయం గమనించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ విధంగా రైతులను యిబ్బంది పెట్టడం సమంజసం కాదు. లో వోల్టేజ్ సమస్య తీరాలంటే కెపాసిటర్స్ పెట్టుకోండని అంటున్నారు. దీనివల్ల కరెంట్ ఆదా అవుతుందని చెబుతున్నారు. కరెంట్ ఆదా అవుతే ప్రభుత్వానికే లాభం . అందువల్ల కెపాసిటర్స్‌ను ప్రభుత్వమే ఫిట్ చేసి కరెంట్ ఆదా చేస్తే బాగుంటుంది. రైతులమీద భారం వేయడం సరి కాదు. ఒక మంత్రి మాట్లాడుతూ, ఒక్క రోజు ఖర్చు చేసిన విలువ కూడా కాదని చెబుతున్నారు.
సా.5.00

రైతులు అంత పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టేటటువంటి పరిస్థితిలో, దావతులు చేసుకొనే పరిస్థితులలో లేరనేది గమనించవలసిన అవసరం ఉంది ట్రాన్స్‌ఫార్మర్లు లేక, తగినటువంటి మెటీరియల్ లేక, కొన్ని సబ్ స్టేషన్‌లు లేక, లోవోల్టేజితో, తరచుగా మోటార్లు కాలిపోతున్నాయి తరువాత ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే వారం రోజులు, పది రోజులు తిరిగినా రిపేరు సెంటర్‌లో పట్టించుకొనే దిక్కు కనిపించిడంలేదు. లోవోల్టేజి సమస్య తీరాలంటే అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్ల మెటీరియల్‌ను సప్లై చేయాలి. తత్కాల్ స్కీంలో చాలా మంది డబ్బులు కట్టారు. వారికి కూడా ఇప్పటిరీ కనెక్షన్ ఇవ్వడంలేదు. వారు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. తత్కాల్ స్కీం కింద వారందరూ డబ్బులు కట్టారు కాబట్టి వారందరికి కూడా కనెక్షన్‌లు ఇవ్వవలసిన అవసరం ఉంది. అలాగే లోవోల్టేజి సమస్య తీర్చాలి. అదేవిధంగా 9 గంటల పాటు విద్యుత్ సరఫరా ఇవ్వాలి. 7 గంటల సరఫరా ఏమాత్రం సరిపోవడంలేదు. ఇక్కడున్న వారందరం కూడా రైతు కుటుంబాలనుంచి వచ్చినవారమే. రైతు ఇబ్బందులు ఏమిటో మనకు బాగా తెలుసు కాబట్టి 9 గంటల `విద్యుత్ సరఫరా చేయవలసిన అవసరం ఉంది. ఈ తత్కాల్ స్కీంలో కూడా కావలసిన విధంగా అంపదరికి కూడా పర్మిషన్లు ఇవ్వాలి ఎస్సీ, ఎస్టీ కాలనీలకు కాలనీలకే కరెంటు సప్లై ఆపివేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో కొంతమింది బిల్లులు కట్టినా కూడా వారికి కూడా కరెంటు ఇవ్వడంలేదు. ఆ కాలనీలకు విద్యుత్ ఉచితం ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి ఎన్నికలప్పుడు వాగ్దానం చేశారు గానీ కరెంటు సప్లై ఇవ్వకపోవడంవల్ల ఆ దళిత కాలనీలలో ఉండే ప్రజలంతా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఆ విధమైన నిర్ణయం తీసుకోకూడదని వారందరికీ కూడా ఇబ్బంది లేకుండా కరెంటు సప్లై చేయాలని కోరుతున్నాను.

ప్రాజెక్టులను నిర్మించడానికి మొత్తం కావలసిన సిబ్బందికి నియమించడంలేదు. గతంలో ప్రాజెక్టులను ప్రారంభించినపుడు 50 వేల మంది వర్క్ ఛార్జ్‌డ్ ఉద్యోగులుంటే ఇప్పుడు 14 వేల మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఈ 14 వేల మంది తో ఇన్ని ప్రాజెక్టులను ఇన్ని లక్షల ఎకరాలకు ఏవిధంగా నీరు అందించాలో ఆలోచించవలసిన ఇఅవసరం ఉంది. కాబట్టి జీ.వో నం .29 ప్రకారం ప్రతి 15 వందల ఎకరాలకు ఒక లష్కర్ ఉండాలి . కానీ కానీ ఆ విధంగా లేరు. మెయిన్ నాల్‌పైన మెయింటైన్ చేయడానికి 8 కిలోమీటర్లకు ఒక లష్కర్ ఉండాలి బ్రాంచ్ కెనాల్‌కు ప్రతి 6 కిలోమీటర్లకు ఒకరుండాలి. కాని ఆ విధంగా లేరు. ఈ 14 వేల మంది వర్క్ ఛార్జ్‌డ్ సిబ్బందిలో కూడా రాబోయే రెండు మూడు సంవత్సరాలలో 60 శాతంమంది రిటైర్ కాబోతున్నారు. రిటైరైన పోస్టులను భర్తీ చేయడంలేదు కానీ పైగా ఖాళీలైన పోస్టులను క్యాన్సిల్ చేస్తున్నారు. కాబట్టి

ఇపుడున్న ప్రాజెక్టుల ద్వారా 85 లక్షల ఎకరాలకు నీరందించే ప్రాజెక్టులు కట్టబోతున్నారు కాబట్టి కావలసిన వర్క్ ఛార్జ్డ్ సిబ్బందిని అలాగే ఇంజనీర్లను, మిగతా స్టాఫ్‌ను నియమించకపోతే ఈ ప్రాజెక్టులు మెయింటైన్ కావు. ప్రభుత్వం ఈ సిబ్బందిని నియమించే విషయంలో ఏమాత్రం శ్రద్ధ చూపడంలేదు. డీఈ స్థాయి ఉన్నవారు, ఎస్‌ఈగా పనిచేయవలసిన పరిస్థితి రావడం జరుగుతుంది క్రింది స్థాయిలో పనిచేసే ఉద్యోగులు కూడా సరిపోయే విధంగా లేరు. నిర్వహణ బాధ్యత ఈనాడు కూడా సక్రమంగా జరగడంలేదు. కాబట్టి ఈ ప్రాజెక్టులన్నింటినీ కూడా మెయింటైన్ చేయడానికి కాలువలు మెయింటైన్ చేయడానికి కావలసిన వర్క్ ఛార్జ్డ్ సిబ్బందిని నియమించాలి. కావలసిన ఇంజనీర్లను నియమించాలి. ఆ విధంగా నియమించకపోతే ఈ ప్రాజెక్టుల ఉపయోగం లేదు. ఆ రకంగా మీరు ఆలోచించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : పల్లె వెంకటరెడ్డిగారూ రంగారెడ్డిగారూ రెండు నిమిషాలలో పూర్తి చేయండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, ఆర్ అండ్ బి రోడ్లకు నిధులు లేవు. రిపేర్లు చేపట్టడంలేదు. మేము ఎక్కడికి వెళ్లినా కూడా చాలా మంది శాసనసభ్యులను నిలదీసి అడుగుతున్నారు. వాహనాలు తిరిగే పరిస్థితి లేదు.. మంత్రిగారిని ఇఅడిగితే నిధులు లేవంటున్నారు. ఇది దారుణంగా ఉంది నిధులు లేక రిపేర్లు చేపట్టడంలేదు. మా నియోజకవర్గంనుంచి ప్రతి నెల కొన్ని కోట్ల రూపాయలు సిమెంటు ఫ్యాక్టరీలనుంచి, రైస్‌మిల్లులనుంచి ప్రభుత్వానికి వస్తున్నది ఆ నిధుల నుంచి 20 శాతం మకు కేటాయించండి ఆ రోడ్లను మేమే రిపేరో చేసుకొంటాము. హుజూర్‌నగర్ నుంచి మట్టపల్లి పోయే రోడ్డు కృష్ణా నది పుష్కరాల సందర్భంగా శాంక్షన్ అయింది. అధ్వాన్న పరిస్థితిలో ఉంది. రెండు సంవత్సరాలైనా కానీ కాంట్రాక్టరు రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. ఎస్‌ఈ గారికి సీఈ గారికి ఎవరికి చెప్పినా కూడా పట్టించుకోలేదు. కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డిగారు, హోంమంత్రి జానారెడ్డిగారు ఆ ప్రాందాలకు వెళ్లినపుడు ప్రజలంతా నిలదీసి అడుగుతున్నారు. ఆర్ అండ్ బి రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది పంచాయతీరాజ్ నుంచి అనేక వేల కిలోమీటర్ల రోడ్లు ఆర్ అండ్ బికి బదిలీ చేశారు. ఆ రోడ్లకు కావలసిని నిధులు మాత్రం కేటాయించలేదు. పంచాయత్‌రాజ్‌లో ఉంటే బాగుపడేవేమో. ఆర్ అండ్ బికి మార్చిన తరువాత బాగుపడతాయని ఆశించిన ప్రజలు ఈవేళ నిరాశకు గురవుతున్నారు. ఆర్ అండ్ బి రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది ఆర్ అండ్ బికి నిధులు కేటాయించాలి. వారందరు కూడా పనిచేసే ప్రయత్నం చేయాలి. కంట్రాక్టర్లు పనిచేయడంలేదు. పనిచేసిన వాటికి బిల్లులు రావడంలేదని మొత్తుకుంటున్నారు. పనిచేసినవారికి బిల్లులు ఇవ్వకపోతే వారు ఎలా చేస్తారు? కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రాజెక్టులకే ఇస్తామని చెప్పి రోడ్లకు నిధులు ఇవ్వకపోతే రోడ్ల మీద వాహనాలు తిరగవద్దా, మనుషులు తిరగవద్దా? కావున ఆర్ అండ్ బీ రోడ్ల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టిలోకి తీసుకొని వాటికి అవసరమైనటువంటి బడ్జెట్‌ను గౌరవ పెద్దలు రోశయ్యగారు కేటాయించి అందరూ రోడ్ల మీద తిరిగే విధంగా రోడ్ల నిర్మాణం చేపట్టవలసిన అవసరముంది . ఈ విషయాలన్నింటిని ప్రభుత్వం గమనంలోకి తీసుకొని మేమిచ్చినటువంటి సూచనలన్నింటినీ పరిశీలించి వాటన్నింటిపైన తగు నిర్ణయాలు తీసుకుంటారని ఆశిస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: వెంకటరెడ్డిగారూ. ఇద్దరూ నల్లగొండవారే. నాగార్జునసాగర్ చాలా కవర్ చేశారు. మీరు మిగతావి కవర్ చేయండి.

శ్రీ పల్లె వెంకటరెడ్డి (మునుగోడు): జలయజ్ఞం పేరిట ఈ నీటిపారుదల ప్రాజెక్టుల వేగవంతం చేయడంపట్ల మ సిపిఐ పార్టీ కొంతమేరకు సంతృప్తిని వక్తపరుస్తుంది కొంతమేరకు అని ఎందుకంటున్నాను అంటే ఇదివరకే రంగారెడ్డిగారు చెప్పినట్లు ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులను నిర్మించాలని మా పార్టీ అభిప్రాయం . చారిత్రాత్మకంగా వెనుకబడిన తెలంగాణా, కరవుకాటకాలతో తల్లడిల్లుతున్న రాయలసీమ, వెనుకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, మరియు ప్రకాశం జిల్లాలలోని ప్రాజక్టులకు ప్రాధాన్యతను ఇవ్వాల్సిన అవసరముంది. అన్ని ప్రాజెక్టులు కడతామంటే సంతోషమే. దానికి ఏమీ అభ్యంతరం లేదు. కానీ అన్ని

ప్రాజెక్టులు ఒకే పర్యాయం కడతామనే అభిప్రాయంతో ఉండడంవల్ల వెనుకబడిన ప్రాంతాలు నిర్లక్ష్యం చేయబడుతున్నాయనే అభిప్రాయం వస్తుంది. మనకు తెలిసి గత ప్రభుత్వం 50 వేల కోట్ల రూపాయలు పైగా అప్పు చేసినా ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మాణం చేయలేదనే అభిప్రాయం కలిగిస్తుంది. ఆ ప్రాజక్టుల నిర్మాణాన్ని అలక్ష్యం చేయడంవల్ల నిర్మాణం చేపట్టకపోవడం వల్ల వెనుకబడిన ప్రాంతాలలో, నాన్‌ప్రాజెక్టు ఏరియాలలో వందలాది మంది రైతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు మనము కోకొల్లలుగా చూశాము. ఇవ్వాల్టికి కూడా ఆ ఆత్మహత్యలు నాన్ ప్రాజెక్టు ఏరియాలోనే కొనసాగుతున్నాయి ఈ ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా పరిగణించి పరిష్కారం చూపాలని బవిస్తున్నాను. గత ప్రభుత్వంలా కాకుండా ప్రాజేక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని ప్రకటించడం, దానిపట్ల ప్రజలు కూడా సంతృప్తిని తెలియజేశారు. అయితే మనం గమనించాల్సిన విషయం అన్ని ప్రాజక్టులను ఏకకాలంలో ప్రాధాన్యతనిస్తామని అన్నారు. వెనుకబడిన ప్రాంతాలకు ఉదాహరణకు తీసుకుంటే 2005- 06 ఆర్థిక సంవత్సరలో 6374 కోట్ల రూపాయలు కేటాయించారు. అందులో జనవరి ఇఆఖరుకు రూ.5300 కోట్ల మాత్రమే ఖర్చు చేశారు. మరి మిగిలిన వెయ్యి కోట్లకు పైగా వెనుకబడిన ప్రాంతాల ప్రాజెక్టులకు కేటాయించి నిధులు ఖర్చు చేయడంలేదు. ఇలా జరగడానికి ప్రభుత్వం ప్రజలకు, సభకు తెలియజేయాల్సిన అవసరముంది నిధులు సమకూర్చలేకపోయినా లేదా నిర్మాతం చేపట్టే యంత్రాంగం లేకా? అలా ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు మురిగిపోతున్నాయి.

సా 5.10

*(శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)*

ఈ తంతు ప్రతి సంవత్సరం జరుగుతోంది. గత సంవత్సరం కేటాయించిన నిధులు కూడా 2004-2005 లో కేటాయించిన నిధులలో సగం కూడా ఖర్చు పెట్ట లేదు. ఈ సంవత్సరం రు.1000 కోట్లు మిగిలాయి.ఈ వెనుకబడిన ప్రాంతాలకు డబ్బులు ఖర్చు పెట్ట లేకపోయాము. చొక్కారావు ఎత్తిపోతల పధకానికి రు.439.72 కోట్లు కేటాయించి రు.246.4 కోట్లు ఖర్చు చేశారు. శ్రీరాంసాగర్ ఒకటవ దశకు రు.140.47 కోట్లు కేటాయిస్తే రు.69.64 కోట్లు ఖర్చు చేశారు. శ్రీరాం సాగర్ రెండవ దశకు రు.282.15 కోట్లు కేటాయిస్తే రు.94.48 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. గాలేరు-నగరికి రు.331 కోట్లు కేటాయిస్తే కేవలం రు.117.48 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. గడచిన 23 సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న ఎస్.ఆర్.బి.సి కి రు. 63.4 కోట్లు కేటాయించారు. ఈ కేటాయింపులు చాలా తక్కువ ఉంది. ఆ కేటాయించిన డబ్బులలో సగం అంటే రు.32.24 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. వెలుగొండ ప్రాజెక్టుకు రు.70 కోట్లు కేటాయించి రు.37 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. తెలుగు గంగకు రు.574 కోట్లు కేటాయించారు. రు.217.17 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. కెసి కెనాల్ ఆధునికీకరణకు రు.142.49 కోట్లు కేటాయించారు. రు.42 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. సంగంబండ రిజర్వాయర్ మహబూబ్‌నగర్ జిల్లాకు రు.60 కోట్లు కేటాయించారు. రు.8.27 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఈ తరహా కేటాయింపుల వల్ల ప్రయోజనం ఏమిటి? ఇవ్వాళ మనం చూసుకుంటే కొన్ని ప్రాజెక్టులకే ఖర్చు చేయగలిగారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు అతి తక్కువ ఖర్చు పెట్టడం జరిగింది. దాని వల్ల వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న అపోహ ప్రజలకు కలిగే అవకాశం ఉంది. అందువల్ల మేము కోరేది చారిత్రాత్మకంగా వెనుకబడిన తెలంగాణా, రాయలసీమ, కోస్తా, ఉత్తర ఆంధ్ర, ఒంగోలు, ప్రకాశం జిల్లాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి కేటాయించిన డబ్బులు ఖర్చు చేయడం ద్వారా, ఇంకా అవసరం అయితే అదనపు డబ్బులు కేటాయించడం ద్వారా ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యం నెరవేరుతుందన్న అభిప్రాయం కలగడానికి అవకాశం ఉంది. ఈ సంవత్సరం రు.10 వేల కోట్లకు పైగా కేటాయింపులు సంతృప్తి కరంగా కేటాయించినట్లు చెబుతున్నారు. గత రెండు సంవత్సరాల అనుభవం చూసుకున్నట్లయితే దానికి సమర్థవంతంగా డబ్బు విడుదల చేయడం, విడుదల చేసిన డబ్బును ఖర్చు చేయగలిగిన యంత్రాగాన్ని ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా పూర్తి చేస్తారన్న విశ్వాసం ప్రజలలో కలిగించవలసిన అవసరం ఉంది. ఇవ్వాళ మనం చూస్తే ఈ డబ్బులు ఖర్చు పెట్టడం వల్ల భారీ నీటిపారుదల ప్రాజెక్టుల క్రింద 5

లక్షల 75 వే 577 ఎకరాలకు సాగు నీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని కేవలం 1లక్షా, 29 వేల 464 ఎకరాలకు నీరు ఇచ్చామని తెలియజేశారు.

అలాగే మధ్య తరహా ప్రాజెక్టులలో 7,83,400 ఎకరాలకు సాగునీరు అందిస్తామని కేవలం 2,14,428 ఎకరాలకు సాగునీరు ఇచ్చామని చెప్పారు. లక్ష్యాలు, నిధుల కేటాయింపులు ఘనంగానే ఉన్నాయి. అది ఆచరణలో పెట్టడం వల్ల సత్ఫలితాలు వస్తాయి. అందువల్ల ప్రభుత్వం చెప్పే మాటలకు, ఆచరణకు పొంతన ఉండాలి. అలా కొనసాగితేనే ప్రభుత్వం మీద ప్రజలకు విశ్వాసం ఉంటుంది. లేకపోతే విశ్వాసం సన్నగిల్లుతుంది. ఇవ్వాళ మనం ప్రాజెక్టుల నిర్మాణంతోబాటు ఒక సమగ్ర జల విధానం రూపొందించవలసిన అవసరం ఉంది. లేకపోతే ఇవి అనేక రకాల అపోహలు ఏర్పడే ప్రమాదం ఉంది. ఇవ్వాళ మన అందరికీ తెలుసు. గోదావరి బేసిన్‌లోపుష్కలంగా నీళ్లు ఉన్నాయి. కృష్ణా బేసిన్‌లో నీళ్లు లేవు. ఇది మన అందరికీ తెలిసిన సత్యం. ఇవ్వాళ గోదావరి జలాలను లిఫ్ట్ చేసుకోవడం ద్వారానే మొత్తం తెలంగాణా, రాయలసీమ సస్యశ్యామలం కావడానికి అవకాశం ఉంది. సుమారు 4 వేల టి.ఎమ్.సి ల పైన సముద్రం పాలయ్యాయి. ఇవ్వాళ గోదావరి జలాలు వినయోగించుకోవడానికి మనం ముఖ్యమైన ప్రాజెక్టులను చేపట్టలేదు. ముఖ్యంగా వెనుకబడిన తెలంగాణా సంపృద్ధి సమగ్రాభివృద్ధి సాధించాలంటే ఈ గోదావరి జలాలు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు దుమ్ము గూడెం, ఇచ్చంపల్లి ప్రాజెక్టుల నిర్మాణం తక్షణమే చేపట్టవలసిన అవసరం ఉంది. గోదావరి జలాలను వాడుకోవాలంటే. ఇవ్వాళ సర్వే కాలేదు కాబట్టి ప్రాజెక్టులకు తగినంత డబ్బు కేటాయించలేదని చెబుతున్నారు. ఏది ఏమైనా ఇవ్వాళ యుద్ధ ప్రాతిపదికన సర్వే చేయవలసిన అవసరం ఉంది. సర్వే చేసి ఆ ప్రాజెక్టులను వెంటనే చేపట్టకపోతే మనకు కొంత ఇబ్బంది జరుగుతుంది. వాటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది. అలాగే ఇవ్వాళ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. అందులో కొన్ని అపోహలు వచ్చిన మాట వాస్తవం. మా పార్టీ వైఖరి గతంలో అనేక పర్యాయాలు స్పష్టంగా చెప్పాము. ఇప్పుడు ఈ సందర్భంలో చెబుతున్నది సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన గిరిజనులు అత్యధికంగా ఈ ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్నారు. ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యం దెబ్బ తినకుండా ఎత్తిపోతలు తగ్గించడం ద్వారా ముంపు ప్రాంతాలను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా ముంపుకు గురవుతున్న గిరిజనులకు, గరిజనేతరులకు నష్ట పరిహారం, పునరావాస ప్యాకేజీని సంతృప్తికరంగా ప్రకటించవలసిన అవసరం ఉంది. ప్రాజెక్టులు కట్టినప్పుడు తప్పకుండా ముంపుకు గురవుతాయి. నిర్మాణానికి ఎంత ప్రాధాన్యత ఇస్తారో, పునరావాసానికి అంతే ప్రాధాన్యత ఇవ్వాలని గతంలో మనకు అనేక అనుభవాలు తెలియజేస్తున్నాయి. ఇవ్వాళ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టక ముందే ఈ పునరావాస ప్యాకేజీ పూర్తి చేయకపోతే ఇబ్బందులకు గురవుతామన్న అభిప్రాయం ప్రజలలో వస్తుంది. ఇవ్వాళ డబ్బులు కేటాయించారు. ల్యాండ్ అక్విజిషన్‌లో రకరకాల కారణాల చేత తగినంత సిబ్బంది లేకపోవడం వల్ల ఉదాహరణకు నల్గొండ జిల్లా తీసుకుంటే ఎస్.ఎల్.బి. సికి ల్యాండ్ అక్విజిషన్ ఇవ్వాల్టికి పూర్తి కాలేదు. పులి చింతలకు ల్యాండ్ అక్విజిషన్ పూర్తి కాలేదు. డబ్బులు ఉన్నాయి. ఉన్న డబ్బులు తగినంత సిబ్బంది లేక ఖర్చు చేయలేకపోతున్నాము. ఈ రకంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో అదనంగా ఉద్యోగులను భర్తీ చేసుకుని ఆ ప్రాజెక్టులకు ఎంత డబ్బు ఖర్చు పెడుతున్నామో ఈ నిర్మాణానికి కావలసినంత రకరకాల సిబ్బందిని కూడా భర్తీ చేయడం ద్వారానే ఈ ప్రాజెక్టులు పూర్తి చేసే లక్ష్యం నెరవేరుతుంది. దీనికి మనం పూర్తి బాధ్యత తీసుకోవలసిన అవసరం ఉంది.

పోతే పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటరీ సామర్థ్యం పెంచే దానికి తీసుకున్న నిర్ణయంలో ఇంకా కొంత రగడ ఈ రాష్ట్రంలో కొనసాగుతున్న మాట వాస్తవం. మేము ఇంత క్రితమే మా పార్టీ వైఖరి చాలా స్పష్టంగా చెప్పాము. ప్రభుత్వం మొదట విడుదల చేసిన జి.ఓ నెంబరు 170 లో ఉన్న లోపాలు సరిదిద్ది 233 జి.ఓను విడుదల చేసింది. శ్రీశైలం రిజర్వాయర్ ను నిర్దేసిస్తూ 1996 లో విడుదల చేసిన జి.ఓ నెంబరు 69 కి లోబడి ఈ 170 జి.ఓను అమలుచేయబడుతుందని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించింది. ఇది మొదలు ప్రకటించకపోవడం వల్ల కొంత గందరగోళం వచ్చిన మాట వాస్తవం. ప్రభుత్వం దీనిని చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరుతున్నాను. ఇవ్వాళ ముఖ్యంగా ఈ ప్రాజెక్టుల యెడల జల విధానాన్ని సంపూర్ణంగా నిర్ణయించుకోవడం ద్వారా అఖిల పక్ష

సమావేశంలో ఆల్ పార్టీస్ ఒక నిర్ణయానికి రాకపోతే కృష్ణా జలాల పునః పంపిణీలో అనేక ఇబ్బందులు రావడానికి అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో ముఖ్యమంత్రి గారు చెప్పారు. మొన్న కరీంనగర్ జిల్లా పర్యటనకు వెళ్లినప్పుడు తెలంగాణా ప్రాంతంలో ప్రతి ఎకరాకు నీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని చెప్పారు. చాలా సంతోషం. మరి ఇవ్వాళ ఆ లక్ష్యానికి అనుగుణంగా ఇంజనీర్లు ఆలోచన చేయడం లేదన్న అభిప్రాయం కలుగుతోంది. ఉదాహరణకు శ్రీశైలం ఎస్.ఎల్.బి.సి టనెల్‌కు ప్రభుత్వం శంకుస్థాపన చేయడానికి ప్రయత్నం చేస్తున్నది. దానికి డబ్బులు కేటాయించారు. టెండర్స్ కూడా పిలవబడ్డాయి. గతంలో ఎలిమినేటి మాధవ రెడ్డి ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం ద్వారా ఎన్ని ఎకరాలకు అయితే సాగునీరు అందిస్తున్నారో ఇవ్వాళ శ్రీశైలం ఎస్.ఎల్.బి.సి టనెల్ ద్వారా కూడా అదే ప్రాంతాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ఇవ్వాళ అక్కడ ఎస్టిమేట్స్ చేయబడ్డాయి.

సా.5.20

గతంలో అనుకున్నాము. గత ప్రభుత్వం యస్‌యల్‌బిసి టన్నల్, ఎత్తిపోతల చేస్తామని ప్రకటన చేసింది. వారు ఆ ప్రకటనను నిలబెట్టుకోలేదు. ఆ ప్రభుత్వం యొక్క వైఫల్యాన్ని ప్రజలు గుర్తించారు. గౌరవ ముఖ్యమంత్రిగారు మా నల్గొండ జిల్లా పర్యటనకు రాగానే యస్‌యల్‌బిసి టన్నల్ చేపడతామని, డబ్బు కేటాయిస్తామని చెప్పడం జరిగింది. మొట్టమొదట అసెంబ్లీలో చేసిన వాగ్దానంలో ఆ ప్రాజెక్టు లేకపోయినా నల్గొండ జిల్లాకు వచ్చినప్పుడు వాగ్దానం చేయడం జరిగింది. ఆ ప్రాజెక్టు వస్తే దేవరకొండ, మునుగోడు , భువనగిరి , రామన్నపేటలోని కొంత ప్రాంతం, మొత్తం నల్గొండ జిల్లా సశ్యశ్యామలం అవుతుందని అనుకున్నాము. శ్రీరాంసాగర్ మొదటి దశ, రెండవ దశ ద్వారా నల్గొండ జిల్లా మొత్తం సశ్యశ్యామలం కావడానికి అవకాశం వుంది. ఇప్పుడు 15, 20 శాతం మించి నల్గొండ జిల్లాలో సాగు లేదు. ఈనాడు శ్రీశైలం టన్నల్ ద్వారా ఎగువదిండికి లిఫ్ట్ చేసినట్లయితే మరొక 3 లక్షల ఎకరాలకు సాగునీరు యివ్వడానికి అవకాశం వుందని నిపుణులు చెబుతున్నారు. దాన్ని పరిశీలించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ ప్రభుత్వ లక్ష్యం తెలంగాణాలోని ప్రతి ఎకరానికి సాగునీరు యివ్వాలనేది. ఆ లక్ష్యాన్ని పూర్తి చేయడం కోసం ప్రభుత్వం తగు ఆలోచన చేయాలి. ఇందాక గౌరవసభ్యులు చెప్పిన ప్రకారం యస్‌యల్‌బిసి టన్నల్ సామర్థ్యం పెంచడం వల్ల సాధ్యమవుతుందా లేక మరొక టన్నల్ తవ్వడంవల్ల సాధ్యమవుతుందా అనేది ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించి దానికి అనుగుణంగా కార్యక్రమాన్ని రూపొందించుకొన వలసిన అవసరం వుంది. లేనట్లయితే నీరు సాగుకి సరిపోదు. ఈనాడు వెలిగొండ టన్నల్ విషయంలో సిపిఐ ప్రతినిధివర్గం ముఖ్యమంత్రిగారిని కలిసినప్పుడు రెండవ టన్నల్ విషయం ఆలోచనలో వున్నట్లుగా చెప్పారు. దానికి మా పార్టీ సంతృప్తిని వ్యక్తం చేసింది. యస్‌యల్‌బిసికి రెండవ టన్నల్ తవ్వడం ద్వారా నల్గొండ జిల్లా మొత్తాన్ని సశ్యశ్యామలం చేసే ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. వెనుకబడిన తెలంగాణా జిల్లాలలో దుమ్ముగూడెం, ఇచ్చంపల్లి ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఈసంవత్సరమే చేపట్టడంకోసం తగు నిధులను కేటాయించవలసిన అవసరం వుంది. వీటిని పూర్తి చేయడం ద్వారా నల్గొండ, మహబూబ్‌నగర్, యితర తెలంగాణా ప్రాంతాలతోబాటు హైదరాబాదు నగర త్రాగునీటి సమస్య పరిష్కారం కావడానికి అవకాశం వుంటుంది. సమగ్ర జల విధానంలో కృష్ణా జలాల పునఃపంపిణీకి సంబంధించి బచావత్ అవార్డ్ మేరకు 811 టియంసి మిగులు జలాలు వున్నాయి. ఈ మిగులు జలాలను మనం ఉపయోగించుకుంటున్నాము. దాదాపు 200 టియంసి మిగులు జలాల మీద ప్రాజెక్టులు నిర్మాణం అవుతున్నాయి. వీటిని నికర జలాలుగా మార్చకపోతే భవిష్యత్తులో యిబ్బందిపడే అవకాశం వుంటుంది. గోదావరి , కృష్ణా నదులను అనుసంధానం చేయడం ద్వారా అదనంగా 200 టియంసి నికర జలాలను వాడుకోవడానికి అవకాశం వుంటుంది. గతంలో 350 టియంసి గోదావరి జలాను కృష్ణా బేసిన్‌లో వాడుకోవడానికి గాను నిపుణుల కమిటీ తీర్మానించినట్లు చెబుతున్నారు. దీన్ని పరిశీలించి గోదావరి జలాలు కృష్ణా బేసిన్‌కు వాడినట్లయితే ఆంధ్ర రాష్ట్రం మొత్తంసశ్యశ్యామలం అయ్యే అవకాశం ఏర్పడుతుంది. అందువల్ల ఒక సమగ్ర జల విధానం రూపొందించవలసిన అవసరం వుంది. మనం షార్ట్ డిస్కషన్‌లో కూడా ఆ అజెండా పెట్టుకున్నాము. ఈ సెషన్‌లోనే డిస్కషన్ చేయడం ద్వారా కొంత ప్రయోజనం చేకూరుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఈ సంవత్సరం కేటాయించిన

డబ్బునంత టిని ఖర్చు చేసి ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులను పరిపూర్తి చేయడానికి కృషి చేయాలని కోరుతున్నాను. తక్కువ సమయం కేటాయించడం వల్ల వివరంగా తెలియజేయలేకపోతున్నాను.

ప్రాజెక్టుల తరువాత ముఖ్యమైనది విద్యుచ్ఛక్తి. ప్రాజెక్టుల క్రింద ఎంత భూమి యిరిగేట్ అవుతుందో, విద్యుత్ ద్వారా కూడా అంతే భూమి యిరిగేట్ అవుతోంది. ఈరాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత ఉచిత విద్యుత్తును యివ్వడం వల్ల చాలా సంతోషంగా వున్నాము. దానికి అనుగుణంగానే ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకొని అదనంగా డబ్బు ఖర్చు చేయవలసిన అవసరం వుంది. గత నాలుగు సంవత్సరాలుగా వర్షాలు లేవు. ఈ సంవత్సరం మంచి వర్షాలు పడ్డాయి. అందువల్ల కరెంట్‌పై భారం పడింది . గత నాలుగు సంవత్సరాలుగా పడావ్‌గా వున్న బావులు , బోర్లు ఈ సంవత్సరం వర్షాలకు నిండడం వల్ల , ఈ సంవత్సరం విద్యుత్ మీద భారం పడింది. మీరు తగు ట్రాన్స్‌ఫార్మర్లను యివ్వలేరా? వేల కోట్లు యిరిగేషన్ మీద ఖర్చు చేస్తున్నారు. రు. 200 కోట్లు, రు. 300 కోట్లు ఖర్చు చేసి ట్రాన్స్‌ఫార్మర్లు కొనుగోలు చేస్తే వెనుకబడిన ప్రాంతాల సమస్యలు పరిష్కారం కావడానికి అవకాశం వుంటుంది. ప్రభుత్వం దీన్ని గురించి సీరియస్‌గా ఆలోచించినట్లుగా కనబడదు. నేను ఈ సెషన్‌లో జీరో అవర్‌లో ఈ అంశం ప్రస్తావిస్తే వ్రాతపూర్వకంగా జవాబు వచ్చింది. ఎంత తప్పు జవాబు వచ్చిందో చెప్పలేను. నల్గొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గంలో రెండు ట్రాన్స్‌ఫార్మర్ రిపెయిర్ కేంద్రాలు వున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్స్ ఎక్కువగా చెడిపోతున్నాయి. చెడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను రిపెయిర్ చేయడానికి నాలుగైదు రోజులు, వారం రోజులు పడుతోంది. కానీ 48 గంటల్లో ట్రాన్స్‌ఫార్మర్లు యిస్తున్నట్లుగా వ్రాతపూర్వకంగా జవాబు వచ్చింది. ఎంత అవాస్తవం అంటే హైదరాబాదు నుండి అధికారులను పంపి తనిఖీ చేయిస్తే తెలుస్తుంది. నేను జీరో అవర్‌లో లేవనెత్తినప్పటినుండి 48 గంటల్లో యిస్తున్నారు. అంతకు ముందు యివ్వలేదు. రాష్ట్ర వ్యాప్తంగా నాన్‌ప్రాజెక్టు ఏరియాస్‌లో ట్రాన్స్‌ఫార్మర్ల మీద ఒత్తిడి పెరిగింది. ఇంతకు ముందు చెప్పినట్లు రకరకాల యిబ్బందులు వున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ల క్రింద కెపాసిటర్స్ తీసుకోవాలని అంటున్నారు. కెపాసిటర్స్ కొనాలంటే ప్రభుత్వానికి రు. 100 కోట్లు కూడా ఖర్చు కాదు. సన్న, చిన్నకారు రైతులు, హరిజన, గిరిజన రైతులు, వీరందరికి ఉచితంగా కెపాసిటర్స్ యివ్వాలి. కెపాసిటర్స్ వల్ల లాభం వుందనే నమ్మకం రైతాంగానికి కలగడం లేదు. రైతాంగానికి ఆ రకమైన అభిప్రాయం కలుగుతే ప్రభుత్వం ఒత్తిడి చేయవలసిన అవసరం లేదు. రైతులను మోటివేట్ చేయడం కోసం కృషి చేయండి. వారిని ఒత్తిడి చేయవద్దు. వారిపై భారం వేయవద్దు. వారిని మోటివేట్ చేయడం ద్వారా రైతులు కొనే విధంగా చేయండి. ఈ సీజన్‌లో యిప్పటికి మూడు నెలలు పూర్తయింది. మా విజ్ఞప్తి ఏమంటే దయచేసి ఈ నెల రోజులైనా రైతులకు రోజుకు 9 గంటలు కరెంట్ యివ్వండి. రోజుకు తొమ్మిది గంటలు కరెంట్ యిస్తే రైతులు దానికి అలవాటు పడతారు అనే అభిప్రాయం ప్రభుత్వానికి వుంది. గతంలో టిడిపి అధికారంలో వున్నప్పుడు కాంగ్రెస్, వామపక్ష పార్టీలు రోజుకు తొమ్మిది గంటలు కరెంట్ కావాలని డిమాండ్ చేశాము. ఆ డిమాండ్‌కు అనుగుణంగా ఈ ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకొని ఈ నెల రోజులైనా రైతులను ఆదుకోవడం కోసం రోజుకు తొమ్మిది గంటలు కరెంట్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. మూడు నెలలు ఎటూ దాటిపోయాయి. ఎంత ఆందోళన చేసినా ఆవైపు మీరు ఆలోచన చేయలేదు. లోవోల్టేజ్, మోటర్స్ మీద అధిక భారం, ట్రాన్స్‌ఫార్మర్స్ మీద అధిక భారం కారణంగా రైతాంగం అనేక యిబ్బందులకు గురి అయినారు. రైతులకు మూడు నెలల కాలంలో జరిగిన నష్టాన్ని ఈనెల రోజులు రోజుకు తొమ్మిది గంటల చొప్పున కరెంట్ యివ్వడం ద్వారా కొంతవరకైనా పూడ్చవలసిందిగా కోరుతున్నాను.

ఆర్ అండ్ బి లో అయోమయ పరిస్థితి నెలకొని వుంది. అధ్యక్షా, మంత్రిగారు నవ్వుతున్నారు, వారు స్పందించాలి. రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకాకుళం నుండి మొదలుపెట్టి అదిలాబాదు వరకు , వర్షాలకు, తుఫానులకు రోడ్లకు నష్టం జరిగినా పట్టించుకోవడం లేదు. కొత్త రోడ్లకు నిధులు మంజూరు కావడం లేదు. పాత రోడ్లు రిపెయిర్స్‌కు నోచుకోవడం లేదు. రిపెయిర్స్ గ్రాంట్స్ విడుదల కావడంలేదు. రోడ్లు గుంటలు పడుతున్నాయి. కల్వర్ట్స్ మీద కూడా గుంటలు వున్నాయి.

సా.5.30

పని చేసిన వాళ్లకు బిల్లులు లేవు. అందువల్ల పని చేయని వాడిని అడగటం లేదు, పని చేసిన వాళ్లను అడగటం లేదు. చేయని వారి మీద ఒత్తిడి పెట్టడం లేదు. పోయిన సమావేశాల్లో ఆర్ అండ్ బి మినిస్టర్‌గారు అధికంగా డబ్బులు కేటాయిస్తామని చెప్పితే మేము చాలా సంతోషించాము. గత తెలుగుదేశం ప్రభుత్వం తక్కువుగా నిధులు కేటాయించింది, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత నిధుల కేటాయింపు బాగుంది అని అనుకున్నాము. కాని అది సంతృప్తికరంగా లేదు. అన్నిటికి ప్రాజక్టుల నిర్మాణమే జిందా తిలిస్మాత్ కాదు.....

(శ్రీ పి.శశిధర్ రెడ్డి నుండి అంతరాయం )

శశిధర్‌రెడ్డి, అన్నిటికి ప్రాజెక్టుల నిర్మాణమే జిందా తిలిస్మాత్ కాదు. నీ కత్తికి రెండు వైపులా పదును ఉంటుంది. అటు ప్రతిపక్ష పాత్ర వహిస్తావు, ఇటు కాంగ్రెస్ పార్టీ పాత్ర వహిస్తావు. దయచేసి నువ్వు మా వైపు కలువు. ఇప్పుడు నువ్వు మాట్లాడుతావు కదా చూస్తాను. నువ్వు మా ఏఐఎస్ఎఫ్ మాజీ కార్యకర్త. నీకు మా లక్షణాలు ఉన్నాయి. ఉండాలి కూడా. అయితే ఒక్కొక్కసారి మేల్కొంటావు, మరొకసారి మైకంలో పడిపోతావు.

అధ్యక్షా, ఈనాడు వారు ప్రాజక్టులు కడుతున్నారు. మేమంతా సంతోషంగా ఉన్నాము. నిర్మాణాత్మకమైన మద్ధతు మా పార్టీ ఈ ప్రభుత్వానికి ఇస్తుంది. మేము అన్నింటిని గుడ్డిగా వ్యతిరేకించడం లేదు. ప్రతి విషయంలో మా పార్టీ నిర్మాణాత్మకమైన మద్ధతు ఇస్తోంది. దానికి కట్టుబడి ఉన్నాము. రాష్ట్ర వ్యాప్తంగా మేము ఒకే నినాదంతో పనిచేస్తున్నాము. ఏ ప్రాంతానికి వెళ్లితే ఆ ప్రాంతానికి అనుకూలమైన నినాదాన్ని మా పార్టీ చేయడం లేదు. పోలవరం, పోతిరెడ్డిపాడు, పులిచింతల, అదే విధంగా తెలంగాణ ప్రాంత ప్రాజక్టుల విషయంలో, అన్ని ప్రాజక్టుల విషయంలో ఒకే పద్ధతిని మా పార్టీ అవలంభిస్తోంది. ఒకే లైన్ తీసుకుంది. మా పార్టీ మహాసభలో చేసిన తీర్మానానికి అనుగుణంగానే మా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేస్తోంది. అందువల్ల ఈవేళ ప్రాజక్టులు పూర్తయ్యేంతవరకు విద్యుత్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి. సంక్షేమ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఒక్క ప్రాజక్టుల నిర్మాణాన్ని చూపించి, మిగతా వాటిని నిర్లక్ష్యం చేయవద్దు. ప్రాజక్టులు ఎంత అవసరమో, విద్యుత్ కూడా అంతే అవసరం. అదే విధంగా రవాణా సౌకర్యాలు కూడా అవసరం. ఆర్ అండ్ బి డిపార్టుమెంట్‌కు కేటాయించిన నిధులు సంతృప్తికరంగా లేని కారణంగా మీరు గౌ.ముఖ్యమంత్రిగారితో చర్చించి, అధిక నిధులు విడుదల అయ్యేలా చేసుకుని, ఇప్పటి వరకు చేసిన పనులకు డబ్బులు కేటాయించి, సత్వరమే రోడ్ల మరమ్మతులు పరిపూర్తి అయ్యేలా చూడాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. పార్థసారథి (ఉయ్యూరు): అధ్యక్షా, ఈరోజు ఇరిగేషన్, ఎనర్జీ పద్దుల మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఇప్పుడే మా చీఫ్ విప్‌గారు వచ్చి 20 నిమిషాలు మాట్లాడాలని చెప్పారు. దాంతో మా బాడీ అంతా చల్లబడిపోయింది. కాబట్టి వేడి ఎక్కడానికే అయిదు నిమిషాలు పడుతుంది. ఎందుకంటే గత 16 రోజుల నుండి పద్దుల మీద మాట్లాడే అవకాశం వస్తుందని ఎదురుచూశాము. ఒకవైపు ఈ ప్రభుత్వం జలయజ్ఞం చేస్తుంటే, ప్రతిపక్షం వాళ్లు మాత్రం మురికి నీటిలో ఏ విధంగా క్రీడలు ఆడారో మనమంతా ఈ సభ ద్వారా చూశాము. ఆఖరకు ఆ మురికి నీటిలోనే మునిగిపోయారనుకోండి.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలోని 7.6 కోట్ల జనాభాకు సరైన సంక్షేమం రావాలంటే, అందులో దాదాపు 70 శాతం ఉన్న రైతాంగం యొక్క సమస్యలు తీర్చకపోతే ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచే అవకాశం లేదు. వ్యవసాయ రంగం తప్ప మరే ఏ రంగం కూడా ఈ రాష్ట్రంలో ఇంత పెద్ద జనాభకు సరైన అవకాశాలు కాని, ఉపాధి అవకాశాలు గాని కల్పించే అవకాశం లేదు. దానిని దృష్టిలో పెట్టుకుని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు వేల కోట్ల రూ.ల వ్యయంతో జలయజ్ఞం కార్యక్రమాన్ని తీసుకున్న విషయం మనకందరికీ తెలిసిందే. కాకపోతే గత పది సంవత్సరాల్లో ఈ రాష్ట్ర రైతాంగం చేసుకున్న దురదృష్టం ఏమిటంటే ప్రజల చేత ఎన్నుకోబడి, ప్రజల

సమస్యల పట్ల కొద్దోగొప్పో అవగాహన ఉన్న అన్నగారి ప్రభుత్వ హయాంలో ఫైనాన్స్ మినిస్టర్‌గా పనిచేసిన చంద్రబాబునాయుడి మైండ్ సెట్‌కు, ఆ తరువాత రాజకీయ క్రీడల ద్వారా ముఖ్యమంత్రి అయిన చంద్రబాబునాయుడి మైండ్ సెట్‌కు చాలా తేడా వచ్చింది. ఆయన ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలో ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు ఏమన్నారంటే --కృష్ణా బేసిన్ ప్రాంతంలోని నీటి వనరుల్ని సద్వినియోగం చేసుకుని, సత్వరంగా పూర్తి చేసి, గోదావరిలో ఉన్న అపారమైన నీటి వనరుల్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అట్లాగే ప్రభుత్వ నిధుల లభ్యతను దృష్టిలో ఉంచుకుని సేద్యపు నీటి ఫలితాల్ని సాధించుకోలేకపోవడం అవివేకమని చెప్పారు కూడా. మరి ఆ విధమైన మైండ్ సెట్ ఉన్న చంద్రబాబునాయుడుగారు తర్వాత తర్వాత ఆయనకు ఏ రోజు అయితే బిల్‌గ్లేట్, బిల్ క్లింటన్, టోనీ బ్లేయిర్‌లతో సావాసం కుదిరిందో ఆ రోజున ఈ రాష్ట్ర ప్రజల సమస్యల గురించి గాని, రైతాంగ సమస్యల గురించి గాని మరచిపోయి పూర్తిగా ఇరిగేషన్ ప్రాజక్టులను నిర్వీర్యం చేసిన విషయం మనకందరికీ తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో చూస్తే, 1993-94లో రూ.537 కోట్ల బడ్జెట్ శాంక్షన్ చేస్తే, ఖర్చు పెట్టింది రూ.825 కోట్లు, అంటే దాదాపు 60 శాతం కేటాయింపు కంటే ఎక్కువుగా ఖర్చు చేయడమయింది. అంటే కాంగ్రెస్ పార్టీకి ఇరిగేషన్ మీద, వ్యవసాయ రంగం మీద ఉన్న ఇంటరెస్టు ఏమిటో చూపించింది. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత 1995-96లో రూ.1240 కోట్లు బడ్జెట్ శాంక్షన్ చేసి, ఖర్చు పెట్టింది రూ. 652 కోట్లు, 2003-04 సంవత్సరంలో బడ్జెట్ లో రూ. 2226 కోట్లు శాంక్షన్ చేసి, రూ. 744 కోట్లు ఖర్చు పెట్టారు. దీని ద్వారా మనకు అర్థమయ్యేది ఏమిటంటే, ఈ రాష్ట్రంలో అపార జలవనరులు ఉన్నప్పటికీ కూడా గత పది సంవత్సరాలుగా పరిపాలన చేసిన తెలుగుదేశం పార్టీ రైతాంగాన్ని, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించి, ఇరిగేషన్ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఈ సభ ద్వారా మీకు తెలియచేసుకుంటున్నాను. మరి రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అవగానే ఈ రాష్ట్రంలో రైతులు పడుతున్న సమస్యల పట్ల పూర్తి అవగాహనతో, రైతుల భవిష్యత్తుకు బంగారుబాట వేయాలనే ఉద్దేశ్యంతో, పేద వారి కళ్లల్లో ఆనందాన్ని చూడాలనే ఉద్దేశ్యంతో అనేక వేల కోట్ల రూ.ల ఖర్చుతో జలయజ్ఞం కార్యక్రమాన్ని తీసుకున్నారు. అయితే కొంత మంది మిత్రులు విమర్శనాత్మకంగా మాట్లాడారు. పనులు కావడం లేదని, బడ్జెట్ సరిగా లేదని చెప్పి అన్నారు. ఈ ప్రభుత్వంలో ఇరిగేషన్‌కు సరైన న్యాయం జరగలేదని అంటే అది కేవలం విమర్శించడం కోసమే విమర్శించడం తప్పితే, వారు నిజంగా మన:సాక్షిగా మాట్లాడిన మాటలు కాదు. దేశంలో ఎక్కడా లేని విధంగా 2004-05లో రూ. 4221 కోట్లు అంటే అంతకు ముందు సంవత్సరం కంటే 100 శాతం అధికంగా బడ్జెట్ కేటాయింపులు కేటాయించడమయింది. 2005-06 సం.లో దాదాపు రూ.6350 కోట్లు అంటే 50 శాతం బడ్జెట్ కేటాయింపు పెంచుతూ నిధులివ్వడం జరిగింది. ఈ సంవత్సరం కూడా దాదాపు 11 వేల కోట్ల రూ.లను అంటే దేశంలోనే ఏ రాష్ట్రం కూడా ఒక్క ఇరిగేషన్ రంగానికే ఇంత పెద్ద మొత్తంలో కేటాయించిన దాఖలాలు లేవు. అంతకు ముందు చంద్రబాబునాయుడుగారు ఇంకా చాలా మంది చెపుతూ ఉండేవారు. ఈ రాష్ట్రంలో వరుసగా అనేక సంవత్సరాలు కరవు ఉండటం వల్ల, సరైన నీటి వనరులు లేకపోవడం వల్ల మేము ఏమి చేయలేకపోయామని.

గత నాలుగైదు సంవత్సరాలు కనుక చూస్తే, 1999లో దాదాపు 3400 టిఎంసిల గోదావరి జలాలు సముద్రంలోకి పోయాయి. అదే విధంగా 2000 సం.లో 3177.289, 2001 లో 2084, 2002లో 1733 టిఎంసిల గోదావరి జలాలు సముద్రంలోకి వృధాగా పోయాయి. ఆ నీటిని సద్వినియోగం చేసుకోని, తద్వారా ఈ రాష్ట్రాన్ని కరవు రక్కసి నుండి కాపాడాలనే ఆలోచన చేయకుండా గత ముఖ్యమంత్రి, ఏ విధంగా అయితే మొన్న సభను తప్పుదోవ పట్టించారో, అదే విధంగా ఈ రాష్ట్రం కరవుతో ఇబ్బందుల్లో ఉందని చెప్పి సెంట్రల్ నుండి బియ్యం తీసుకుని, ఆ బియ్యాన్ని బుక్కడం తప్ప ఈ రాష్ట్రాన్ని పూర్తిగా మోసం చేశారని చెప్పి సవినయంగా తెలియచేసుకుంటున్నాను.

అధ్యక్షా, తెలుగుదేశం వాళ్లు హైదరాబద్‌లో ఏదో నాలుగు లేన్ల రోడ్లు వేస్తేనో, లేకపోతే ఇంటర్నేషనల్ ఏయిర్ పోర్టు కడితేనో, లేకపోతే ఫైవ్ స్టార్ హోటళ్లు కడితేనో ఈ రాష్ట్రంలోకి విదేశీ పెట్టుబడులు వచ్చాయనే అపోహ కల్గించారు. నా దృష్టిలో అది నిజం కాదు. ఈ దేశంలో 100 కోట్ల జనాభాతో కూడిన మార్కెట్, ఈ రాష్ట్రంలో 8 కోట్ల జనాభాతో కూడిన మార్కెట్ ఉంది కాబట్టే

ఆ మార్కెట్‌ను capture చేసుకోవాలనే ఉద్దేశ్యంతోనే విదేశీ పెట్టుబడులు ఇక్కడకు వస్తున్నాయి తప్ప, వారు వేసిన నాలుగు లేన్ల రోడ్లు చూచి గాని, ఇంటర్నేషనల్ ఏయిర్ పోర్టు వల్ల కాదని మాత్రం మీకు మనవి చేస్తున్నాను. ఈ మార్కెట్‌లన్నింటిని ఏదో విధంగా పెంచాలంటే ఈ రాష్ట్రంలో గల 75 శాతం రైతాంగం యొక్క కొనుగోలు శక్తి పెంపొందకపోతే, విదేశీపెట్టుబడులు కూడా తిరిగి వెళ్లిపోయే పరిస్థితులుంటాయి. కాబట్టి రైతాంగాన్ని తప్పకుండా ఈ ప్రభుత్వం ఆదుకోవలసిన పరిస్థితి ఉంది. రైతాంగానికి కావలసిన నీటి వనరుల్ని ఏర్పాటు చేయవలసిన అవసరం కూడా ఉంది.

సా. 5.40

మీ ద్వారా మనవి చేసేది, మన రాష్ట్రంలో అపారమైన జలవనరులు ఉన్న విషయం మనకు తెలిసిందే. మన రాష్ట్రానికి దాదాపు 2764 టిఎమ్‌సి ఉంటే దాదాపు 700 టిఎమ్‌సి గోదావరి జలాలను వినియోగించుకోలేక పోవడం దురదృష్టకరం . అవి మనకు హక్కు ఉన్న నీళ్లు. ఇవి కాకుండా వరద నీళ్లు సముద్రంలోకి పోతున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుని ఈ రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకు రావలసిన అవసరం ఉంది. మన గౌరవ ముఖ్యమంత్రి గారు, ఇరిగేషన్ మంత్రి లక్ష్మయ్య గారలు అభినందనీయులు . ఈ రాష్ట్ర సమస్యలను అవగాహన చేసుకుని తెలంగాణా ప్రాంతంలో దాదాపు 34.78 లక్షల ఎకరాలను సాగులోకి తేవడానికి దాదాపు 12 మేజర్ ప్రాజెక్టులను, 21 మైనర్ ప్రాజెక్టులను రూ.27,089 కోట్లతో ఈ ప్రాజెక్టులను టేకప్ చేసిన విషయం తెలిసిందే. ఆంధ్ర ప్రాంతంలో 17.25 లక్షల ఎకరాలను స్థిరీకరించడానికి 24.37 లక్షల ఎకరాలకు అడిషనల్ ఇరిగేషన్ ఫెసిలిటీస్ క్రియేట్ చేయడానికి, దాదాపు రూ. 17,894 కోట్లతో, రాయలసీమలో రూ.9,649 కోట్లతో అనేక ప్రాజెక్టులను తీసుకురావడం మనం విన్నదే.

ఒకసారి ఆలోచిస్తే బయట ఎవరైనా ఇది సాధ్యమా అని అనుమానించే పరిస్థితిలో మన ముఖ్యమంత్రి గారు ఈ ప్రాజెక్టులను తీసుకుని అకుంఠిత దీక్షతో పూర్తి చేయడానికి కృషి చేస్తున్న విషయం మనకు తెలిసిందే. బడ్జెట్ ప్రాజెక్టు వైజ్ శాంక్షన్ చేస్తే చాలా మంది మిత్రులు చాలా శాంక్షను చేశారు గానీ ఖర్చు పెట్టడం లేదని అంటున్నారు. ప్రతి ప్రాజెక్టుకి టీతింగ్ ప్రాబ్లెమ్సు ఉంటాయి. వాటివల్ల కొన్ని ప్రాజెక్టులకు ఎక్కువ ఖర్చు పెట్టలేకపోతున్నారు. ముఖ్యంగా పులిచింతలపై కృష్ణా డెల్టా వారు చాలా ఆశ పెట్టుకున్నారు. పోయిన సంవత్సరం రూ. 150 కోట్లు శాంక్షన్ చేశారు గానీ తెలుగుదేశం పార్టీ వాళ్లు అడ్డంకులు కలుగజేసినందువల్ల కేవలం రూ. 27.35 కోట్లు మాత్రమే ఖర్చు చేయగలిగారు. తప్పకుండా లాస్ అయిన అమౌంటు , టైం ఈ సంవత్సరం ఖర్చు చేసి ఆ ప్రాజెక్టును రెండు సంవత్సరాల టార్గెట్ ప్రకారం కంప్లీట్ చేయవలసిందిగా మినిష్టరు గారిని కోరుతున్నాను.

అలాగే, ఇందిరా సాగర్‌కి అనేక అడ్డంకులు వస్తున్నాయి. కమ్యూనిస్టు సోదరులు ప్రాజెక్టులు కావాలని అంటున్నారు తప్ప కడుతూ వుంటే ఏదో ఒక కారణంతో ఆపాలని చూస్తున్నారు. ఇది న్యాయం కాదు. ఈ ప్రాజెక్టులు అయితే గాని మన రాష్ట్రానికి భవిష్యత్తు లేదు. ఏమైనా సమస్యలు ఉంటే చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవాలే తప్ప సెంటిమెంట్లును ఎగదోసి, వాటి ద్వారా ఈ ప్రాజెక్టులను ఆపాలని ప్రయత్నం చేయడం అమానుషం.

గోదావరిలో 100 శాతం నీటిని పంపింగ్ ద్వారా తీసుకురావడం కష్టం కనుక, ఏటూరునాగారం వద్ద ఒక రిజర్వాయరు, పోలవరం వద్ద ఒక రిజర్వాయరును ఏర్పాటు చేసుకుంటే దానిలో స్టోరింగ్ కెపాసిటీ ఉంటుంది కాబట్టి ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. అలాగే అనేక లిఫ్ట్ ఇరిగేషను ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోంది. ఎక్కువగా తెలంగాణా ప్రాంతంలో గోదావరి నీటిమట్టం భూమికి ఉన్న డిఫరెన్సు మూలంగా తెలంగాణాలో ఎక్కువ లిఫ్టులు ఉన్నాయి. ఆంధ్రలో పోలవరం లిఫ్ట్ చేస్తున్నారు. వాటన్నిటికీ రాష్ట్రంలో దాదాపు 600 నుంచి 700 మెగావాట్ల పవర్ అవసరం అవుతుంది. ఈ పవర్ ప్రస్తుతం మన రాష్ట్రంలో దాదాపు 11000 ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ ఉన్నప్పటికీ 80 శాతం కెపాసిటీ ద్వారా కేవలం 8000 మెగావాట్లు మాత్రమే

అందుబాటులో ఉంది. ఈ సంవత్సరం ఫిబ్రవరి 17న చరిత్రలో ఎన్నడూ లేనంత మాక్జిమం డిమాండు 8217 మెగావాట్లు అవసరం అయింది. దీనిని దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రాజెక్ట్సు సక్సెస్ కావాలంటే, అడిషనల్ పవర్ జనరేషన్‌కు ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉంది. లేకపోతే ఈ ప్రాజెక్టులు అయిపోయాక ఉన్న పవర్‌ని వాడితే డొమెస్టిక్ , అగ్రికల్చర్, ఇండస్ట్రీస్ కు పవర్ షార్టేజ్ అయ్యే పరిస్థితి ఉంది. అప్పుడు బలవంతంగా ఇతర రాష్ట్రాల నుంచి ఎక్కువ రేటుకు పవర్‌ను కొనుక్కోవలసిన అవసరం వస్తుంది. కాబట్టి దీనిని దృష్టిలో ఉంచుకుని లిఫ్ట్ ఇరిగేషన్ పవర్‌కి కావలసిన జనరేషన్ యూనిట్సును ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇకపోతే ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం రాష్ట్రంలో 3 ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసి, ఎటువంటి తారతమ్యాలు లేకుండా ఉన్న నీటిని వృధాగా సముద్రంలోకి పోకుండా సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధికి ప్రాజెక్టులును చేపడుతున్న విషయం మనకు తెలిసిందే. కాకపోతే ఈ ప్రాజెక్టుల కొరకు ముఖ్యమంత్రి గారు చేస్తున్న ప్రయత్నాలకు సహకరించకుండా ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టి, రాజకీయాలు చేస్తు న్న విషయం అమానుషం. అందరకూ తెలిసిందే, అవకాశం ఉన్న మేరకు అభివృద్ధి చేస్తు న్న విషయం. దీనిని దృష్టిలో ఉం చుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణా ప్రాజెక్టులకు ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. దాదాపు 70 శాతం బడ్జెటును తెలంగాణా ప్రాజెక్టులకు ఖర్చు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులు వస్తే ఈ సోకాల్డ్ తెలంగాణా వాదులు తెలంగాణా ప్రజలు తమని ఎక్కడ మరిచిపోతారోననే భయంతో ప్రతిదానికి తెలంగాణా వాదాన్ని అంటగట్టి, రాష్ట్ర ప్రభుత్వం మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించకుండా, లేనిపోని అపోహలను దురభిమానాలను రెచ్చగొట్టడం బాధాకరం. గత ఎన్నికలలో తెలంగాణా, ఆంధ్ర అనే తారతమ్యం లేకుండా కలిసి పోటీ చేసి, కాంగ్రెసు, టిఆర్ఎస్ నాయకత్వాలలో ప్రభుత్వాన్ని స్థాపించాము. ఈ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులను ప్రాంతీయ దురభిమానంతో రెచ్చగొట్టడం అమానుషం. తెలంగాణా ప్రాజెక్టులకు దాదాపు రూ.17,874 కోట్లు ఖర్చు పెట్టి ఇప్పటికే అగ్రిమెంటు కుదుర్చుకున్నారు. ఆంధ్ర, రాయలసీమ రెండిటికీ కలిపి కేవలం రూ.11,748 కోట్లు మాత్రమే ఇప్పటి వరకూ అగ్రిమెంటు కుదుర్చుకున్నారు. ఆంధ్ర వాళ్లు ఏదో మోసం చేశారని, తెలంగాణా వారికి అన్యాయం జరిగిందని చెప్పడం అమానుషం. చాలా తప్పు అని మనవి చేస్తున్నాను.

ఒకవేళ ఇరిగేషన్ పరంగా చూస్తే ఆంధ్ర ప్రాంతం కొంత మేరకు అభివృద్ధి చెందినప్పటికీ ఇతర రంగాలలో పూర్తిగా వెనకబడి ఉంది. నదులన్నీ సముద్రంలో కలవాలి కాబట్టి ఆంధ్రలో కొన్ని వ్యవసాయ కాలువలు ఏర్పడి ఉంటే ఉండవచ్చును గాని, పారిశ్రామికంగా గాని, ఇతరత్రా విషయాలలో గాని ఆంధ్ర ప్రాంతం అభివృద్ధి చెందలేదని మనవి చేస్తున్నాను. ఇరిగేషను ప్రాజెక్టులు తీసుకుంటే తెలంగాణా ప్రాంతంలోనే ఎక్కువ ఉన్నాయి. అయినప్పటికీ ఆంధ్ర ప్రాంతం వారు బాధ పడటం లేదు. డెల్టా మోడర్నయిజేషను ప్రాజెక్టుని రూ.600 కోట్లతో ప్రభుత్వానికి ఎన్నడో సమర్పించినప్పటికీ గత 2 సంవత్సరాలలో ఒక్క రూపాయి కూడా ఈ ప్రాజెక్టుకి శాంక్షను చేయలేదు. అయినప్పటికీ మేము బాధ పడటం లేదు. ముఖ్యమంత్రి గారు ఈ సంవత్సరం కాకపోతే వచ్చే సంవత్సరం ఇస్తారని, న్యాయం చేస్తారని ఆశాభావంతో ప్రగాఢ విశ్వాసంతో ఉన్నారే గాని, ప్రాంతీయ దురభిమానంతో రెచ్చగొట్టడం లేదు. ఒక్క విషయం అర్థం చేసుకోవాలి. మీకు వరదలు వస్తే ఆంధ్ర ప్రాంతం మునిగిపోతుంది. వర్షాలు పడకపోతే సముద్రంలోనికి నీరు చొచ్చుకుపోయి, భూములు బీడువారిపోతాయని మీకు తెలుసు. మీరు దీనిని దృష్టిలో ఉంచుకుని, ఆంధ్ర ప్రాంతం వారు మోసం చేశారని, తెలంగాణాకు అన్యాయం జరిగిందని చెప్పడం అమానుషం.

అధ్యక్షా, ఇరిగేషను పరంగా చూస్తే, రాష్ట్రంలో అసలు అన్యాయానికి గురైంది రాయలసీమ ప్రాంతం వారు. కేవలం 18 శాతం భూములకు మాత్రమే ఇరిగేషను సదుపాయాలు ఉన్నాయి రాయలసీమలో. వాళ్లు ఏమీ మాట్లాడటం లేదు. దాదాపు 30 నుంచి 40 శాతం ఇరిగేషను సౌకర్యాలు ఉన్న తెలంగాణా వారు బాధ పడుతున్నారు. ఇప్పటికైనా సరే ముఖ్యమంత్రి గారికి

సహకరించి, రాష్ట్రంలో తలపెట్టిన జలయజ్ఞం అప్రతిహతంగా కొనసాగించడానికి సహకరించే విధంగా , పూర్తి కావడానికి సహకరించవలసిన అవసరం ఉంది.

సా . 5 . 50

తెలంగాణాలో మీకు ప్రాజెక్టులు వస్తే మాకు బాధ లేదు . సోదర, సోదరీమణులు లాభపడతారని సంతోషిస్తాము . మాకు ఈ సంవత్సరం కాకపోతే వచ్చే సంవత్సరం అవుతాయి. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారి మీద ప్రగాఢ విశ్వాసం ఉంది . మా దగ్గర ప్రాజెక్టులు టేకప్ చేస్తారని నమ్ముతున్నాము . అంతే కాకుండా తెలంగాణాతో సహా ఈ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలని మేము అనుకుంటున్నాము . ప్రాజెక్టులు కట్టడం వలన రైతులకు లాభం కలుగుతుంది . లక్షలాది ఎకరాలలో ఈ రోజుకు కూడా బోరుబావుల మీద చాలామంది రైతులు మోటార్లు ఆయిల్ ఇంజరుల మీద వ్యవసాయం చేస్తున్నారు . మీకు తెలుసు . ఒక ఎకరానికి రు . 15 వందల నుండి రు . 2 వేల వరకు బోరు బావుల మీద వ్యవసాయం చేస్తే ఖర్చువుతుంది . లాభం వచ్చినా రాకపోయినా రైతు సోదరుల వృత్తి అది . వారు వేరే వృత్తి చేయలేరు . ఈ విధంగా కరంటుకు, ఆయిల్‌కు ఖర్చుచేసినపుడు, ప్రాజెక్టులు వస్తే ఎకరానికి కేవలం రు . 100 తో ఇరిగేషన్ జరిగే అవకాశం ఉంది కాబట్టి దీనిని ప్రతి ఒక్కరూ ఆహ్వానించాలి . ఈ రాష్ట్రంలో ఎప్పటినుండో చిన్న చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చాలా వున్నాయి . కృష్ణాజిల్లాలో కూడా వున్నాయి . గత ప్రభుత్వం నిర్వాకం పూడికలు పూర్తి సామర్థ్యంతో చేయకపోవడం వలన అలాగే మూల పడడం జరిగింది . దయచేసి ఇరిగేషన్ మంత్రిగారు వీటిని దృష్టిలో పెట్టుకుని మరమ్మతులకు, పూర్తి సామర్థ్యంతో పనిచేసే విధంగా బడ్జెట్‌లో శాంక్షన్ చేయాలని తమరిద్వారా కోరుతున్నాను . పూర్వకాలంలో భవిష్యత్తు గురించి దాదాపు 70, 80 వేల చెరువులు ఈ రాష్ట్రంలో ఏర్పాటుచేశారు . మా నియోజకవర్గంలోని కొన్ని చెరువుల దగ్గరకు వెళ్లినపుడు వాటిని పూడ్చడానికి ఫండ్స్ కావాలని అడుగుతున్నారు . పూడ్చడం ఏమిటి అని అడిగితే, గతంలో పనికి ఆహారం పథకంలో ఇష్టం వచ్చినట్లు త్రవ్వారు, అందువలన ఇసుక బయటపడి వర్షం కాదుగదా, కాలువల ద్వారా నీళ్లు పెట్టినా నిలబడకుండా భూమిలోకి ఇంకే పరిస్థితి ఉందని చెబుతున్నారు . ఇటువంటి చెరువులను దృష్టిలో పెట్టుకుని ఇరిగేషన్ మినిస్టరుగారు చెరువుల మరమ్మతుకు గట్టు బలపరచడం కోసం సరైన బడ్జెట్ శాంక్షన్ చేయాలని తమద్వారా కోరుతున్నాను . కృష్ణాడెల్టా విషయానికి వస్తే డెల్టా కాలువలు బ్రిటిష్‌కాలంలో చేశారు . అప్పటినుండి సరిపడ బడ్జెట్ శాంక్షన్ చేయకపోవడం వలన ఉండాల్సిన డైమన్షన్‌లో లేకుండా, బ్రీచెస్ ఏర్పడి నీరు వృధాగా పోతున్నది . డెల్టా అభివృద్ధి కోసం గవర్నమెంట్ దగ్గర ఇప్పటికే దాదాపు రు . 600 కోట్లతో డెల్టా మోడరనైజేషన్ స్కీం ప్రాజెక్టు మన గవర్నమెంట్ దగ్గర వున్నది . దీంట్లో బాధాకరమైన విషయం ఏమిటంటే డెల్టా మోడరనైజేషన్ ప్రాజెక్టు తీసుకోవడం ద్వారా దాదాపు 20 టిఎంసిల కృష్ణా వాటర్ సేవ్ అవుతుంది కాబట్టి దానితో బీమా ప్రాజెక్టు ప్లాన్ చేశారు . ఆ పనులు ప్రారంభించారు కానీ ఈ ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కూడా ఇప్పటివరకు కేటాయించలేదు . బీమా ప్రాజెక్టు కట్టి నీటి సేవింగ్స్ ఏమీ లేకపోతే, కృష్ణా డెల్టా టెయిల్ ఎండ్ రైతులు ఇబ్బంది పడే పరిస్థితి ఉంది కాబట్టి వెంటనే ఈ డెల్టా మోడరనైజేషన్ ప్రాజెక్టు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను . మొన్నవచ్చిన సైక్లోన్‌కు గౌరవ ముఖ్యమంత్రిగారు కృష్ణాజిల్లా వచ్చినపుడు లెఫ్ట్, రైట్ బ్యాంక్స్‌ను పటిష్టపరచడానికి రు 80 కోట్లుతో కరకట్టలను బలపరుస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు . దాని గురించి కూడా బడ్జెట్‌లో ఒక్క రూపాయి కేటాయించిన పరిస్థితి లేదు . తమరిద్వారా కోరేది అక్కడ సైక్లోన్ వచ్చినపుడు చుట్టుప్రక్కల ప్రాంతాల గ్రామాల వారు భయభ్రాంతులవుతున్నారు . ఈ కరకట్టలు తెగి కృష్ణానది గ్రామాల మీద పడితే పూర్తిగా కొట్టుకుని పోయే పరిస్థితి

కూడా ఉంది . మీకు గుర్తు ఉండి ఉంటుంది . 1998,1999 లో సైక్లోన్ వచ్చినపుడు డా . రాజశేఖర రెడ్డిగారు ఇతర కాంగ్రెస్ నాయకులు లాంచ్‌లో వస్తే ఎక్కడ కొట్టుకుని పోతుందో అని అర్థంకాని పరిస్థితిలో భయపడిన సందర్భం ఉంది . కాబట్టి కరకట్టలను బలపరచాలి . ఇది కృష్ణానది ఇది ఆనకట్టగా కాకుండా అవనిగడ్డ నుండి విజయవాడ వరకు ట్రాన్స్‌పోర్ట్‌కు అవకాశం ఉంటుంది కాబట్టి ఈ కార్యక్రమం వెంటనే టేకప్ చేయాలని తమరిద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను . ఇంతకుముందే సభ్యులు సభదృష్టికి తెచ్చారు . ప్రకాశం బ్యారేజ్ నుండి కృష్ణానది సముద్రంలో కలిసేవరకు ఎటువంటి స్ట్రక్చర్ లేకపోవడం వలన రెండు మూడు రోజులు గట్టివాన పడితే నీరు వృధాగా సముద్రంలో కి పోతున్నది . 2002-2003 లో కరువు వున్న పరిస్థితిలో కూడా ప్రకాశం బ్యారేజ్ క్రింద 16 .4 టిఎంసి సముద్రంలో కలిసింది . దీనిని దృష్టిలో పెట్టుకుని చెక్‌డ్యాం ఏర్పాటుచేస్తే చుట్టుప్రక్కల లంకలకు, ఇతర గ్రామాలకు గ్రౌండ్ వాటర్ పెరగడమే కాకుండా 1, 2 టిఎంసిలు సేవ్ కావడానికి అవకాశం ఉంది కాబట్టి, ఎస్ . ఇ, ఇరిగేషన్, విజయవాడ దీనిని సర్వే చేసి ఉన్నారు . దీనిని టేకప్ చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

అధ్యక్షా, మంత్రిగారికి తమద్వారా చెప్పేది ఏమిటంటే, ఇపిసి ఇపిసి కంట్రాక్టుల ద్వారా రాష్ట్రప్రభుత్వం అనేక ప్రాజెక్టులు టేకప్ చేసింది . ఇపిసి కంట్రాక్టులు కంట్రాక్టరు మొట్టమొదట ఏ క్వాంటిటీ వర్క్‌చేస్తారో ఏ విధమైన వర్క్ చేస్తారో ఆ డీటెయిల్స్ డిజైన్‌లో పొందుపరుస్తారు . దాని ఆధారంగా టెండరు క్వోట్ చేసే పరిస్థితి ఉంది . ప్రభుత్వం రాష్ట్రప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇపిసి ద్వారా ఫైనలైజ్ అయిన కంట్రాక్టు టెండరు ఐపోయిన తరువాత క్వాంటిటీ తగ్గించే అవకాశం ఉండదు . క్వాంటటీ తగ్గించితే వాల్యుయేషన్ తగ్గుతుంది . ఇపిసి ద్వారా రాష్ట్రప్రభుత్వానికి లాభం ఏమిటంటే టెండరులో ఇచ్చిన డిజైన్ పెరగకుండా ఉండడం లాభం కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకుని ఇపిసి ద్వారా ఎక్కువలాభం కలిగేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . తమద్వారా ప్రజలకు తెలియజేసేది గత ప్రభుత్వం చేసిన నీరుమీరు, ఇంకుడుగుంటలు ఏమయిందో అర్థం కాదు . ఇంకుడుగుంటలలో నీరు ఇంకి పోయిందో, గుంటలు ఇంకిపోయాయో అర్థం కాని పరిస్థితి . రు 4, 5వేల కోట్లు ఈ ప్రాజెక్టుల ద్వారా ఖర్చుచేస్తే ఏ గ్రామానికి వెళ్లినా గుంటలు లేవు, నీరు లేదు, నీరు మీరు ప్రాజెక్టు ఏదీ కనిపించడంలేదు . ఏ మిత్రుడైనా సరే ఏ జిల్లాకు తీసుకునివె ళ్లి చూచినా, రు 3 , 4 వేల కోట్ల ఆస్థి ఈ రాష్ట్రప్రభుత్వానికి నష్టం కలుగజేశారు . కానీ 5 సంవత్సరాల తరువాత ఈ రాష్ట్రప్రభుత్వం వేల కోట్ల విలువ చేసే ఆధునిక దేవాలయాలు ప్రాజెక్టుల రూపంగా చేకూర్తున్నారని తమరిద్వారా రాష్ట్రప్రజానీకానికి తెలియజేస్తున్నాను .

పవర్ సెక్టారు విషయానికి వస్తే రాష్ట్రంలో ప్రతి ఒక్కరు కూడా మనం అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రిగారు రైతులకు ఉచితకరంటు ఏ విధంగా ఇస్తారు అనే అనుమానం ఉన్న సంగతి మీకు తెలుసు . అయినా అప్రతిహతంగా రాష్ట్ర పేద పైతాంగానికి ఉచిత కరంటు ఇచ్చిన విషయం అందరికీ తెలుసు . ట్రాన్స్‌కో వారు వేల కోట్లు ఆర్థిక ఇబ్బంది లో ఉన్నారు . అయినా ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి దీనిని టేకప్ చేసింది . అయినా కూడా ఈ దేశంలో మన విద్యుత్ సంస్థలు నెంబర్ వన్‌గా ఉందంటే రాష్ట్రప్రభుత్వం విద్యుత్ శాఖను నిర్వహిస్తున్న తీరే నిదర్శనం అని మనవిచేస్తున్నాను . ప్రైవేటు పవర్ ప్రాజెక్టులకు సంబంధించి మీకు తెలుసు . కృష్ణాజిల్లాలో కమ్మవారు, కాపువారు రాజకీయంగా బలవంతులు . మాకు ఇక్కడ టికెట్ కావాలంటే ఏమిచేయాలో అర్థం కాదు . ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లి సార్, నేను బిసిని, బిసిలకు తగు న్యాయం చేయండి టికెట్ ఇవ్వండి అని బ్రతిమిలాడేవాడిని . ఎలక్షన్స్ అయినా కూడా బిసి అనడం అలవాటు అయింది . దివాకర రెడ్డిగారు, ప్రతాప రెడ్డిగారు, మీ లాంటివారు బెదిరించితే మానివేశాను . కానీ టిడిపివారు అధికారంలో ఉన్నపుడు ప్రతి ప్రాజెక్టు మీద ఇంత పర్సంటేజ్ ఉంటుందనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రాజెక్టుకు అవినీతి అంటగట్టి రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులను అడ్డుకునే విధంగా వారు ఉన్నారు . వారు అధికారంలో ఉన్నపుడు వారు తీసుకున్న ప్రైవేటు ప్రాజెక్టులు ఒకసారి చూస్తే మన ఆర్‌టిపిపి రు . 3 . 55 కోట్లు పర్ ఎండి ప్రాజెక్టు .

మన పక్కన రాయచూర్ థర్మల్ స్టేషన్ రు 1 . 5 కోట్ల ప్రాజెక్టు . ఎన్‌టిపిసి సింహాచలం ప్రాజెక్టు రు . 4 కోట్లు . దాదాపు రు 5 . 50 కోట్లు పర్ ఎంపి ఆ రాష్ట్రప్రభుత్వం ఇచ్చి రాష్ట్రప్రజలను నిత్యం జలగల్లాగా రక్తం పీల్చుకునే అవకాశం గత ప్రభుత్వం ఇచ్చి ఈ రాష్ట్రానికి దారుణమైన అన్యాయం చేసిందని మీద్వారా ప్రజలదృష్టికి తెస్తున్నాను . సా.6.00

అంతే కాదు, టెండర్స్ గురించి, 16 రోజులు టెండర్ అవినీతి అంటూ ఏమేమో అన్నారు. 16, 17 ఏదో రకరకాలుగా చెప్పారు. వీరు చేసిన నిర్వాకం ప్రైవేట్ ప్రాజెక్ట్ నెలకొల్పడానికి కడప, తిరుపతి, హైదరాబాద్, నల్గొండలలో ప్రాజెక్ట్స్ పెట్టుకొని టెండర్స్ పిలిచి అక్కడ టెండర్స్ పెట్టకుండా గ్యాస్ ఎక్కడ దొరుకుతుందో పూర్తిగా విజ్జేశ్వరంలో అన్నింటికి అనుమతి ఇచ్చారు. అక్కడ ఏ.పి గ్యాస్ పవర్ కార్పొరేషన్‌లో రు.3.2 కోట్లతో స్థాపిస్తున్నామంటే, వారికి ఇవ్వకుండా ప్రైవేట్ ప్రాజెక్టులకు ఇచ్చి ఈ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసింది తెలుగుదేశం ప్రభుత్వంఅని తమ ద్వారా మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారికి, మన రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు విద్యుచ్ఛక్తి శాఖామాత్యులను కోరేదేమంటే, ఆర్థిక మంది లేరు, వారి క్వాలిఫికేషన్ ఏమిటో నాకు తెలియదు. ఈ రాష్ట్రంలో ఏ చార్టెడ్ అకౌంటెంట్‌కానీ, ఫైనాన్షియల్ అకౌంటెంట్‌కానీ , ఫైనాన్షియల్ కన్సల్టెంట్‌కానీ , ఏ ఎకనమిస్ట్‌కానీ, మన రోశయ్య గారికి సాటిరారు. వారి ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ ఆ విధంగా ఉం టుంది. వారి నాయకత్వంలో ఈ ఆంధ్ర ప్రభుత్వం తీసుకున్న వేలాది కోట్ల రూపాయల మీద వడ్డీ స్వీప్ చేసి గతంలో బ్యాంకులుకానీ, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కానీ అధిక వడ్డీకి రాష్ట్రాలకు ప్రైవేట్‌వారికి అప్పులు ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ రేటులో 16 శాతం నుండి దాదాపు 5, 4 శాతానికి పడిపోయాయి. దానిని ఆధారంగా తీసుకొని మన రాష్ట్ర ఆర్థిక మంత్రి వడ్డీ రేటు స్వీప్ చేసి వేలాది కోట్ల రూపాయలు ఈ రాష్ట్రానికి ఆదా అయ్యేటట్లు తగు నిర్ణయం తీసుకొన్న విషయం అందరికి తెలుసు. ఈ ప్రైవేట్ పవర్ ప్రాజెక్ట్స్ వారికి మాత్రం ప్రాజెక్ట్స్ ఇచ్చినప్పుడు 16 శాతం వడ్డీతో వారికి ఫిక్స్‌డ్ ఛార్జీలు కోడ్ చేశారు. ప్రతీ పవర్ ప్రాజెక్ట్ ప్రొడ్యూజర్ ఈ రోజు ఆ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ నుండి వేరే ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి వెళ్లి 16 శాతం రేటుని 7,6 శాతానికి లోన్స్ అన్నీ మార్చుకొన్న విషయం వాస్తవం అవునా, కాదాఅని ఈ సభను కోరుతున్నాను. 16 శాతం నుండి ఐదున్నర శాతానికి తగ్గినప్పుడు దాని ద్వారా వచ్చే వందల వేలాది కోట్లు ఈ ప్రజలకు చెందాలితప్ప వేరే ప్రాజెక్టులకు చెందవలసిన అవసరం లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వ విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు దాని మీద తగు నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. లోకల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఆల్‌రెడి అగ్రిమెంట్ ఎంటర్ అయ్యాము. ఏమీ చేయలేమనే పరిస్థితి ఉంది. ఒకవేళ అదే పరిస్థితి ఉంటే శాసనసభ, పార్లమెంట్‌ని మించి ఈ దేశంలో, రాష్ట్రంలో ఉన్నతమైన బాడీ ఏదీ లేదు. అవసరమయితే, పార్లమెంట్, అసెంబ్లీలో అయినా చట్టం చేసయినా ఆ వడ్డీ రేటు తగ్గించారో దానిని రాష్ట్ర ప్రజలకు అందేటట్లు చేయవలసిన అవసరం ఉంది, లేకపోతే , రిజర్వ్‌బ్యాంక్ సెంట్రల్ గవర్నమెంట్ ఆధీనంలో ఉంటుంది కాబట్టి ప్రైవేట్ ప్రాజెక్ట్స్‌కి ఇచ్చే వడ్డీని తగ్గించుకోకుండా దాని ద్వారా రిజర్వ్‌బ్యాంక్‌కి వచ్చే ఆదాయం ఈ రాష్ట్రానికి ఇస్తే ఈ జలయజ్ఞంకి వాడుకునే అవకాశం ఉందని తమరి ద్వారా ఆర్థిక శాఖా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రాష్ట్రంలో దాదాపు 25 లక్షల పంపుసెట్లు ఉన్నాయి. వాటన్నింటికి కెపాసిటర్స్ బిగించుకోమని దానికి టైమ్ లిమిట్ ఫిక్స్ చేసిన విషయం అందరికి తెలుసు. ఈ రాష్ట్రంలో 25 లక్షల కెపాసిటర్స్ తయారుచేసే కెపాసిటి గల ఫ్యాక్టరీలు ఉన్నాయో లేదో ఒక్కసారి చూడవలసిన అవసరం ఉంది. ఈ పరిస్థితిలో కెపాసిటర్స్ కొనే మాట పోయే అవకాశం ఉంది. దాని మీద సరైన చర్య తీసుకొని రైతులకు క్వాలిటి కెపాసిటర్స్ అందేటట్లు చూడవలసిన బాధ్యత ఉందని దాని మీద విద్యుచ్ఛక్తి శాఖా మాత్యులు దృష్టి సారించాలని కోరుతున్నాను. కెపాసిటర్స్ బిగించి రైతుల వద్ద విద్యుత్ ఆదా చేయాలని ఆలోచిస్తున్నాము. అదే స్వాగతించవలసిన విషయం. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న డిస్ట్రిబ్యూషన్ సిస్టం పూర్తిగా నిర్వీర్యమయి అనేక మెగావాట్ల విద్యుత్ వృధాగా పోతుంది. ఆ ఫీడర్స్ అన్నీ తీసుకొని జంపర్స్ కానివ్వండి, ట్రాన్స్‌ఫార్మర్స్ దగ్గర మనం అనునిత్యం చూస్తూ ఉంటాము. ఎప్పుడు నీలి మంట మండుతూనే ఉంటుంది. చిన్న గాలి వస్తే వైర్లు పోయి నిప్పు రవ్వలు రాలే పరిస్థితి ఉంది ఇవన్నీ కూడా పవర్ లాసెస్‌కి పూర్తిగా రీహ్యాబిలిటేషన్ చేసి అన్ని రిపేర్లు చేయవలసిన అవసరం ఉంది దాని మీద దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. విద్యుత్ శాఖాధికారిని అడిగితే మేము హెచ్.వి.డి.ఎస్., సిస్టం ఇంట్రడ్యూస్ చేస్తున్నాము. దాని ద్వారా ఈ సమస్యలు పోతున్నాయంటారు. హెచ్‌విడిఎస్ సిస్టం చాలా ఖర్చుతో కూడుకొన్న ప్రాజెక్ట్. రాష్ట్రం మొత్తానికి ఆ స్కీమ్ చేయాలంటే చాలా ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి కాబట్టి దాని

లోపల అది తక్కువ ఖర్చుతో చేసే అవకాశం ఉంది కాబట్టి ంతప్పకుండా విద్యుత్‌శాఖా మాత్యులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. రైతులకి, కన్స్యూమర్స్‌కి కేవలం కరెంటు ఇచ్చి వారి దగ్గర డబ్బులు కలెక్ట్ చేయడం కాదు. మనం కొన్ని సర్వీసెస్ ఇవ్వవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం, ఏ.పి ట్రాన్స్‌కో, డిస్‌కామ్స్ మీద ఉంది ఈ డిస్‌కామ్స్‌లో లైన్‌మెన్ ఉళ్లో పని చేసే విద్యుత్‌శాఖ సిబ్బంది అసలు లేరు. దాదాపు 50 శాతం తక్కువ ఉన్నారు. ఏ రైతుకు ఫ్యూజ్ పోయినా , ట్రాన్స్‌ఫార్మర్స్ దగ్గర ఏ ఇబ్బంది వచ్చినా, ఎక్స్‌పీరియన్స్‌లేని వారిని క్వాలిఫై లేని హిరిని తీసుకువెళ్లి అప్పటికప్పుడు తూతూ మంత్రం క్రింద పనులు చేస్తున్నారు. తప్పకుండా ప్రతీ గ్రామంలో ఉండవలసిన లేబర్ స్ట్రెంగ్త్‌ని వర్క్ ఫోర్స్‌ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. దానిని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. విజయవాడ ఆపరేషన్ సర్కిల్ స్వాతంత్ర్యం రాకముందు అంటే 1944లో ఏర్పడింది. దాని పరిధిలో ఇచ్ఛాపురం నుండి తడ వరకూ అన్ని ఏరియాలు విజయవాడ ఆపరేషన్ సర్కిల్‌కి వచ్చినా, భౌగోళికంగా చూస్తే రాష్ట్రం మధ్యలో విజయవాడ సర్కిల్ ఉంది. విజయవాడ నుండి కనెక్ట్ చేసే రోడ్లు అని ఫెసిలిటీస్ ఉన్నాయి. దురదృష్టవశాత్తు ఈ రిఫార్మ్స్ చేసేప్పుడు ఈ రాష్ట్రంలో రిపోర్ట్ ఇచ్చినప్పుడు 5 డిస్‌కామ్స్ ఏర్పాటు చేయమంటే, దురదృష్టవశాత్తు రామారావుగారు కృష్ణా జిల్లాలో పుట్టారనే దుర్ధతో చంద్రబాబునాయుడుగారు అప్పుడు చేయలేదేమో. కృష్ణా జిల్లాలో డిస్‌కామ్స్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది కన్స్యూమర్స్‌కి విజయవాడ, ఖమ్మం, తిరుపతి వరకూ వెళ్లాలంటే ఆ పరిస్థితులు ఉన్నాయి. మంచి సౌకర్యాల గురించి కన్స్యూమర్ ఫెసిలిటీస్ దృష్టిలో పెట్టుకొని విజయవాడలో సెంటర్‌ని ఏర్పాటు చేసుకొని డిస్‌కామ్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఏ.పి ట్రాన్స్‌కో వారు ట్రాన్స్‌మిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ చేసేప్పుడు అనేక పంట పొలాల నుండి వెళతారు. వారిని చట్టప్రకారంగా ఆపే అధికారం ఎవరికీ లేదు. పంట నష్టానికి ఏదైనా కొబ్బరిచెట్లు కొట్టినా, కొంత కాంపెన్‌సేషన్ పే చేయవలసిన అవసరం ఉంది. ఈ ట్రాన్స్‌కో వారికి ఒక రూల్ పద్ధతి లేకుండా, ఒక జిల్లాలో ఒక రేటు, ఇంకో జిల్లాలో ఒక రేటు చొప్పున సరైన కాంపెన్‌సేషన్ లేకుండా ఇష్టం వచ్చినట్లు పాలసీ లేకుండా రైతులకు అన్యాయం చేసే పరిస్థితి ఉంది. విద్యుత్ శాఖామాత్యులు దీనిని దృష్టిలో పెట్టుకొని ట్రాన్స్‌మిషన్ ఏర్పాట్లు జరిగినా పంట నష్టానికి చెట్లు నష్టానికి సరైన రీజనబుల్ కాంపెన్‌సేషన్ ఇచ్చేటట్లు చేయాలని కోరుతున్నాను. ఏ.పి. ట్రాన్స్‌కో చీఫ్ ఇంజనీర్, రెండు మూడు నెలల్లో రిటైర్ అవుతారనే పరిస్థితిలో ఫ్రీ కాంపెన్‌సేషన్ గురించి కలెక్టర్‌కి మేము ఇస్తామని ఇవ్వలేదు. అలా అన్నందుకు వారిని సస్పెండ్ చేశారు. ఆ అధికారుల మీద కోపం వచ్చి రెండు మూడు నెలల్లో రిటైర్ అవుతారంటే, వారిని సస్పెండ్ చేశారు. దీని మీద సమగ్రమైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. మనకు ఎక్కువ హైడల్ పవర్ జనరేషన్ మీద ఆధారపడ్డాము. ఇప్పటి వరకూ హైడల్ జనరేషన్ క్రష్ణా జలాల మీద ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజు వంకూ గోదావరి జలాల మీద ఏర్పాటు చేయలేదు. గోదావరి నదిలో ఉన్న నీటి వనరులను పవర్ జనరేషన్ కోసం ఎక్స్‌ప్లాయిట్ చేయవలసిన అవసరం ఉందని తమ ద్వారా విద్యుత్ శాఖా మాత్యులకు తెలుపుతున్నా. మన రాష్ట్రంలో దాదాపు 20 శాతం ట్రిన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ ఉన్నాయి. 1 శాతం తగ్గితే దాదాపు రు.500 కోట్లు ఈ రాష్ట్రానికి ఆదా అవుతుంది. దానిని దృష్టిలో పెట్టుకొని లాసెస్ తగ్గించవలసిన అవసరం ఉంది. డిస్ట్రిబ్యూషన్ సిస్టంని చిన్న చిన్న పనులు చేయడం వల్ల కొంత తగ్గింది ఎక్కువ వోల్టేజ్ ఉంటే లాసెస్ తక్కువ ఉంటాయి, మన దగ్గర ఉంది, ఇంకా మనం 400 కె.వి. సిస్టంని ఎక్కువగా ఈ రాష్ట్రంలో అడాప్ట్ చేయవలసిన అవసరం ఉంది. ప్రపంచంలో ఆల్‌రెడి 800, 1000 కెవి టెక్నాలజీ పెరిగిపోయింది కాబట్టి మన రాష్రంలో 800 కెవి ప్రవేశపెట్టి ఈ లాసెస్ తగ్గించవలసిన అవసరం ఉంది. ఏపి ట్రాన్స్‌కో దగ్గర ట్రాన్స్‌మిషన్ లైన్‌లో లాసెస్ కనుగొనే పరికరాలు లేవు. కాబట్టి కొంత బడ్జెట్ శాంక్షన్ చేసి థర్మల్ కెమెరాలు ఉన్నాయి వాటి ద్వారా చూస్తే తప్ప ట్రాన్స్‌మిషన్ లైన్‌లో ఎంత పవర్ ఎంత లాస్ అవుతుందనేది అర్థం కాని పరిస్థితి ఉంది.

రా.6.10

కానీ, ఇప్పటి వరకు ఏ.పి. ట్రాన్స్‌కో, జన్‌కో దగ్గర ఇటువంటి కెమెరాలు లేవు. మంత్రి గారు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ కెమెరాలను ఏ.పి. ట్రాన్స్‌కోకు ఇచ్చి ఏర్పాటు చేసి లాసెస్ తగ్గించాలని కోరుతున్నాను.

కరంటు సరఫరా సమయాల విషయానికి వస్తే, రాష్ట్రంలో ఎ.పి. ట్రాన్స్‌కో రైతులకు కరెంట్ ఇవ్వడం అంటే ఏదో పోతోందన్న విధంగా ఫీల్ అవుతారు. పరిశ్రమలకు, గృహ అవసరాలకు ఇవ్వడానికి ఉత్సుకత చూపిస్తారు. గౌరవ ముఖ్యమంత్రి గారు శ్రద్ధ వహిస్తున్నారు కాబట్టి సరిగా ఇస్తున్నారు. లేకపోతే దాన్ని తగ్గించేవారు. అర్ధరాత్రి రెండు గంటలకు విద్యుత్ సరఫరా చేస్తే రైతులు ఎన్నో ఇబ్బందులకు గురౌతున్నారు రైతుల పొలాలు ఇళ్ల ప్రక్కనే ఉండవు కదా. రెండు మూడు కి.మీ దూరంలో ఉంటాయి. కాబట్టి అధికారులు అగ్రికల్చర్‌కి ఇచ్చే విద్యుచ్ఛక్తి ని నిరంతరాయంగా 7 గంటల పాటు అందిస్తే బాగుంటుంది. పవర్ కూడా సేవ్ చేయవచ్చు. రైతులను దృష్టిలో పెట్టుకొని చేయాలని కోరుతున్నాను. జనాభాలో 75 శాతం ఉన్న రైతాంగం కడుతున్న ట్యాక్సెస్ వల్ల ఎన్నో కోట్లాది రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి వస్తోంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాజశేఖరరెడ్డి గారు సంఘర్ష్ కరో హమ్ ఆప్‌కే సాత్ రహేంగే అని చెపుతున్నాము. ఇటువంటి రాజకీయాలను దృష్టిలో పెట్టుకోకుండా మీ నాయకత్వంలో మేమంతా మే వెంటఉన్నామని, మీ నాయకత్వంలో మేము ఎం.ఎల్.ఏ.లుగా ఎన్నికైనందుకు మేము గర్విస్తున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా, ప్రాధాన్యతా ప్రాతిపదికగా తీసుకొని ఈ జల యజ్ఞానికి అత్యధిక శాతం బడ్జెట్ కేటాయించిన నేపధ్యంలో ఈ సూచనలు, సలహాలు మద్దతు ఇస్తూ జల యజ్ఞానికి తోడ్పడుతున్న వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ బడ్జెటు ఆమోదం కోసం ప్రవేశపెట్టిన చర్చలో శ్రీమతి డి.కె. అరుణగారు, రాజేందర్‌గారు, జీవన్‌రెడ్డి గారు, శశిధర్‌రెడ్డి గారు, రంగారెడ్డి గారు, వెంకటరెడ్డి గారు, పార్థసారధి గారు మాట్లాడారు. బడ్జెటు డిమాండ్స్‌పై చర్చ జరుగుతుందని, చాలా సూచనలు రావాలని కోరుకొన్న నాకు ఎక్కువ సమయం ఆరోపణలతో, ప్రజా సంక్షేమానికి అవసరం ఉన్న కార్యక్రమాలే కాకుండా, అడ్డుకొనే భాగంలో చాలా సమయం వృధా అయినందుకు విచారిస్తున్నాను. ఏదైనా ఈ ప్రభుత్వం తలపెట్టిన జల యజ్ఞం ముందుకు సాగుతుందని, సాగాలని తద్వారా ఈ రాష్ట్ర శాశ్వత కరువు పరిష్కార దిశలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా, జలం ప్రధానమైన అవసరం. జన మనుగడకు, జనాభివృ ద్ధికి జన సంక్షేమానికి, జల వనరులు ఉపయోగంతోనే ముడిపడి ఉందన్నది గుర్తించాలి. అందుకే ఈ జల వనరుల ఉపయోగంతోనే, జన మనుగడకు, అభివృద్ధికి సంక్షేమానికి ముడిపడి ఉన్నదన్న నగ్న సత్యాన్ని అర్థం చేసుకొని మన రాష్ట్ర ముఖ్యమంత్రి డా. రాజశేఖరరెడ్డి గారు ఈ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వడం , ప్రణాళికలు తయారు చేయించి పనులు ప్రారంభించడం జరిగింది. పనులు వివిధ దశల్లో ఉన్నాయి. రాష్ట్రంలో ఉన్న వనరులు చూస్తే, సమారు 2765 టి.ఎమ్.సి.ల నీరు gross dependable yield from 40 river baisins, అంటే ప్రస్తుతం 1703 టి.ఎమ్.సి.లు approximately వాడుతున్న విషయం తెలిసిందే. ఇదే కాకుండా మూడు వేల టి.ఎమ్.సి.ల నీరు గోదావరినది నుండే సముద్రంలోకి వృధాగా పోతోంది. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో నీరు సమర్ధంగా ఉన్నా, మరి కొన్ని ప్రాంతాలలో నీరు ఉండి కూడా వాడుకోలేని పరిస్థితుల్లో మనం ఉన్నాము. ఈ విధంగా ఉన్న కారణాలతో మనకు ఉన్న వనరులు సద్వినియోగం చేసుకొనే దిశలో ప్రయత్నం చేస్తున్నాము. గతంలో పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టకపోవడం, చర్యలు చేపట్టినప్పటికీ అవి దశాబ్దాల కాలం పెండింగ్‌లో ఉండడం వల్ల కరువు వచ్చింది. గత కొన్ని సంవత్సరాల నుండి చూస్తే, 1997-98లో సుమారు 920 మండలాల్లో కరువు ప్రకటించడం జరిగింది. 1999-2000 లో 689 మండలాలు, 2001-02వ సంవత్సరంలో 995 మండలాలు, 2002-03లో 1041 మండలాలు, 2003-04లో 453 మండలాలు, 2004-05లో 813 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. నీటివనరులు ఉన్నా వాడుకోలేని దయనీయమైన పరిస్థితుల్లో ఉన్న ఈ రాష్ట్రంలో, ఈ కార్యక్రమాలు చేపట్టడం, శాశ్వత ప్రాతిపదికపైన కరువుని పారదోలడానికి, పేదరికాన్ని దూరంచేయడానికి ఈ జలయజ్ఞం సాగుతోందని ప్రస్తావిస్తున్నాను. కరువు వల్ల 2002-03వ సంవత్సరంలో దాదాపు 47లక్షల75వేల ఎరకాల పంటనష్టం కావడమే కాకుండా, రూ.5277 కోట్ల ఆదాయం కూడా పోయిందని గుర్తు చేస్తున్నాను. ఇటువంటి పరిస్థితుల్లో నేడు చూసినట్లైతే, గోదావరిలో 1480 టి.ఎమ్.సి.ల నీరు మనం అలకేట్ చేసినా 674 టి.ఎమ్.సి.లను మాత్రమే వాడుకోవడం జరుగుతోంది. 811 టి.ఎమ్.సి.లు కృష్ణా బేసిన్‌లో ఉంటే 728 టి.ఎమ్.సి.లను మాత్రమే వాడుకోవడం

జరుగుతోంది. పెన్నాలో 88 టి.ఎమ్.సి.లు నూటికి నూరు శాతం వాడుకోవడం జరుగుతోంది. అలాగే other basinsలో 376 టి.ఎమ్.సి.లు అవేలబుల్‌గా ఉంటే, 233 టి.ఎమ్.సి.లను మాత్రమే వాడుకోవడం జరుగుతోంది. ఈ విధంగా ఈ వినియోగించుకోలేని నీటిని మనం వాడుకొవడం లేదు. కాబట్టి మెట్ట, కరువు, వెనుకబడిన ప్రాంతాల్లో దారిద్ర్యంతోబాటు మానవ ఇండెక్స్ కూడా దయానీయంగా ఉన్నాయని గుర్తించి, ఈ ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చి ఈ ప్రాజెక్టు చేపట్టడం జరిగింది. దీనిలో భాగంగా దాదాపు పెండింగ్‌లో ఉన్న 26 ప్రాజెక్టులు, శిలాఫలకాలకే పరిమితమైన, ఎన్నికల వాగ్దానాల వరకే, రాజకీయలబ్ధి కోసమే పరిమితమైన ప్రాజెక్టులను సత్వరమే ఈ ప్రభుత్వంవచ్చిన వెంటనేఈ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకొవడం జరిగింది. రెండు సంవత్సరాల కాలంలో 8 ప్రాజెక్టులు 5 సంవత్సరాల కాలంలో 18 ప్రాజెక్టులు, మొత్తం 26 పెండింగ్ ప్రాజెక్టులు చేపట్టడం జరిగింది. నాలుగు కొత్త ప్రాజెక్టులు, 17 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు ఈ విధంగా పెద్ద ఎత్తున తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాలు తీసుకోడానికి నూతన పద్ధతులు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పద్ధతులు ఆచరించడానికి ఇ.పి.సి. సిస్టమ్‌ని ఎన్నుకోవడం జరిగింది. దశాబ్దాల కాలం పాటు ప్రాజెక్టులు పూర్తి కాకుండా ఈ తరానికి ఈ అవకాశాలు దూరం చేయడమే కాకుండా, ప్రాజెక్టుల ఆలస్యం వల్ల ప్రజల కష్టాలను దూరం చేయడానికి, సత్వరమే ఈ కార్యక్రమాలు చేయనికి ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ పద్ధతిలో నిర్ణీత ధరలతో కొత్తగా పూర్తి చేసి విధానాన్ని ఆచరించడంతోబాటు
సా. 6.20

టెండర్ విధానాన్ని కూడా సంస్కరించి త్వరిత గతిని టెండర్సు ఇవ్వడానికి చేసే ప్రయత్నాలలో భాగంగా ఎంపెనల్‌మెంట్ ఆఫ్ ఏజెన్సీల కంట్రాక్టు సంస్థలను కూడా చేపట్టడం జరిగింది. ఇందులో కేటగిరీ వన్ లో 19, కేటగిరీ 2 లో 65 , ఓపెన్ కేటగిరీ ఇపిసి విధానంలో పనులు ప్రారంభించడం జరిగాయి. ఈ విధంగా చేసిన సందర్భంలో మొట్టమొదట 2004-05 సంవత్సరంలో సుమారు రూ. 4 వేల 300 కోట్ల బడ్జెట్ కేటాయించడం రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరిగింది. సుమారు రూ. 3 వేల 300 కోట్లు ఖర్చు పెట్టడం కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో ఏనాడూ జరగలేదు. దానికి అనుగుణంగా గత సంవత్సరం రూ. 6,300 కోట్లు కేటాయించడం జరిగింది. అంటే సుమారు రూ. 10 వేల కోట్ల రూపాయలు మీరు చూసినట్లైతే ఈ దేశ చరిత్రలో ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్ద డత్తున నిధులు కేటాయించడం జరుగలేదని మీకు తెలుసు.

ఇది సుమారు 18 రాష్ట్రాల బడ్జెట్‌ల కంటే ఎక్కువ అనే విషయం గమనిస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి బయటపడుతుంది. మేము ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు డాక్టర్ రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి గా బాధ్యత చేపట్టిన తర్వాత ఈ ప్రాధాన్యత జల రంగానికి ఇస్తున్న అంశాలను గమనించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇది కేవలం బడ్జెట్ ఎలకేషన్ . అంటే పెండింగు ప్రాజెక్టులను చేపట్టడం , కొత్త విధానాలను అవలంభించడమే కాకుండా సత్వరం పనులు పూర్తి చేయడం కోసం శాఖను సంస్కరించి అన్ని రకాలుగా దానిని తీర్చిదిద్దడానికి కార్యక్రమాలను చేశాము. అందులో 300 మంది పై చిలుకు ఎ.ఇ. లను కొత్తగా తీసుకోవడం జరిగింది. ఈ శాఖలో కొన్ని సంవత్సరాలుగా పెండింగులో ఉన్న ప్రమోషన్సు ను మళ్లీ చట్టపరంగా తగు నిర్ణయం తీసుకుని సంస్కరించి వారి మనో ధైర్యాన్ని పెంపొందించడానికి, ఉత్సాహాన్ని కల్పించడానికి మొట్టమొదటి సారిగా 10, 15 సంవత్సరాలుగా ఉన్న సమస్యను పరిష్కరించడం జరిగింది. అదే విధంగా ఇద్దరు సీనియర్ ఐ . ఏ . ఎస్ . ఆఫీసర్సును గోదావరి బేసిన్‌లో, కృష్ణా బెసిన్‌లో ఆఫీసర్సుగా నియమించి, ఆయా పరిధులలో ఉన్న ప్రాజెక్టులను పర్యవేక్షించడం , ప్రత్యేకంగా చేపట్టడం అన్నది సంస్థాపరంగా చేసిన కార్యక్రమాలు.

జల యజ్ఞంలో భాగంగా సమారు మొత్తం 73 లక్షల 18 వేల 307 ఎకరాల కొత్త ఆయకట్టు సృష్టించడానికి , దాదాపు 22 లక్షల 41 వేల ఎకరాలకు స్టెబిలైజేషన్ చేయడానికి ప్రణాళికలు వేసి , జిల్లాల వారీగా శ్రీకాకుళంలో కొత్త ఆయకట్ ఒక లక్షా 65 వేల ఎకరాలు. స్టెబిలైజేషన్ 55 వేల ఎకరాలు. విజయనగరంలో లక్షా 23 వేల 400 ఎకరాలు. స్టెబిలైజేషన్ 8 వేల 715 ఎకరాలు. విశాఖపట్నంలో లక్షా 43 వేల ఎకరాలు. ఈస్టు గోదావరిలో 5 లక్షల 24 వేల ఎకరాలు . వెస్టు గోదావరి లో 4 లక్షల 81 వేల ఎకరాలు. అదే విధంగా కృష్ణా జిల్లాలో ఇందిరా సాగర్ టోటల్‌గా 4 లక్షల 16 వేల ఎకరాలు. అదే విధంగా నెల్లూరులో 4 లక్షల 84 వేల ఎకరాలు. చిత్తూరులో 2 లక్షల 89 వేల 500 ఎకరాలు . అనంతపురంలో 3 లక్షల 95 వేల ఎకరాలు. కడపలో 4 లక్షల 80 వేల ఎకరాలు . కర్నూలులో 5 లక్షలు 14 వేల ఎకరాలు . వరంగల్ జిల్లాలో 28 లక్షల 9 వేల ఎకరాలు, కరీం నగర్ లో 5 లక్షల 2 వేల ఎకరాలు. మెదక్ జిల్లాలో 88 వేల 697 ఎకరాలు. ఆదిలా బాదులో 76 వేల 500 ఎకరాలు. ఖమ్మంలో 5 లక్షల 6 వేల ఎకరాలు . మహబూబ్ నగర్‌లో 7 లక్షల 93 వేల ఎకరాలు. నల్గొండలో 5 లక్షల 57 వేల ఎకరాలు. అదే విధంగా నిజామాబాదులో ఒక లక్షా 4 వేల ఎకరాల భూమిలో సాగునీటిని అందించడం అనే జల యజ్ఞం కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.

ముఖ్యంగా ప్రాంతాల వారీగా చూసినట్లయితే, ఆంధ్ర ప్రాంతంలో చూసినట్లైతే 24 లక్షల ఒక వేయి ఎకరాలు. రాయలసీమ ప్రాంతంలో 14 లక్షల 79 వేల ఎకరాలు, తెలంగాణా ప్రాంతంలో 34 లక్షల 37 వేల ఎకరాలకు ఈ కార్యక్రమం తీసుకు వెళ్లడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

తెలంగాణా ప్రాంతంలో చాలా కాలం నుంచి ఉన్న ప్రాంతీయ అసమానతలను దూరం చేయడానికి, ఆ భావం ప్రజలలో రాకుండా ఉండడానికి గాను, రాష్ట్ర సర్వతో ముఖా భివృద్ధికి అన్ని ప్రాంతాల వారూ కలసికట్టుగా పని చేయడానికి వీలుగా, వాటిలోని అసమానతలను రూపు మాపే దిశగా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని గుర్తించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ తమ్మినేని వీరభద్రం : అధ్యక్షా, దుమ్ముగూడెం ప్రాజెక్టుకు సంబంధించిన బడ్జెటు ఇందులో లేదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, కేటాయింపులతో నిమిత్తం లేకుండా పనుల పురోగతిని దృష్టిలో పెట్టుకుని అవసరమైనప్పుడు , రీ అప్రాప్రియేషన్ చేసుకుని గత సంవత్సరం, ఈ సంవత్సరం చేసుకున్నట్లు ఖర్చుకు వెనుకాడకుండా రి అప్రాప్రియేషన్ చేయడం జరిగింది. గౌరవ సభ్యులకు అనుమానాలకు గాని, అపోహలకు గాని తావు లేకుండా , ఈ కార్యక్రమాలు చేసే దిశగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.

రూ. 712 కోట్ల ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చిన నేపథ్యంలో మళ్లీ ఈ సభలో కాని, బయట గాని ఈ 700 కోట్ల రూపాయలు తిన్నారని అంటారని, అటువంటిది ఏమీ లేకుండా ఉండటానికి కొద్దిగా జాగ్రత్తగా ఉన్నాము. ఖమ్మంలో రూ. 712 కోట్ల ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చాము. కాబట్టే , విధి విధానాలు, ఆ పద్ధతులను గానీ కొత్తగా తీసుకునే చర్యలలో ఎటువంటి అపోహలూ రాకుండా ఉండటానికి చేసే దిశలో కొంత ఆలశ్యం అయిన మాట వాస్తవం . కానీ ఎన్నికల కోసమో, రాజకీయ లబ్ధి కోసమో, అధికారం కోసమో చేపట్టే విధానమని కాకుండా , ఇది ప్రజల సంక్షేమానికి, త్రాగు నీటి, సాగు నీటి అవసరాలు తీర్చడానికి చేస్తున్న ప్రయత్నం. ఇందులో అక్కడక్కడ అప్పుడప్పుడు ఏమైనా ఆలశ్యం అయితే దానిని భూతద్దంలో చూడవద్దని వినమ్రంగా, ప్రాధేయ పూర్వకంగా సభ్యులను కోరుతున్నాను.

దుమ్ముగూడేనికి సంబంధించి కూడా ఉంది. గోదావరి వాటర్ యుటిలైజేషన్ కింద ఈ ప్రాజెక్టులన్నింటికీ కేటాయించడం జరిగింది. ఫర్దర్‌గా దుమ్ముగూడేనికి రూ. 100 కోట్లు ఎలకేట్ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. అది

కూడా తక్కువే. పనులలో పురోగతిని దృష్టిలో పెట్టుకుని ఎలకేట్ చేస్తామని గౌరవ సభ్యులు టి. వీరభద్రం గారిని అనవసరమైన అనుమానాలు వద్దని ప్రత్యేకంగా చెబుతున్నాను.

ఈ సందర్భంగా రైతులు జిల్లా వారీగా , సంవత్సరమో, 5 సంవత్సరాలో చేపట్టే ప్రాజెక్టు మాత్రమే వస్తుందన్న ఆశ మాత్రమే కాకుండా ప్రాంతీయ వారీగా ఇప్పుడు చెప్పిన పనుల విలువలు చెబుతాను.

ముఖ్యంగా ఇప్పటి వరకూ చూసినట్లయితే , దాదాపు రూ. 30 , 719 కోట్లను 35 లక్షల ప్యాకేజీలకు సుమారు 172 ప్యాకేజీలు ఇవ్వడం జరిగింది. దానిలో ఆంధ్ర ప్రాంతానికి 8,666 కోట్ల 65 లక్షలు which forms part of 21.28% 28.21 పర్సెంట్ , అదే విధంగా రాయలసీమలో 4 వేల 641 కోట్ల 91 లక్షలు which becomes about 15.11 పర్సెంట్. తెలంగాణా ప్రాంతంలో 17,410 కోట్ల 80 లక్షలు which is about 66.68 పర్సెంట్. ఈ విధరిగా ప్రాంతీయ అసమానతలను రూపుమాపే దిశలో ముఖ్యంగా తెలంగాణా ప్రాంతం ఎగువ ప్రాంతం కాబట్టి ఎత్తి పోతలే శరణ్యం . కాబట్టి గ్రావిటీ ద్వారా నీరు వచ్చే అవకాశం లేకపోవడం మూలంగా ఈ విధంగా కార్యక్రమాలను తీసుకుంటున్నామనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా ఇప్పటి వరకూ 30 వేల 700 కోట్ల పై చిలుకు ప్యాకేజ్ గ్రౌండ్ చేస్తే, దీనిలో ఈ నాటి వరకూ అవలంభిస్తున్న పద్ధతుల ద్వారా ఇపిసి సిస్టమ్‌లో 5 శాతం కంటె ఎక్కువగా కాంట్రాక్ట్ ఎలకేట్ చేయకుండా ఉండే విధంగా చేసిన ప్రక్రియ వల్ల గతంలో ఎస్టిమేషన్స్ , ఎస్కలేషన్స్ తర్వాత మిగతా కార్యక్రమాలు ప్రాజెక్టు కాస్ట్ తడిసి మోపెడు అయిందన్న సంగతి గుర్తించాలి. ఇప్పుడు చేపట్టిన పద్ధతి వల్ల రూ. 30 వేల 700 కోట్లలో సుమారు 17,1953 కంటే తక్కువ సేవింగ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని , ఇది కూడా నిర్ణీత సంవత్సరాలలో పూర్తి చేయడం పథకంలో భాగంగా ఎలకేషన్ చేపట్టడం జరిగింది. ఈ విధంగా ఒక వైపు కాస్ట్ ఎలకేషన్ ఎస్కలేషన్ లేకుండా , రివైస్డ్ ఎస్టిమేషన్ లేకుండా ఉండే విధంగా , ఇంటర్నల్ బెంచ్ మార్క్‌ను క్రమమైన పద్ధతిలో ఉంటే ఎక్కువ ఖర్చు కాంట్రాక్టర్లు కోట్ చేయకుండా ఇపిసి అడ్వాంటేజ్ తీసుకోకుండా ఉండటానికి , దేశంలో మొదటి సారిగా ఎక్కడా లేని విధంగా ఈ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం అంచనాలను తయారు చేసి ఇంటర్నల్ బెంచ్ మార్క్‌తో కంపేర్ చేసి చేయడం జరిగింది. ఈ విధమైన జల విద్యుత్ పద్ధతి జెన్కోలో గానీ నేషనల్ హైవే జెన్కో అథారటీలో గతంలో గానీ ఏ ప్రభుత్వమూ చేయలేదు.

సా.6.30

ఈ రోజు పనులు చేస్తూ సేవింగ్స్ తీసుకురావడం జరుగుతుంది. ఈ రకమైన పద్ధతులతోటి ఇప్పుడు కనుక చూసినట్లయితే తప్పనిసరిగా 2 సంవత్సరాల కాలంలో 8 ప్రాజెక్టులు పూర్తి చేద్దామని తీసుకొని వస్తున్నాము. వచ్చిన దాంట్లో కూడా ఈ రాష్ట్ర చరిత్రలో కాని దేశంలో కాని ఎక్కడ కూడా 7 1/2లక్షల ఎకరాలకు 2 సంవత్సరాల కాలంలో నీరు వచ్చే పరిస్థితులు అక్కడ నాకు తోచిన మేరకే సబ్జెక్టు టు కరక్షన్ ఎక్కడ కూడా కాలేదు. ఇంత మేజర్ ప్రాజెక్ట్సు తో ఖరీఫ్ నాటికే ఇవ్వడం జరిగే అవకాశాలను పరిశీలిస్తున్నాము. దీనికి తగ్గట్టుగా శాఖ తరుపున అధికారులు,మంత్రిగా నేను, ముఖ్యమంత్రిగారితోబాటు దృష్టి పెట్టి అవసరమైనచోట సమీక్షలు జరిపి అడ్డంకులను తొలగించి రైతుకు నీరు ఇచ్చే కార్యక్రమమే ప్రధానంగా ఉండాలని ఒక ఎకరానికి అదనంగా ఇచ్చినా సంతోషడాలనే అవసరం ఉందని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేస్తున్నాము. ఈ సందర్భంలో రైతులకు వంశధార ఫేజ్ 1, ఫేజ్ 2లలో 20 వేల ఎకరాలకు, పుష్కర లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్‌లో 50 వేల ఎకరాలకు, తాటిపూడి లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్‌లో 75 వేల ఎకరాలకు, ఆలీసాగర్ లిఫ్టు స్కీమ్ 58 వేల ఎకరాలకు, గుత్పా లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్‌లో 30 వేల ఎకరాలకు ఎ.ఎం.ఆర్‌బి ప్రాజెక్టులో 50 వేల ఎకరాలకు, చొక్కారావు లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్ ఫేజ్ 1లో 50 వేల ఎకరాలకు,సోమశిల 53 వేల ఎకరాలకు, తెలుగుగంగా లక్షా 50 వేల ఎకరాలకు, గుండ్లకమ్మ రిజర్వాయర్ 30 వేల ఎకరాలకు, ఎస్‌ఆర్‌బిసిలో లక్ష ఎకరాలకు

మొత్తం మేజర్ ఇరిగేషన్ క్రింద ఉన్న ప్రాజెక్టులలో 6 లక్షల 75 వేల ఎకరాలకు, మీడియం ఇరిగేషన్‌లో విజయనగరంలో పెద్దగెడ్డ 10 వేల ఎకరాలకు, విజయనగరం , జంద్యావతి 10 వేల ఎకరాలకు, ఈ రాష్ట్రంలో దేశంలో మొట్టమొదటిసారిగా రబ్బర్ డ్యామ్ నిర్మాణం కొనసాగించి ఈ సంవత్సరం జనవరి మొదటి తేదీన ముఖ్యమంత్రిగారు దానిని ప్రారంభించిన సంగతి మీకు తెలుసు. విశాఖపట్టణంలో పెద్దేరు 10 వేల ఎకరాలు, సూరంపాలెంలో 10 వేల ఎకరాలు, సుద్దవాగులో 11 వేల ఎకరాలు , వెనిగల్లులో24 వేల ఎకరాలు మొత్తం దాదాపు 7 ½ లక్షల ఎకరాలకు నీరు అందించే కార్యక్రమం ప్రభుత్వం జులైలో తీసుకొని వస్తుంది. ఈ రకంగా చేయడంతోబాటు గా ఈ నిర్మాణ కార్యక్రమాలు నిధులు కేటాయించడమే కాకుండా కొత్త పద్ధతులు అవలంబించడమే కాకుండావర్క్స్ అవార్డు విషయంలో తీసుకొనేచర్యలు కాకుండా శాఖ పరంగా తీసుకొనే చర్యలతోబాటు మరి థర్డు పార్టీ క్వాలిటి కంట్రోల్ కూడా ఈ రాష్ట్రంలో మొదటిసారి ప్రవేశ పెట్టి నాణ్యతకు లోటు రాకుండా నాణ్యతపరంగా ప్రాజెక్టులు కట్టాలని దశాబ్దాలపాటు శతాబ్దాలపాటు వచ్చే తరాల వాళ్లు మరీ తీసుకొనే విధంగా థర్డుపార్టీ క్వాలిటి కంట్రోల్ ఇంప్లిమెంటు చేయడం జరుగుతుంది. దీనివల్ల లొసుగులు లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించి శాశ్వత ప్రాతిపదికన ఈ ప్రాజెక్టులు ఉండే విధంగా తీసుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమాల్లో భాగంగా మీకు తెలుసు ఇన్ని ప్రాజెక్టులు చేపడుతున్న నేపధ్యంలో భూసేకరణ చాలా పెద్ద సమస్య. భూసంస్కరణకు ఈ ప్రభుత్వం నడుంకట్టి 5 లక్షల 49 వేల ఎకరాలు అవసరం కాగా ఇప్పటివరకు లక్షా 28,615 ఎకరాలు ఫిబ్రవరి నాటికి సేకరించడం జరిగింది. దాంట్లో 3,06,442 ఎకరాలు రిక్విజిషన్ ఇవ్వడం జరిగింది. వివిధ స్థాయిలలో వున్నది. ఇవి అన్ని కూడా ఫర్ ఎగ్జాంపుల్ ఎస్‌డిఆర్ క్రింద 89 వేల ఎకరాలు, డి అండ్ డిడి పబ్లికేషన్ దగ్గర 17,500 ఎకరాలు ఆ స్థాయిలో అదే విధంగా క్రింద స్థాయిలో 35,325 ఎకరాలు అవార్డు స్టేజిలో 21,310 ఎకరాలు, ప్రభుత్వ భూమి 24 వేల ఎకరాలు వుంది. ఇవి తీసుకోవడం కొత్త విధానాలు అవలంబించి ప్రజలు సమ్మతి మేరకే నష్టపోయే వారి అభిష్టం మేరకే ఇన్‌సెంట్ అవార్డు ఇచ్చివేసి తీసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వానికి నిర్బంధ భూసేకరణ చట్టం ఉన్నప్పటికి ఆ అవకాశం ఉన్నప్పటికి కూడా మానవతా దృక్పధంతో వారికి అనుగుణంగా భూసంస్కరణ జరుగుతావున్నది . ముఖ్యంగా ల్యాండ్ అక్విజిషన్ ఆఫీసర్సు ప్రయిమరీ స్థాయిలో గవర్నమెంటు మార్కెట్ వాల్యు ఏది అయితే వుందో దాని ప్రకారంగా తీసుకుంటున్నారు. ఒకవేళ వాళ్లకి అబ్జక్షన్ కనుక వుంటే జిల్లా స్థాయిలో కమిటి కూడా దీనిని పర్యవేక్షిస్తుంది. వారికి 50 శాతం మేరకు అదనంగా ఇచ్చే అవకాశం జిల్లా స్థాయిలో ఏర్పర్చబడ్డది. తరువాత ఇంకా అబ్జక్షన్ వుంటే రాష్ట్ర స్థాయి కమిటిని వేసి అక్కడ కూడా మరో 50 శాతం ఇచ్చే వరకు మనం చెప్పినాము. ఇప్పటివరకు తీసుకొన్న భూసేకరణ ఎక్కడ కూడా రాష్ట్ర స్థాయివరకు వచ్చిన దాఖాలాలు కేవలం 2,3 తప్ప వేరే ఏమి లేదు. ఇవి ప్రజల కన్‌సెంట్‌తోటి ఈ వివరాలు జరుగుతున్నాయి. ఈ భూసేకరణ చేపట్టడానికి పెద్ద ఎత్తున కూడా ఈ కార్యక్రమం తీసుకోడానికి 5 అడిషనల్ స్పెషల్ కలక్టర్సు 44 ఎస్‌డిసి యూనిట్స్ కొత్తగా ఏర్పాటు చేయడం జరిగింది . వాళ్లకి ఈ కార్యక్రమంలో ప్రయివేటు ఔట్‌సోర్సింగ్ ద్వారా సర్వేయర్సు, జూనియర్ అసిస్టెంట్సు, క్లాస్ ఫోర్ స్టాఫ్ స్పెషల్ కలెక్టర్సు అక్కడక్కడే నిర్ణయాలు తీసుకొనే విధంగా డిసెంట్రలైజ్ చేసి వాళ్లకివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు క్లియరెన్సు విషయంలో ప్రత్యేక శ్రద్ధ ఈ ప్రభుత్వం తీసుకొన్నది. గతంలో ప్రాజెక్టులు కట్టబడలేదు క్లియరెన్సుకి దరఖాస్తులు చేయలేదు, కనీసం పేపర్ వర్క్ అయినా కాలేదు. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దాదాపు 33 క్లియరెన్సులలో నా దగ్గర సబ్జెక్టు టు కరక్షన్, దీంట్లో మేజర్ ప్రాజెక్ట్సు పోలవరం, పులిచింతల వాటికి కూడా పర్యావరణం అనుమతులు తీసుకురావడం అనేది ఈ రాష్ట్రంలో ఒక కొత్త అధ్యాయంగా అభివర్ణించవచ్చు. ఇంత పెద్ద ఎత్తున ఇంత స్వల్పకాలంలో దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని అనుమతులు తీసుకొనిరాబడలేదనే సంగతి గుర్తుంచుకోవాలి. దీనికి శాఖ అధికారులు విశేష కృషి సల్పడమే కాకుండా రెగ్యులర్‌గా మానిటరింగ్ చేస్తూ ఢిల్లీలో ఒక ప్రత్యేక ఐఎఎస్ అధికారితోబాటు ఒక అడ్వైజర్‌ని పెట్టి ప్రతి రోజు మానటిరింగ్ చేయడం జరుగుతుంది. దీంట్లో క్లియరెన్సు విషయంలో కనుక చూసినట్లయితే తాడిపూడి పుష్కర వీటికి 3 అనుమతులు, అదేవిధంగా పుష్కరలో ఇన్‌ప్రిన్సిపుల్ క్లియరెన్సు తరువాత సైట్ క్లియరెన్సు, ఎన్‌విరాన్‌మెంటు క్లియరెన్సు, గోదావరి లిఫ్టు ఇరిగేషన్‌కి సైట్ , ఎన్‌విరాన్‌మెంటు క్లియరెన్సు, అలీసాగర్ లిఫ్టు ఇరిగేషన్‌కి సైట్, ఎన్‌విరాన్‌మెంటు క్లియరెన్సు, గుత్పా లిఫ్టు ఇరిగేషన్‌కి సైట్, ఎన్‌వైరన్‌మెంటు క్లియరెన్సు, తోటపల్లి బ్యారేజికి ఎన్‌విరాన్‌మెంటు క్లియరెన్సుతోబాటు ఆర్ అండ్ ఆర్, ఫారెస్టు, ఇన్‌వెస్టుమెంటు క్లియరెన్సు తీసుకురావడం జరిగింది.

పులిచింతల ప్రాజెక్టుకి ఆర్ అండ్ ఆర్‌తోబాటు ఎన్విరాన్‌మెంటు క్లియరెన్సు కూడా తీసుకురావడం జరిగింది. గుండ్లకమ్మ రిజర్వాయర్‌కి ఈ మధ్యనే ఇన్‌వెస్టుమెంటు, ఆర్అండ్ఆర్ క్లియరెన్సు తీసుకురావడం జరిగింది. ఈ ప్రాజెక్టులు ఎఐబిపి క్రింద పెట్టినప్పుడు కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రంలో కూడా 10 సంవత్సరాలలో పూర్తి చేయడంలేదు, మీరు రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తున్నారని రాస్తున్నారు ఇది వాస్తవమా అని అడిగితే వాళ్లు నమ్మకపోతే తరువాత ఇక్కడ జరుగుతున్న పనుల వివరాలు ఖర్చుల వివరాలు పూర్తిగా ఇచ్చిన తరువాత మొన్ననే దీనికి క్లియరెన్సు ఇవ్వడం జరిగింది . ఆ సంగతి మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. అదే విధంగా హెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్ 1పై ట్ క్లియరెన్సు దానితోబాటుగా శ్రీరామ్‌సాగర్ ఫేజ్ 2కి టిఎస్ఏ క్లియరెన్సు ఇన్‌వెస్టుమెంటు క్లియరెన్సు కూడా తీసుకురావడం జరిగింది. కల్వకుర్తి లిప్టు ఇరిగేషన్ సైట్ క్లియరెన్సు వచ్చింది. వెలుగొండ ప్రాజెక్టుకి సైట్ క్లియరెన్సు అదేవిధంగా నెట్టింపాడు సైట్ క్లియరెన్సు తీసుకురావడం జరిగింది.పోలవరానికి ఇన్‌ప్రిన్సిపుల్ కన్‌సెంట్ సి.డబ్ల్యు.సితోబాటు సైట్, ఎన్విరాన్‌మెంటు క్లియరెన్సు వచ్చింది. శ్రీపాదసాగర్ ప్రాజెక్టు (ఎల్లంపల్లి) కిసైట్ , ఎన్విరాన్‌మెంటు క్లియరెన్స్‌కి ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. అదే విధంగా కొవ్వాడ కాలువకి ఇన్‌ప్రిన్సిపుల్ క్లియరెన్సు, ఫారెస్టు క్లియరెన్సు తీసుకురావడం జరిగింది. కొమరం భీం ప్రాజెక్టుకు అప్రూవల్ వచ్చాయి. ఈ విధంగా క్లియరెన్సు విషయంలో కూడా ఈ కార్యక్రమం చేస్తూవుంది. చాలామంది క్లియరెన్సులు లేవు, అనుమతులు లేకుండా కార్యక్రమం ఎలా చేస్తున్నారు అన్నారు. న్యాయ స్థానాలను ఆశ్రయించడమే కాకుండా పనులుఅడ్డుకొనే దిశలో చాలా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఒకటి మాత్రం స్పష్టంగా చెప్పవచ్చు అనుమతులు, ప్రాజెక్టుల నిర్మాణాలతోబాటు గతంలో కాని ఇప్పుడు కాని గతంలో జరగని నగ్నసత్యాన్ని గుర్తించమని కోరుతున్నాను. దీనికి అడ్డంకులు చెప్పకుండా వుంటే ప్రాజెక్టుల పనులు త్వరితగతిని పూర్తి అవుతాయనే సంగతి కూడా మనవిచేస్తున్నాను.

సా.6.40

అదేవిధంగా ఎ.ఐ.బి.పి. క్రింద పెద్దయెత్తున కేంద్రప్రభుత్వంనుండి నిధులను తీసుకురావటానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నిస్తోంది. దీంట్లో భాగంగా ఎ.ఐ.బి.పి.క్రింద ఎక్కువ నిధులు తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నాము. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుంటే 1996-97 నుండి 2003-04 వరకు 12 ప్రాజెక్ట్‌లకు కేవలం రూ.869 కోట్లు మాత్రమే తీసుకురాగలిగారు. ఏదో అవినీతి జరిగిపోతోందంటూ దేశస్థాయిలో ఆరోపించిన మహానుభావులు దీనిని అర్థంచేసుకోవాలని కోరుతున్నాను. రాష్ట్ర ప్రయోజనాలకు అడ్డంగా, రాష్ట్ర ప్రయోజనాలకు భంగకరంగా దేశస్థాయిలో ఈవిధమైన ఆరోపణలు చేయటం మంచిది కాదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రెండు సంవత్సరాల కాలంలో తక్కువ వచ్చినా ఈ సంవత్సరం మాత్రం కేంద్రప్రభుత్వంద్వారా ఇప్పటికే రూ.659 కోట్లు శాంక్షన్ తీసుకోవటం, మరో రూ.495 కోట్ల శాంక్షన్ 4, 5 రోజుల్లో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో చూస్తే సుమారు రూ.1154 కోట్లు ఈ సంవత్సరమే, మార్చి 31 లోపల కేంద్రప్రభుత్వంనుండి వచ్చే అవకాశం ఉన్నది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.600 కోట్లు పెట్టినప్పటికీ ఇప్పటికే రూ.659 కోట్లు శాంక్షన్ రావటమే కాకుండా మార్చి 31 నాటికి రూ.1154 కోట్ల నిధులు ఎ.ఐ.బి.పి. క్రింద రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉన్నది. ఆరోపణలు, అసత్యాలు ప్రాజెక్ట్ చేయటం మంచిది కాదు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమంలో కేంద్రప్రభుత్వం పెద్దయెత్తున సహాయం చేయాలని, దేశ ప్రధానమంత్రిని, ఆర్థికశాఖామాత్యులను, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులను, ప్రధానమంత్రి సలహాదారులకు విజ్ఞప్తిచేసి సుమారు రూ.8,000 కోట్లు అవసరం ఉన్నదని చెప్పి అధిక నిధులను రాబట్టే కృషిలో భాగస్వాములు కావాలని కోరుతున్నాను. ముఖ్యంగా ఎ.ఐ.బి.పి. క్రింద ప్రస్తుతం ఉన్న నియమ నిబంధనలను సడలించాలని దేశస్థాయిలో జరిగిన రాష్ట్రాల నీటిపారుదల శాఖామంత్రుల సదస్సులో మనం చేసిన ప్రతిపాదనలకు ఆ సమాశంలో తీర్మానం ఆమోదించి ఆ తీర్మానాన్ని కేంద్రప్రభుత్వానికి పంపించటం జరిగింది. దీనివలన రాష్ట్రానికి మేలుజరుగుతుందని ఆశిద్దాం. అవసరమైన చోటల్లా, అవసరమైనప్పుడల్లా రాష్ట్రానికి అధికంగా ప్రయోజనం చేకూర్చే ప్రక్రియలో కృషిచేయాలని, దీనికి అడ్డుతగలకుండా తోడ్పడాలని మరొక్కసారి విజ్ఞప్తిచేస్తున్నాను.

ఈ సంవత్సరం అధిక వర్షాలుపడి కొంత లాభం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి సంకల్పానికి, లక్ష్యానికి భగవంతుడుకూడా తోడ్పడినట్లు స్పష్టంగా కనపడుతుంది. ఈ సంవత్సరంలో ఖరీఫ్‌లో దాదాపు 70,39,950 ఎకరాలకు నీరు ఇవ్వటం జరిగింది. రబీలో 4,37,530 ఎకరాలకు సాగునీరు అందివ్వటం జరిగింది. ఇది చాలా పెద్దయెత్తున తీసుకోబడింది. ఈ సంవత్సరం వచ్చిన అధికవర్షాలవల్ల, వరదలవల్ల ప్రాజెక్ట్‌లలో నీరు పొర్లిపోయే సమయంలో ఆ వరదనీటిని సమర్థవంతంగా వాడుకోవటానికి ఆయకట్టు ప్రాంతంలోని చెరువులు, కుంటలు నింపి వ్యవసాయదారులకు లాభం చేకూరేవిధంగా చర్యలు తీసుకోవటం జరిగింది. ఇందులో భాగంగా ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్ట్‌క్రింద ఈ సంవత్సరం జులై, అక్టోబర్ మాసాలలోపు 321 చెరువులకు 2.157 టి.ఎమ్.సి.ల వరదనీటిని తరలించటం జరిగింది. రాష్ట్ర చరిత్రలో ఇంత పెద్దయెత్తున ఎప్పుడూ ఇటువంటి చర్యలు చేపట్టలేదు. లెఫ్ట్ కెనాల్ క్రింద ఉన్న 456 చెరువులకు 4.096 టి.ఎమ్.సి.ల నీటిని, రైట్ కెనాల్‌క్రింద 632 చెరువులకు 2.082 టి.ఎమ్.సి.ల వరద నీటిని తరలించటం జరిగింది. దీనివలన ఆయా ప్రాంతాలలో ఆయా చెరువులక్రింద ఉన్న వ్యవసాయదారులకు లాభం జరిగింది. ఈ సంవత్సరం వచ్చిన వరదలవల్ల జరిగే నష్టాన్ని తగ్గించటానికి ముందుచూపుతో ప్రభుత్వం రిజర్వాయర్‌లలో ఉన్న వాటర్ లెవెల్స్ చాలా ఎఫెక్టివ్‌గా కంట్రోల్ చేసింది.

ఈ సంవత్సరం మహారాష్ట్రలో, కర్ణాటకలలో వరదలవలన భారీనష్టం సంభవించినప్పటికీ మన రాష్ట్రంలో అటువంటి సమస్య ఉత్పన్నం కాలేదు. శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం పైస్థాయికి రాకముందే వచ్చే నీటి ప్రవాహాన్ని అంచనావేసి క్రింది ప్రాంతాలు నీటి ముంపుకు గురికాకుండా ముందుగానే గేట్లు తెరిచి నీటిని విడుదలచేయటం జరిగింది. నాగార్జునసాగర్‌లో కూడా పూర్తిస్థాయిలో నీటిమట్టం రాకముందే ముందుచూపుతో నీటిని విడుదలచేయటంవలన లోతట్టు ప్రాంతాలలో వరద భీభత్సం లేకుండా రాష్ట్రప్రభుత్వం చూసింది.

క్రొత్త ప్రాజెక్ట్‌లకు అంకురార్పణచేసి ఆయా ప్రాజెక్ట్‌లను పూర్తిచేయటమేకాకుండా ఉన్న నీటిని సమర్థవంతంగా వాడుకోవటానికి చేసే ప్రయత్నాల్లో భాగంగా, ఎన్నో దశాబ్దాలనుండి అలాగే పడిఉన్న చెరువులు, కుంటలను ఆధునీకరించేందుకై చేసే ప్రయత్నాల్లో భాగంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం మోడ్రనైజేషన్ ప్రోగ్రామ్స్‌ను పెద్దయెత్తున తీసుకోవటం జరిగింది. తాండవ మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు రూ.55 కోట్లతో మోడ్రనైజేషన్ ప్రోగ్రామ్ మొదలుపెట్టబడింది. రైవాడ రూ.21.42 కోట్లు, కోనం రూ.10.8 కోట్లు, మున్నేరు రూ.35 కోట్లు, లక్నవరం రూ.11.87 కోట్లు, కాకతీయుల కాలంనాటినుండి అలాగే పడి ఉన్న రామప్ప చెరువుకు రూ.6.60 కోట్లు, బుగ్గవంకకు 4.64 కోట్లు, పోచారంకు రూ.14.30 కోట్లు, ఘనపూర్ ఆయకట్టుకు రూ.4.62 కోట్లు, యోగివేమన ప్రాజెక్ట్‌కు రూ.4.40 కోట్లు, రామడుగు ప్రాజెక్ట్‌కు రూ.19.83 కోట్లు, మిగిలిన ప్రాజెక్ట్స్‌కు రూ.9.82 కోట్లు, అదేవిధంగా మహబూబ్‌నగర్ కెనాల్‌కు ఘనపూర్ ఆయకట్టుక్రింద ఉన్నదానికి రూ.5.20 కోట్లు ప్రపోజల్స్ రెడీగా ఉన్నాయి. త్వరలోనే అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్ ఇచ్చి చేస్తాము. దీనితో దాదాపు రూ.203.72 కోట్లు ఖర్చుపెట్టి ఈ మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు ఆధునీకరించి నీటిని సమర్థవంతంగా వాడుకోవటానికి, చివరి ఆయకట్టు భూములకు కూడా నీరిచ్చే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

మేజర్ ఇరిగేషన్ క్రింద ఆర్.డి.ఎస్.లో రూ.72 కోట్లు, నిజాంసాగర్ ప్రాజెక్ట్‌కు రూ.22 కోట్లు, ఎల్.ఎల్.సి.కి రూ.7 కోట్లు, మొత్తం రూ.101 కోట్లతో తీసుకోవటం జరిగింది. ఈ సంవత్సరం కృష్ణా డెల్టా, గోదావరి డెల్టా, పెన్నా డెల్టా మోడ్రనైజేషన్‌కు జె.బి.ఐ.సి. ఫండింగ్ కోసం మనం నివేదించాము. It is likely to be cleared early this year. అదేవిధంగా నాగార్జునసాగర్ ఆయకట్టు ఆధునీకరించటం కోసం సుమారు రూ.3,000 కోట్ల ప్రపంచబ్యాంక్ నిధులను తీసుకోవటానికి కేంద్రప్రభుత్వానికి పంపటం జరిగింది. ప్రపంచబ్యాంక్ సూత్రప్రాయంగా అంగీకరించినది. ఈ ప్రపోజల్ ఒకటి, రెండు రోజుల్లో క్లియర్ అవుతుందనే ఆశాభావం ఉన్నది. వచ్చే రోజుల్లో ఈవిధంగా ఆధునీకరణ చేయటంతోపాటు రాష్ట్రంలో ఉన్న ఫ్లడ్ బ్యాంక్స్‌కు కూడా ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.50 కోట్లు కేటాయించి వాటిని కూడా చేపట్టటం జరుగుతోంది. దీనివల్ల వరదల్లో నష్టం వాటిల్లకుండా

ప్రొటెక్షన్ మెజర్స్ తీసుకోవటానికి అవకాశం ఉన్నది. ఒకవైపు క్రొత్త ప్రాజెక్ట్‌లతోపాటు ఉన్న ప్రాజెక్ట్‌లద్వారా నీటిని సమర్థవంతంగా వాడుకోవటానికి, టేల్యాండ్ భూములకు నీటిని అందించటానికి ఇంత పెద్దయెత్తున రాష్ట్ర చరిత్రలో ఏ ప్రభుత్వమూ, ఏనాడూ చేపట్టలేదు.

చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సింగూరు జలాలను ఆ ప్రాంతంలో వాడుకోవటానికి చేసే ప్రక్రియలో భాగంగా ఈ రాష్ట్రప్రభుత్వం 40,000 ఎకరాల కోసం రూ.85 కోట్లు శాంక్షన్‌చేసి టెండర్స్ పిలవటం జరిగింది. త్వరలోనే ఈ కార్యక్రమం మొదలవుతుంది. ఎన్నో సంవత్సరాలనుండి కలగా మిగిలిన సింగూరు నీరు ఆ ప్రాంతవాసులకు ఉపయోగపడేందుకై చేసే కృషిలో భాగంగా ప్రభుత్వం వచ్చిన మొదటి వారంలోనే ఆ ప్రాంత శాసనసభ్యులతో సమావేశం ఏర్పాటుచేశాము. జిల్లా ఎమ్.ఎల్.ఎ.లతో ముఖ్యమంత్రిగారు సమీక్షించి వెనువెంటనే తీసుకున్న నిర్ణయాల్లో ఇది ఒకటి. ఇది ఈ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం.

ఈ మధ్య కాలంలో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లేకుండానే పనులు ప్రారంభిస్తున్నారనే ఆరోపణలుచేస్తూ ప్రాజెక్ట్‌లను అడ్డుకునే పని జరుగుతోంది. Administrative sanction is basically an intention of the government to provide funds. There is no hard and fast rule. గతంలో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లేకుండా టెండర్స్ పిలిచిన సందర్భాలు ఉన్నాయి. ముఖ్యంగా ఎ.ఎమ్.ఆర్.పి.గాని, తెలుగుగంగగాని, ఎస్.ఆర్.బి.సి.కిగాని ఈరకంగా చేశాము.

సా.6.50

శ్రీ కొమిరెడ్డి రాములుః అధ్యక్షా, డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారు మేజర్ ఇరిగేషన్ మంత్రిగా చేస్తున్న జలయజ్ఞాన్ని ఈ హౌస్‌లోని అందరు కూడా సంపూర్ణంగా బలపరుస్తూ వారిని అభినందిస్తున్నారు. ఈ రోజు దేశంలో ఎక్కడ చూసినా దీనిని అభినందిస్తూన్నారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, సాంకేతికపరమైన విషయాలను నిపుణులే చర్చించి ఏకాభిప్రాయానికి రాలేనటువంటి పరిస్థితులుంటే..... ఈ విషయాలను అందరూ దయచేసి బాగా అబ్జర్వ్ చేయాలని కోరుతున్నాను. సాంకేతికపరమైన విషయాలను నిపుణులే చర్చించి విభేదించి సాంకేతికంగా వున్న అంశాలను, సామాన్యులకు అర్థం కాని విషయాలను ఈ సభలో కాని, బయట కాని కొంతమంది రకరకాలుగా చిత్రీకరించారు. నేను ఆ విషయాల జోలికి పోదలచుకోలేదు. ఐ జస్ట్ వాంటెడ్ టు మేక్ ఎ స్టేట్‌మెంట్ అధ్యక్షా...... ఈ రకంగా తప్పుడు అపోహలు సృష్టించడానికి చేసే ప్రయత్నాలను దయచేసి మానుకోవాలని కోరుతున్నాను. నిపుణులే విభేదించి ఏకాభిప్రాయానికి రాలేని పరిస్థితుల్లో మరి ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టింది అంటే......

(అంతరాయం)

ఎవరు బయట వున్నా, ఎవరు లోపల వున్నా, ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రభుత్వ నిర్ణయానికి తిరుగులేదని చెప్పడానికి మాత్రమే ఈ మాట చెబుతున్నాను. అందుకే రకరకాలుగా ప్రభుత్వ కాగితాలను ఏ స్థాయిలో వున్నాయనే విచక్షణ కూడా లేకుండా తీసుకొచ్చి ఈ ప్రభుత్వం తప్పు చేసిందని రకరకాలుగా చెబుతూ కొంతమంది ఈ సభలో మాట్లాడడం చాలా బాధాకరమని చెప్పి వాళ్ల క్రెడిబిలిటీ ఎంత వుందో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను. ఇంత పెద్ద కార్యక్రమాలు చేస్తున్నప్పుడు అక్కడక్కడ తప్పులు జరగవని నేను అనను. కాని తప్పులను గుర్తించి సరిచేసుకోవడం, ఆ తప్పుల ద్వారా ఈ కార్యక్రమాలకు అడ్డంకులు రాకుండా వుండేవిధంగా చేసే ప్రయత్నంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వుందని మాత్రం నేను చెబుతున్నాను. ఇక్కడ కనుక చూసినట్లయితే ఆ విధంగాసభ్యులు కాని, బయటి వ్యక్తులు కాని చేయడం మంచిది కాదనే మాట నేను చెబుతున్నాను. అధ్యక్షా, ఒక నానుడి వుంది మన గ్రామాలలో ..... ఇల్లు కట్టి చూడు పెళ్లి చేసి చూడు అని. ఎంతో బాధ్యతాయుతంగానూ ఎంతో బరువుతోనూ కూడుకున్నది ఒక కుటుంబం ఇల్లు కట్టుకోవడం కాని, ఒక వివాహం చేయడం కాని.

ఇది ఎంత గురుతరమైన బాధ్యతో అనేది మనం అర్థం చేసుకోవాలి. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం వుందని, స్వేచ్ఛ వుంది కదా అని రకరకాలుగా మాట్లాడి అడ్డంకులు సృష్టించే దిశలో చివరి లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ ప్రభుత్వం, ఈ రాష్ట్రం ఎంత నష్టపోతుందో దయచేసి.........

(అంతరాయం )

నేనేమీ అనడం లేదు మహానుభావా...... ఇల్లు కట్టి చూడు పెళ్లి చేసి చూడు అనే సామెత గురించి మాత్రమే చెబుతున్నాను. ఏ కుటుంబమైనా ఇల్లు కట్టుకోవడం గాని, వివాహం చేయడం గాని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటారు. ఎన్నో బాధలకు లోనైనా ఎన్నో రకాల అనుభవాలను నెమరువేసుకుంటూ ఎంతోమంది సహాయ సహకారాలు తీసుకుంటే తప్ప అలాంటి చిన్న పనులు కూడా చేయలేని స్థితిలోవున్న ప్రస్తుత ఈ సమాజ పరిస్థితుల్లో, ఈ వ్యవస్థలో......... అలాంటివి చేయడం సామాన్యం కాదు. ఈ వ్యవస్థ కూడా మేము ప్రభుత్వంలోకి రాగానే తీసుకు వచ్చింది కాదు...... ఇది ఆ విధంగా వస్తూ వుంది. ఆ వ్యవస్తను సంస్కరించి, అదే వ్యవస్త ద్వారా మేము ఆశించిన ఫలితాల కోసం, మేము నిర్దేశించుకున్న లక్ష్యాల కోసం కృషి చేసే సందర్భంలో మీరు అభినందించకపోయినా ఫరవా లేదు కాని అడ్డంకులు మాత్రం కల్పించవద్దని నేను అంటున్నాను. అందుకే ఈ శాఖలో పని చేస్తున్న సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా కాకుండా ప్రోత్సహించేవిధంగా కార్యక్రమాలు వుంటే బాగుంటాయని మాట్లాడుతున్నాను. నిజంగా అయితే చాలా మాట్లాడాలని వుంది. ఎన్ని గంటలైనా మాట్లాడవచ్చు. ఈ హౌస్‌లో మాట్లాడిన ప్రతి సభ్యుడు ప్రతి సందర్భంలో ఏమేమి మాట్లాడారో సమాధానం చెప్పడానికి అవకాశం కావాలని కూడా ఆశించాను. ఇప్పుడు కూడా చెప్పవచ్చు. నేను చర్వితచరణంగా ఆ విషయాల జోలికి పోకూడదని నా శాఖకు సంబంధించిన బడ్జెట్ డిమాండ్ల మీద నా ప్రసంగాన్ని, నా సమాధానాన్ని ముగిస్తున్నాను. చాలా బాధ కలుగుతున్నది. ఇంత బరువు బాధ్యతలతో కూడుకున్న పనులలో, అంశాలలో కృషి చేస్తున్న సందర్భంలో ఏ రకంగా మాట్లాడారో ఆలోచించినట్లయితే అప్పుడప్పుడూ చాలా బాధ కలుగుతుంది. కాని సంపూర్ణంగా అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఈ విషయంలో ఎన్ని అడ్డంకులు వచ్చినా ఈ కార్యక్రమాలు పూర్తి చేయడానికి ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నది. డాక్టర్ రాజశేఖర రెడ్డి గారు ఈ కార్యక్రమాలకు సంబంధించి ప్రతి రోజూ కూడా పేపర్లలో వచ్చిన వార్తల ఆధారంగా ఎంక్వయిరీ చేయించి అడ్డంకులు రాకుండా, ఏ మాత్రం లోపాలు లేకుండా వుండే విధంగా చేస్తున్న సందర్భంలోనేను కూడా వారికి ధన్యవాదాలు తెలుపుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన సందర్భంలోమీ అందరికి కూడా కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ I appeal to this House to grant a sum not exceeding Rs.12012, 92,14,000/- against Demand No. XXXIII (33) for Major Irrigation, Drainage and Medium Irrigation for 2006-2007.

CHAIRMAN: Sai Prasad Reddy Garu, today is your birthday. On behalf of myself and on behalf of the entire House, I wish you a happy birthday.

శ్రీ ఎస్.విజయరామరాజుః అధ్యక్షా, ఈ మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించిన డిమాండ్లపై అనేకమంది గౌరవ సభ్యులు మాట్లాడి ఎన్నో విలువైన సూచనలు చేశారు. వాటిని నేను మనస్ఫూర్తిగా స్వాగతిస్తూ వారు చేసిన సూచనలకు అభినందనలు తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, ఈ సంవత్సరం మనం రాష్ట్ర అవతరణ స్వర్ణోత్సవాలను జరుపుకుంటున్నాము. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి నేతృత్వంలోని ఈ ప్రభుత్వం నిజంగా ఇరిగేషన్‌కు సంబంధించి ఒక స్వర్ణయుగాన్ని తీసుకువస్తుందని చెప్పడానికి నేను ఎటువంటి సంకోచం కాని, సందేహం కాని వ్యక్తపరచదలచుకోలేదు. అంతే కాకుండా మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి 2006-07వ సంవత్సరంలో బడ్జెట్ కేటాయింపులు ఒకసారి పరిశీలిస్తే గతంలో ఎన్నడూ లేనివిధంగా కేవలం ఈ చిన్న నీటిపారుదల శాఖకు సంబంధించి రు. 769 కోట్ల 66 వేలను కేటాయించడం జరిగింది. ఇది సామాన్యమైన విషయం కాదు. ముఖ్యంగా ఈ చిన్న నీటిపారుదల శాఖ ఇక్కడ చాలా ముఖ్యమైన శాఖ.

రా.7.00

ఎందుకంటే ఈ రాష్ట్రంలో ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో ఈ మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించినటువంటి సోర్సెస్ వున్నాయి. గత పది సంవత్సరాలుగా ఈ చిన్న నీటి వనరులను గత ప్రభుత్వం అలక్ష్యం చేస్తే ఆ నష్టాన్ని పూడ్చడానికి, దాన్ని కవర్ చేయడానికి, దాని అధిగమించడానికి ఈ ప్రభుత్వం ఎంతో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోంది. ముఖ్యంగా చిన్న నీటిపారుదల శాఖ పరిధిలో వున్న చిన్నచిన్న చెరువుల నిర్మాణం గాని, వాటి రెస్టోరేషన్ కార్యక్రమం గాని నాబార్డు, సాధారణ ప్రణాళిక, ప్రత్యేక ప్రణాళిక, గిరిజన ఉప ప్రణాళిక ద్వారా చేపట్టడం జరుగుతోంది. అంతేగాకుండా ఈ సంవత్సరమైతే సత్వర ఆయకట్టు అభి వృద్ధి పథకం , that is called AIBP , Accelerated Irrigation Benefit Programme , దీనికోసం కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 350 కోట్లను ఇవ్వవలసిందిగా మొట్టమొదటిసారిగా చిన్ననీటి పారుదల శాఖ నుంచి అభ్యర్థించడం జరిగింది. దానికి సంబంధించి కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక ఒప్పందం తెలియజేశారు, ఒక అవగాహన కుదుర్చుకోవడం జరిగింది. అలాగే JBIC - Japanese Bank of International Cooperation ద్వారా కొత్త చెరువుల నిర్మాణం, రెస్టోరేషన్ జరుగుతోంది. దీనికి సంబంధించి రూ. 10వేల కోట్లతో ఒక అవగాహన కుదుర్చుకోవడానికి ఇటీవల some hectic action కూడా ఈ సందర్భంగా తీసుకోవడం జరుగుతోంది. దాదాపు 66వేల పంచాయతీ ట్యాంకులను కొత్తగా ఈ సంవత్సరం మైనర్ ఇరిగేషన్ పరిధిలోకి తీసు కరావడం జరిగింది. గతంలో ఈ 66వేల చెరువులు చాలా అలక్ష్యానికి గురికాబడ్డాయి. ఇవి చాలా వరకు abandoned tanks గా మిగిలిపోయాయి. నీటి పునరుద్ధరణకు భారీ ఎత్తున కార్యక్రమం జరుగుతోంది. దీనికి సంబంధించి వరల్డ్ బ్యాంకుతో టాక్స్ జరుగుతున్నాయి. దానికి సంబంధించి రూ. 10వేల కోట్లు తీసుకరావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి, తప్పకుండా తీసు కొస్తాం . ఎందుకంటే, రాజశేఖర్ రెడ్డిగారి పట్టుదల మనకు తెలియంది కాదు. దీనికి సంబంధించి వరల్డ్ బ్యాంకును ఒప్పించి తీసుకరావడం జరుగుతుంది. అలాగే నాబార్డు నుంచి రూ.300 కోట్లు తీసుకరావడం జరుగుతుంది. వాటితో 2006-07 సంవత్సరంలో మైనర్ ఇరిగేషన్ క్రింద కొత్తగా 60వేల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

గత వర్షాకాలంలో వచ్చిన వరదల వల్ల ఏ ట్యాంక్స్ అయితే బ్రీచ్ అయ్యాయో వాటిని తిరిగి పునరుద్ధరించే నిమిత్తం రూ. 20కోట్లు కేటాయించడం జరుగుతోంది. డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారు తన రాజీవ్ పల్లెబాట సందర్భంగా మైనర్ ఇరిగేషన్ కు సంబంధించి దాదాపు 79 పనులకోసం హామీలు ఇవ్వడం జరిగింది. ఆ హామీలన్నీ కూడా అమలయ్యేటట్లు చూస్తున్నాం, అందులో ఇప్పటికే 49 పనులు ప్రారంభించడం జరిగింది. అలాగే పన్నెండింటికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది. మిగతా 18 కి ఇప్పుడు అంచనాలు తయారుచేస్తున్నాం, వాటికి కూడా త్వరలో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. చాలావరకు భారీ, మధ్య తరహా సాగునీటి శాఖా మాత్యులు గౌరవనీయులు శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారు వారి సుదీర్ఘ జవాబులో అన్ని విషయాలు కూడా చెప్పారు. ఆయన మేజర్, నేను మైనర్ కాబట్టి ఆయనతో సమానంగా ఇప్పుడు మీకు నేను ఉపన్యాసం ఇవ్వలేను. దయచేసి మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించిన డిమాండ్ క్రింద రూ. 769.66 కోట్లు కేటాయించడం జరిగిందో, దాన్ని మీరంతా ఆమోదించవలసిందిగా సవినయంగా కోరుతూ నేను ముగిస్తున్నాను.

*శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఈరోజు ఎనర్జీ డిమాండు మీద చాలా మంది గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ చాలా మంచి సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. రాబోయే సంవత్సరంలో ఇంకా మంచిగా చేయడానికి వారు ఇచ్చిన సలహా లను అవసరమైన మేరకు పాటిస్తాం . ఈ సంవత్సరం దేవుని దయ వల్ల రాష్ట్రంలో మంచి వర్షాలు పడ్డాయి. దాంతో మనకున్న మేజర్ ప్రాజెక్టులన్నింటిలో కూడా ఎక్కువగా నీరు రావడం జరిగింది. ఈ ఖరీఫ్‌లో చాలా మంచిగా పంటలు వచ్చాయి, అన్ని పంటలకు నీరు ఇవ్వడం జరిగింది. మన ఆంధ్రప్రదేశ్‌లో 24.53 లక్షల వ్యవసాయ పంపుసెట్లు వున్నాయి. ఈ ఖరీఫ్‌లో ఏడు గంటలే కాకుండా అవసరమున్న చోట్ల ఇంకా అదనంగా కరెంటు ఇచ్చి అక్కడ వున్న పంటలను కాపాడి, ఎవరికీ ఇబ్బంది లేకుండా కరెంటు సప్లై చేయడం జరిగింది.

---

* An asterisk before the name indicates confirmation by the Member.

గత ఐదారు సంవత్సరాల తర్వాత మొట్టమొదటిసారిగా ఈ సంవత్సరం మంచి వర్షాలు వచ్చాయి. గ్రౌండ్ వాటర్ వుంది కాబట్టి రబీలో కూడా సాగు విస్తీర్ణం పెరగడానికి అవకాశం వుంది. గ్రౌండు వాటర్ వుంది కాబట్టి ప్రతి రైతూ కూడా ఇంతకు ముందు ఒక ఎకరం వేస్తే ఇప్పుడు రెండు ఎకరాలు, రెండు ఎకరాలు వేసింటే ఇప్పుడు మూడు ఎకరాలలో పంటలు వేయ డానికి ప్రయత్నం చేయడం జరుగుతోంది. మోటర్ హార్స్ పవర్‌ను కూడా 5 హెపి నుంచి 7, 7.5 హెచ్‌పి కి, 10 హెచ్‌పి నుంచి 15 హెచ్‌పి కి మార్చుకుని ఎక్కువ పంటలు పండించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో వున్న 24.53 లక్షల వ్యవ సాయ మోటర్లలో అన్ని మోటర్లు కూడా నడుస్తున్నాయి. దానివల్ల రాష్ట్రంలో కనీవినీ ఎరుగుని రీతిలో మనకు డిమాండ్ రావం జరి గింది. ఎప్పుడూ కూడా రబీలో ఇంత డిమాండు రాలేదు. మనకు ఎప్పుడు వచ్చినా హైయస్ట్ డిమాండు 161 మిలియన్ యూనిట్లుంటే, అది 168 మిలియన్ యూనిట్లకు రావడం జరిగింది. మార్చి 2 వ తేదీ నాటికి 171 మిలియన్ యూనిట్లు దాటితే కేవలం మన రాష్ట్రమే గాకుండా సౌత్ ఇండియాలో వున్న గ్రిడ్‌కు ఇబ్బంది వస్తే దాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేసి ఇదే అసెంబ్లీలో హామీ ఇచ్చారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా రైతులకు మాత్రం ఖచ్చితంగా ఏడు గంటలపాటు కరెంటు ఇవ్వాలని, అలాగే పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు ఎటువంటి సమస్యలు రాకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని అదనంగా 600 మెగావాట్ల కరెంటును కొనుగోలు చేయడం జరుగుతోంది. తమిళనాడు నుంచి 300 మెగావాట్ల కరెంటును ఫిబ్రవరి ఫస్ట్ నుంచి కొంటున్నాం, కేరళ నుండి 200 మెగావాట్లు గ్రిడ్ నుంచి కూడా 100 మెగావాట్లు కొని ఈ ఒక టెన్నర మాసంలో రూ. 123 కోట్లు కరెంటు కొనుగోలుకు ఖర్చు చేశాం , అంటే రోజుకు రూ. 5కోట్ల నుంచి 6 కోట్ల విలువైన కరెంటును కొని రైతులకు గాని, విద్యార్థులకు గాని, ఇండస్ట్రీస్‌కు గాని ఎక్కడా కూడా తక్కువ రాకుండా చేయడం జరుగు తోంది. రైతులను కాపాడాలన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్యోద్దేశ్యం . అందుకు ఎటువంటి త్యాగమైనా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. రైతుల కష్టాలను తొలగించడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి వుంది, వారికి అవసరమైన కరెంటును ఇవ్వడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, చాలా మంది గౌరవసభ్యులు అడుగుతున్నదేమంటే, రైతులకు ఇస్తున్న ఏడు గంటల కరెంటును టూ స్పెల్స్‌లో గాకుండా ఒకే స్పెల్‌లో అది కూడా డే టైములో ఇవ్వాలని అడగడం జరిగింది. మీకు తెలుసు రైతుల మీద ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో . తాము అధికారంలోకి వస్తే రైతులకు ఇచిత కరెంటు ఇస్తామని డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారు ఆనాడు చెప్పారు, ఆ మేరకు గత 23 మాసాల నుంచి రైతులకు ఉచితంగా నాణ్యమైన కరెంటును ఇస్తున్నాం . రైతులకు సంబంధించిన రూ. 1225 కోట్ల కరెంటు బకాయిలను ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాఫీ చేసిన సంగతి తమరికి తెలుసు . ఇంత చేసిన మాకు రైతులకు ఒకేసారి వరుసగా పగలు ఏడు గంటల పాటు కరెంటు ఇవ్వాలని వున్నా డిమాండు ఒకేసారి పెరగడం వల్ల, గ్రిడ్ సమస్య రావడం వల్ల మేము ఒక స్పెల్‌లో ఇవ్వకుండా టూ స్పెల్స్‌లో ఇస్తున్నాం . ఏడు గంటల్లో పగలు నాలుగు గంటలు వర సుగా, కొన్ని చోట్ల రాత్రి మూడు గంటలు వరసగా ఇస్తున్నాం . రైతులకు ఉచిత కరెంటు ఇస్తూ, కరెంటు బకాయిలను మాఫీ చేస్తూ ముందుకు పోతున్న మా ప్రభుత్వానికి రైతులకు ఇబ్బంది పెట్టాలనే ఎలాంటి ఆలోచన లేదు. రైతుల కష్టాలను తొలగించి వారిని కాపాడాలనే ప్రయత్నం చేస్తున్నాం .

రా.7.10

కొంత మంది మా సభ్యులు కూడా చెప్పారు రాత్రి పూట ఇస్తే రైతులకు కొద్దిగా కష్టమవుతుందని. ఆ కష్టం నాకు కూడా తెలుసు. ముఖ్యంగా ఐ.డి. క్రాప్‌కు నష్టం వస్తుందని చెప్పారు. వేరే ప్రాంతంలో కంటే ముఖ్యంగా మా నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో చాలా మంది యువకులు దుబాయ్, మస్కట్ వంటి విదేశాలకు వెళ్లి ఉద్యోగాలు చేస్తుంటారు. దాంతో వారి

భార్యలు రాత్రిపూట పొలాల దగ్గరకు వెళ్లవలసి వస్తోంది. దాని వల్ల ఆడవాళ్లకు కష్టమవుతోంది. అది మాకు కూడా తెలుసు. అయితే ఆ సమస్యను అధిగమిస్తామనే నమ్మకం మాకు ఉంది. పగలు ఇస్తున్న వారికి రాత్రిపూట, రాత్రి వేళల్లో ఇస్తున్న వారికి పగలు ప్రతి వారం మారుస్తాము. రబీలో ఈ విధంగా రెండు **spells** ల్లో ఇవ్వడం కొత్త కాదు.

ఇకపోతే, ఏడు గంటల కంటే ఎక్కువ కరెంట్ ఇవ్వాలంటున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం వల్ల గాని, బ్రేక్ డౌన్ అవడం వల్ల కాని లేదా ఎక్కడైనా పొరపాటు జరిగితే, ఎంత కరెంట్ సరఫరా తగ్గుతుందో అంత మేరకు వెంటనే రాత్రి వేళల్లో కరెంట్ ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నాము. ఎక్కడయితే 7 గంటల కంటే తక్కువ విద్యుత్ సరఫరా జరుగుతుందో అంత మేరకు సరఫరా చేయాలని ఎస్.ఇ.లందరికీ ఆదేశాలివ్వడం జరిగింది. ఫిబ్రవరి, మార్చి నెలల్లో **over drawals** వల్ల రూ.123 కోట్లు ఖర్చు చేశాము. ఏది ఏమైనప్పటికీ రైతులకు 7 గంటలపాటు విద్యుత్‌ను సరఫరా చేయడం జరుగుతుంది.

అలాగే ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలోనే కాకుండా, ప్రతి వారంలో రెండు రోజులు కరెంట్ సరఫరాను రెవ్యూ చేయడమే కాకుండా, గ్రామాలకు వెళ్లినపుడు, రైతుల్ని డైరక్టుగా అడుగుతున్నారు ఏడు గంటలు ఎక్కడైనా రాకపోతే తెలియచేయమని. కొన్ని చోట్ల లో ఓల్టేజ్ సమస్య వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. అటువంటి వాటిని వెంటనే రిపేర్లు చేసేందుకు గాను 260 రీప్లేస్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి, 24 గంటల్లోనే కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు రీప్లేస్ చేయాలని చెప్పి ఆదేశాలివ్వడం జరిగింది. అందుకు రోలింగ్ స్టాక్ సిద్ధంగా ఉంచడమయింది. 12,214 రోలింగ్ స్టాక్‌లో ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టడం జరిగింది. కావాలంటే జిల్లాల వారీగా నేను బ్రేకప్ కూడా ఇస్తాను. గతంలో ఇక్కడ చర్చకు వచ్చినపుడు నేను స్వయంగా రిపేర్ సెంటర్లు చూసి వచ్చాను. కొన్ని చోట్ల చిన్న చిన్న పొరపాట్లు ఉంటే ఉండోచ్చు. కాని మేజర్‌గా మేము ఖచ్చితమైన ఆదేశాలిచ్చాము కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను 24 గంటల లోపల రీప్లేస్ చేయాలని.

కాని గౌ.శాసనసభ్యులు రాజేందర్‌గారు మాట్లాడుతూ, నాగార్జునసాగర్ డౌన్ స్ట్రీమ్‌లో నల్గొండ జిల్లా దేవులపల్లిలో 21.6 కి.మీ. వద్ద టేయిల్ పాండ్ డ్యామ్ నిర్మాణాన్ని పూర్తి చేస్తే మనకు అదనంగా మరో వేయి మె.వా. విద్యుత్ ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అది చేయడం జరుగుతుంది. ఆఫ్ పీక్ అవర్స్‌లో పంపు **mode** (మోటార్లను) రన్ చేసి, తద్వారా వచ్చిన సర్‌ప్లస్ ఎనర్జీని పీక్ అవర్స్‌లో ఉపయోగించుకోవడం జరుగుతుంది. లో ఓల్టేజ్ సమస్యను తొలగించి, క్వాలిటీ కరెంట్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో 2005-06 సం.లో **16,EHT 5 Stations**140 11/33 కె.వి. సబ్ స్టేషన్లు, 61611 డిటిఆర్స్ వంటి అనేక సబ్ స్టేషన్లను ఈ సంవత్సరం మేము కొత్తగా ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే రైతులు తమ ఫిర్యాదులు ఇచ్చేందుకు వీలుగా 324 కాల్ సెంటర్స్ ఏర్పాటు చేశాము.

కెపాసిటర్స్ విషయానికి వస్తే, నూతన విధానం ప్రకారం 2006, మార్చి నెలాఖరుకల్లా కెపాసిటర్స్‌ను పెట్టుకోవాలి. 2008 లో కెపాసిటర్సే కాకుండా, ఐఎస్ఐ మార్కు గల మోటార్లను, ఫుట్‌వాల్స్‌ను ఛేంజ్ చేసుకోవాలి. ఈ ప్రభుత్వం రాగానే రూ.1200 కోట్ల విద్యుత్ బకాయిలను రద్దు చేయడమే కాకుండా రైతులకు ఉచితంగా కరెంట్ ఇస్తున్న విషయం మనకు తెలుసు. కాబట్టి, 100, 200 రూ.ల ఖరీదు చేసే కెపాసిటర్లను రైతులే పెట్టుకుంటే, ఎనర్జీ 10 శాతం ఆదా కావడంతోపాటు రైతులకు లాభం కల్గుతుంది. **Discharge of water** కూడా ఎక్కువుగా వచ్చే అవకాశం ఉంది. రైతులు కూడా కెపాసిటర్లను పెట్టుకోవడానికి ముందుకు వస్తున్నారు. ముఖ్యంగా నిజామాబాద్ జిల్లాలో అయితే డిసిసిబి, డిసిఎంఎస్ ల ద్వారా ఋణాలు ఇప్పించి, కెపాసిటర్లను కొనుగోలు చేయించే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాము. 24 లక్షల్లో 2,63,000 కెపాసిటర్లను ఇప్పటి వరకు పెట్టుకోవడం జరిగింది. రైతులు సిద్ధంగా ఉన్నారు కాబట్టి మీరు కూడా రైతులు కెపాసిటర్లు పెట్టుకునేందుకు సహకరించాలని కోరుతున్నాను.

రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న కరెంట్ విషయానికి వస్తే, ప్రస్తుతం 11,151 మె.వా. విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. ఇందులో జెన్‌కో ద్వారా 6551 మె.వా., సెంట్రల్ గ్రిడ్ ద్వారా 2617 మె.వా., ఐపిపిఎస్ ద్వారా 966 మె.వా. ఉత్పత్తి జరుగుతోంది. భవిష్యత్తులో ఇంకా అదనంగా విద్యుత్ ఉత్పత్తి చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఆరు అల్ట్రా మెగా పవర్ ప్రాజక్టులను దేశంలో నిర్మిస్తామని ప్రకటించింది. దాంతో మన ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారికి లెటర్ వ్రాయడమే కాకుండా, కేంద్ర విద్యుత్ శాఖ మంత్రితో కూడా మాట్లాడి ఆంధ్రప్రదేశ్‌లో 4000 మె.వా. సామర్థ్యం గల ఒక మెగా పవర్ ప్రాజక్టు ఇవ్వాలని కోరడం జరిగింది. నిన్న కూడా కేంద్ర మంత్రితో మాట్లాడారు. కృష్ణపట్నంలో కోల్ బేస్డ్‌గా మెగా పవర్ ప్రాజక్టు కట్టాలని చెప్పారు. ఈ ప్రాజక్టు వచ్చినట్లయితే మనకు పూర్తిగా సర్‌ప్లస్ ఎనర్జీ అందుబాటులో ఉంటుంది. దీనికి రూ.15000 కోట్ల వ్యయం అవుతుంది. ఇది నాలుగున్నర సంవత్సరాల్లో పూర్తయ్యే అవకాశం ఉంది. త్వరలోనే సెంట్రల్ regulatory అథారిటీకి చెందిన టీమ్ రాబోతున్నది. అదే విధంగా ఎన్‌టిపిసి ఆధ్వర్యంలోని సింహాద్రి పవర్ స్టేషన్‌లో కూడా అదనంగా మరో వేయి మె.వా. విద్యుత్ ఉత్పత్తిని చేపట్టబోతున్నాము. దానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిన తక్షణమే ప్రారంభించగలము. అంతేకాకుండా హైదరాబాద్-కరీంనగర్ మధ్యలో ఎక్కడయితే నీటి వనరులు పుష్కలంగా ఉంటాయో అక్కడ మరో మెగా పవర్ ప్రాజక్టు కట్టాలని నిర్ణయించాము. అది గ్యాస్ బేస్డ్ ప్రాజక్టు. దీని ద్వారా 2100 మె.వా. విద్యుత్ ఉత్పత్తి చేయాలని నిర్ణయించాము. అలాగే కృష్ణపట్నం వద్ద 1600 మె.వా. మెగా పవర్ ప్రాజక్టు తీసుకుని వచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాము. తెలంగాణలోని వరంగల్ జిల్లాలో భూపాలపల్లి విషయం గతంలో అసెంబ్లీలో చర్చకు వచ్చినపుడు చెప్పాను. 2005 నవంబర్ నుండి జీరో డెడ్‌గా మొదలయింది. ల్యాండ్ అక్విజిషన్ పూర్తయింది. 500 మె.వా. విద్యుత్ ఉత్పత్తి చేసే ఈ ప్రాజక్టును వచ్చే మూడు సంవత్సరాల్లో పూర్తి చేసే అవకాశం ఉంది. వీలైనంత తొందరలో ఈ ప్రాజక్టును పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

రా.7.20

అధ్యక్షా, ఈ ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ కోసం రాబోయే 3 సంవత్సరాలలో రూ. 8,251 కోట్లు ఖర్చు చేయబోతున్నాం. 2004-05లో రూ.1,717 కోట్లు ఖర్చు చేయగా 2005-06లో 2,013 కోట్లు ఖర్చు చేస్తున్నాము. రూ.1430 కోట్లు గ్రామీణ ప్రాంతాలలో నెట్‌వర్కు కోసం ఖర్చు చేయబోతున్నాం. గత 2 సంవత్సరాలలో 400 కెవి 4; 220 కెవి 3 ; 132 కెవి 31 ; 33 కెవి 285 సబ్ స్టేషన్సును ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఎందుకంటే రాష్ట్రం అంతటిలో లోవోల్టేజి సమస్య లేకుండా చేయబోతున్నాం. రాబోయే 3 సంవత్సరాలలో 400 కెవి 5 సబ్ స్టేషన్సును; 5 ; 220 కెవి 16 ; 132 కెవి 33 ; 33/11 కెవి 752 సబ్‌స్టేషన్సును తీసుకురాబోతున్నాం.

సంవత్సరానికి 50 వేలు ఉచిత విద్యుత్తు, వ్యవసాయ కరెంటు, లక్ష తత్కాల్ కరెంటు కనెక్షన్ ఇవ్వడానికి ముందుకొచ్చాము. ఇష్టూ గతంలో ఇల్లీగల్‌గా గాని, రెగ్యులర్‌గా చేయకుండా కేవలం రూ. 6 వేలు డిడి కట్టి సంవత్సరానికి 98 వేలు / లక్ష కనెక్షన్స్ ఉంటే కొత్త పాలసీ ప్రకారం, మోటరు, కెపాసిటర్ , ఐఎస్ఐ పైప్స్ వేసుకుంటేనే ఇవ్వడానికి ఉండేది. అయితే మధ్యలో సి.ఎం రివ్యూ చేశారు. ఇది కాకుండా రైతులు ఏమంటున్నారంటే న్యూ పాలసీ ప్రకారం మీరు 2008 వరకూ మోటర్స్ ఇస్తున్నారు. కేవలం కెపాసిటర్స్ రెగ్యులర్ చేయమంటే, 98 వేల పంపు సెట్స్‌కి కూడా కేవలం ఒక కెపాసిటర్ మీదనే రెగ్యులర్ చేయడానికి ప్రభుత్వం ట్రాన్స్‌కో కి ఆదేశం ఇవ్వడం జరిగింది. కెపాసిటర్ కాస్ట్ రూ. 150 నుంచి 180 వరకు ఒక్కొక్క కంపెనీవి

ఉన్నాయి. మినిమం రూ. 150 ఉంది. కంపెనీల ద్వారా ప్రతి సెంటర్‌లో మేము పెడుతున్నాము. సెంట్రల్ బ్యాంకు వారి ద్వారా కొనుగోలు చేస్తున్నాము. నిజామాబాద్‌లో మేము రూ. 150 కి పెట్టిస్తున్నాము. ఒక్కొక్క కంపెనీకి ఒక్కొక్క రేటు ఉంటుంది.

అధ్యక్షా, 24,053 మోటర్స్‌కి ఏడు గంటలు కరెంటు సప్లయ్ చేస్తున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో 2404 లిఫ్ట్ ఇరిగేషన్స్ ఉన్నాయి. వీటికి 1616 గంటలు కరెంటు ఇస్తున్నాము. మీకు తెలుసు, ఇండస్ట్రీస్ విషయంలో మన సి.ఎం గారు ఆలోచన ఏమంటే కొత్త పరిశ్రమలు రావాలని. కొత్త పరిశ్రమలు వచ్చినపుడే రాష్ట్రం ముందుకు పోతుంది. లక్షలాది మంది అన్ ఎంప్లాయిడ్ యూత్ కి ఎంప్లాయిమెంటు ఇవ్వగలుగుతామనే ఉద్దేశ్యంతో భారత దేశ చరిత్రలో పవర్, ఒక యూనిట్‌కి 14 పైసలు తగ్గించడానికి నిర్ణయం తీసుకున్నాం . ప్రస్తుతం ఉన్న రూ. 3.70 నుంచి రూ. 3.56 కి తగ్గించడానికి ఎపిఆర్‌సి కూడా ఆమోదం తెలిపారు. రూ. 3.56 పర్ యూనిట్ భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో కంటే ఇండస్ట్రీస్‌కి అతి తక్కువ కాస్టుగా మనం ఇస్తున్నాం . దీని వల్ల మనకు కొత్త ఇండస్ట్రీస్ వస్తున్నాయి. బెంగుళూరు నుంచి ఇతర రాష్ట్రాల నుంచి చార్జీలు తక్కువగా ఉండడం వల్ల వస్తున్నారు. న్యూ ఇండస్ట్రీస్ పాలసీ ప్రకారం ఈ సంవత్సరం నుంచి 5 సంవత్సరాలకు కొత్త ఇండస్ట్రీ వస్తే 75 పైసలు అదనంగా రాయితీ, అనగా రూ. 2.95 కు ఇవ్వడం జరుగుతుంది. ఏ రాష్ట్రంలోనూ ఇంత తక్కువగా లేదు. కేవలం ఇండస్ట్రీస్‌ని ఎంకరేజ్ చేయాలని, కొత్త ఇండస్ట్రీస్ రావాలని సిఎమ్ గారు ఈ విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. అలాగే ఫెర్రో ఎలాయిస్ యూనిట్‌కి 2005-06 సంవత్సరంలో రూ. 2.85 కి విద్యుత్తు సరఫరా చేశాము. వాళ్లకు 22 పైసలు కన్సెషను సబ్సిడీ ఇవ్వడం జరిగింది. దానివల్ల రూ. 20 కోట్లు సబ్సిడీ ఇవ్వడం జరిగింది.

మిగతా ఏ కేటగిరీలోనూ యూనిట్ కాస్ట్ పెరగలేదన్న సంగతి మీకు తెలుసు. డొమెస్టిక్ గాని, అగ్రికల్చరుకు గాని, ఇండస్ట్రీస్ విషయంలో తగ్గించడమే తప్ప టారిఫ్ పెంచలేదు. అలాగే రూ. 295 దేశం మొత్తంలో టారిఫ్ అందరి కంటే తక్కువ . అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ విషయంలో 2004-05 లో రూ. 1817 కోట్లు ఉండగా 2005-06 లో రూ. 1509 కోట్ల సబ్సిడీ ఇస్తున్నాము. 2006-07 లో రూ. 1405 కోట్లు సబ్సిడీ ఇవ్వడం జరిగింది. ఇలా తగ్గించి నందువల్ల సిస్టం ఎఫిషియెన్సీ పెరిగింది. దాని వల్ల సబ్సిడీ తగ్గింది. ప్రభుత్వం వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇవ్వడంతోబాటు ఏప్రిల్ 2004 నాటికి ఉన్న రూ. 1254 కోట్ల ఎరియర్సును వైవ్ చేయడం జరిగింది. రూ. 1200 కోట్లు ఇవ్వడం జరిగింది . ఇదే కాకుండా అగ్రికల్చరు సెక్టారుకి 2004 నాటికి రూ. 2024 కోట్లు ఉండగా 2005-06 కి రూ. 2062 కోట్ల సబ్సిడీ ఇచ్చాము.

సింగిల్ బల్బు విషయంలో ఎలక్షన్ మేని ఫెస్టోలో చెప్పడం జరిగింది. దానికి 250 వోల్టు లోడు ఉన్న వాళ్లకి రూ. 10 చొప్పున వాళ్లకు రూ. 13.9 లక్షల కన్స్యూమర్స్ కి సెప్టెంబరు 2004 నుంచి నెలకు 1 కోటి 39 లక్షల సబ్సిడీ ఇస్తున్నాము. దీనికోసం 2004 లో రూ. 9 కోట్లు, అలాగే ఈ సంవత్సరం రూ. 9.74 కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం 2005-06 లో రూ. 12 కోట్ల 52 లక్షలు నిధులు విడుదల చేయడం జరిగింది. అలాగే ఎస్‌సి, ఎస్‌టి కాలనీలు, ట్రైబల్ హేబిటేషన్సు డిసెంబరు 2004 నాటికి ఉన్న ఎరియర్స్ సర్ చార్జీలు రూ. 22 కోట్ల 13 లక్షలను వైవ్ చేశాము. వాళ్లను 24 ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో డబ్బు పూర్తి చేయమని చెప్పడం జరిగింది. ప్రభుత్వం శాంక్షను చేసిన సర్ ఛార్జీలు ఫిబ్రవరి 6 నాటికి రూ. 16 కోట్లు వైవ్ చేసింది విడుదల చేయడం జరిగింది. 100 యూనిట్సులో ఉన్న డొమెస్టిక్ కనెక్షన్సుకి 30-11-05 నాడు మార్చి వరకూ వాళ్లకు ఉన్న 46 లక్షల వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుంది. ప్రస్తుతం రూ. 673 కోట్ల బకాయిలు ఉన్నాయి. 43 లక్షల ఇళ్లలో ప్రభుత్వానికి వచ్చేది రూ. 673 కోట్లు రావాలి. దానికి సర్ ఛార్జీ రూ. 179 కోట్లు ఉంది. ఆ రూ. 179 కోట్లు వైవ్ చేసి, కేవలం రూ. 494 కోట్లు రాష్ట్రంలో 3 ఇన్‌స్టాల్‌మెంట్సులో 3 నెలల్లో కట్టాలని అన్నాము. ఇది ప్రభుత్వం కల్పించిన మంచి అవకాశం .

రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుత్ యోజన కరెంట్ స్కీములో రాష్ట్రానికి రూ. 802 కోట్లలో 43 లక్షలు హౌస్ హోల్డు కనెక్షన్సు, లేని వారికి కేవలం రూ. 125 తో కనెక్షన్‌తో మీటరు, పోల్సు, వైర్లు కంప్లీట్‌గా రూ. 125 లకు ఇచ్చిన బ్రహ్మాండమైన

కేంద్ర ప్రభుత్వ స్కీం ఇది. దాని వల్ల మన రాష్ట్రానికి 43 లక్షల హౌస్ హోల్డు వాళ్లకు, 3017 హేబిటేషన్సుకు, 30 హామ్లెట్లకు గాని ఎస్‌సి, ఎస్‌టి కాలనీలకు గాని ఫ్రీ కరెంట్ ఇవ్వాలని చక్కని స్కీము తీసుకు వచ్చారు.
రా.7.30

ఇందిరమ్మ గ్రామాలుగా 8026 గ్రామాలను ఈ సంవత్సరం ఎంపిక చేశాము. దీనిలో 17,77,244 హౌస్‌హోల్డ్స్‌ను ఆర్‌జిజివై స్కీం కింద అందరికీ ఎలక్ట్రిఫై చేయబోతున్నాము. అలాగే మున్సిపాలిటిలలో 1.79 లక్షల ఇళ్లకు, అలాగే 13,162 కాలనీలకు ఎలక్ట్రిఫై చేయబోతున్నాము. హెచ్‌విడిఎస్ క్రింద గత రెండు సంవత్సరాలలో 170 కోట్ల రూపాయల వ్యయంతో 63,190 పంపుసెట్లను హెచ్‌విడిఎస్‌లుగా కన్వర్ట్ చేయడం జరిగింది. 2006-07లో 797 కోట్ల రూపాయలను ఆర్‌ఈసీ నిధులతో చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపూర్, నల్లగొండ, మహబూబ్‌నగర్, నిజామాబాద్ మరియు కరీంనగర్ జిల్లాలలో 3.5 లక్షల పంపుసెంట్లను హెచ్‌విడిఎస్ కు కన్వర్ట్ చేయడానికి నిర్ణయం తీసుకున్నాము. మిగతా పద్దెనిమిది లక్షల డెబ్బై నాలుగు పంపుసెట్లను హెచ్‌విడిఎస్‌కు కన్వర్ట్ చేయడానికి 5650 కోట్ల వ్యయం కాగల ప్రపోజల్‌ను జపాన్ ఇంటర్నేషనల్ బ్యాంకు ఫండ్‌కు పంపించడం జరిగింది. 7 గంటలు పూర్తి కరెంటు సరఫరా ఇస్తున్నాము శశిధరరెడ్డిగారు. మన గౌరవసభ్యులు సూచించిన సలహాలు మరియు సూచనలను మా విద్యుత్‌శాఖ పూర్తిగా అమలుపరుస్తూ ఇచ్చిన కట్ మోషన్స్‌గాని 148 నుండి 232 వరకు మరియు 1435 డిమాండు అనగా 1541 కోట్ల 89 లక్షల 61 వేల రూపాయలను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు: అధ్యక్షా, ఆర్ అండ్ బి శాఖకు సంబంధించిన ముఖ్యమైన విషయం చెప్పాలి. నాకు కాస్త ఒంట్లో బాగుండడంలేదు. ఈ విషయాన్ని ఎందుకు చెబుతున్నాను అంటే రామమోహన్ బాగున్నావా అని అడిగి వెంటనే ఈ రోడ్డు పని ఏమైంది అంటూ ఏదో ఒక స్లిప్ తీసి ఇస్తారు. రోజూ ఇంటికి వెళ్లేటప్పటికి చాలా రెప్రజెంటేషన్స్ తీసుకెళ్లవలసి వస్తుంది. గత ప్రభుత్వ కాలంలో జరిగిన నెగ్లిజెన్స్‌వలన చాలా రోడ్లు బాగుండలేని మాట వాస్తవం. అయితే ఈ సంవత్సరం బడ్జెట్ కట్ చేశారని టాక్ వచ్చింది. చాలా మంది రెప్రజెంటేషన్స్ ఇవ్వడం మానివేశారు. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పిందేమంటే రైతుల ఆత్మహత్యలు వ్యవసాయాన్ని నెగ్లెక్ట్ చేసినందువలన జరిగాయని చెప్పి కొంత మేరకు కొన్ని పనులు కట్ చేసిన మాట వాస్తవం . అయితే రోడ్లకు మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం చాలా ఎక్కువ శాంక్షన్ చేసిన మాట వాస్తవం . అలా అలవాటుపడిన శాసనసభ్యులు ఈ సంవత్సరం కాస్త తక్కువగా అనిపించి నా రోడ్లు బాగుచేయలేదని, నా రోడ్లు బాగుచేయలేదని అడుగుతున్నారు అనే మాట వాస్తవం . కానీ పూర్తిగా కట్ చేసినది సత్యం కాదు. కొంతమేరకు రోడ్లు వెడల్పు చేయడం, కొత్త రోడ్ల ప్రతిపాదనలు కాస్త తగ్గించుకొని ఇరిగేషన్ ప్రాజక్టులకు ఇవ్వమన్నారు. సభ్యులు విడిగా మాట్లాడితే ఇరిగేషన్‌కు ఇవ్వవలసిన మాట వాస్తవమని అందరూ అంటున్నారు. మరి సభలోకి వచ్చేటప్పటికి రోడ్లకు తగ్గిస్తే ఎలా అని అడుగుతున్నారు. పూర్తిగా తగ్గించలేదు. ఇప్పుడున్న పరిస్థితులను ఇంకా మెరుగ్గా ఉంచే బాధ్యత తీసుకున్నాము. కొత్త రోడ్లు వేయకుండా అంటే మేము పందొమ్మిది వేల కిలోమీటర్ల రోడ్లు గతంలో పంచాయతీరాజ్ శాఖ నిర్వహించే రోడ్లు ఆ శాఖ నుండి ఆర్ అండ్ బి శాఖకు బదిలీ చేయడం జరిగింది. అన్ని వేల కిలోమీటర్ల రోడ్లు ఎలా చేద్దామన్న ఆలోచన లేకుండా టేకప్ చేయడం జరిగింది. అందువలన గ్రామీణరోడ్ల భవిష్యత్ అగమ్యగోచరంగా ఉంది. వాటన్నింటినీ పునరుద్ధరించాలంటే కొంత సమయం పడుతుంది. అవన్నీ చేసుకుంటూ వస్తున్నాము. ఇంకా నాలుగు వేల కిలోమీటర్లు ఉంది. 14 వేల కిలోమీటర్లు కంప్లీట్ చేయడం జరిగింది. నేషనల్ హైవే అథారిటీ వేరు. రాష్ట్రంలో ఉన్న హైవేస్ వేరు. నేషనల్ హైవేస్ అన్నీ 4 లేన్ల రహదారులుగా మార్చడం జరిగింది. 50 వంతెనల మీద బ్రిడ్జిలుకట్టడంకోసం ఆ క్రమంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఫౌండేషన్ వేయడం జరిగింది శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం పనులు అనుకున్నట్లుగా శరవేగంగా జరుగుతున్నవి. ఇదే విధంగా పోర్ట్స్ డెవలప్‌మెంట్ విషయంలో కూడా ప్రత్యేక కేటాయింపులు చేసి డెవలప్ చేయడం జరుగుతుంది. ఆర్ అండ్ బి శాఖ నిర్వహిస్తున్న 66 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణ, నిర్వహణ మరియు భవనాల శాఖ టేకప్ చేసి వాటిని నిర్వహించడానికి అన్ని విధాల ప్రయత్నం

జరుగుతున్నది. 95.52 లక్షల చదరపు అడుగుల ప్రభుత్వ నివాస మరియు నివాసేతర భవనాల నిర్మాణ, నిర్వహణ బాధ్యత ఆర్ అండ్ బి నిర్వహిస్తున్నది.

సాధించిన విజయాలుః

గ్రామీణ రహదారులకు ప్రాధాన్యతనిచ్చి 500 కోట్ల రూపాయలు నాబార్డ్‌నుంచి తెచ్చి రోడ్ల నిర్వహణ చేయడం జరుగుతుంది. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్, ప్రవాస భారతీయ దివస్ మరియు కాలచక్ర సంధర్భాలలో ఆర్ అండ్ బి వ్యయప్రయాసలకు ఓర్చి స్వల్పకాలంలోనే రోడ్లు పూర్తి చేయడం జరిగింది. వరదలవల్ల రహదార్లకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఎంతో పొదుపుగా రహదారుల మరమ్మతులను చేపట్టి సకాలంలో రవాణా వసతులను కలుగచేయడమైనది. పరిపాలనా సౌలభ్యంకోసం ప్రతి జిల్లాలో ఒక సర్కిల్ ఆఫీసు ఉండాలని నిర్ణయం తీసుకొని కొత్తగా 5 సర్కిల్స్ శాంక్షన్ చేయడం జరిగింది.. రహదారులు, భవనాల శాఖ ఇరవై ఐదు లక్షల పైబడిన పనులన్నీ కూడా అవగాహన సదస్సులద్వారా నిర్వహించి చేపట్టాలని నిర్ణయించాము. ఈ అవగాహనా సదస్సులో జడ్‌పీటీసీ మెంబర్, ఎంపిటీసీ మెంబర్, ఆరోడ్డులో వచ్చే గ్రామ సర్పంచ్, ఆ ప్రాంత శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులను కూడా పిలిచి కండక్ట్ చేయడం జరుగుతుంది. ఇరవై ఐదు లక్షల రూపాయలకు పైబడిన పనుల ఎస్టిమేట్స్‌లో ఐదువేల రూపాయలను అవగాహనా సదస్సులకోసం కేటాయించాము. ఈ నిధులతో షామియానా, మైక్, పాంప్లెట్స్ ఖర్చులన్నీ డిపార్టుమెంట్ భరించేట్లుగా రూపొందించాము. ఈ అవగాహనా సదస్సుల ఏర్పాటు చేయడానికి కారణం ఏమంటే ఏమి మెటీరియల్ ఇస్తున్నారు, ఎంతవరకు ఉపయోగిస్తున్నారు అనేది నలుగురికి తెలిసే విధంగా పారదర్శకంగా తెలియజేయడంకోసం జరుగుతుంది. ఒక్క పనిని కూడా అవగాహనా సదస్సు కండక్టు చేయకుండా జరిగిన దాఖలాలు లేవు. టోల్‌గేట్ల వద్ద సెస్ వసూలు రద్దుచేయడం జరిగింది . ప్రభుత్వానికి నష్టం వస్తున్నప్పటికీ కూడా ప్రతి అర గంటకు వసూలుచేసే విధంగా ఉన్న టోల్‌గేట్లను రద్దుచేయడానికి ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకొనడం జరిగింది. రూ .500 కోట్లతో హడ్కో స్కీం క్రింద చేపడుతున్న రహదారుల విస్తరణ చేపట్టడం జరిగింది. రహదారులు, భవనాల శాఖలోని రహదారుల అభివృద్ధికి మరియు నిర్వహణకు రోడ్ పాలసీ రూపకల్పనచేసి ఒక ప్రత్యేక చట్టాన్ని తయారు చేయడం జరిగింది.

అలాగే జిలాల్లో యాక్సిడెంట్ల నివారణకోసం ప్రతి జిల్లాకు రెండు కోట్ల రూపాయలకు తక్కువ కాకుండా ఆయా ప్రాంతాలలో డివైడర్స్‌గాని, లేక మార్కింగ్‌గాని, బోర్డ్స్‌గాని ఏర్పాటుచేసి యాక్సిడెంట్లు నివారించడంకోసం కొంతవరకు ప్రయత్నం చేయడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి జిల్లా కలెక్టర్లను, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసులను అలర్ట్‌చేసి ఎక్కువ యాక్సిడింట్స్ ఎక్కడ జరుగుతున్నాయో ఆ సెంటర్స్‌ను గుర్తించి ఇంకా ఎక్కువ నిధులు రిలీజ్‌చేయడానికి ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు.

రా 7.40

ఈచ్ కాన్‌స్టిట్యుయన్సీ అంటే కొంత కష్టం అవుతుంది. ఈ చ్ డిస్ట్రిక్ట్‌కు రెండు కోట్ల రూపాయలు ఇచ్చి ఎక్కడైనా అవసరం అయితే వాటికి ప్రతిపాదనలు ఇస్తే తప్పకుండా పరిశీలించి ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ కొమిరెడ్డి రాములు:- మెట్‌పల్లి గురించి చెప్పండి.

శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు:- రాములు గారు రోజుకు ఒక్కసారైనా మెట్‌పల్లి విషయాలు గుర్తుకు తెస్తుంటారు. అందుకని ఆ ప్రాంతంలో డెవలప్‌మెంట్ విషయం ప్రత్యేకంగా గుర్తు పెట్టుకోవడం జరుగుతుంది.

ఈ సంవత్సరం క్రిందటి సంవత్సరం కన్నా 25 శాతం బడ్జెట్ పెంచడం జరిగింది. రు.1700 కోట్ల బడ్జెట్ అమోదించడం జరిగింది. దయచేసి ఇంకా ఏమైనా సందేహాలుంటే అడగవచ్చు. అక్కడక్కడ రోడ్లు బాగాలేదు అన్న మాట వాస్తవం. వాటిని గుర్తు పెట్టుకుని చేయడం జరుగుతుంది. మెయిన్‌టెనెన్స్ గురించి బడ్జెట్‌లో కొంత సొమ్ము పొందుపరచడం జరిగింది. మెయిన్‌టెనెన్స్ పూర్తిగా వదిలివేయలేదు. అందుచేత మీరు ప్రత్యేకంగా ఏదైనా చెబితే నోట్ చేసుకుని వాటిని దృష్టిలో పెట్టుకుని చేయడం జరుగుతుంది. ఈ రోజు మాట్లాడిన వారిలో రంగా రెడ్డి గారు, పి. వెంకటరెడ్డి గారు ఉన్నారు. మొన్నటి రోజున జీవన్ రెడ్డి గారు కొన్ని సలహాలు ఇచ్చారు. ''రాజీవ్ రహదారి ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం చేపట్టాలని పెరేడ్ గ్రౌండ్ నుంచి ఆల్వాల్ వరకు ఎక్స్‌ప్రెస్ వే చేపట్టాలని అలాగే B.O.O.T కానీ స్టేట్ హై వే లో కానీ టేకప్ చేసి శ్రద్ధ తీసుకోకపోతే రహదారులు చాలా రద్దీగా ఉంటాయని చెప్పారు''. అందుకని అది కూడా పరిశీలిస్తాము. ఏది ఏమైనా ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. మీరు సూచించినవి ఏమైనా ఉంటే అది కూడా ప్రభుత్వం నోట్ చేసుకోవడం జరుగుతుంది. అందుచేత డిమాండ్స్‌ను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

ఓడ రేవుల అభివృద్ధి కోసం కృష్ణపట్నం, గంగవరం పోర్ట్‌లు ప్రత్యేకంగా తీసుకుని అభివృద్ధి చేయడం జరుగుతుంది. నిజాంపట్నం పోర్ట్, మచిలీపట్నం పోర్ట్ కొత్తగా అభివృద్ధి చేయాలని టేకప్ చేయడం జరిగింది. ఎయిర్ పోర్ట్‌ల విషయంలో హైదరాబాదు, విశాఖపట్నం డెవలప్‌మెంట్ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది. రు.1700 కోట్లతో బడ్జెట్ ఆమోదించడం జరిగింది. దయచేసి డిమాండ్స్‌ను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు:- అధ్యక్షా, వన్ సబ్మిషన్. ఇంతకు ముందు నేను మాట్లాడిన సందర్భంలో ఎ.పి.ఐ.సి క్రింద రు.1000 కోట్లకు బదులు రు.10000 కోట్లు అని చెప్పాను. వరల్డ్ బ్యాంక్ ప్రపోజల్స్ కు రు. 1000 కోట్లకు బదులు రు.10,000 కోట్లు అని చెప్పాను. కనుక దయచేసి దానిని రు.1000 కోట్లుగా సవరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి (పాణ్యం ):- అధ్యక్షా, మీ ద్వారా ఇరిగేషన్ మంత్రి గారిని కోరేది ఏమంటే ఎస్.ఆర్.బి.సి నుంచి ఔక్ రిజర్వాయర్ కు నీళ్లు పోవడం జరుగుతోంది. ఔక్ రిజర్వాయర్ నుంచి వచ్చే నీళ్లు చుట్టు పక్కల గ్రామాలకు చిన్నమెట్ల గ్రామానికి ఈ నీళ్లు పొలాల మీదుగా పారుతోంది. ఇంతకు ముందు ఏరు ఉండేది. ఆ ఏరు మట్టితో పూడుకు పోయింది. ఇంతకుముందు ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు ఔక్ రిజర్వాయర్‌కు రావడం రిగింది. ఇక్కడ మొత్తం డ్రైనేజ్ చేయిస్తామని చెప్పడం జరిగింది. దానిని కూడా చేయించవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా గోర్‌కల్లు రిజర్వాయర్ శాంక్షన్ చేయించినందుకు ముఖ్యమంత్రి గారికి మంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా ఎస్.ఆర్.బి.సి కి మెయిన్ కాలువ తీశారు కానీ పంట కాలువలు లేవు. ఆ పంటకాలువలు తీయడానికి డబ్బులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, నేను ఇరిగేషన్ మంత్రి గారికి మనవి చేసేది ఇచ్చంపల్లి ప్రాజెక్టు తెలంగాణా ప్రాంతంలో చాలా ముఖ్యమైనది. మన మ్యానిఫెస్టోలో కూడా ఇచ్చంపల్లి ప్రాజెక్టు కావాలని పెట్టడం జరిగింది. కానీ ఇచ్చంపల్లి ప్రాజెక్టు వల్ల కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్ జిల్లాలు సస్యశ్యామలం అవుతాయి. దాని విషయంలో బడ్జెట్‌లో ఒక్క మాట కూడా మంత్రి గారు మాట్లాడ లేదు. ఆ ప్రాజెక్టు తీసుకుంటారా, లేదా? చాలా ఇంపార్టెంట్. కాబట్టి దానిని తీసుకోవాలని మీతో

మనవి చేస్తున్నాను. దానితోబాటు పోతిరెడ్డిపాడు విషయంలో మూడు జి.ఓలు తీయడం జరిగింది. ఇందులో చాకచక్యంగా బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. మంత్రి గారు మూడు జి.ఓలలో కూడా శ్రీశైలం వద్ద కాలువ కట్టడాల అభివృద్ధి, తగిన ప్రాధాన్యత కాలువ నిర్మాణం అన్నారు. నేను మొదటి నుంచి మనవి చేస్తున్నాను. ఈ పోతిరెడ్డి పాడు వల్ల హైదరాబాదు జంటనగరాలలో తాగునీటికి చాలా ఎఫెక్ట్ అవుతుంది. ఇక్కడ హైదరాబాదు జంటనగరాలలో కానీ, రంగారెడ్డి మునిసిపాలిటీలలో కానీఆంధ్ర ప్రాంత ప్రజలు, తెలంగాణా ప్రాంత ప్రజలు, రాయలసీమ ప్రాంత ప్రజలు కానీ అందరూ ఉన్నారు. వారిది మొత్తం బిజినెస్ ఇక్కడ ఉంది. ఇప్పుడు కృష్ణా థర్డ్ ఫేజ్ తీసుకువస్తారా, లేదా? చెప్పలేదు. నేను మనవి చేసేది పోతిరెడ్డి పాడు 841 హైట్‌లో తీసుకువెళ్లి దానిని 44 క్యూసెక్స్ స్పీడ్‌లో తీసుకువెళ్లినట్లయితే హైదరాబాదుకు నీళ్లు రావు. హైదరాబాదుకు కాకుండా కోస్తా ఆంధ్ర కానీ, కృష్ణా, గుంటూరు , ప్రకాశం, వెస్ట్ గోదావరి కానీ, తెలంగాణాలో ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల మీద ఈ ఎఫెక్ట్ పడుతుంది. దీని విషయంలో మంత్రి గారికి చాలాసార్లు చెప్పడం జరిగింది. మీరు ఫ్లడ్ వాటర్ తీసుకుపోతాము అంటున్నారు. దాని మీద మెకానిజమ్ ఏమిటి? ఏ విధంగా తీసుకుపోతారు అంటే దానికి జవాబు లేదు. మాకు తెలియజేయాలని ఎన్నోసార్లు అడిగాను. దీని మీద బడ్జెట్‌లో పెట్టకుండా రేపు ముందుకు వెళ్లడానికి లేదు. చాలా ఆందోళన కరమైన విషయం. ఎంతో తీవ్రంగా నేను ప్రత్యేకంగా హైదరాబాదు జంటనగరాలకు మంచినీళ్లు తీసుకురావడం కోసం ఎంతో పోరాటం జరిపాను. దీని విషయంలో మంత్రి గారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని ప్రజలకు తెలిసేవరకు అబేయన్స్‌లో పెడితే బాగుంటుంది. పోలవరం విషయంలో గిరిజనులకు కొంత ఇబ్బందికరంగా ఉంది. గిరిజనులకు ఇబ్బంది కాకుండా చూడాలని మనవి చేస్తున్నాను. పోతిరెడ్డి పాడు విషయంలో ప్రజలు చాలా ఆందోళనగా ఉన్నారు కాబట్టి మంత్రి గారు దానిని అబేయన్స్‌లో పెట్టాలని మరొకసారి కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి:- అధ్యక్షా, భారీ నీటిపారుదల శాఖ మంత్రి గారు భారీగానే జవాబు చెప్పారు. సుదీర్ఘంగా గంట పాటు జవాబు చెప్పారు. ప్రాజెక్టులను చాలా బ్రహ్మాండంగా టేకప్ చేస్తాము అన్నారు. సంతోషం. అయితే ముఖ్యమంత్రి గారు గవర్నర్ గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే సందర్భంలో హామీ ఇచ్చారు. ప్రాణహిత, చేవెళ్లకు సంబంధించి తప్పనిసరిగా ఈ సంవత్సరం పెడతాము అని చెప్పారు. కానీ బడ్జెట్‌లో దానికి కేటాయింపులు లేవు. దానికి సంబంధించి కూడా మంత్రిగారు ఎలా టేకప్ చేస్తారు అన్న విషయాన్ని చెబితే బాగుంటుంది అని తమరి ద్వారా అడుగుతున్నాను. రెండవ పాయింట్. శ్రీరాంసాగర్ వరద కాలువకు సంబంధించి కొన్ని అనుమతులు వచ్చాయి అన్నారు. స్టేజ్-2 కి సంబంధించి కూడా బడ్జెట్‌లో కేటాయింపులు చేపట్టలేదు. దానికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ చేయలేదు. టెండర్స్ పిలిచి ఎప్పటి లోగా టేకప్ చేస్తారు? పోలవరానికి సంబంధించి కూడా మా సభ్యుడు చాలా వివరంగా స్పష్టంగా చెప్పారు. వీలయినంత వరకు గిరిజన ప్రాంతాలు ముంపుకు గురికాకుండా తగ్గించే ప్రయత్నం చేయాలని చెప్పడం జరిగింది. దాని పైన మంత్రి గారు స్పందిస్తే బాగుంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, నేను నలుగురు మంత్రులకు సంబంధించి ఒక్కొక్కరిని రెండు క్లారిఫికేషన్స్ అడుగుతాను. నలుగురు మంత్రులకు సంబంధించి ఒకటేసారి అడగాలా? వేరువేరుగా అడగాలా? అందరివీ కలిపి అడగవచ్చా?

చైర్మన్:- విడివిడిగా వద్దు. అందరివీ కలిపి అడగండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి:- అధ్యక్షా, అయితే నేను మైనర్ ఇరిగేషన్ మంత్రి గారికి సంబంధించి ఒక క్లారిఫికేషన్ ఉంది. సరే వారు ప్రపంచ బ్యాంకు నుంచి పదివేల కోట్లు కాదు వెయ్యి కోట్లు అని సవరించుకోమన్నారు. సంతోషం. వారైతే చాలా స్పష్టంగా చెప్పారు.

రా . 7 . 50

పంచాయతీరాజ్ శాఖ నుండి 66 వేల చెరువులు, కుంటలకు సంబంధించి ఈ మధ్య ఇరిగేషన్ శాఖకు బదలీ చేశారు . వాటన్నింటికీ కూడా వీలయినంతవరకు నిధులు కేటాయిస్తామని అన్నారు . ఇప్పటివరకు ఇంజనీర్స్‌కు అవగాహన ఏర్పడలేదు . సిబ్బంది తక్కువగా ఉన్నారు . చెరువులు కుంటలు ఎక్కువగా ఉన్నాయి . సిబ్బందిని పెంచే ఆలోచన చేస్తారా లేదా ? సెప్టెంబరు, అక్టోబరులలో కురిసిన భారీ వర్షాల వలన హనుమకొండ నుండి మెదక్ నుండి కరీంనగర్ వరకు చెరువులు, కుంటలు గండ్లుపడి సింగరాయ ప్రాజెక్టు కుడా గండిపడింది . దానికి సంబంధించి అసెంబ్లీలో చర్చ జరిగింది . వీటికి బడ్జెట్ కేటాయింపులు చేయలేదు . మళ్లీ ఏప్రిల్, మే దాటితే వర్షాకాలం వస్తుంది . వీటికి ఎప్పుడు మంజూరు ఇస్తారు, పనులు ఎప్పుడు టేకప్ చేస్తున్నారు ? గండ్లు అలాగే వుంచుతారా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ఎన్ని ఉన్నా కూడా అల్లుడి నోట్లో శని లాగా పరిస్థితి ఉంది . ఎప్పటివరకు పూర్తిచేస్తారని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . అలాగే విద్యుత్ శాఖకు సంబంధించి మంత్రిగారు చాలా సుదీర్ఘంగా చెప్పారు . షబ్బీర్ ఆలీగారు కెపాసిటర్స్‌కు సంబంధించి రు 150, 200 లోపల దొరుకుతుంది అంటున్నారు, కానీ రు . 300 లకు తక్కువగా దొరకడంలేదు . తరువాత కాపాసిటర్స్ వలన మోటార్లు సేఫ్టీగా ఉంటుందని చెబుతున్నారు . కెపాసిటర్స్ కాలిపోతుంటే అటువంటి విషయాలపై రైతాంగానికి అవగాహన కలిగించాలని సభ్యులం చెప్పాము . వారు కూడా చెప్పారు . ఈ ప్రక్రియ పూర్తి కానంతవరకు రైతాంగానికి అవగావన కుదరదు . దీని గురించి ఏమచేయాలనేది ఆలోచించాలి . ఎస్‌సి, ఎస్‌టి కాలనీలలో విజిలెన్స్ కేసులు ఎంతమంది మీద పెట్టారు ? పాత బకాయిలు పేరుకుపోయినాయి . వాటిని చెల్లించలేదు . ఇది గత ప్రభుత్వకాలం నుండి చేసిన తప్పు . ఈ ప్రభుత్వం చేసింది కాదు . ఎన్నికల సమయంలో బకాయిలు రద్దు చేస్తామని చెప్పారు . రద్దు చేయకుండా పోయారు . ఈ ప్రభుత్వం వచ్చింది రద్దు చేస్తారని ఆశపడ్డారు . రైతులకు రద్దుచేశారు . ఎస్‌సి, ఎస్‌టిలకు నిరాశే మిగిలింది . అపరాధ వడ్డీ రద్దుచేసి 24 ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో పే చేయాలని చెప్పారు . ఎస్‌సి, ఎస్‌టి కాలనీలకు సంబంధించి రు . 180 కోట్ల బకాయి ఉంది . చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారనే విషయాన్ని తమదారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను . విజిలెన్స్ కేసులు పెట్టి జైలుపాలు చేస్తున్న పరిస్థితిలో దీనివలన చాలావరకు ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది . ఇందిరమ్మ రాజ్యం అని చెబుతున్నారు . ఈ ప్రభుత్వం వారికి బకాయిలు రద్దుచేస్తారా లేదా అని అడుగుతున్నాను .

ఆర్ అండ్ బికి సంబంధించి నేను వేసిన రెండు ప్రశ్నలకు వారే చెప్పారు . డబ్బులు లేవు, పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది, మొదటి రెండు సంవత్సరాలు ఏదో నిధులు మంజూరుచేశాము, తరువాత సంవత్సరం చేయలేకపోయామని ఒప్పుకున్నారు . ఆర్ అండ్ బి రోడ్స్ గతంలో వున్న దానికంటే చెడిపోతున్నాయి . బాగా గుంతలు పడిపోతున్న పరిస్థితి ఉంది . స్పెషల్ రిపోర్టు కూడా చేశారు . ఇప్పటివరకు బిల్స్ చెల్లించనందున శాంక్షన్ అయినవాటిని కూడా టెండర్లు అయినా చేపట్టకుండా ఉన్నాయని తమద్వారా తెలియజేస్తున్నాను . కొత్త పనులు శాంక్షన్ అయినా, టెండర్లు అయినా, పనులు టేకప్ చేయలేదు . పాత బిల్స్ చెల్లించకుండా పెండింగ్ ఉందని తమద్వారా తెలియజేస్తున్నాను . ఈ సంవత్సరం ఈ డబ్బు సరిపోదు . వేరే పద్ధతిలో ఆర్ అండ్ బి రోడ్స్ టేకప్ చేయడానికి ప్రయత్నం చేయాలి, శాసనసభ్యులు చాలా ఆవేదనతో ఉన్నారు . తమ తమ నియోజకవర్గాలలో రోడ్లు రిపేర్ చేసుకోవలసిన అవసరం, వైడెనింగ్ కొరకు, కొత్తరోడ్లు టేకప్ చేయడానికి తప్పకుండా అడుగుతున్నారు కాబట్టి ఏ విధంగానయినా నిధులు సమకూర్చే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను . దేవరకొండ నుండి నల్గొండ పైన కనగల్లు బ్రిడ్జి భారీ వర్షాలకు కూలిపోయింది . దీనికి ఎప్పుడు మంజూరు ఇచ్చి నిర్మాణం చేస్తారని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, భారీ నీటిపారుదల శాఖ మంత్రి లక్ష్మయ్యగారు చెప్పినదానికి రెండు మూడు స్పష్టమైన క్లారిఫికేషన్ కావాలి . ఇక్కడ వారు చెప్పిన లెక్క 1480 టిఎంసి గోదావరి వాటర్ మనకు హక్కు ఉంటే 644 వాడుకుంటున్నాము అన్నారు . ఇది వాడుకోడానికి తెలంగాణా జిల్లాల్లో ప్రత్యేకించి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం,

వరంగల్ నుండి అటువైపుకు పోతున్నది . తెలంగాణా జిల్లాల్లో ప్రాధాన్యత కలిగిన ఇచ్చంపల్లి మీరు ఇప్పటివరకు దీనిపైన ఒక గంటెడు మట్టి కూడా పోసి చేయలేదు . దేవాదుల వారి జిల్లాకు సంబంధించింది, వారి నియోజకవర్గానికి సంబంధించింది మాకు దగ్గర సంబంధం ఉన్నదానికి సంబంధించి మరి కనీసం ఆనకట్ట లేదు . మోటర్లు మడుగులో పెట్టారు . బ్యారేజ్ లాగా వేసే ప్రయత్నం లేదు . దానిని బ్రహ్మాండంగా చేస్తున్నామని అంటున్నారు . దుమ్ముగూడెం పైన మా వీరభద్రం గారు చెప్పారు . దానికి చేస్తున్నామని అంటున్నారు . 1480 కి 644 టిఎంసి మీ లెక్కప్రకారంగా ఉంది . కానీ సగం కూడా వాడుకోవడంలేదు . వాడుకోడానికి ప్రధానమైన వాటర్ ఇదే . దీనికి పనులు ప్రారంభించామని కాగితం మీద చెప్పారు, చూపించిన పనులు ప్రారంభం కాకపోతే ప్రాధాన్యతా క్రమం అవుతుందా ? ఎన్ని టిఎంసిలు తెలంగాణా జిల్లాలకు ఇస్తున్నారు ? ఎస్ఎల్‌టిసి టన్నెల్ పనులకు సంబంధించి రు 100 కోట్లు ఇచ్చారు . వాడు ఎక్కడికి పోయాడో పత్తా లేడు . రు 100 కోట్లు తీసుకుని పోయినవాడు మిషనరీ తెచ్చి అక్కడ పెట్టడు . రైట్ కెనాల్‌కు టన్నెల్ చేయకుండా పోయారు . చేస్తున్నాను అంటున్నారు ఎన్ని రోజులకు అవుతుంది ? వంద కాలువ జానా రెడ్డిగారికి, నాకు సంబంధించినది . దీనికి అత్యవసరంగా స్పీడప్ చేస్తే బాగుంటుంది కానీ మీ అధికారులు అటువైపు చూడడంలేదు . వర్క్ ప్రాధాన్యత ఇవ్వవలసిన వాటికి ఈ రకంగా చేస్తారా ? మూసీ నది డీసిల్టేషన్‌కు సంబంధించి కట్‌మోషన్ ఇచ్చాము . అది మీ దగ్గర వుంది . నీళ్లు ఉండే దాంట్లో 30, 40 శాతం వరకు పూడిపోయింది . పూడిక తీయడానికి ఎట్లాచేస్తారు ? చెప్పాలని అడుగుతున్నాము . పూడిక తీస్తారా వదిలివేస్తారా చెప్పండి . మీరు చెప్పినట్లు తాడిపూడి , పుష్కరం, పోలవరంకు సంబంధించి పారే విస్తీర్ణం, ఒకటేనా లేక వేరుగా ఉందా ? ఎత్తిపోతకు సంబంధించి ఇది పారుతుందా ప్రాజెక్టులకు సంబంధించిన పద్ధతిని ఒకటికి నాలుగుసార్లు సమీక్షించి తగినవిధంగా పారదర్శకంగా ఉండేట్లు చూడండి . అవినీతి, దుర్వినియోగం జరిగినట్లు చెబితే ప్రజలు విశ్వసించరు . జలవిధానం మీరు చెప్పారు . జల విధానం ద్వారా ఈ ప్రాజెక్టుల ద్వారా కృష్ణా, గోదావరి నదుల ద్వారా ఎన్ని టిఎంసిలు ఇస్తారో వివరాలు చెప్పాలి . మీడియం ఇరిగేషన్‌కు సంబంధించి ఈ రోజు మా దగ్గర నుండి స్వాతంత్ర్య సమరయోధులు 10, 15 మంది వచ్చి మంత్రిగారిని కలిసి వినతిపత్రం ఇచ్చారు . దానిపై కట్ మోషన్ ఇవ్వడం జరిగింది . శాలిగౌరారం ప్రాజెక్టు కి 100 సంవత్సరాల చరిత్ర ఉన్నది . 20 కిలోమీటర్లు పొడవు వుండే దీనికి వర్షాకాలంలో 50 బస్తాలు ఇసుకవేస్తే ఉంటుంది లేకపోతే లేదు, దీనిపై ఆలోచించి సరిచేయడానికి చేస్తారా ? దీని రిపేర్స్‌కు సంబంధించి చేస్తారా ? మేము ప్రాజెక్టులకు సంబంధించి జిల్లాలవారీగా రిపోర్టు తెప్పించుకోవాలని అంటున్నాము . షబ్బీర్ ఆలీగారికి సంబంధించి ఈ కెపాసిటర్స్ రైతులు కొని పెట్టుకుంటే అది ఏక్ దిన్‌కా సుల్తాన్ మాదిరిగా ఉంటుంది . మీరు పెడితే ఎప్పటికీ ఉంటుంది . మీరు ట్రాన్స్‌ఫార్మర్‌తొ పెట్టడం వలన రిపేర్ చేయడం సులువుగా ఉంటుంది . లోన్ ఇస్తామని అంటున్నారు . ఆ లోన్ ఏదో మీరే తీసుకుని చేయండి . దీంట్లో సేవ్ అయ్యేది నిజం . అది వుంటే రిపేర్ రావడంలేదు . ఆ రకంగా చేస్తే దానికి ఉపయోగం కలుగుతుంది .

రా.8.00

ఎట్లా రెక్టిఫై చేస్తారో చెప్పండి. మూడవది మేము కట్‌మోషన్స్ ఇచ్చాము. నకిరేకల్ పెద్ద వ్యాపార, విద్యా కేంద్రము. వెనుకబడ్డ ప్రాంతం అంతో ఇంతో అభివృద్ధి చెందుతున్నది. అక్కడ 132 కె.వి. సబ్ స్టేషన్ లేదు. దానివల్ల బాగా బ్రేక్ డౌన్స్ వస్తున్నాయి. దీనికి సంబంధించి కట్ మోషన్ ఉంది. దానిని ఏమి చేస్తారో చెప్పండి.

అదే విధంగా ఎస్సీ కాలనీలకు సంబంధించి, అది మీది, మాది అందరి సమస్య. బిల్లులు కట్టడం లేదని ఎస్సీ కాలనీల్లో కనెక్షన్లు కట్ చేస్తున్నారు. మీ వాళ్లు ఉన్న దీపాల్ని ఆర్పేస్తున్నారు, లేని దీపాల్ని వెలిగించడం లేదు. కాబట్టి ఎస్సీ కాలనీలకు మీరు ఫ్రీగా కరెంట్ ఇస్తారా లేదా చెప్పండి. అది కనుక చేయకపోతే, మీ ఇందిరమ్మ స్పిరిట్‌కు వ్యతిరేకంగా ఉంటుంది. దాని గురించి ఆలోచించండి.

ఇక ఆర్ అండ్ బి డిపార్టుమెంట్ విషయానికి వస్తే, మంత్రిగారు అనారోగ్యంగా ఉన్నారు, డిపార్టుమెంట్ కూడా అలాగే ఉంది. ఆయన చేసిన అభివృద్ధి అంతా రోడ్ల మీదే చూపించారు. అందుకే అట్లా జరిగింది. మీరు ఆ రోడ్లు చేసే కాడే ఉండండి. మీరు ప్రాజక్టులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. కాని ఆర్ అండ్ బి లో చేసిన పనులకు మీరు రూ.150 కోట్ల ఎస్.ఆర్. గ్రాంట్స్ డబ్బులు ఇవ్వాలి. మార్చి నెల అయిపోతున్నది. చేసిన వాడు, ఎప్పుడూ ఫోన్ చేస్తుంటాడు సార్, మా డబ్బులు ఇవ్వడం లేదు ఏమి చేయాలని. చేసిన పనులకు మీరు రూ.150 కోట్లు చెల్లించవలసి ఉంది. అసలు చెల్లిస్తారా లేదా? అంత దూరం ఎందుకు సార్, దీపం కింద చీకటి మాదిరిగా, ఎమ్.ఎల్.ఏ. క్వార్టర్స్‌కు రిపేర్లు చేయమంటే ఒకటికి పదిసార్లు మీ ఆర్ అండ్ బి వాళ్లు తిప్పించుకుంటున్నారు. అంచనాలన్నీ తారుమారుగా ఉంటున్నాయి. కాస్త మీరు ఒకసారి ఆలోచించండి. ఇంతకు ముందు ఆర్ అండ్ బి పనులు ఆవురావుమంటూ పరుగెత్తుకొని వచ్చేది పనులు చేయడానికి. కాని ఇప్పుడు ఆర్ అండ్ బి పనులంటే పరుగెత్తుకొనిపోతున్నారు. ఈ డిపార్టుమెంట్‌కు సంబంధించి మేము కట్ మోషన్స్ ఇచ్చాము. కాస్త వాటిని పరిగణనలోకి తీసుకోమని మీ వాళ్లకు డైరక్షన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, మీ ద్వారా నల్గురు మంత్రుల్ని అభినందిస్తున్నాను మంచి బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు.

మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌కు సంబంధించి కాకతీయ కెనాల్ మీద, ఎస్ఆర్ఎస్పి మీద రెండు బ్రిడ్జిలు కట్టాలి. కట్టిస్తామని గతంలో మీరు కూడా చెప్పారు. మీరు ఆర్డర్ కూడా వేశారు. దయచేసి ఆ రెండింటికి నిధులు కేటాయించాలని కోరుతున్నాను. రెండవది, 40 సంవత్సరాల కిందట అక్వయిర్ చేసిన భూములకు ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదు. ఒకవేళ ఆ భూములు ఇప్పటికీ సర్‌ప్లస్‌గా ఉంటే వాటిని తిరిగి ఇచ్చివేయండి లేదా వెంటనే డబ్బులైనా చెల్లించండి. మూడవది, ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా మా చెరువులన్నింటిని నింపేందుకు ఏదైనా ఒక స్కీమ్‌ను ప్రారంభించమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మైనర్ ఇరిగేషన్ మినిస్టర్‌కు సంబంధించి, గతంలో నేను నాలుగైదుసార్లు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చాను. మెట్‌పల్లి నియోజకవర్గంలో గల 107 చెరువుల్ని, రాళ్ల వాగు ప్రాజక్టు యొక్క ఆధునికీకరణ పనులు వెంటనే చేపట్టండి.

ఎనర్జీ మినిస్టర్‌కు సంబంధించి, కట్‌మోషన్ ఉంది. లాస్ట్ టైమ్ రోశయ్యగారు చెప్పారు పది సబ్ స్టేషన్లు ఇస్తామని. ఒక్క సబ్‌స్టేషన్ కూడా ఇవ్వలేదు. 400 కె.వి. సబ్ స్టేషన్ గురించి మీరు నిన్న ఆర్డర్ వేశారు. మీరు టెక్నికాలిటీస్‌లోకి పోవద్దు. తెలంగాణ రీజియన్‌లో ఇస్తామన్నారు.

ఆర్ అండ్ బి మినిస్టర్‌కు సంబంధించి ఎన్.హెచ్. 16లో అనేక curves ఉండటం వల్ల చాలా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. కాబట్టి వెంటనే ఆ రోడ్డుకు రిపేర్స్ చేయించండి. అదే విధంగా అల్లూరి రాజిరెడ్డి, బాదంకుర్తి ప్రాజక్టుల్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నాను. నోములనర్సింహయ్యగారు చెప్పిన తరువాత నాకు కూడా గుర్తుకు వచ్చింది. ఎమ్.ఎల్.ఏ.క్వార్టర్స్‌ను ఒక స్లమ్ మాదిరిగా తయారుచేసారు. అక్కడ ఒక చిన్న గుడిసె, ఇక్కడొక షెడ్. ఇట్లాగే ఉంటుందా ఎమ్.ఎల్.ఏ.క్వార్టర్స్?

నేను ఇచ్చిన కట్ మోషన్స్ అన్నీ విత్‌డ్రా చేసుకుంటున్నాను.

శ్రీ ఇ. రాజేందర్ (కమలాపూర్): అధ్యక్షా, నేను భారీ నీటిపారుదల శాఖ మంత్రిగారిని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా ఎంత? ఇప్పుడే మంత్రిగారు గోదావరి జలాల్లో మన రాష్ట్ర వాటా 1480 టిఎంసిలు అని

చెప్పారు. 71 శాతం రైపేరియన్ రైట్స్ ఉన్న తెలంగాణకు ఎంత వాటా వస్తుందని డిమాండ్స్‌లో కూడా అడగటం జరిగింది. మంత్రిగారు స్పష్టమైన సమాధానం చెప్పలేదు. అదే విధంగా బడ్జెట్‌లో ఇచ్చంపల్లి గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు. తెలంగాణకు రావలసిన వాటాను ఏ ప్రాజక్టు ద్వారా ఫుల్‌ఫిల్ చేస్తారో మంత్రిగారు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. ప్రాణహిత-యల్లంపల్లి-చేవెళ్ల ప్రాజక్టును ఎన్ని సంవత్సరాల్లో పూర్తి చేస్తారు?

టిఆర్ఎస్ పార్టీ మొదటి నుండి వ్యతిరేకిస్తున్న ప్రాజక్టు పోలవరం ప్రాజక్టు. ఇప్పటికే, పుష్కరం, తాటిపూడి ఎత్తిపోతల పథకాల్ని పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అక్కడ నీళ్లు అంత అవసరం లేకపోయినప్పటికీ, 200 గ్రామాల్ని ముంపుకు గురి చేస్తున్నారు. దానిని ఆపాలి. లేదా కనీసం ఎత్తు అయినా తగ్గించి మా ప్రాంతాన్ని కాపాడాలని మంత్రిగారిని అడిగాము. దానికి ఇప్పటి వరకు ఆన్సర్ చెప్పలేదు. కృష్ణా నదిలో ఇప్పటికే నీళ్లు అయిపోయాయని చెపుతున్నారు. మేము పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ సామర్థ్యం పెంపు విషయంలో స్పష్టంగా చెప్పాము. తెలంగాణకు అయినా, రాయలసీమకు అయినా ఒకే విధంగా ఉంటుంది. అక్కడమే 30 రోజులు నిర్ణయించి మాకు 90 రోజులు కేటాయించారు. ఒకవేళ నిజంగా 90 రోజులపాటు ఫ్లడ్ వాటర్ ఉంటే ఎందుకు మీరు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యం పెంచి, తెలంగాణ ప్రాంతాన్ని ఎండపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారో మంత్రిగారు సమాధానం చెప్పాలి.

చిన్న నీటిపారుదల శాఖ మంత్రికి సంబంధించి, డిమాండ్స్ సందర్భంగా మేము చెప్పాము. తెలంగాణ ప్రాంతంలో మేజర్‌గా చెరువులు, కుంటలు ఉన్నాయి. అవి గత 20 సంవత్సరాలుగా రిపేర్లకు నోచుకోలేదు. వాటి కొరకు రూ.700 కోట్లు కేటాయించాలని చెప్పాము. స్టాఫ్ లేదు. ఇప్పటికే రెండు సంవత్సరాలు గడిచిపోయింది. పనులు జరగడం లేదు. 700 కోట్ల రూ.లు ఖర్చు పెట్టడానికి అయినా స్టాఫ్ ఏర్పాటు చేస్తారా లేదా అని మంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాను.

కరెంటుకు సంబంధించి మేము స్పష్టంగా చెప్పాము. కెపాసిటర్ల ఖర్చును ప్రభుత్వమే భరించాలని చెప్పి కోరాము. రెండవది, ఎస్సీ, ఎస్టీ కాలనీలకు ఫ్రీగా కరెంట్ ఇస్తామని చెప్పారు. అది ఇస్తారా లేదా మంత్రిగారు చెప్పాలి.
రా. 8.10

రోడ్సు విషయంలో తెలంగాణాలో వర్షాలు పడితే రోడ్సుకు గండ్లు పడుతున్నాయి. నడవడానికి వీలు లేదు. మీ ప్రభుత్వ ప్రయారిటీస్‌ను శంకించడం లేదు. రోడ్ల మరమత్తులకు నిధులు కాస్తో కూస్తో ఇచ్చి తెలంగాణా ప్రాంతంలో రోడ్సును మరమత్తు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు) : అధ్యక్షా, ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న జలయజ్ఞానికి సంపూర్ణ మద్దతు నిస్తున్నాను. గతంలో ప్రభుత్వాలు భారీ ప్రాజెక్టులను నిర్మించాయి. కాని రైతు కూలీలు కూలీలుగానే ఉండి పోతున్నారు. గాని రైతులు కాలేకపోయారు. రైతు రాజ్యంలో భారీ ప్రాజెక్టులను నిర్మిస్తోంది. ఈ భారీ ప్రాజెక్టుల పరిధిలో 2 ఎకరాల పల్లం భూమి, 3 ఎకరాల మెట్ట భూమి వ్యవసాయ కూలీలకు కేటాయించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని మేజర్ ఇరిగేషన్ మినిష్టరు గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి 2005-06 లో గ్రామీణ ప్రాంతాలకు కేటాయించిన నిధులు ఎంత అనేది మైనర్ ఇరిగేషన్ మంత్రి గారు చెప్పాలి. వాటిలో ఎంత ఖర్చు చేశారు? పాడేరు ఐటిడిఏ పరిధిలో ఒక చెక్ డ్యామ్‌ను కూడా ఎందుకు నిర్మించలేకపోయారు ? పాడేరు ఐటిడిఏ పరిధిలో స్పెషల్ మైనర్ ఇరిగేషన్ ఇంజనీరింగ్ శాఖను మైదాన ప్రాంతాలకు ఎందుకు తరలించారు? వాటిని తిరిగి వెనుకకు పంపించే ఆలోచన ఉందా?

అధ్యక్షా, ఎనర్జీకి సంబంధించిన క్లారిఫికేషన్. 23 నెలల నుంచి ప్రస్తుత ప్రభుత్వం సాగు భూమికి ఉచిత విద్యుత్తు ఇస్తున్నారు. తెల్ల రేషన్ కార్డులున్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి ల గృహావసరాలకు ఉచిత విద్యుత్తును ఇస్తారా? జలపాతాలు ఉన్న ప్రాంతాలలో మిని హైడల్ ప్రాజెక్టులను నిర్మించే ఆలోచన ఉందా? ఇరూ. 300 కోట్ల రైతుల కరెంటు బకాయిలను రద్దు చేసిన విధంగా ఎస్‌సి, ఎస్‌టిలు చెల్లించవలసిన కరెంటు బకాయిలను మాఫీ చేస్తారా?

ఆర్ అండ్ బి మినిష్టరు గారు అనారోగ్యంతో బాధపడుతున్నారు. త్వరగా కోలుకోవాలి. ఆర్ అండ్ బి శాఖ కూడా అనారోగ్యంతో బాధపడుతోంది. గతంలో గ్రామీణ ప్రాంతాలలో రహదారులకు సంబంధించి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. వాటికి సంబంధించి జెడ్‌పి ల నుంచి స్వాధీనం చేసుకున్న మట్టి రోడ్లను బిటి రోడ్లగా నిర్మించడానికి నిధులు కేటాయిస్తారా? ఆ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు? జిల్లా మినిష్టరు గారు ఆ ప్రాంతం చూశారు. అది కొండపల్లి రోడ్డు. ఆర్ అండ్ బి మినిస్టర్ గారు వచ్చినా, జెడ్‌పి ఛైర్మన్ వచ్చినా, జిల్లా కలెక్టరు వచ్చినా ఆ రోడ్డుకు నిధులు కావాలని అడుగుతున్నారు. ఆ రోడ్డును బిటి రోడ్‌గా కేటాయించడానికి నిధులు కేటాయిస్తారా?

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్): అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్ మినిస్టర్ గారిని అడుగుతున్నాను. తెలంగాణాలో దాదాపు 13,657 చిన్నచిన్న చెరువులు ఉన్నాయి అన్నిటికీ కలిపి తెలంగాణా టాంక్స్ డెవలప్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేసే ఆలోచన ఉందా?

ఎనర్జీ మినిష్టరు గారు ప్రస్తుతం 7 గంటలు విద్యుత్తును ఇస్తున్నారు. ఏప్రెల్ మాసం వరకూ పంటను రక్షించుకోడానికి రెండు గంటలు అదనంగా ఇచ్చే ఆలోచన ఉందా?

నేను డైరెక్టుగా ఒక రైతుగా దాదాపు 400 కెపాసిటర్స్‌ను అమ్ముతూ రూ. 280 కి కొనుగోలు చేశాను. సిఎమ్ గారు చెప్పింది తు.చ తప్పకుండా మా నియోజక వర్గంలో పాపన్నపేట డివిజన్ హెడ్ క్వార్టర్సులో రూ. 280 కి అమ్ముతూ కొన్నాను. ఇప్పుడు మినిష్టరు గారు చెప్తున్నారు రూ. 100 / 150 కంటే ఎక్కువ లేదని . దయచేసి వెరిఫై చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఆర్ అండ్ బి మినిష్టరు గారు 8 నెలల కిందట మెదక్ ప్రాంతానికి ప్రధాన మంత్రి వచ్చినప్పుడు, సి.ఎమ్. రెండు సార్లు వచ్చినప్పుడు ప్రజా పథం పేరిట అక్కడ ఉన్న బారికేడింగ్ విషయంలో ఆర్ అండ్ బి సెక్రటరీ గారు బిల్సు క్లియర్ చేయలేదు. సాక్షాత్తు ప్రధాన మంత్రి మెదక్ జిల్లాకు వచ్చినప్పుడు 8 నెలల క్రితం ఉన్న పెండింగ్ బిల్సు ఇవి.

మేజర్ ఇరిగేషన్ మంత్రి గారికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాను.

శ్రీ సి. శ్రీరంగనాథ రాజు (అత్తిలి) : అధ్యక్షా, 150 సంవత్సరాల తర్వాత గోదావరి డెల్టాలో సర్ ఆర్థర్ కాటన్ లాగా నిర్మాణాలు జరుగుతున్నాయి. మా గ్రామీణ ప్రాంతాలలో కాటన్ గారి విగ్రహాలు పెట్టి పూజిస్తున్నారు. ఇప్పుడు మా ప్రియతమ సి.ఎం జల యజ్ఞం పేరుతో పెద్ద ప్రాజెక్టులు కట్టి చరిత్రలో మరో కాటన్ మహనీయుడిగా నిలచి పోతారు. మా గోదావరి డెల్టా 150 సంవత్సరాలు అయినా ఆధునికీకరణకు బడ్జెటులో మినిష్టరు గారు ఒక్క రూపాయి కూడా పెట్టలేదు. గోదావరి డెల్టా కట్టడాలు పాడైపోయాయి. రూ. 1700 కోట్లు బడ్జెట్‌లో పెట్టమని కోరుతున్నాను.

సిపిఎమ్, టిఆర్ఎస్ మిత్రులు పోలవరం కట్టవద్దని అంటునానరు. కట్టకపోతే మా డెల్టాలో 10 లక్షల ఎకరాలు పాడయిపోతాయి. గిరిజన గ్రామాలు ప్రతి సంవత్సరం వచ్చే వరదలలో మునిగిపోయి ప్రాణ నష్టం కలుగుతోంది. కాబట్టి ప్రభుత్వం వారికి ఆల్టర్నేట్‌గా రిహెబిలిటేషన్ ఇచ్చి పోలవరం మొదలు పెట్టడానికి ఈ రెండు పార్టీలూ సహకరించాలని ప్రభుత్వం తరఫున కోరుతున్నాను.

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత) : అధ్యక్షా, ఆర్ అండ్ బి మినిష్టర్ గారికి సంబంధించి ఒక చిన్న సమస్య. మా నియోజక వర్గంలో కోయిల్ సాగర్ అనే రోడ్డును మినిష్టరు గారు శాంక్షన్ చేశారు. మేమెంతో సంతోషించాము. కానీ 2 సంవత్సరాలు అయినప్పటికీ దాని వెనక వేసిన రోడ్సు అన్నీ కంప్లీట్ అయ్యాయి గాని ఇది మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వేసినట్లున్నది. అధికారులు, మినిష్టరు గారు స్పందించారు. గానీ పనులు జరగడం లేదు. ఇది ఎప్పటి లోగా పూర్తి చేస్తారు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు రాం భూపాల్ రెడ్డి గారు ఎస్ఆర్‌బిసి విషయంలో, అవుకు రిజర్వాయరు గురించి, ఫీల్డ్ ఛానెల్సు గురించి మాట్లాడారు. డ్రెయినేజ్ గురించి చెప్పారు. తప్పక పరిశీలిస్తాము. గోరుకల్లు విషయం త్వరగా పూర్తి చేయమన్నారు. వారి సూచనను పరిగణనలోకి తీసుకుంటాము. గౌరవ సభ్యులు పి. జనార్ధన రెడ్డి గారు, అలాగే మిగతా సభ్యులు ఇచ్చంపల్లి గురించి అడిగారు. ఇది అంతర్ రాష్ట్ర వివాదాల మధ్య ఉంది. అధికారుల స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. వచ్చే ఏప్రిల్ మాసంలో ఛత్తీస్‌ఘడ్ లో చర్చల కోసం టైం అడిగాము. ఏప్రిల్‌లో ఇస్తామన్నారు. ఈ సమస్య పరిష్కారం అయిన తర్వాత ఇచ్చంపల్లిని చేపట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉంది.

పోతిరెడ్డి పాడు గురించి , ఫ్లడ్ వాటర్‌ను ఏ రకంగా ఉపయోగిస్తారని అడిగారు. ఇప్పుడు చెప్పినట్లే కాకుండా గతంలో వరద నీటిని ఎలా వాడుకోవాలో స్పష్టమైన విధి విధానాలను ప్రభుత్వం ఇప్పటికే పొందుపరచింది. అందువల్ల ఆందోళనకు, అనుమానాలకు అవకాశాలు లేవు.

అదే విధంగా జంట నగరాలకు త్రాగు నీటి అవసరాలు 841 లెవెల్‌లో ముడిపెట్టడం సరికాదు. 841 లెవెల్ కంటే కింద ఉన్న నీరు చాలా ఉంది. త్రాగు నీటి అవసరాలు ఏ ప్రభుత్వం అయినా, ఏ ప్రాజెక్టులో అయినా ప్రాధాన్యత తీసుకుంటుంది . కాబట్టి అక్కడ ఉండే నీరు జంట నగరాలకు నీటి సరఫరాకు ఇబ్బంది లేదని మనవి చేస్తున్నాను.

రా . 8 . 20

అదే విధంగా సిహెచ్ . వెంకటరెడ్డిగారు 4, 5 అంశాలు ప్రస్తావించారు . ప్రాణహిత చేవెళ్ల గురించి సర్వే జరుగుతున్న విషయం వారికి బాగా తెలుసు . పూర్తి అయిన తరువాత దాని కార్యక్రమం రూపకల్పన జరుగుతుంది, చేపట్టబడుతుంది . శ్రీరాంసాగర్ వరదకాల్వ రెండవదశ గురించి అడిగారు . ఈ మధ్య ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతాన్ని పర్యటించినపుడు త్వరలో తీసుకోవడం జరుగుతుందని చెప్పారు . దానికి టెండర్లు పిలిచే అవకాశం పరిశీలించుతున్నాము . త్వరలో చేపడతాము . పోలవరం విషయం అడిగారు . అఖిలపక్ష సమావేశంలో గానీ, నిపుణుల సమావేశంలో గానీ నిపుణుల కమిటీలో గానీ ఈ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఇప్పుడు ఉన్న ఎత్తు మేరకు ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతుందనీ, ముంపును మానవతా దృక్పథంతో గుర్తించి దానికి మేలైన పునరావాస పథకం దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం చేపట్టింది కాబట్టి ఆ కోణంలో ఆలోచించాలని ప్రత్యేకంగా కోరుతున్నాను . నోముల నర్సింహయ్యగారు చాలా విషయాలు ప్రస్తావించారు . 1480 టిఎంసికి 644 తెలంగాణాలో వాడడం జరుగుతున్నది . ఈ విషయంలో చూస్తే ప్రాజెక్టు వైజ్ కేటాయింపులు ఉన్నాయి గాని రీజియన్‌వైజ్ లేదు . ఈ ప్రాజెక్టు వైజ్ వెనుకబడిన తెలంగాణా ప్రాంతాన్ని

దృష్టిలో పెట్టుకుని కరువు ప్రాంతాలలో మెట్టప్రాంతాలలో భూగర్భ జలాలు పోకుండా వెనుకబాటు తనానికి గురైన ప్రాంతాన్ని దృష్టి లో పెట్టుకుని ఎత్తిపోతల పథకం చేపట్టడం జరుగుతుంది . ఇందులో భాగంగానే అవసరమైన నీటిని తప్పకుండా వాడుకునే దిశగా ప్రయత్నం జరుగుతుంది . జిఎల్ ఐ ఎస్ ఆనకట్ట విషయం, బ్యారేజ్ విషయం ప్రస్తావించారు . ఎస్ఎల్‌బిసి టన్నెల్ ఎప్పుడు పూర్తిచేస్తారు అన్నారు . ఇందులో ఒప్పందం మేరకు సర్వే, డిజైన్ కాగానే పనులు ప్రారంభం అవుతాయి . ఎస్ఎల్‌బిసి ఫ్లడ్ ఫ్లో కెనాల్ గురించి మూసీ డీసిల్టింగ్ గురించి అడిగారు . ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు ప్రతిపాదనలు పూర్తి కాబడి టెండర్ల ప్రక్రియ పూర్తి అయిన విషయం తెలుసు . పంప్‌హౌస్ నిర్మాణానికి మిగతా వాటికి టెండర్లు పూర్తి అయినాయి . మూసీనది డీ సిల్టింగ్ పరిశీలించుతాము . పోలవరం, తాడిపూడి మీడియం ఇరిగేషకు చెందిన షాలిగౌరారం రిపేర్స్ గురించి అక్కడి ప్రాంత వాసులు రిప్రజెంటేషన్ ఇచ్చారు . దానిని 100 సంవత్సరాల చరిత్ర ఉందని తెలిపారు . దానికి కావలసిన రిపేర్స్ తప్పకుండా ఈ సంవత్సరం చేపడతాము . అవినీతి గురించి ప్రస్తావించారు . ఈ ప్రభుత్వం చేపట్టిన ప్రతి ప్రాజెక్టుకు ఎక్కడా అవినీతికి తావులేకుండా పారదర్శకతతో పనులు త్వరగా పూర్తిచయడానికి , చేసే క్రమంలో వచ్చే అనుమానాలకు తావులేకుండా ఉండే విధంగా మేము ప్రయత్నం చేస్తాము ఎవరికీ అనుమానం ఉండాల్సిన అవసరం లేదు . రాములుగారు కాకతీయ కెనాల్ మీద రెండు బ్రిడ్జిల గురించి ప్రస్తావించారు . వరదకాలువ చెరువులు, కుంటలు పరిశీలించమని అన్నారు . తప్పకుండా ఆలోచిస్తాము . మెట్‌పల్లిలో 40 సంవత్సరాల క్రితం ఇరిగేషన్ శాఖ తీసుకున్న భూముల సబ్‌మెర్జెన్స్ గురించి తీసుకున్నా, అవసరం లేదని ఎస్ఆర్ ఎస్పి క్రింద అవసరమయితే భూమి వాపసు ఇవ్వాలని అడిగారు . తప్పకుండా పరిశీలించి కాంపెన్సేషన్ ఇవ్వలేకపోతే వాపసు ఇచ్చే కార్యక్రమం చేస్తామని చెబుతున్నాను . రాజేందర్‌గారు గోదావరి వాటర్ గురించి అడిగారు . ఇంతకుముందే చెప్పినట్లు ప్రాజెక్టు వైజ్ డిపి ఆర్ తీసుకుంటే తప్ప రీజియన్ వైజ్ కేటాయించడానికి అవకాశం లేదు . తెలంగాణా ప్రాంకతానికి ఎక్కువ నీటిని తరలించేవిధంగా ప్రాజెక్టులు ప్రారంభమువుతున్న విషయం వారి దృష్టికి తెస్తున్నాను . ప్రాణహితలకు సంబంధించి ఇప్పుడే సమాధానం చెప్పాను . పోలవరం ఎత్తుకు సంబంధించి చెప్పాను. రాజారావుగారు వ్యవసాయ కూలీలకు 2, 3 ఎకరాల వంతున ప్రాజెక్టుల పరిధిలో కేటాయించాలని అన్నారు . మిగులు భూమి పరిధిలోకి వస్తే రాష్ట్రప్రభుత్వం ఇప్పటివరకు 3 లక్షల 30 వేల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిన విషయం వారి దృష్టికి తెస్తూ, సర్కారు భూములు, సీలింగ్ భూములకు అవకాశం ఉన్నమేరకు ప్రాజెక్టు ఏరియాలలో లభ్యమయినచోట తప్పకుండా ఇచ్చేవిధంగా ప్రభుత్వం పరిశీలిస్తుంది . రంగరాజు గారు గోదావరి డెల్టా విషయం చెప్పారు . ఇంతకుముందు మాట్లాడినపుడు జెబి ఐ ల క్రింద ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉందని వారి దృష్టికి తెస్తూ గౌరవసభ్యులందరినీ నీటిపారుదల శాఖలో తప్పకుండా ప్రతిరోజు ప్రశ్నలతో, షార్ట్ నోటీసులతో చర్చలతో అనేక విషయాలు చర్చిస్తున్న నేపథ్యంలో మీకుండే అనుమానాలు, అపోహలు తీర్చడానికి సమయం ఉంది కాబట్టి ఇపుడు కట్‌మోషన్స్ విత్‌డ్రా చేసి ఈ బడ్జెట్‌ను ఆమోదించాలని సవినయంగా ప్రాధేయపడుతూ ముగిస్తున్నాను .

శ్రీ ఎస్ . విజయ రామరాజు : అధ్యక్షా, సిపి ఐ ఫ్లోర్‌లీడర్ చాడా వెంకటరెడ్డిగారు ఖాళీల గురించి 200 పోస్టులు ఖాళీగా వున్నాయి, ఎఇ, డిఇ క్యాడర్‌వున్న ఈ పోస్టులు భర్తీచేసే ప్రక్రియ నాకంటే ముందు మాట్లాడిన మహాభావులు వారిచేతిలో ఉంది . వేకెన్సీస్ పొజీషన్ తెలియజేశారు . త్వరలో భర్తీచేస్తాము . సింగరాయ ప్రాజెక్టు గురించి అడిగారు . పని ప్రారంభం అయింది . ఈ సంవత్సరం జూలై వరకు పూర్తిచేస్తామని వాగ్దానం చేస్తున్నాను . నోముల నర్సింహయ్యగారు చెక్‌డ్యాంలకు సంబంధించి 5 కట్‌మోషన్స్ ఇచ్చారు . అందులో రెండింటికి ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చాము, మిగతా మూడింటికీ కూడా ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇస్తాము . కట్ మోషన్స్‌లో కలుపుమొక్కలు తీయడానికి ప్రస్తావించారు కానీ అది మైనర్ ఇరిగేషన్ క్రిందకు రాదు . దానిని జిల్లా కలక్టరు, సంబంధిత అధికారుల దృష్టికి తేవాలి . కె . రాములు గారు రాళ్లవాగు ప్రాజెక్టు గురించి అడిగారు . అది ప్రోగ్రెస్‌లో ఉంది . ఎగ్జిస్టింగ్ ట్యాంక్స్ రిపేర్స్ ఫేజ్డు మ్యానర్‌లో టేకప్ చేస్తాము . రాజారావుగారు ట్రైబల్ కాంపోనెంట్ గురించి అడిగారు రు 5 కోట్ల 30 లక్షలు శాంక్షన్

అయింది . ఎక్స్‌పెండిచర్ కూడా అంతే అయింది . తరువాత రు. 27 కోట్లు శాంక్షన్ చేశాము . రాజేందర్‌గారు తెలంగాణాకు అన్యాయం జరిగిందని అన్నారు . మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి 60 శాతం తెలంగాణాకు ఇచ్చాము . మిగతా 40 శాతం రాయలసీమ, ఆంధ్రలకు వస్తుంది . స్టాఫ్ గురించి ఇప్పుడే చెప్పాను . చెరువులకు సంబంధించి ఫేజ్డ్ మ్యానర్‌లో కొద్దిరోజులలో పూర్తిచేస్తాము . శశిధర రెడ్డిగారు టెలంగాణా ట్యాంక్స్ డెవలప్‌మెంట్ బోర్డు గురించి అడిగారు . అటువంటి ప్రపోజల్ ఏదీ లేదు . కాని మీ జిల్లాలో 11 వేల చెరువులకు సంబంధించి మెదక్, నెల్లూరు జిల్లాల్లో దశలవారీగా టేకప్ చేయడానికి ప్లాన్ తయారుచేశాము . వీటన్నింటిని ఫీజిబిలిటీ ని బట్టి టేకప్ చేయడం జరుగుతుంది కాబట్టి దయచేసి కట్‌మోషన్స్ విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, సిపి ఐ ఫ్లోర్‌లీడర్ వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ కెపాసిటర్స్ విషయం సజెషన్ ఇచ్చారు . రైతుల విషయంలో ప్రజా ప్రతినిధులు కూడా అవగాహనకు రాలేదు కాబట్టి కెపాసిటర్స్ ఉండడం వలన సేవ్ అవుతుందని, డిపార్ట్‌మెంట్ ద్వారా రైతులకు చెప్పడం జరిగింది . ఇక్కడ జరిగిన చర్చలలో నేను చెప్పాను . జడ్‌పి మీటింగ్ జరిగినపుడు ప్రజా ప్రతినిధుల ముందు డిమానిస్ట్రేషన్ చేయాలని డిపార్ట్‌మెంట్‌కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది .

రా.8.30

ఆల్‌రెడి రైతు సదస్సుల్లో ఏర్పాటు చేశాము. వారి సలహా బాగుంది, కాబట్టి అవగాహన తీసుకురావడం మంచిది. తప్పకుండా చర్య తీసుకొని, అక్కడ డెమాన్‌స్ట్రేషన్ పెట్టిస్తామని మనవిచేస్తున్నాను. ఎస్.సి., ఎస్.టి., విషయంలో సర్ ఛార్జ్ రివైవ్ చేయడం జరిగింది. 24 ఇన్‌స్టాల్‌మెంట్స్ ఇచ్చాము. అందులో ఇందిరమ్మ గ్రామాలలో, రాజీవ్‌గాంధి గ్రామీణ విద్యుత్ పథకం క్రిందగ్రామాలలో కేవలం రు.125లకు కొత్త కనెక్షన్ ఇవ్వడం జరుగుతుంది. సింగిల్ బల్బ్ ఉన్న వారికి షుమారు 13.9 లక్షల కన్జ్యూమర్స్‌కి రు.10 చొప్పున రు. 1.39 కోట్లు నెలకు కడుతున్నాము. సిపియం సభ్యులు నోముల నర్సింహయ్యగారు కెపాసిటర్స్ గురించి చెప్పారు. హెల్పర్స్ లైన్ మెన్ షార్టేజ్ గురించి అన్నారు. రెవ్యూ చేసి తప్పకుండా షార్టేజ్ లేకుండా చేస్తాను. నక్రేకల్‌లో 132కె.వి సబ్ స్టేషన్ గురించి చెప్పారు. డిపార్ట్‌మెంట్ వారికి గతంలో ఇంత ఉందని చెప్పి వారు ముందుకు వస్తే లో వోల్టేజ్ అవసరం ఉంటే 132 కెవి సబ్ స్టేషన్ శాంక్షన్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. రాములన్న మెట్‌పల్లి గురించి అన్నారు. అక్కడ 400 కె.వి సబ్ స్టేషన్ అడిగారు. రామగుండం నుండి డిచ్‌పల్లి వరకూ రు.167 కోట్లతో సబ్ స్టేషన్ శాంక్షన్ చేయడం జరిగింది. వారి నియోజకవర్గం మీదుగా లైన్ పోతుంది. లైనింగ్‌లో వోల్టేజ్ సమస్య ఉంటే 400 కె.వి కాదు, అది జిల్లాకు అవసరం ఉంటుంది. 132 కెవి లేక 32/11 అక్కడ లోడ్ చూసి ఆయనతో మాట్లాడి అవసరం ఉంటే, శాంక్షన్ చేస్తానని చెబుతున్నాను. రాజేందర్‌గారు ఎస్.సి., ఎస్.టి కరెంటు విషయం గురించి చెప్పారు. రాజారావుగారు మాట్లాడారు. శశిధర్ రెడ్డిగారు చెప్పారు. రు.280 కొన్ని చోట్ల 1 కెవిఆర్, 2 కెవిఆర్ ఉంది. కొన్ని చోట్ల బల్క్‌గా తీసుకుంటే తక్కువ ఇస్తుంది. ఏది ఏమయినా, అది కూడా పరిశీలించి మెదక్ ఎస్.ఇ.,తో మాట్లాడి అవసరమైన చోట్ల అక్కడ సబ్‌స్టేషన్‌లో డెమాన్‌స్ట్రేషన్‌లో కంపెనీ వారితో బల్క్‌గా మాట్లాడి తక్కువ రేట్లతో ఇప్పించడానికి నేను ఆదేశాలు ఇస్తున్నానని మనవిచేస్తున్నాను. కాబట్టిదయచేసి కట్ మోషన్స్ అన్నీ కూడా విత్‌డ్రా చేసుకొని ఇది పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు: వెంకటరెడ్డిగారు, నర్సయ్యగారు, రాజేందర్‌గారు, శశిధర్ రెడ్డిగారు, రంగరాజుగారు ఇచ్చిన సలహాలు నోట్ చేసుకోవడం జరిగింది.

( సదరు గౌరవ సభ్యులందరూ ఇది జీరో అవర్ కాదని నవ్వసాగారు )

వివరాలు కూడా చెబుతాను. ఆర్ అండ్ బి శాఖామంత్రిగా ఆరోగ్యం బాగాలేని మాట వాస్తవమే. కాని శాఖకి అనారోగ్యం లేదు. ఆరోగ్యంగానే ఉంది. రు.150 కోట్ల వరకూ పెండింగ్‌లొ ఉన్న బిల్లుల గురించి ప్రస్తావించారు. రు.177 కోట్లు. నిన్ననే సంతకాలు అయ్యాయి. అన్నీ రిలీజు చేయడం జరిగింది. అందులో కొంత ఆలస్యం అయిన మాట వాస్తమే. పనులన్నీ జరుగుతాయి. ఎక్కడా పనులు ఆగవు. మహబూబ్‌నగర్, నల్గొండ బ్రిడ్జిల గురించి చెప్పారు. త్వరలో టేకప్ చేస్తాము. టిఆర్ఎస్ రాజేందర్‌గారు చెప్పారు. గిరిజన ప్రాంతాలలో ప్రత్యేకమైన కార్యక్రమాల గురించి రిలీజు అయింది. ఫండ్స్‌గురించి చెబుతున్నాను. ఫైనాన్స్‌వారు రు.175 కోట్లు రిలీజు చేశారు. రేపో, ఎల్లుండో అందరికి బిల్లులు అందుతాయి. బ్రిడ్జిల క్రింద టేకప్ చేస్తున్నాము. త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని తెలయచేస్తున్నాను. కనగల్లు – దేవరకొండ బ్రిడ్జ్ టేకప్ చేయడం జరుగుతుంది. గిరిజన ప్రాంతాల్లో రు.200 కోట్లతో రిమోట్ ఏరియా కోసం ప్యాకేజ్ చేయడం, దానికి ప్రత్యేకంగా ఒక స్కీమ్ శాంక్షన్ అయింది. ఐ.పి.ఎస్., అధికారిని ప్రత్యేకంగా నియమించడం జరిగింది. స్పెషల్ డ్రైవ్ క్రింద రోడ్లు పూర్తి చేయడం జరుగుతుంది. బారిగేట్స్ గురించి పెండింగ్‌లో ఉంది. రు.328 కోట్లు ఇప్పుడు రిలీజు చేయడం జరుగుతుంది. ఈ మధ్యన కాకుండా నాలుగు సంవత్సరాల నుండి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. గత ప్రభుత్వం నుండి పెండింగ్ ఉన్నాయి. రిలీజ్ చేయడం జరుగుతుంది.

( అంతరాయం )

నా సబ్జక్ట్ కాకపోయినా పోలవరం ప్రాజక్ట్ విషయంలో ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏ జిల్లాకు అన్యాయం జరగకుండా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించిన శాసనసభ్యులందరం కలిసి రిక్వెస్ట్ చేయడం జరిగింది. తప్పకుండా అనుకున్న ప్రాజెక్టు అనుకున్నట్లు పూర్తవుతాయి. ఏ విధంగానూ ఆగే సమస్య లేదన్నారు. ముఖ్యమంత్రిగారు తలపెట్టిన వాటిలో పోలవరం ప్రాజెక్ట్‌ని గుర్తించడం జరుగుతుంది. ఎవరికయితే నష్టం జరుగుతుందో వారికి ప్రత్యేకమైన ప్యాకేజ్‌తో నష్టపరిహారాన్ని చెల్లిస్తామని చెప్పారు. ప్రాజెక్ట్ ఆగే సమస్య లేదు. ప్రభుత్వం తరపున పూర్తయితీరుతుందని హామీ ఇవ్వడం జరుగుతుంది. కట్ మోషన్స్ అన్నీ కూడా ఉపసంహరించుకొని ఆర్ అండ్ బి బిల్లు పాస్ చేయాలని కోరుతున్నాను.

## CUT MOTIONS

CHAIRMAN: The question is:

"That the Cut Motions from 1 to 316 are before the House"

(Pause)

Motion was adopted and the Cut Motions from 1 to 316 were lost.

## DEMANDS FOR GRANTS

CHAIRMAN: The question is:

1. "That the Government be granted a sum not exceeding Rs. 12012,92,14,000/- under Demand No. XXXIII (33) - Major and Medium Irrigation,

2. That the Government be granted a sum not exceeding Rs. 769,00,66,000/- under Demand No. XXXIV (34) - Minor Irrigation,

3. That the Government be granted a sum not exceeding Rs. 1541,89,61,000/- under Demand No. XXXV (35) - Energy",

4. That the Government be granted a sum not exceeding Rs. 1752,73,14,000/- under Demand No. XI (11) - Roads, Buildings and Ports"

(Pause)

Motion was adopted and the above Demands for Grants were passed.

The House is adjourned to meet again at 8.30 a.m. on Friday, the 24th March, 2006.

(The House then adjourned at 8.37 p.m. to meet again at 8.30 a.m. on Friday, the 24th March, 2006)